

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 319

శుక్రవారం 9-2-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



కొత్త సవాళ్లకు సిద్ధం

పారిస్ ఒలింపిక్స్ సన్నాహాలపై భారత స్టార్ షట్లర్ సింధు - 15లో



ఆరవ 'సారీ'.. తగ్గించేదే లే!

6.5 శాతంగా ఉన్న రెపోరేటు కొనసాగింపు.. ఆర్‌బీఐ నిర్ణయం -15లో



ఫ్యాక్ట్‌చెక్

ఏపీలోనే వెలుగులు

- విభజన తర్వాత తెలంగాణకు విద్యుత్ సరఫరా చేసింది మన రాష్ట్రమే.. ఆ బకాయిలను ఇప్పటి వరకూ ఇవ్వలేదు
- పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించుకుంటున్న ఏపీ
- కొత్తగా 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ అభివృద్ధి
- సేద్యానికి పగటిపూట విద్యుత్ కోసం 'సెకీ'తో ఒప్పందం


12లో

దొరికారు దొంగలు

ఏ-1 చంద్రబాబు
ఏ-2 నారాయణ
ఏ-3 లింగమనేని, ఏ-14 లోకేశ్

ఐఆర్ఆర్ కుంభకోణం కేసులో సీఐడీ దూకుడు

- ఏసీబీ న్యాయ స్థానంలో చార్జ్‌షీట్ దాఖలు.. కన్సల్టెన్సీ ముసుగులో భూ దోపిడీ
- తద్వారా పచ్చ ముఠా భూముల విలువ అమాంతం పెంపు.. రూ.2 వేల కోట్లకుపైగా దోపిడీ
- క్విడ్ ప్రో కో కింద హెరిటేజ్‌కు భూములు, చంద్రబాబుకు కరకట్ట బంగ్లా
- బినామీల పేరిట భూములు పొందిన నారాయణ
- పవన్‌కూ భూ ప్యాకేజీ



సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు యథేచ్ఛగా సాగించిన కుంభకోణాలపై సీఐడీ దూకుడు పెంచింది. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో గురువారం చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో ఏ-1గా చంద్రబాబు, ఏ-2గా పొంగూరి నారాయణలను పేర్కొంది. లింగమనేని కుటుంబంతో కలిసి సాగించిన ఈ క్విడ్ ప్రో కో కుంభకోణంలో హెరిటేజ్ ఫుడ్స్ డైరెక్టర్‌గా వ్యవహరించిన నారా లోకేశ్‌ను ఏ-14గా, లింగమనేని రమేశ్ తదితరులను కూడా నిందితులుగా పేర్కొంది. వారిపై ఐపీసీ 120(బి), 409, 420, 34, 35, 37.. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(2), రెడ్‌విత్ 13(1)(సి),(డి)ల ప్రకారం వారిపై కేసు నమోదు చేసినట్టు ఆ చార్జ్‌షీట్‌లో వెల్లడించింది.తద్వారా ఈ భారీ భూ కుంభకోణంపై న్యాయ విచారణ ప్రక్రియకు రంగం సిద్ధమైంది. కాగితాల మీదే ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో ఇష్టానుసారం మార్పులు చేసి, వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన చంద్రబాబు ముఠా అవినీతి బాగోతం

మిగతా 2వ పేజీలో ▶

ఆ అప్పులు.. అంటగట్టినవే..

అసెంబ్లీ సాక్షిగా కుండబద్దలు కొట్టిన 'కాగ్' నివేదిక

- ఏపీ నెత్తిన రూ.2,57,612 కోట్ల రుణభారం మోపిన టీడీపీ సర్కారు
- దిగిపోయే నాటికి అదనంగా మరో రూ.14 వేల కోట్ల అప్పులు
- నిబంధనలకు విరుద్ధంగా నాడు ఎడాపెడా అప్పులు
- 2022-23 నాటికి బడ్జెట్‌లో అప్పు రూ.4,23,942 కోట్లు
- కార్పొరేషన్ల ద్వారా గ్యారెంటీల అప్పు రూ.1,38,875 కోట్లు
- ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు లోబడే రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు, అప్పులు
- పరిమితి ప్రకారం ఇంకా అవకాశం ఉన్నా ఆచితూచి ప్రభుత్వం అడుగులు
- నేడు అప్పులు, గ్యారెంటీలు పరిమితులకు లోబడే ఉన్నాయని తేల్చిన 'కాగ్'
- 2022-23 అకౌంట్స్‌పై శాసన సభకు కాగ్ నివేదిక సమర్పణ

10లో

వెలిగొండను తొలిచిన తొండ!

- ప్రాజెక్టు పనుల్లో టీడీపీ సర్కార్ అక్రమాలను కడిగి పారేసిన 'కాగ్'
- ధరల వ్యత్యాసంతో కాంట్రాక్టర్లకు రూ.630.57 కోట్లు అదనంగా దోచిపెట్టిన చంద్రబాబు

10లో



నేడు ప్రధానితో సీఎం జగన్ భేటీ

- ఏపీకి రావాల్సిన నిధులు, అభివృద్ధిపై చర్చ
- కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌లతోనూ సమావేశం!

2లో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుతున్న వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి



వైఎస్సార్‌సీపీ రాజ్యసభ అభ్యర్థులు ఖరారు

- అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు

2లో

TEAM CVOTER we read the pulse of the nation

సీ-ఓటర్ నేతిబీర సర్వే

- 2019లోనూ ఇదే రీతిలో సర్వే.. తప్పిన లెక్కలు
- గత ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించిన వైఎస్సార్‌సీపీ
- తాజాగా ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లోనూ సీ-ఓటర్ అంచనాలు గల్లంతు
- ప్రజల నాడి పట్టలేక విశ్వసనీయత కోల్పోయిన సర్వే సంస్థ

2లో

NECC Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్డు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹ 72

ఫారం దగ్గర లైవ్ బర్డ్	122 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	209 కిలో
రిటైల్ లైవ్ బర్డ్	144 కిలో	స్కిన్‌లెస్	238 కిలో

ఇదం జగత్



పొత్తు మాట వినిపిస్తే ఇలా వచ్చేయడమేనా సార్! మేం మొక్కజొన్న పొత్తుల గురించి మాట్లాడుకుంటున్నాం!!



అంతా సిద్ధం..!

- టెట్-2024కు తొలిరోజే 10 వేల దరఖాస్తులు
- సోమవారం డీఎస్సీ నోటిఫికేషన్.. షెడ్యూల్ ప్రకారమే నిర్వహణ
- ఆటంకం లేకుండా పరీక్షల నిర్వహణకు ప్రణాళిక.. జగన్ ప్రభుత్వంలో 14,219 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ
- 1998, 2008 డీఎస్సీ అభ్యర్థులకూ న్యాయం చేసిన ప్రభుత్వం
- ఈసారి ఉద్యోగాలు పొందిన వారికి ఎన్ఈపీ-2020 ప్రకారం శిక్షణ

16లో



అప్పులు తగ్గించి సంపద పెంచాం

- బడ్జెట్‌పై చర్చలో ఆర్థిక మంత్రి బుగ్గన
- చంద్రబాబు పాలనలో రెవెన్యూ వృద్ధి రేటు 6 శాతం.. ఇప్పుడు 16 శాతం
- కేంద్రం, టీడీపీ సర్కారు కంటే మేం చేసింది చాలా తక్కువ అప్పులే
- కార్పొరేషన్ల ద్వారా సేకరించిన రుణాలను సైతం సభకు వెల్లడించాం
- మేనిఫెస్టోను అమలు చేస్తున్నామని ఒప్పుకున్నందుకు లెఫ్ట్‌కు ధన్యవాదాలు

- వివరాలు 11లో





ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

నాకు ప్రాణభిక్ష పెట్టారు



మా అమ్మా నాన్నలు పాప, యల్లావుల శ్రీను.. బాపట్ల జిల్లా చినగంజాం మండలం పెద గంజాం పంచాయతీలోని పల్లెపాలెం గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. మేము ముగ్గురం అమ్మాయిలమే. నేను రెండో కుమార్తెను. 2022లో పదో తరగతి చదువుతున్న సమయంలో నాకు కాలేయ సంబంధిత వ్యాధి వచ్చింది. చదువు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. సకాలంలో వైద్యం చేయాలని, లేకుంటే ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు చెప్పారు. మా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. ఏం చేయాలో పాలుపోని పరిస్థితుల్లో నాకు వచ్చిన వ్యాధి పరిస్థితిని వివరిస్తూ ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నాం. సీఎం కార్యాలయం అధికారులు నాకు రూ.10 లక్షలు ముఖ్యమంత్రి తక్షణ సహాయ నిధి నుంచి మంజూరు చేశారు. హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో నాకు కాలేయానికి సంబంధించిన శస్త్ర చికిత్స నిర్వహించారు. ఇప్పుడు నా ఆరోగ్యం బాగుపడింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యమా అని నేను సకాలంలో వైద్యం చేయించుకోగలిగాను. నాకు ప్రాణభిక్ష పెట్టిన మావయ్యగా జగన్ ఎప్పటికీ నా మదిలో నిలిచిపోతారు. ప్రస్తుతం నేను ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాను. నాకు ప్రతి ఏటా అమ్మ ఒడి పథకం కింద నిధులు మంజూరయ్యాయి. మా అమ్మకు వైఎస్సార్ ఆసరా కింద డబ్బులు రావడంతో అప్పులు చేయకుండానే కుటుంబం గడుస్తోంది. పెదగంజాం జగనన్న కాలనీలో ఇంటి స్థలం కూడా ప్రభుత్వం కేటాయించింది. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– యల్లావుల మేఘన, పెదగంజాం
(పల్లపోలు శ్రీనివాసరావు, విలేకరి, చినగంజాం)

నా షాపు ఆదాయం పెరిగింది



నేను బార్బర్ పని చేస్తుంటా. పార్వతీపురం పట్టణంలో ఓ చిన్న సెలూన్ షాపు పెట్టుకుని దానిపై వచ్చే అరకొర ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకునేవాడిని. గత టీడీపీ ప్రభుత్వం మా లాంటి కులవృత్తిదారుల కష్టాలు పట్టించుకునేది కాదు. కనీసం మా వైపు కన్నెత్తి చూసేది కాదు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక చేదోడు పథకం కింద ఏటా రూ.10 వేలు ఇస్తుండటంతో షాపును ఆధునికంగా తీర్చిదిద్దాను. దీంతో కస్టమర్ల సంఖ్య పెరిగింది. ఆదాయం వస్తోంది. మా నాన్న కూర్మారావుకు వైఎస్సార్ పింఛన్ కానుక కింద నెలకు రూ.3 వేలు అందుతోంది. మా అమ్మ లక్ష్మమ్మకు వైఎస్సార్ చేయూత కింద ఏటా రూ.18,750 చొప్పున మూడు విడతల్లో 56,250 అందింది. అమ్మ పేరున జగనన్న కాలనీలో ఇంటి స్థలం మంజూరైంది. నిర్మాణానికి రూ.1.80 లక్షల సాయంతో పాటు నిర్మాణ సామగ్రిని రాయితీపై సమకూర్చింది. ఇసుక ఉచితంగా అందిస్తోంది. ఇదంతా జగనన్న దయ. ఆయనకు మా కుటుంబం రుణపడి ఉంటుంది.

– అలజంగి రవికుమార్, పార్వతీపురం
(ఆశపు జయంత్‌కుమార్, విలేకరి, పార్వతీపురం టౌన్)

సొంతంగా చీరలు నేస్తున్నా..



నా భర్త మహదేవ్ టైలరింగ్ చేస్తారు. రోజుకు రూ.500 నుంచి 600 ఆదాయం వస్తుంది. ఇద్దరు పిల్లలు. సౌమ్య, స్వామి సమర్థ. అమ్మాయి కాలం చేసింది. స్వామి సమర్థ ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. ఇంటి అద్దె రూ.2,800 చెల్లిస్తున్నాం. ఒకరి ఆదాయంతో ఇల్లు నడపడం కష్టంగా ఉండేది. దాంతో చీరలు నేసే కూలి పనికి వెళ్లేదాన్ని. రోజుకు రూ.200 ఇచ్చేవారు. మా ఆయన ఆదాయానికి నా కూలి తోడవడంతో కొన్ని ఇబ్బందులు తొలిగిపోయాయి. మా వృత్తి చీరలు నేయడం. ఇంట్లో మగ్గం ఉన్నా నేయడానికి అవసరమైన పరికరాలు లేవు. వీటిని కొనుగోలు చేయాలంటే కనీసం రూ.30 వేలు ఉండాలి. ముడి సరుకు కొనాలన్నా రూ.30 నుంచి 40 వేలు ఉండాలి. ఈ ప్రభుత్వం వచ్చాక నేతన్న నేస్తం కింద ప్రతి ఏటా రూ.24,000 మంజూరు చేస్తున్నారు. ఈ సొమ్ముతో మగ్గం పరికరాలు, ముడి సరుకులు సమకూర్చుకున్నాం. ఇంటి పనులయ్యాక తీరిక సమయంలో చీరలు నేస్తుంటాను. ఒక్కో చీరపై ఖర్చులు పోను రూ.400 నుంచి 500 వస్తుంది. పొదుపు సంఘంలో ఉండడంతో రూ.10 వేలు రుణం అందింది. అబ్బాయికి ఏటా అమ్మ ఒడి పథకం కింద రూ.15,000 పడుతోంది. దీంతో పిల్లాడి చదువు బెంగ తీరింది. ఈ ప్రభుత్వం అందించిన సహకారంతో నలుగురిలో గౌరవంగా బతుకుతున్నాం.

– కామ్లె సరోజమ్మ, ఆదోని
(ఇ.సుంకన్న, విలేకరి, ఆదోని)

సీ-ఓటర్ నేతిబీర సర్వే



సాక్షి, అమరావతి: ప్రజల మనోగతం పేరుతో సీ–ఓటర్ సంస్థ నిర్వహిస్తున్న సర్వేలకు ఏమాత్రం విశ్వసనీయత లేదనేందుకు ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల ఎన్నికలతోపాటు 2019 ఎన్నికల్లో ఆ సంస్థ లెక్కలు తప్పడమే నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు ఉదహరిస్తున్నారు. గత నవంబర్‌లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో సీ ఓటర్ అంచనాలు గల్లంతయ్యాయి. టైమ్స్ నౌ లాంటి దిగ్గజసంస్థలు సైతం జాతీయ మీడియా సంస్థలు నిర్వహించిన సర్వేలు రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధించడం తథ్యమని, టీడీపీ ఉనికి కోల్పోవడం ఖాయమని ఇప్పటికే వెల్లడించాయి. ఎలాంటి విశ్వసనీయత లేని సీ–ఓటర్ మాత్రం తనకు అలవాటైన రీతిలో సర్వే చేసినట్లు పేర్కొనగా దాన్ని పట్టుకుని టీడీపీ, ఎల్లో మీడియా చంకలు గుద్దుకోవడంపై విస్మయం వ్యక్తమవుతోంది. కోతికి కొబ్బరి చిప్ప మాదిరిగా సీ–ఓటర్ సర్వే పేరుతో హడావుడికి తెర తీశారని పేర్కొంటున్నారు. 2019లో ఎన్నికల్లో టీడీపీ 14 లోక్‌సభ, 90–100 శాసనసభ స్థానాల్లో విజయం సాధిస్తుందని తన సర్వేలో వెల్లడైనట్లు సీ–ఓటర్ ప్రకటించింది. చివరకు ఫలితాలను చూస్తే 151 శాసనసభ, 22 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ చారిత్రక విజయాన్ని నమోదు చేయగా టీడీపీ 23 శాసనసభ, మూడు లోక్‌సభ స్థానాలకే పరిమితమై ఘోర పరాజయాన్ని చవిచూసింది.

చెప్పిందంటే.. జరగదంతే!

దేశంలో ఇప్పటిదాకా జరిగిన అధిక శాతం ఎన్నికల్లో సీ–ఓటర్ నిర్వహించిన ప్రీ–పోల్, ఎగ్జిట్ పోల్ సర్వేలు లెక్కలు తప్పాయి. ఏదైనా ఓ పార్టీ అధికారంలోకి వస్తుందని సీ–ఓటర్ తేల్చిందంటే కచ్చితంగా మరో పార్టీనే అధికారంలోకి వస్తుందని పలు సందర్భాల్లో రుజువు కావటాన్ని బట్టి ఆ సంస్థ విశ్వసనీయత ఎంతన్నది వెల్లడవుతోంది.

ఇదీ.. 'సీ ఓటర్' విశ్వసనీయత!

ఏ ఎన్నిక?	సీ ఓటర్ అంచనా/ సీట్లు	ఎన్ని సీట్లు వచ్చాయి?	అంతిమ విజేత/సీట్లు
2019 ఎన్నికలు	టీడీపీ 14 ఎంపీ, 90–100 అసెంబ్లీ	3 ఎంపీ, 23 అసెంబ్లీ	వైఎస్సార్ సీపీ 22 ఎంపీ, 151 అసెంబ్లీ
మధ్యప్రదేశ్ 2023 నవంబర్	కాంగ్రెస్ 118 – 130 (ప్రీ పోల్) కాంగ్రెస్ 113 -137 (ఎగ్జిట్ పోల్)	కాంగ్రెస్ (66)	బీజేపీ (163)
ఛత్తీస్‌గఢ్ 2023 నవంబర్	కాంగ్రెస్ 45–51(ప్రీ పోల్) కాంగ్రెస్ 41–53 (ఎగ్జిట్ పోల్)	కాంగ్రెస్ (35)	బీజేపీ (54)

దొరికారు దొంగలు

▶ మొదటి పేజీ తరువాయి

విశ్రాంతి పరుస్తోంది. టీడీపీ ప్రభుత్వంలో సీఆర్‌డీఏ ఛైర్మన్‌గా అప్పటి సీఎం చంద్రబాబు, వైస్ ఛైర్మన్‌గా అప్పటి మంత్రి పొంగూరు నారాయణ బరితెగించి ఇలా అవినీతికి పాల్పడ్డారు. ఇందుకోసం లింగమనేని రమేశ్‌తో క్విడ్ ప్రో కో కు తెరలేపారు. ఈ తతంగంలో నారా లోకేశ్ కూడా ప్రధాన పాత్ర పోషించారు. చంద్రబాబు బినామీ, సన్నిహితుడు లింగమనేని భూముల మార్కెట్ విలువ రూ.177.50 కోట్ల నుంచి రూ.877.50 కోట్లకు.. రాజధాని నిర్మాణం అనంతరం ఏకంగా రూ.2,130 కోట్లకు చేరేలా ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేయడం భారీ దోపిడీకి నిదర్శనం. ఈ అవినీతి పాపంలో చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌కు కూడా వాటా ఇవ్వడం గమనార్హం.

సింగపూర్ కన్సల్టెన్సీ ముసుగు

సింగపూర్‌కు చెందిన సుర్బానా జ్యూరాంగ్ కన్సల్టెన్సీ ముసుగులో చంద్రబాబు ముఠా ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ పేరిట భూ దోపిడీకి పాల్పడింది. సీఆర్‌డీయే ఏకంగా సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నట్టుగా టీడీపీ ప్రభుత్వం భ్రమింపజేసింది. కానీ ఆ పేరుతో సింగపూర్‌లోని ప్రైవేట్ కన్సల్టెన్సీ సుర్బానా జ్యూరాంగ్ కన్సల్టెన్సీని తీసుకువచ్చి పక్కాగా అవినీతి కథ నడిపించింది. అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్ కోసం సీఆర్‌డీయే అధికారులు 94 కిలోమీటర్ల పొడవుతో అలైన్‌మెంట్ రూపొందించారు. ఆ ప్రకారం అమరావతిలోని చంద్రబాబు, లింగమనేని, నారాయణ కుటుంబాలకు చెందిన భూములకు 3 కిలోమీటర్ల దూరం నుంచి పెద్ద మరిమి, నిడమర్రు, చిన వడ్లపూడి, పెద వడ్లపూడి మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మించాలి. దాంతో తమ భూముల విలువ పెరగదని గ్రహించిన చంద్రబాబు, నారాయణ.. సీఆర్‌డీయే అధికారులపై మండిపడ్డారు. వారిద్దరి ఆదేశాలతో సీఆర్‌డీయే అధికారులు ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో మార్పులు చేశారు. అలైన్‌మెంట్‌ను 3 కిలోమీటర్లు దక్షిణానికి జరిపి.. తాడికొండ, కంతేరు, కాజాలలోని చంద్రబాబు, లింగమనేని కుటుంబాలకు చెందిన 355 ఎకరాలు, హెరిటేజ్ ఫుడ్స్‌కు చెందిన 13 ఎకరాలను ఆనుకుని నిర్మించేలా ఖరారు చేశారు. ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి.. చంద్రబాబు, నారాయణ తమ కుటుంబ సంస్థలు హెరిటేజ్, రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్‌లతోపాటు తమ బినామీ లింగమనేని రమేశ్ సంస్థల పేరిట ఇన్నర్ రింగ్ రోడ్డుకు అటూ ఇటూ భారీగా భూములు కొన్నారు. అనంతరం సింగపూర్‌కు చెందిన సుర్బానా జ్యూరాంగ్ కన్సల్టెన్సీని రంగంలోకి తెచ్చారు. అప్పటికే ఖరారు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్ డిజైన్‌ను అమరావతి మాస్టర్ ప్లాన్‌లో చేర్చారు. అనంతరం ఎస్టీయూపీ అనే కన్సల్టెన్సీని నియమించారు. కానీ మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన అలైన్‌మెంట్‌కు అనుగుణంగానే ఉండాలని షరతు విధించారు. అంటే అప్పటికే సీఆర్‌డీయే అధికారుల ద్వారా తాము ఖరారు చేసిన అలైన్‌మెంట్‌నే ఎస్టీయూపీ కన్సల్టెన్సీ ద్వారా ఆమోదించేలా చేశారు.

రూ.177.50 కోట్ల నుంచి రూ.877.50 కోట్లకు..

- ఎత్తుగడల వల్ల చంద్రబాబు, లింగమనేని రమేశ్ కుటుంబాలకు చెందిన భూముల విలువ భారీగా పెరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఖరారుకు ముందు ఆ ప్రాంతంలో ఎకరా భూమి మార్కెట్ ధర ప్రకారం రూ.50 లక్షలు ఉండేది. అంటే ఆ భూముల మార్కెట్ విలువ రూ.177.50 కోట్లుగా ఉండేది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ తర్వాత మార్కెట్ ధర ప్రకారం ఎకరా రూ.2.50 కోట్లు పలికింది. అంటే 355 ఎకరాల విలువ మార్కెట్ ధర ప్రకారం అమాంతం రూ.887.50 కోట్లకు పెరిగినట్టే.
- ఇక రాజధాని అమరావతి నిర్మాణం పూర్తయితే ఎకరా విలువ సీడ్ క్యాపిటల్ ప్రాంతంలో రూ.4 కోట్లకు చేరుతుందని ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు అప్పట్లోనే ప్రకటించారు. ఇన్నర్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న భూముల విలువ ఎకరా రూ.6 కోట్లకు చేరుతుందని అంచనా వేశారు. అంటే అమరావతి నిర్మాణం పూర్తయితే ఆ 355 ఎకరాల విలువ ఏకంగా రూ.2,130 కోట్లకు చేరుతుందని అంచనా. మార్కెట్ ధర ప్రకారం హెరిటేజ్ ఫుడ్స్ 9 ఎకరాల విలువ రూ.4.50 కోట్ల నుంచి రూ.22.50 కోట్లకు పెరిగింది. అమరావతి రాజధాని నిర్మాణం పూర్తయితే అది రూ.54 కోట్లకు చేరుతుందని లెక్క తేలింది. హెరిటేజ్ ఫుడ్స్ ఒప్పందం చేసుకున్న మరో 4 ఎకరాల విలువ కూడా రూ.24 కోట్లకు చేరుతుంది.
- క్విడ్ ప్రో కో కింద చంద్రబాబు పొందిన కరకట్ట నివాసాన్ని, నారాయణ కుటుంబ సభ్యులు సీడ్ క్యాపిటల్‌లో పొందిన 75,888 చదరపు గజాల ప్లాట్లు, కొలు మొత్తంగా పొందిన రూ.1.92 కోట్లను అటాచ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.

ఐఆర్ఆర్ కేసులో నిందితులు

ఏ-1: చంద్రబాబు, ఏ-2: నారాయణ, ఏ-3: లింగమనేని రమేశ్
ఏ-4: లింగమనేని వెంకట సూర్య రాజశేఖర్
ఏ-5: కేపీవీ అంజని కుమార్ (రామకృష్ణ హౌసింగ్ కార్పొరేషన్)
ఏ-6: హెరిటేజ్ ఫుడ్స్, ఏ-7: ఎల్ఈపీఎల్ ప్రాజెక్ట్స్, ఏ-14: లోకేశ్

ఇదిగో అడ్డగోలు దోపిడీ ఇలా..

- ఐఆర్ఆర్ అలైన్‌మెంట్ కుంభకోణం ద్వారా చంద్రబాబు ముఠా లింగమనేని కుటుంబంతో క్విడ్ ప్రో కోకు పాల్పడింది. లింగమనేని కుటుంబానికి కల్పించిన ప్రయోజనానికి ప్రతిగా చంద్రబాబు తమ హెరిటేజ్ ఫుడ్స్‌కు భూములు పొందారు. ఈ ప్రక్రియలో అప్పటి హెరిటేజ్ ఫుడ్స్ డైరెక్టర్ హోదాలో లోకేశ్ కీలక భూమిక పోషించారు. ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను ఆనుకుని ఉన్న కంతేరు గ్రామంలో హెరిటేజ్ ఫుడ్స్‌కు 10.4 ఎకరాలు పొందారు.
- 2014 జూన్ – సెప్టెంబర్ మధ్య ఈ భూములను హెరిటేజ్ ఫుడ్స్ కొనుగోలు చేసినట్టు చూపించారు. అంతే కాకుండా లింగమనేని కుటుంబం నుంచి మరో 4.55 ఎకరాలు కొనుగోలు పేరిట హెరిటేజ్ ఫుడ్స్ దక్కించుకుంది. కానీ అప్పటికే ఈ కుంభకోణం గురించి బయటకు పొక్కడంతో ఆ సేల్ డీడ్‌ను రద్దు చేసుకున్నారు. ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను ఆనుకుని లింగమనేని కుటుంబానికి చెందిన 355 ఎకరాలతోపాటు హెరిటేజ్ ఫుడ్స్ భూములు ఉండటం గమనార్హం.
- క్విడ్ ప్రో కో లో భాగంగా లింగమనేని రమేశ్ కృష్ణా నది కరకట్ట మీద ఉన్న తమ బంగ్లాను చంద్రబాబుకు ఇచ్చారు. దీనిపై కేసు నమోదు కావడంతో ఈ వ్యవహారానికి మసి పూసేందుకు చేసిన యత్నాలు బెడిసికొట్టాయి. ఆ బంగ్లాను అద్దెకు ఇచ్చానని లింగమనేని రమేశ్ చెప్పారు. కానీ ఆయన అద్దె వసూలు చేసినట్టుగానీ, చంద్రబాబు చెల్లించినట్టుగానీ ఆదాయ పన్ను వివరాల్లో లేవు.
- తర్వాత ఆ ఇంటిని ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చానని చెప్పారు. మరి అప్పటి ప్రభుత్వం నుంచి చంద్రబాబు హెచ్ఆర్ఏ ఎందుకు పొందారని ప్రశ్నించేసరికి ఆయన వద్ద నుంచి జవాబే లేదు. దాంతో ఆ బంగ్లాను చంద్రబాబుకు వ్యక్తిగతంగా క్విడ్ ప్రో కో కింద ఇచ్చారన్నది స్పష్టమైంది.

మ్యాప్‌ను చుట్టూ తిప్పేశారు..

- లింగమనేని కుటుంబంతో క్విడ్ ప్రో కో ద్వారా పొంగూరు నారాయణ.. తమ బంధువులు, బినామీల పేరిట 58 ఎకరాలు పొందారు. చంద్రబాబు, నారాయణ కుటుంబాలు అక్రమంగా దక్కించుకున్న భూముల సమీపంలోనే ప్రభుత్వ నిధులతో సీడ్ క్యాపిటల్ ఏరియా, స్టార్టప్ ఏరియాను అభివృద్ధి చేయాలని టీడీపీ ప్రభుత్వం ప్రణాళికను ఆమోదించింది. అందుకోసం ఏకంగా ప్రభుత్వ నిధులు రూ.5,500 కోట్లు వెచ్చించాలని నిర్ణయించింది. తద్వారా తమ భూముల ధరలు అమాంతం పెరిగేలా చేసేందుకు కుట్ర పన్నింది.
- సీఆర్‌డీఏ అధికారులు మొదట రూపొందించిన అలైన్‌మెంట్ ప్రకారం గుంటూరు జిల్లాలోని నూతక్కి – కృష్ణా జిల్లా పెద్దపులిపర్రు మధ్య కృష్ణా నదిపై వంతెన నిర్మించాలి. అక్కడి నుంచి తాడిగడప – ఎనికేపాడు మీదుగా నున్న వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు కొనసాగుతుంది. అలా నిర్మిస్తే ఆ ప్రాంతంలోని నారాయణ విద్యా సంస్థల భవనాలను భూ సేకరణ కింద తొలగించాల్సి వస్తుంది. దాంతో నారాయణ ఆదేశాలతో ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను 3 కి.మీ. తూర్పు దిశగా మార్చారు.
- ఆ ప్రకారం గుంటూరు జిల్లాలో రామచంద్రాపురం – కృష్ణా జిల్లా బోడవరం మధ్య వంతెన నిర్మించాలని నిర్ణయించారు. అక్కడి నుంచి పెనమలూరు మీదుగా నిడమానూరు నుంచి నున్న వరకు ఇన్నర్ రింగ్ రోడ్డును నిర్మిస్తారు. దాంతో నారాయణ కుటుంబానికి చెందిన 9 విద్యా సంస్థల భవనాలను ఆనుకుని ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు.

పవన్ కళ్యాణ్‌కూ 2.40 ఎకరాల ప్యాకేజీ

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు కూడా ఈ ఇన్నర్ రింగ్ రోడ్డు అవినీతి పాపంలో పిడికెడు వాటా ఇచ్చారు. ఈ రోడ్డు అలైన్‌మెంట్‌కు సమీపంలోనే ఆయనకు 2.4 ఎకరాల భూమి ఉంది. లింగమనేని కుటుంబం నుంచి ఆ భూములను ప్రభుత్వ ధర ప్రకారం ఎకరా రూ.8 లక్షలు చొప్పున కొనుగోలు చేసినట్టు చూపించారు. ల్యాండ్ పూలింగ్ నుంచి మినహాయింపు కల్పించిన భూమినే పవన్ కళ్యాణ్‌కు ఇవ్వడం గమనార్హం.

లోకేశ్ అరెస్టుకు ప్రతిబంధకం కాదు

ఐఆర్ఆర్ కేసులో సీఐడీ చార్జ్‌షీట్ దాఖలు ఇప్పటికే విచారణలో ఉన్న 'రెడ్‌బుక్' కేసును ప్రభావితం చేయదని నిపుణులు చెబుతున్నారు. రెడ్‌బుక్ కేసులో లోకేశ్‌ను అరెస్ట్ చేసేందుకు ఈ చార్జ్‌షీట్ ప్రతిబంధకం కాదు. ఐఆర్ఆర్ కేసులో అధికారులు, సాక్షులను బెదిరిస్తూ కేసు విచారణను ప్రభావితం చేసే రీతిలో రెడ్‌బుక్ పేరిట ఆయన బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో గతంలో ఇచ్చిన నోటీసులకు విరుద్ధంగా వ్యవహరించిన లోకేశ్‌ను అరెస్ట్ చేసేందుకు అనుమతించాలని కోరుతూ సీఐడీ విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 13కు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఐఆర్ఆర్ కుంభకోణం కేసు, రెడ్‌బుక్ బెదిరింపులు వేర్వేరు కేసులు. కాబట్టి ఐఆర్ఆర్ కేసులో చార్జ్‌షీట్ దాఖలు చేసినప్పటికీ రెడ్‌బుక్ పేరిట బెదిరింపు కేసులో లోకేశ్‌ను అరెస్ట్ చేసేందుకు ఎలాంటి అడ్డంకి ఉండదని నిపుణులు స్పష్టం చేశారు.

వైఎస్సార్‌సీపీ రాజ్యసభ అభ్యర్థులు ఖరారు

- అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి
- సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు

సాక్షి,అమరావతి : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ రాజ్యసభ అభ్యర్థులను గురువారం ఖరారు చేశారు. పార్టీ అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిని ఎంపిక చేశారు. ముగ్గురు అభ్యర్థులను సీఎం జగన్ అభినందించారు. గురువారం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ముగ్గురు అభ్యర్థులు సీఎం జగన్‌ను కలిశారు. తమకు రాజ్యసభ అభ్యర్థులుగా అవకాశం కల్పించినందుకు వారు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం జగన్ రుణం తీర్చుకోలేనిది: మేడా రఘునాథరెడ్డి

వైఎస్సార్‌సీపీ రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రుణం తీర్చుకోలేనిది అని మేడా రాఘునాథరెడ్డి చెప్పారు. రాజ్యసభ అభ్యర్థులు రఘునాథరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు గురువారం అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబానికి, తమ కుటుంబానికి మంచి అనుబంధం ఉందని రఘునాథరెడ్డి చెప్పారు. వైఎస్సార్ మరణానంతరం వైఎస్ జగనే తమకు పెద్ద దిక్కని నమ్ముకున్నామన్నారు. సీఎం జగన్ తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయబోమని అన్నారు. ఊపిరి ఉన్నంతవరకు సీఎం జగన్ ఏది ఆదేశిస్తే అదే చేస్తామని చెప్పారు. ఆయన వచ్చే ఎన్నికల్లో ఏ బాధ్యత అప్పగించినా విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని చెప్పారు.

ఇది సీఎం జగన్ ఇచ్చిన గుర్తింపు: వైవీ సుబ్బారెడ్డి

పార్టీకి క్రమ శిక్షణతో పనిచేసిన తమకు ఇది సీఎం జగన్ ఇచ్చిన గుర్తింపు అని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. సీఎం జగన్ తమపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.

నమ్మిన వారిని ఉన్నత స్థానాల్లోకి తీసుకెళ్తారు : గొల్ల బాబూరావు

వైఎస్సార్ కుటుంబాన్ని నమ్మిన వారిని ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఉన్నత స్థానాల్లోకి తీసుకెళ్తారని గొల్ల బాబూరావు అన్నారు. వైఎస్సార్ తర్వాత వైఎస్ జగన్‌ను నమ్మానని, కష్ట కాలంలో ఆయన వెంట అడుగులో అడుగేసి నడిచానని చెప్పారు. 'అన్న నేను ఉన్నాను.. నిన్ను చూసుకుంటాను' అని అన్నారని, అలాగే ఉన్నత స్థానం కోసం అవకాశం కల్పించారని తెలిపారు. తుది శ్వాస వరకు సీఎం జగన్ వెంట నడుస్తానని, వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పని చేస్తానని ఆయన చెప్పారు.

రాజ్యసభ నామినేషన్లు షురూ

- 3 రాజ్యసభ స్థానాల ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల
- నామినేషన్ల స్వీకరణ చివరి తేదీ ఈనెల 15
- అవసరమైతే ఈ నెల 27న ఎన్నికలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో త్వరలో ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఈ నెల 15 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 16వ తేదీన నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఉపసంహరణకు 20వ తేదీ వరకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అవసరమైతే ఈ నెల 27న ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 29లోగా పూర్తవుతుందని తెలిపారు.

బలముంటే పొత్తులెందుకు?

- దూషించిన పార్టీనే దేబిరిస్తున్న చంద్రబాబు: సజ్జల
- ఆయన అద్దె మైక్‌లా వ్యవహరిస్తున్న షర్మిల
- మేం చేసిన సంక్షేమాన్ని వివరించి ఓట్లు అడుగుతున్నాం
- సీ ఓటర్‌కు ఎంత విశ్వసనీయత ఉందో గత సర్వేలే నిదర్శనం



సాక్షి, అమరావతి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు స్వప్రయోజనాల కోసం బీజేపీ పెద్దలను కలిస్తే సీఎం జగన్ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు ప్రధానితో సమావేశమవుతున్నట్లు ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించేందుకు సీఎం జగన్ ఢిల్లీ వెళ్లారని పేర్కొన్నారు. సీ ఓటర్ సర్వే సంస్థ అంచనాలకు ఏమాత్రం విశ్వసనీయత ఉందో ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ఫలితాలే తార్కాణమని వ్యాఖ్యానించారు. గురువారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద సజ్జల మీడియాతో మాట్లాడారు. టీడీపీ బలహీనంగా ఉంది కాబట్టే చంద్రబాబు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇది అందరికీ తెలిసిన వాస్తవమేనని వ్యాఖ్యానించారు. టీడీపీకి బలముంటే పొత్తుల కోసం ఎందుకు వెంపర్లాడుతోందని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పరిస్థితి జీరో..

'ప్రజలు చంద్రబాబు పాలన చూశారు. ఇప్పుడు సీఎం జగన్ పాలన చూశారు. మేం ఐదేళ్లలో చేసిన సంక్షేమాన్ని వివరించి ఓట్లు అడుగుతున్నాం. సీఎం జగన్ చేసిన అభివృద్ధే వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపిస్తుంది. ఏపీలో కాంగ్రెస్ ఉనికే లేదు. మా నాయకుడిని జైల్లో పెట్టించిన ఫలితాన్ని కాంగ్రెస్ అనుభవిస్తోంది. చంద్రబాబు స్క్రిప్ట్‌నే షర్మిల చదువుతున్నారు. చంద్రబాబు అద్దె మైకులా మాట్లాడుతున్నారు. మేం టీడీపీ నేతలకు సమాధానం చెబితే ఆమెకు చెప్పినట్లే లెక్క. బీజేపీని దూషించిన చంద్రబాబు తిరిగి ఆ పార్టీ నేతలనే కలవడం విడ్డూరం. బీజేపీనే పొత్తు కోసం చంద్రబాబును పిలుస్తోందని ఎల్లో మీడియా ప్రచారం చేస్తోంది. బీజేపీ తన స్థాయిని దిగజార్చుకుంటోంది. ఇంత బతుకు బతికిన బీజేపీకి ఇదంతా అవమానం కాదా? చంద్రబాబు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా ప్రజలు హర్షించే పరిస్థితి లేదు. కాంగ్రెస్ జీరో అయింది. ఏదైనా రాష్ట్ర వ్యవహారాలు ఉంటే ఆలోచిస్తాం.. అంతేగానీ తెలంగాణ వ్యవహారాలను మేం పట్టించుకోం' అని సజ్జల పేర్కొన్నారు.

టీడీపీ ఆలోచన అనైతికం..

సీ ఓటర్ సంస్థ గతంలో కూడా సర్వేలు చేసింది. ఆ సంస్థ అంచనాలు పూర్తిగా తారుమారయ్యాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లోనూ సీ ఓటర్ సర్వేలకు పూర్తి భిన్నంగా ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. 2019 ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందని తమ సర్వేల్లో తేలినట్లు సీ ఓటర్ ప్రకటిస్తే చివరకు వైఎస్సార్ సీపీ చారిత్రక విజయాన్ని సాధించింది. ఇప్పుడు కూడా ఆ సంస్థ విశ్వసనీయత ఏమిటో ఎన్నికల ఫలితాల తరువాత మరోసారి అందరికీ తెలుస్తుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి టీడీపీకి నైతిక అర్హత లేదు. టీడీపీ అభ్యర్థిని నిలిపితే గెలిపించేందుకు తగినంత సంఖ్యా బలం లేదు. సంఖ్యా బలం లేకుండా రాజ్యసభకు ఎలా పోటీ చేస్తారు? రాజ్యసభ రేసులో అభ్యర్థిని నిలపాలన్న టీడీపీ ఆలోచన అనైతికం.

నేడు ప్రధానితో సీఎం జగన్ భేటీ

- ఏపీకి రావాల్సిన నిధులు, అభివృద్ధిపై చర్చ
- కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తోనూ సమావేశం!



ఢిల్లీలో సీఎం జగన్‌కు స్వాగతం పలికిన ఎంపీలు ఆర్ కృష్ణయ్య, విజయసాయిరెడ్డి తదితరులు

సాక్షి, న్యూఢిల్లీ/గన్నవరం: సీఎం వైఎస్ జగన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సమావేశం కానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు అభివృద్ధి అంశాలపై చర్చించేందుకు సీఎం జగన్ గురువారం రాత్రి ఢిల్లీ వచ్చారు. శుక్రవారం ఉదయం 11గంటలకు ప్రధాని మోదీతో సీఎం జగన్ సమావేశమయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. సీఎం జగన్ గురువారం సాయంత్రం 5.30 గంటలకు తాడేపల్లిలోని నివాసం నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకొని, అక్కడి నుంచి ఢిల్లీకి వచ్చారు. ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్‌రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. సీఎంకు ఢిల్లీ విమానాశ్రయంలో సీఎంకు వైఎస్సార్‌సీ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఎంపీలు ఆర్.కృష్ణయ్య, నందిగం సురేష్, రెడ్డప్ప, అయోధ్య రామిరెడ్డి, వంగా గీత, చింతా అనురాధ, గొడ్డేటి మాధవి, గోరంట్ల మాధవ్, ఎం.గురుమూర్తి, బెల్లాన చంద్రశేఖర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసేందుకు కేంద్రం తగిన సహాయ సహకారాలను అందించాలని, తెలంగాణ డిస్కంల నుంచి రావాల్సిన విద్యుత్తు బకాయిలు, విభజన సమయంలో పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీల అమలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం జగన్ ప్రధానితో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌లను సైతం కలిసి రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.



వైఎస్సార్‌సీపీలో చేరిన డాక్టర్ వి.పెంచలయ్య

సాక్షి, అమరావతి/గూడూరు రూరల్: ఆదిశంకర విద్యాసంస్థల చైర్మన్, కందుకూరుకు చెందిన డాక్టర్ వి.పెంచలయ్య గురువారం శాసనసభలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, పెంచలయ్య కుమార్తెలు వి.అరవింద, డాక్టర్ వి.ఐశ్వర్య పాల్గొన్నారు.

4,500 కొత్త ఆలయాల్ని నిర్మించాం

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడి



సాక్షి, అమరావతి: ఐదేళ్ల కాలంలో వైఎస్ జగన్ ప్రభుత్వం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో 4,500 కొత్త ఆలయాల్ని నిర్మించిందని డిప్యూటీ సీఎం, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. గురువారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో దేవుడి ఆస్తుల రక్షణతోపాటు ఆలయాల వద్ద భక్తులకు మెరుగైన వసతులు కల్పించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం తక్కువగా ఉండే చిన్న గుళ్లలో సైతం నిత్యం ధూపదీప నైవేద్య కార్యక్రమాలు కొనసాగేలా.. డీడీఎన్ఎస్ పథకం పేరుతో అర్చకులకు తగిన ఆర్థిక సహాయం చేస్తోందన్నారు.

19 డీసీ, 22 ఏసీ పోస్టుల పదోన్నతి

ఇటీవల కాలంలో ఆలయాల వార్షిక ఆదాయం ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా పలు ఆలయాల స్థాయిని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆ మేరకు దేవదాయ శాఖలో కొత్తగా మంజూరు చేసిన డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ పోస్టులకు పదోన్నతులు కల్పిస్తూ దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం అసిస్టెంట్ కమిషనర్లుగా పనిచేస్తున్న 19 మందికి డిప్యూటీ కమిషనర్లుగానూ.. వివిధ ఆలయాల్లో గ్రేడ్–1 ఈవోలుగా, ఏఈవోలుగా, కార్యాలయాల్లో సూపరింటెండెంట్లుగా పనిచేస్తున్న మరో 22 మందికి అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతులు కల్పించారు.

నేడు విద్యాసంస్థల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

సాక్షి, అమరావతి: పిల్లల్లో నులి పురుగుల సమస్యను నియంత్రించడానికి అంగన్వాడీ కేంద్రాలు, విద్యా సంస్థల్లో నేడు (శుక్రవారం) జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వైద్య, ఆరోగ్య శాఖ నిర్వహించనుంది. 55,608 అంగన్వాడీ కేంద్రాలు, 33,666 ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, 3,307 జూనియర్ కాలేజీల్లో 1–19 ఏళ్ల పిల్లందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నారు. 1.32 కోట్ల మాత్రలను జిల్లాలకు సరఫరా చేశారు. ఎంపీడీవోల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ నిర్వహణకు అన్ని చర్యలూ తీసుకున్నట్టు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ జె. నివాస్ చెప్పారు. శుక్రవారం విద్యా సంస్థలకు గైర్హాజరైన పిల్లలకు ఈ నెల 16న మాత్రలను అందజేస్తామని పేర్కొన్నారు.

ఆన్‌లైన్‌లో 'గ్యాప్' ఉత్పత్తుల విక్రయం



జాక్స్ షా నుంచి సర్టిఫికెట్స్ తీసుకుంటున్న ఎఫ్‌పీవోలు

సాక్షి, అమరావతి: గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ (గ్యాప్) సర్టిఫికేషన్ పొందిన రైతులు తాము పండించిన ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వినియోగదారులకు సులభంగా విక్రయించుకునేందుకు వీలుగా క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ), ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) సంయుక్తంగా డిజిటల్ రెడీనెస్ సర్టిఫికేషన్ (డీఆర్సీ) అనే ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేశాయి. ఏపీలో గడిచిన ఖరీఫ్ సీజన్‌లో 20 జిల్లాలు గ్యాప్ సర్టిఫికెట్ పొందాయి. వీటిలో ఇప్పటికే 3 జిల్లాలను డీఆర్సీ సర్టిఫికెట్ కోసం నామినేట్ చేశారు. తాజాగా వైఎస్సార్ జిల్లాకు చెందిన ప్రొద్దుటూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్, గుంటూరు జిల్లా నారాకోడూరు వెజిటబుల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ (ఎఫ్‌పీవో) లిమిటెడ్‌కు డీఆర్సీ సర్టిఫికేషన్ లభించింది. న్యూఢిల్లీలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయా ఎఫ్‌పీవోల తరఫున పిడతల పవన్‌కుమార్, వెలగ శ్రీధర్‌రావులకు క్యూసీఐ చైర్‌పర్సన్ జాక్సిషా డీఆర్సీ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

ఆక్వా రైతులు చంద్రబాబును నమ్మే స్థితిలో లేరు

అప్సడా కో–వైస్ చైర్మన్ వడ్డి రఘురామ్



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కుదేలైంది ఆక్వా రంగం కాదని.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమ్మోహన శక్తిని చూసి చంద్రబాబు అండ్ కో కుదేలవుతోందని ఏపీ ఆక్వా కల్చర్ అథారిటీ కో–వైస్‌చైర్మన్ వడ్డి రఘురామ్ ఎద్దేవా చేశారు. గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు ఆక్వా రైతుల సంక్షేమం కోసం ఏనాడూ ఆలోచన చేయని చంద్రబాబు గ్యాంగ్ ఆక్వా రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ హయాంలో పన్నుల మీద పన్నులు వేసి ఆక్వా రంగం కుదేలయ్యేలా చేశారన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఆక్వా జోన్ పరిధిలో 10 ఎకరాల్లోపు రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కు ఇవ్వడమే కాకుండా.. పెంచిన ఫీడ్, సీడ్ ధరలను తగ్గించిందన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ఆక్వా జోన్ విధానాన్ని సరిచేసి, చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.340 కోట్లు విద్యుత్ సబ్సిడీని బకాయిలను చెల్లించడంతోపాటు రూ.3,600 కోట్ల విద్యుత్ సబ్సిడీని భరించిందన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయబావుటా ఖాయం

1,229వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: ఎన్నికలు ఎప్పుడొచ్చినా రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ విజయబావుటా ఎగరేయడం ఖాయమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో ఒంటరిగా గెలవలేమని తెలిసిన బాబు అండ్ కో పొత్తుల కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతూ బీజేపీ నేతల కాళ్లు పట్టుకునే దుస్థితికి వచ్చారని ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,229వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో గురువారం పలువురు మాట్లాడారు. అందరికీ ఆమోదయోగ్యమైన మూడు రాజధానుల అజెండాతోనే ఏపీలో రాజకీయ ముఖచిత్రం మారబోతుందన్నారు. మూడు రాజధానులు ప్రకటించిన తరువాతే ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతానికి పైగా ఓట్లతో వైఎస్సార్‌సీపీ సంచలన విజయం సాధించిందని గుర్తు చేశారు. న్యాయం గెలవాలని తిరుగుతున్న నారా భువనేశ్వరి.. అధికారం అడ్డుపెట్టుకుని 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రానికి తన భర్త చేసిన అన్యాయాలపై కూడా ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. బినామీలను అడ్డుపెట్టుకుని బాబు దొంగ దీక్షలు చేయిస్తున్నాడని, రాజధాని నియోజకవర్గాల్లో సైతం వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని హెచ్చరించారు. పులి దాసు, ఈపూరి ఆదాం, ఇందుపల్లి సుభాషిణి, మాదిగాని గురునాథం, పెరికె వరప్రసాద్, కారుమూరి పుష్పరాజు, బేతపూడి సాంబయ్య, నూతక్కి జోషి పాల్గొన్నారు.

పీడీ, ఫార్మసిస్ట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం


లబ్బీపేట (విజయవాడ తూర్పు): రాజమహేంద్రవరం ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు (ఆర్డీ) పరిధిలోని 4 వైద్య కళాశాలల్లో ఫిజికల్ డైరెక్టర్, ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 పోస్టులు భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్డీ డాక్టర్ పి.పద్మాశశిధర్ తెలిపారు. రాజమహేంద్రవరం, మచిలీపట్నం, ఏలూరు, కాకినాడ వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న 4 ఫిజికల్ డైరెక్టర్, 20 ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 20 లోపు రాజమహేంద్రవరంలోని తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.పూర్తి వివరాలు http://hlr.ap.gov.inలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

మార్చి 10లోగా లైసెన్సులు తీసుకోవాలి

పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్

సాక్షి, అమరావతి: పాలడెయిరీల్లో వెన్న శాతం, ఘన పదార్థాల శాతాలను నిర్ధారించేందుకు వినియోగించే మిల్క్ ఎనలైజర్స్, ఎలక్ట్రానిక్ మిల్క్ టెస్టో మీటర్లకు మార్చి 10వ తేదీలోగా విధిగా లైసెన్సులు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు రెడ్నం అమరేంద్రకుమార్ సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పాల సేకరణ, విక్రయాల్లో మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు దేశంలో మరెక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సేఫ్టీ ఆఫ్ మిల్క్ స్టాండర్డ్స్ యాక్టు–2023 అమలవుతుందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం పాల సేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్ల నిర్వాహకులంతా తాము వాడుతున్న పరికరాలకు విధిగా లైసెన్సులు పొందాలని పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ వెబ్‌సైట్ https://ahd. aptonline.inలో తమ వివరాలను పొందుపరచి.. నిర్దేశించిన రుసుమును చెల్లించి లైసెన్సులు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువులోగా లైసెన్సులు పొందకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





వండిన పదార్థం	ఆదా చేయబడిన ఇంధనం
బంగాళా దుంప	34%
కంది పప్పు	60%
మేక మాంసం	65%
సగటుగా	**52%**



ఎవరైతే నమాజ్‌ను స్థాపించి విధిదానం (జకాత్) ఇస్తారో,
పరలోక జీవితం మీద దృఢమైన నమ్మకం కలిగి ఉంటారో;
అలాంటివారే, అలాంటివారే సాఫల్యం పొందేవారు.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 9 ఫిబ్రవరి 2024

లీకు వీరులకు బ్రేక్!

దశాబ్దాలుగా దాదాపు దేశవ్యాప్త జాడ్యంగా వున్న సమస్యకు సమగ్ర పరిష్కారం కోసం తొలి అడుగు పడింది. పోటీపరీక్షల్లో ప్రశ్నపత్రాన్ని లీక్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే బిల్లును పార్లమెంటు ఆమోదించింది. నేరగాళ్లని తేలితే రూ. కోటి వరకూ జరిమానా, అయిదేళ్ల వరకూ శిక్ష ఉంటాయని బిల్లు చెబుతోంది. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే లీకుల్ని అరికట్టేందుకు చట్టాలున్నాయి. అయితే వాటివల్ల పెద్దగా ప్రయోజనం ఉన్నట్టులేదు. కేంద్రం తెచ్చిన చట్టం దాని పరిధిలో జరిగే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఎన్‌టీఏ, ఆర్‌ఆర్‌బీ, ఐబీపీఎస్, నీట్, జేఈఈ తదితర పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడేవారికి వర్తిస్తుంది. ఈ నమూనాలో రాష్ట్రాలు కూడా చట్టాలు చేయాలని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ చేసిన సూచన మంచిదే. పోటీ పరీక్షల చుట్టూ వేలాదికోట్ల వ్యాపారం నడుస్తోంది. ఒకప్పుడు ప్రధాన నగరాలు కొన్నిటిలో తర్ఫీదిచ్చే సంస్థలు కొలువుదీరేవి. అక్కడ వేలకు వేలు ఖర్చుపెట్టిన లక్షలాదిమంది విద్యార్థులు దర్శనమిచ్చేవారు. ఈమధ్య ఇది చిన్న నగరాలకూ, పట్టణాలకూ కూడా పాకింది. సివిల్ సర్వీసులు మొదలుకొని రాష్ట్రాల్లోని సర్వీసు కమిషన్‌లు, ప్రభుత్వరంగ సంస్థలు, ఆర్మీ, పోలీసు విభాగాలు నిర్వహించే పరీక్షల కోసం పల్లెసీమల నుంచి సైతం వేలమంది తరలివస్తున్నారు. ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగాలు సాధిస్తే జీవితాంతం చీకూ చింతా లేకుండా బతికేయొచ్చని నిరుద్యోగులు కలలు కంటున్నారు. కానీ ప్రశ్నపత్రాలతో వందలకోట్లు దండుకునే ముఠాలు ఈ కలల్ని కొల్లగొడుతున్నాయి. ప్రభుత్వోద్యోగాల భర్తీని ప్రహసన ప్రాయం చేస్తున్నాయి. విజేతలవుతున్నవారిలో ఎవరు సచ్ఛీలురో, ఎవరు కాదో తెలియని అయోమయ స్థితి ఏర్పడుతోంది.

పోటీ పరీక్షల్లో అక్రమాలను అరికట్టే అంశంపై 90వ దశకంనుంచి ప్రభుత్వాలు ఎక్కువగా దృష్టి పెట్టడం మొదలెట్టాయి. కానీ అవి ఆగిన జాడ లేదు. ఐఐటీ జేఈఈ ప్రశ్నపత్రాలు లీకయినట్టు తొలిసారి 1997లో మీడియాలో కథనాలొచ్చాయి. లక్నోలోని ఒక సంస్థ ఆ ఏడాది ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ పరీక్షలకు 12 గంటల ముందు తమ విద్యార్థులకు ఆ ప్రశ్నలు అందించినట్టు ఆ కథనాలు తెలిపాయి. 'ఆఖరి నిమిషం టిప్స్' ప్రోగ్రాం మాటున తమ దగ్గరున్న 700 మందిలో వందమంది విద్యార్థుల దగ్గర అదనంగా సొమ్ము వసూలు చేసి వారిచేత బట్టీపట్టించిన వైనం అప్పట్లో సంచలనం కలిగించింది. మొదటిరోజున ఒక విద్యార్థి తండ్రి జేఈఈ చైర్మన్‌కు ఈ సంగతి ఫిర్యాదుచేసినా కుమారుడి వైఫల్యంపై వేదనతో ఆధారం లేని ఆరోపణ చేశారని ఆయన కొట్టిపారేశారు. తమ నిర్వాకంపై ఆయనకు అంత నమ్మకం మరి! కానీ మరుసటి రోజు మ్యాథ్స్ పేపర్‌ను ఫాక్స్ చేశాక ఆయనకు తత్వం బోధపడింది. కావాలని అక్కడక్కడ చేసిన కొద్దిపాటి మార్పులు మినహా అది తమ ప్రశ్నపత్రాన్నే పోలివుందని గ్రహించి చివరి నిమిషంలో ఆ పరీక్షను రద్దుచేశారు. ఆ లీకేజీకి అప్పటి కాన్పూర్ ఐఐటీ డైరెక్టర్‌కు వున్న పుత్రప్రేమే కారణమని కథనాలొచ్చాయి. ఆ ఏడాది రూర్కీ ఇంజనీరింగ్ కళాశాల ప్రవేశపరీక్షపై సైతం ఇలాంటి కథనాలే వెలువడినా అది రద్దు కాలేదు. ప్రశ్నపత్రాలు కైంకర్యం చేసి కోట్లాది రూపాయలు వెనకేస్తున్న మాఫియాతోపాటు కొన్ని సందర్భాల్లో ఉన్నతస్థాయి వ్యక్తులకుండే స్వప్రయోజనాలు, అవతలివారిని రాజకీయంగా దెబ్బతీసే ఉద్దేశాలు కూడా ఈ లీకులకు కారణమైన ఉదంతాలు లేకపోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ కేబినెట్‌లో పాఠశాల విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన గాలి ముద్దు కృష్ణమనాయుడు అప్పట్లో పదో తరగతి ప్రశ్నపత్రాల లీకుకు నైతిక బాధ్యతవహిస్తూ తప్పుకున్నారు. చిత్తూరు జిల్లాలో తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు పార్టీ ప్రముఖ నాయకుడే ఈ లీకేజీకి ఒడిగట్టారని ఆయన ఆరోపించటం ఎవరూ మరిచిపోరు. ప్రశ్నపత్రాలు సంపాదించే ఉద్యోగార్థుల్లో కొందరు గప్‌చిప్‌గా ఉండక సొమ్ము చేసుకోవాలని కక్కుర్తిపడిన సందర్భాల్లో లేదా తమ సన్నిహితులకు అందజేసినప్పుడు మీడియాకు వెల్లడై చాలాసార్లు చౌర్యం బయటపడుతుంటుంది. ఇలాంటివేమీ లేనప్పుడు అంతా సజావుగా సాగిపోతుంది.

నిజాయితీపరులైన ఉద్యోగార్థులను లీకేజీ దెబ్బతీస్తుంది. ప్రపంచ దేశాల్లో మనం నవ్వుల పాలవుతాం. గత అయిదేళ్లలో 15 రాష్ట్రాల్లో లక్షా నాలుగువేల ఉద్యోగాల భర్తీకోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకయ్యాయనీ, ఇందువల్ల కోటి 40 లక్షలమంది ఉద్యోగార్థుల భవిష్యత్తు దెబ్బతిందనీ ఒక ఆంగ్ల దినపత్రిక కథనం. ఈ లీకుల పర్యవసానంగా పరీక్ష రద్దు చేసినా, నిరవధిక వాయిదా వేసినా, పట్టించుకోకుండా వదిలేసినా దెబ్బతినేది నిరుద్యోగులే. నిరుడు తెలంగాణ, రాజస్థాన్‌లలో ప్రశ్నపత్రాల లీకు నిరుద్యోగ ప్రపంచాన్ని ఎంత కలవరపరిచిందో ఎవరూ మరిచిపోరు. అయితే లీకులకు కొన్ని సంస్థలు, వ్యకులను మాత్రమే బాధ్యులుగా చేయడంతో సరిపెట్టక రాజకీయ నాయకులు, ఏజెంట్లు, పోటీ పరీక్షల విభాగాల్లోవుండే అవినీతి అధికారులు వగైరాలతో కూడిన మాఫియా ముఠాలున్నాయని గుర్తిస్తే తాజా చట్టం మరింత కఠినతరం చేయటానికి అవకాశం వుంటుంది. లీకు సంగతి వెల్లడికాగానే రంగప్రవేశం చేసేలా ఈడీ, సీబీఐ తరహాలో ప్రత్యేక దర్యాప్తు సంస్థలను ఏర్పరచటంవల్ల బాధ్యులను గుర్తించటం వేగవంతమవుతుంది. ఈ కేసుల్లో నిందితుల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు కూడా అవసరమే. ఇక లీకులవల్ల లబ్ధి పొందే ఉద్యోగార్థులను ఈ చట్టం పరిధినుంచి తప్పించటం ఎంతవరకూ సబబో ఆలోచించాలి. ఈ లీకుల లబ్ధిదారుల్లో సైతం భయభక్తులుంటేనే సమస్యను అరికట్టడం సాధ్యమవుతుంది.

వైద్యంలో ఏఐ తప్పులకు బాధ్యులెవరు?

విశ్లేషణ



దినేశ్ సి. శర్మ

అన్ని రంగాల మాదిరిగానే ఆరోగ్య రంగంలోనూ కృత్రిమ మేధ (ఏఐ) వాడటం మొదలైంది. వ్యాధి నిర్ధారణ, క్లినికల్ కేర్, చికిత్స, రోగుల వైద్య చరిత్రను అక్షరబద్ధం చేయడం, మందుల అభివృద్ధి వంటి పనులకు తగు జాగ్రత్తలతో 'ఎల్‌ఎంఎం'లను వాడొచ్చునని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. ఆ మేరకు ఆరోగ్య సిబ్బందిపై భారం తగ్గుతుంది. మనిషి మాదిరిగానే స్పందించాలన్నది ఎల్‌ఎంఎంల తయారీ ఉద్దేశమన్నది తెలిసిందే. అలాంటప్పుడు వీటి ద్వారా తప్పులు జరిగితే బాధ్యత ఎవరిది? ఆరోగ్య సేవలు, ఉత్పత్తులకు అన్వయిస్తున్న నైతిక, మానవ హక్కుల ప్రమాణాలను ఏఐ టెక్నాలజీలు, టూల్స్‌కు కూడా విస్తరించాలి. భారీ స్థాయిలో ఎల్‌ఎంఎంలు విడుదలైన ప్రతిసారీ వీటిని కచ్చితంగా ఆడిట్ చేసే ఏర్పాట్లు చేసుకోవాలి.

ఛాట్‌జీపీటీ వంటి కృత్రిమ మేధ(ఏఐ) టూల్స్ వాడకం ఇటీవల బాగా పెరిగింది. అన్ని రంగాల్లో మాదిరిగానే ఆరోగ్య రంగంలోనూ కృత్రిమ మేధ టెక్నాలజీలను వాడటం మొదలుపెట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ఈ విషయమై ఒక హెచ్చరిక జారీ చేసింది. ఛాట్‌జీపీటీ, బార్డ్ వంటి ఎల్‌ఎంఎం (లార్జ్ మల్టీ-మోడల్ మోడల్స్)లు అందించిన సమాచారం, వీడియోలకు మాత్రమే పరిమితం కాకుండా... అంతకంటే ఎక్కువ విషయాలపై వ్యాఖ్యానించగలవు. మనిషి మాదిరిగానే స్పందించాలన్నది ఎల్‌ఎంఎంల తయారీ ఉద్దేశమన్నది తెలిసిందే. పరిస్థితులకు తగ్గట్టుగా కొత్త విషయాలను ఎప్పటికప్పుడు నేర్చుకోవడం ఇవి చేసే పని. ఆరోగ్య రంగంలో వీటిని ఉపయోగించడం వల్ల తప్పుడు సమాచారం, ఏకపక్ష లేదా అసంపూర్తి సమాచారం అందే ప్రమాదాలు ఉంటాయనీ, ఇది మన ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చుననీ డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరించింది. శిక్షణ ఇచ్చేందుకే తప్పుడు సమాచారాన్ని ఉపయోగిస్తే పరిస్థితి మరింత అధ్వాన్నమవుతుందన్నది ఈ హెచ్చరిక సారాంశం. ముఖ్యంగా జాతి, కులం, మతం వంటి విషయాల్లో ఏఐ టెక్నాలజీలు వివక్షతో కూడిన సమాచారాన్ని తయారు చేసే ప్రమాదముంది.

ఏఐ వాడకం పెరిగిపోతున్న నేపథ్యంలో డబ్ల్యూహెచ్‌ఓ 2021లో సాధారణ మార్గదర్శకాలు కొన్నింటిని జారీ చేసింది. అదే సమయంలోనే ఆరోగ్య రంగంలో ఏఐ వాడకంతో రాగల ప్రయోజనాలనూ గుర్తించింది. నైతికత విషయంలో కొన్ని స్థూల మార్గదర్శకాలను సిద్ధం చేసింది. వాటి ప్రకారం... ఏఐ టెక్నాలజీలు స్వయం ప్రతిపత్తిని కాపాడేలా ఉండాలి. మానవ సంక్షేమం, భద్రత, ప్రజాప్రయోజనాలు, పారదర్శకతలకు పెద్దపీట వేయాలి. తెలివిగా ప్రవర్తించడంతోపాటు వివరించేలా ఉండాలి. బాధ్యత స్వీకరించాలి. అందరినీ కలుపుకొని పోవాలి. వివక్ష లేకుండా చూసుకోవాలి. వివరించేలా ఉండటం అంటే... ఏఐ తాలూకూ డిజైన్, వినియోగం విషయాల్లో దాపరికం లేకుండా తగినంత సమాచారం అందరికీ అందుబాటులో ఉంచడం!

పారదర్శకత ఆశించగలమా?

ఆరోగ్య రంగంలో ఏఐ వాడకంపై డబ్ల్యూహెచ్‌ఓ ఇటీవల మరి కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. ఎల్‌ఎంఎంల ఆవిష్కరణతో ఇవి అనివార్యమయ్యాయి. ఎల్‌ఎంఎంల వాడకం గురించి అర్థం చేసుకోవాలంటే ఏఐ టెక్నాలజీని సమగ్రంగా తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇది ఎల్‌ఎంఎం టూల్‌ను అభివృద్ధి చేయడంతో మొదలవుతుంది. అభివృద్ధి చేసేది కార్పొరేట్ కంపెనీ, యూనివర్సిటీ, స్టార్టప్ ఏదైనా కావచ్చు. ఇవన్నీ ఆధారపడేది సమాచార లభ్యత, నైపుణ్యాల పైనే.

తరువాతి దశలో అభివృద్ధి చేసిన ఎల్‌ఎంఎంకు ఓ ప్రోగ్రామింగ్ ఇంటర్ఫేస్ అందిస్తారు. లోటుపాట్లను సరిచేయడం, విస్తృత సమాచారంతో శిక్షణ ఇవ్వడం అన్నమాట. ఎల్‌ఎంఎంను భారీ సాఫ్ట్‌వేర్



వ్యవస్థలో భాగం చేయడం కూడా ఈ ప్రోగ్రామింగ్ ఇంటర్ఫేస్‌ను సిద్ధం చేసే థర్డ్ పార్టీ బాధ్యతే. ఈ పని చేసిన తరువాత ఈ కృత్రిమ మేధ ద్వారా సేవలు అందుతాయి. లేదా ఒక అప్లికేషన్ రెడీ అవుతుంది. ఏఐ టెక్నాలజీ అభివృద్ధి దశల్లో మూడోది వినియోగదారుడికి దీన్ని అందించే డిప్లాయర్. ఆరోగ్య రంగంలో ఈ డిప్లాయర్ ఎక్కువ సందర్భాల్లో ఆసుపత్రి, ప్రభుత్వ ఆరోగ్య సంస్థ లేదా ఫార్మా కంపెనీ అయివుంటుంది.

ఈ మూడు దశల్లో నైతికత, నియంత్రణకు సంబంధించిన చాలా ప్రశ్నలు, అంశాలు ఎదురవుతాయి. చాలాసార్లు డెవలపర్ పెద్ద టెక్ కంపెనీ అయి ఉంటుంది. ఎల్‌ఎంఎంల తయారీకి కావాల్సినన్ని నిధులు, టెక్నాలజీ నైపుణ్యాలు వీరి వద్దే ఉంటాయి. వీటి అభివృద్ధిలో వాడే అల్గారిథమ్స్, వాటి వల్ల రాగల ప్రమాదాల గురించి సామాన్యులకు తెలిసే అవకాశాలు తక్కువే. కార్పొరేట్ కంపెనీ కాబట్టి పారదర్శకత, నిబద్ధతలను కూడా ఆశించలేము.

నియంత్రణ ఎలా?

ఈ నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్త ప్రభుత్వ నియంత్రణ సంస్థలకు ఒక బెంగ పట్టుకుంది. కొత్తగా అందుబాటులోకి వస్తున్న ఏఐ టూల్స్ ప్రస్తుత న్యాయ, చట్ట వ్యవస్థల్లోకి ఇముడుతాయా? మానవ హక్కులకు సంబంధించిన అంశాలతోపాటు దేశాల డేటా పరిరక్షణ చట్టాల విషయంలోనూ ఈ సందేహముంది. ఎల్‌ఎంఎంల ప్రవేశం ఒక రకంగా ప్రభుత్వ, నియంత్రణ సంస్థలు ఏమరుపాటుగా ఉన్న సమయంలో జరిగిందని చెప్పాలి. యూరోపియన్ యూనియన్ విషయాన్నే తీసుకుందాం. ఎల్‌ఎంఎంలను చేర్చేందుకే వీరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చట్టాన్ని చివరి దశలో మార్చాల్సి వచ్చింది.

డబ్ల్యూహెచ్‌ఓ నివేదిక ప్రకారం అల్గారిథమ్స్ ప్రస్తుత చట్ట, న్యాయ వ్యవస్థల పరిధిలోకి చేరే అవకాశం లేదు. మరోవైపు ఎల్‌ఎంఎంలు కూడా మనుషుల్లా చిత్తభ్రమలకు గురై తప్పుడు సమాచారాన్ని ఇవ్వవచ్చునని ఇప్పటికే పలు అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఇంకో ఆందోళన ఏమిటంటే... ఈ ఎల్‌ఎంఎంల ద్వారా తప్పులు జరిగితే వాటికి బాధ్యత ఎవరిది? ఇలాంటి తప్పుల కారణంగా జరిగే నష్టం, కలిగే హాని, దుర్వినియోగాలకు ఎవరు బాధ్యులన్న విషయంపై కూడా పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. పైగా ఈ ఎల్‌ఎంఎంలు సైబర్ సెక్యూరిటీ ముప్పులకు అతీతమేమీ కాదు. ఆరోగ్య రంగంలో వీటిని వాడితే రోగుల సమాచారం దుర్వినియోగమయ్యే అవకాశాలు ఎక్కువ.

ఆరోగ్య రంగంలో ఏఏ అంశాలకు ఎల్‌ఎంఎంలను వాడవచ్చునన్న విషయంపై డబ్ల్యూహెచ్‌ఓ ఒక స్థూల అంచనాకు వచ్చింది. వ్యాధి నిర్ధారణ, క్లినికల్ కేర్, లక్షణాలను పరిశీలించడం, చికిత్స, పరిపాలన, రోగుల వైద్య చరిత్రను అక్షరబద్ధం చేయడం వంటి పనులు... వైద్య, నర్సింగ్ శిక్షణ, శాస్త్రీయ పరిశోధన, మందుల అభివృద్ధి అన్న అంశాలకు మాత్రమే తగు జాగ్రత్తలతో ఎల్‌ఎంఎంలను వాడవచ్చునని సూచిస్తోంది. ఈ పనులన్నింటినీ ఎల్‌ఎంఎంలు చేస్తే ఆరోగ్య సిబ్బందిపై భారం అంతమేరకు తగ్గుతుంది. మరోవైపు ఓ కంపెనీ మెడికల్ ఎల్‌ఎంఎంను అభివృద్ధి చేసే పనిలో ఉంది. ఇది ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం, వైద్యపరమైన సమాచారాన్ని సంక్షిప్తీకరించడం, అన్నింటినీ కలిపి వైద్యులకు స్థూల నివేదిక ఇవ్వడం వంటి పనులు చేస్తుంది. ఇలాంటివి ఎక్కువైన కొద్దీ వైద్యుడికి, రోగికి మధ్య ఉన్న సంబంధాలు దెబ్బతింటాయి.

మరి ఏం చేయాలి? ఎల్‌ఎంఎంల వాడకాన్ని పూర్తిగా అడ్డుకోవడమైతే కాదు. వీటిని అభివృద్ధి చేసే సమయంలో వీలైనంత ఎక్కువ పారదర్శకత తీసుకురావడం ఒకటైతే... వాడకం కూడా బాధ్యతాయుతంగా ఉండేలా చూసుకోవడం మరొకటి. ఈ దిశగా ముందు ప్రభుత్వాలు ఆరోగ్య రంగంలో వినియోగానికి తలపెట్టిన ఎల్‌ఎంఎంల మదింపు, అనుమతుల కోసం నియంత్రణ సంస్థలను ఏర్పాటు చేసుకోవాలి. అలాగే ఏఐ వ్యవస్థల అభివృద్ధికి లాభాపేక్ష లేకుండా అందరికీ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలను సమకూర్చాలి. శక్తిమంతమైన కంప్యూటింగ్ వ్యవస్థలు, డేటా సెట్స్ అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేట్ వ్యక్తులూ వాడుకోగలిగితే తప్పు ఒప్పుల గురించి ఒక స్పష్టమైన అంచనా ఏర్పడుతుంది. ఆరోగ్య సేవలు, ఉత్పత్తులకు ప్రస్తుతం అన్వయిస్తున్న నైతిక, మానవ హక్కుల ప్రమాణాలను ఏఐ టెక్నాలజీలు, టూల్స్‌కు కూడా విస్తరించాలి. ఆరోగ్య, వైద్య అంశాలకు సంబంధించి భారీ స్థాయిలో ఎల్‌ఎంఎంలు విడుదలైన ప్రతిసారి ఏఐ టూల్స్, టెక్నాలజీలను కచ్చితంగా ఆడిట్ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలి. ఏఐతో వచ్చే లాభాలపై అతిగా అంచనాలూ పెట్టుకోవద్దు; రాగల ముప్పులను తక్కువ చేసి చూడనూ వద్దు.

వ్యాసకర్త సైన్స్ అంశాల వ్యాఖ్యాత
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

కానిచ్చేద్దురూ!



పాకిస్తాన్ సాధారణ ఎన్నికల్లో, కాదు ఎంపికల్లో ఎటూ జనాన్ని ఓట్లు వేయనీయడం లేదు. అలాంటప్పుడు ఆ 'ఫలితాలు' ఏవో వెల్లడించేస్తే పోతుంది దిగా! అనవసరంగా వాటికోసం ఎదురు చూడటం మాని, ఏవో 'విశ్లేషణలు' కానిచ్చేసి, ఇంకేదో పనికొచ్చే పనిలో పడిపోతాం కదా!

– సుశాంత్ సరీన్, ఫెలో

వెనక్కి వెళ్తున్నామా?



ఇప్పుడు ప్రభుత్వం మన పడక గదుల్లోకి రావొచ్చు. దాని అనుమతి లేకుండా కలిసి ఉంటున్నందుకు మనల్ని జైల్లో వేయొచ్చు. ఉత్తరాఖండ్ ఉమ్మడి పౌరస్మృతి బిల్లు తాలిబనీకరణ వైపుగా మనం ఎలా జారుతున్నామో చూపుతోంది. మన వ్యక్తిగత జీవితాలు ఇంకే మాత్రమూ మనవి కావు. అవి ప్రభుత్వానివి.

– వీర్ సంఘ్వీ, జర్నలిస్ట్


అదీ ఉద్దేశం



వాస్తవానికి, స్త్రీరాజ్యపు చట్టాలు రావడానికి కారణం 'సెలబ్రిటీ ఫెమినిస్టులు'. వాళ్లే సహజీవనాలను రిజిస్టర్ చేయాల్సిన పరిస్థితి తెచ్చారు. 'పెళ్లి పేరు మీద జరిపే శృంగారం = అత్యాచారం' కాబట్టే, రిజిస్టర్ చేసుకొమ్మని చెబుతున్నారు.

– అభిజిత్ అయ్యర్ మిత్రా, వ్యాఖ్యాత

దిద్దుబాటు అవసరం



ఒకవేళ ముస్లింలు తమను తాము సరిదిద్దుకుని, నిఖార్సయిన వాస్తవ ఇస్లాం ముఖాన్ని మనుషులకు చూపగలిగితే, మానవులందరూ ఇస్లాం వైపు ఆకర్షితులవుతారు.

– అయాతుల్లా అలీ ఖామేనీయీ
ఇరాన్ సుప్రీం లీడర్

దూరంగా, దగ్గరగా!



బాలీవుడ్‌లో ఒక రకమైన దశ నడుస్తోంది. పాపులర్ సినిమాలను చాలామంది జనాలు తమకు అన్వయించుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు. ఆ కథలన్నీ ఇంకేదో సమాంతర ప్రపంచంలో జరుగుతున్నట్టు అనిపిస్తున్నాయి. ఫలితంగా, జనాలు తమను తాము చూసుకోగలిగే కంటెంట్ ఉంటున్న ఓటీటీల వైపు మళ్లుతున్నారు.

– పర్మిందర్ సింగ్, వ్యాపారవేత్త

అంబేడ్కరుని విగ్రహం స్ఫూర్తితో...

ఇవ్వాళ ప్రపంచంలో ఎక్కువగా వినిపిస్తున్న పేర్లలో డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ పేరొకటి. ప్రపంచ రాజ్యాంగాలను చదివిన వ్యక్తిగా, ప్రపంచ మహా మేధావుల్లో ఒక్కరిగా, మహిళల హక్కుల ప్రదాతగా, ప్రపంచంలో ఎక్కువ విగ్రహాలు కలిగిన వ్యక్తిగా అంబేడ్కర్‌ను ఈ రోజు ప్రపంచం గుర్తిస్తోంది, చూస్తోంది. ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రతి మనిషికీ స్వేచ్ఛ, హక్కులు కల్పించిన వ్యక్తిగా, ప్రతి వ్యక్తికీ ఓటు హక్కు కోసం బ్రిటిష్ ప్రభుత్వంతోనే పోరాడిన మహనీయునిగా; దళిత, బహుజన, మైనారిటీ శూద్రుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకునిగా మన దేశంలో ఆయనకు పేరుంది. ఇలా బాబాసాహెబ్ అంబేడ్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది.



అంబేడ్కర్ ఆలోచనా విధానం నుంచి స్ఫూర్తి పొందిన ఏపీ ముఖ్యమంత్రి తన పరిపాలనలో ఆయన సూత్రాలను పొందుపరచారు. అలాగే ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర నడిబొడ్డున విజయవాడ పీడబ్ల్యూడీ గ్రౌండ్‌లో మొత్తం 206 అడుగులు ఎత్తు ఉన్న బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. దీనికి అదనంగా ఒక పెద్ద లైబ్రరీ, ఆయన చిత్ర పటాల ప్రదర్శనశాల, ఇంకా పార్క్ ఏర్పాటవుతున్నాయి.

రోజు రోజుకూ దేశంలో బాబా సాహెబ్ అంబేడ్కర్ స్ఫూర్తి మరింత విస్తరిస్తోంది. ఇది శుభ పరిణామం. ముఖ్యంగా విజయవాడలో నెలకొల్పిన భారీ అంబేడ్కర్ విగ్రహ స్ఫూర్తితో 100 మంది తెలుగు కవులు బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై అద్భుతమైన కవిత్వం రాశారు. ప్రతి కవితలో అంబేడ్కర్ వ్యక్తిత్వం తొణికిసలాడుతోంది. ఈ కవితలతో 'అన్‌టచ్‌బుల్ వారియర్' పేరుతో ఒక బృహత్ సంకలనం రూపుదిద్దుకొంది. దీంట్లో మహాకవులుగా కీర్తిపొందిన వారి నుంచి ఇప్పుడిప్పుడే రాస్తున్న కవుల వరకూ ఉన్నారు. ఇంతమంది కవులు బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై రాసిన మొదటి పుస్తకం ఇదే అని నేను అనుకుంటున్నాను.

ఈ కార్యానికి శ్రీకారం చుట్టింది తంగిరాల సోని. ఒకసారి కలిసి విజయవాడలో నెలకొల్పుతున్న ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం స్ఫూర్తితో 100 కవితల సంకలనం తీసుకుని వద్దాం అని నాకు చెప్పాగానే సరే అన్నాను. నా వంతుగా బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు ఈ సంకలనం ద్వారా కొంతైనా రుణం తీర్చుకున్నానని అనుకుంటున్నాను. ఇదిగో ఇప్పుడు ఈ 100 కవితల 'అన్‌టచ్‌బుల్ వారియర్' మన ముందుకు వచ్చింది. ఈ పుస్తకం ఈ రూపంలోకి తీసుకురావడానికి కారకులైన ప్రతి ఒక్కరికీ అభినందనలు.

– డా॥ మొండితోక అరుణ్ కుమార్, ఏపీ శాసనమండలి సభ్యులు
('అన్‌టచ్‌బుల్ వారియర్'కు రాసిన ముందుమాట సంక్షిప్త రూపం)

అంతర్జాల విద్వేష క్రీడ

అభిప్రాయం



కాత్యాయనీ విద్మహే

భిన్న మత, తాత్విక జీవన విధానాల పట్ల, భిన్నాభిప్రాయాల పట్ల సమాజంలో అసహనం నానాటికీ వ్యవస్థీకృతం అవుతూ హేయమైన రీతులలో వ్యక్తమవుతోంది. ఫాసిజం, అన్ని జీవితపార్శ్వాలనూ, మానవ సంబంధాలనూ విషపూరితం చేయడానికి కొన్ని సాంకేతిక సాధనాలను సమకూర్చుకుంటున్నది. అలాంటి వాటిలో ట్రోలింగ్ ఒకటి. సంప్రదాయ స్కాండినేవియా కథలలో 'ట్రోల్' అనేమాట కొండల మీదనో గుహలలోనో అసహ్యకరమైన చిత్రరూపాలతో ఉండే మాంత్రికశక్తి గల చిన్నా పెద్దా జీవులకు పేరు. జానపద మానవుల భావనాత్మక ఊహాత్మక సృజనశక్తి మూలం 'ట్రోల్'. మానవులలోని బలహీనతలతో ఆడుకొనే ఆ జీవులను వీరోచితంగా ఎదుర్కొని విజయం సాధించటం గురించిన కథలు అక్కడినుండే పుట్టాయి.

అదేమాట మానవ జీవితంలో నిశ్శబ్ద విప్లవాన్ని తెచ్చిన అంతర్జాలంలో వినియోగదారుల మధ్య మొదలైన వెక్కిరింపులు, వేధింపులతో కూడిన సంభాషణకు– దాని ప్రత్యేక స్వభావాన్ని బట్టి ట్రోల్ అనేమాట 1980ల నుండి వాడుకలోకి వచ్చింది. అల్లరి, దురుద్దేశం, తప్పుడు సమాచారం, ఆధార రహిత ఆరోపణలు, విద్వేషం, విధ్వంసం వంటి వాటితో రాను రాను హానికర ప్రక్రియగా మారిపోయింది. అసాంఘిక చర్య అయింది. అహం కేంద్రీకృత భావాలు, మోసం, విషయాలను తారుమారు చేసే ధోరణి, సానుభూతి రాహిత్యం, మొహమాటం లేకపోవటం; ఇతరులను మాటలతో, చేతలతో బాధపెట్టి ఆనందపడే తత్వం, విధ్వంసంలో సంతృప్తి– ట్రోలింగ్ కారకాలుగా గుర్తించబడ్డాయి.

పేరును, ముఖాన్ని దాచుకొని అంతర్జాలం వేదికగా ఆడే విద్వేష క్రీడ ట్రోలింగ్. ఇంటర్నెట్– మనిషి జీవితంలో, చదువులలో, వృత్తి, వ్యాపార వ్యవహారాలలో విడదీయరాని భాగమయిన తరువాత పిల్లల నుండి పెద్దల వరకూ ఏదొక సమయంలో, సందర్భంలో ట్రోల్ అవ్వడానికి అవకాశాలు ఎక్కువని ప్రపంచ వ్యాప్తంగా అధ్యయనాలూ, పరిశోధనలూ చెప్తున్నాయి. అందువల్ల భయానికి, మానసిక ఒత్తిడికి, అనారోగ్యాలకు గురవుతూ, ఒక్కొకసారి తమ జీవనరంగాల నుండి దూరమవుతూ ఒంటరితనంలోకి కుంగిపోతున్న వాళ్ళ గురించి ఆందోళన పడుతూనే... దానిని ఎదుర్కొని నిలబడటం గురించి హెచ్చరించాయి. వాటిని పట్టించుకోకపోవటం, స్పందించకపోవటమే మంచిదని చెప్పాయి. 'డోంట్ ఫీడ్ ది ట్రోల్' అన్నది సుప్రసిద్ధ ఉపదేశ వాక్యం.

ట్రోల్ మీద జరిగిన అధ్యయనాలలో ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి ఉన్నాయి. ఒకటి, భారతదేశపు పాత్రికే



యురాలు స్వాతి చతుర్వేది వ్రాసిన ' ఐ యామ్ ఎ ట్రోల్; ఇన్‌సైడ్ ది సీక్రెట్ వరల్డ్ ఆఫ్ ది బీజేపీస్ డిజిటల్ ఆర్మీ' (జనవరి 2017). రెండవది, ఆస్ట్రేలియా దేశపు పాత్రికేయురాలు జింజర్ గొర్మన్ రాసిన ట్రోల్ హంటింగ్; ఇన్‌సైడ్ ది వరల్డ్ ఆఫ్ ఆన్‌లైన్ హేట్ అండ్ ఇట్స్ హ్యూమన్ ఫాల్‌ఔట్' (ఫిబ్రవరి 2019). ఇద్దరూ స్వీయానుభవం నుండి విస్తృతంగా పరిశోధన చేసి రాసిన పుస్తకాలివి. ఈ పాత్రికేయులు ఇద్దరూ తమపై జరిగిన ట్రోలింగ్ గురించి చెప్పుకొనటంతో పాటు, దానికి కారణమైన వ్యవస్థల ఉనికిని గుర్తించి వివరించటంపై శ్రద్ధ పెట్టారు. అంతర్జాల గుండాల వెనుక, అశ్లీల రాతగాళ్ల వెనుక, అసత్యాలను సత్యాలుగా ప్రచారం చేసేవాళ్ళ వెనుక కేంద్ర అధికార రాజకీయపార్టీ ఉన్న దనీ, అది ముస్లిముల పట్ల విద్వేషాన్నీ; ప్రభుత్వ రాజకీయార్థిక విధానాల పట్ల, భిన్నాభిప్రాయం ఉన్నవాళ్ళ పట్ల అసహనాన్ని వెళ్లగక్కటానికీ అంతర్జాల సైన్యంతో ట్రోలింగులు జరిపిస్తున్నదని స్వాతి చతుర్వేది అనేక ఆధారాలతో నిర్ధారించి చెప్పింది.

జింజర్ గొర్మన్ ట్రోల్స్ చేయటానికి ప్రపంచమంతా విస్తరించిన వ్యవస్థీకృత సిండికేట్లు అంతర్జాతీయ నేరవ్యవస్థలతో కలగలిసి ఉన్నాయని నిరూపించింది. ట్రోలింగ్ వ్యక్తులనూ, భావజాల సమూహాలనూ ఉద్దేశించింది మాత్రమే కాదు. కార్పొరేట్ ప్రయోజనాలకు అంతర్జాలం నిర్మించిన విస్తృతమైన మార్కెట్ వ్యవస్థ కూడా ట్రోల్ వేదికే. అక్కడ ఆ యా ఉత్పత్తుల గురించి వినియోగదారులు చేసే సమీక్షలు, వ్యక్తం చేసే సందేహాలు, ఎగతాళి చేస్తూ చేసే వ్యాఖ్యలు కొనుగోలు దారులను పెంచటానికో, తగ్గించటానికో ఉపయోగపడతాయి. మార్కెట్ స్పర్థ ఇలాంటివాటిని పెంచి పోషిస్తుంది.

రాజకీయ ఆధిపత్యం కోసం ట్రోల్ సాధనం అవుతున్నదని మరచిపోకూడదు. ప్రతిపక్షపార్టీల ప్రతినిధులు కూడా ట్రోల్స్‌కు మినహాయింపు కాదు. అందువల్ల ట్రోల్ అన్నది నిరపేక్ష విషయం కాదనీ, రాజకీయ ప్రయోజనాలతో నిర్వహించబడుతూ ఆర్థిక ఆధిపత్యాన్ని కూడా స్థాపించగల వ్యవస్థ అనీ భావించవచ్చు. నానాటికీ సంక్లిష్టమవుతున్న ఆర్థిక, రాజకీయ ఆధిపత్య సంబంధాల, సంఘర్షణల నేపథ్యంలో ట్రోల్ ఒక అణచివేత సాధనంగా ముందుకు రావటం చూస్తాం. ఆ క్రమంలోనే సామాజిక రంగాలలోకి విస్తరిస్తున్న స్వతంత్ర భావాలు గల మహిళలు ట్రోల్ అవుతున్నారు. మగవాళ్లు మత, జాతి, రాజకీయ విశ్వాసాలకు ట్రోలవుతుంటే... స్త్రీలకు తరచు లైంగిక వేధింపులు, అవాంఛిత సెక్స్ మెసేజులు ఎదురవుతూ వుంటాయి. లైంగిక ప్రతీకలతో అవమానించటం, అగౌరవకరంగా చూడటం మహిళలు ఎదుర్కొనే అదనపు ఆరళ్ళు. వ్యక్తిగత జీవితం పబ్లిక్ చర్చకు పెట్టబడుతుంది. ట్రోల్స్ వాటంతటవి పుట్టవనీ, మనం నివసిస్తున్న సమాజ లక్షణాలే వాటిని ఉత్పత్తి చేస్తాయనీ జింజర్ అభిప్రాయపడటంలో ఆశ్చర్యం ఏముంది? ఈ నేపథ్యంలో 'ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక' (ప్రరవే), 'మలుపు ప్రచురణలు' కలిసి – ప్రశ్నించే స్త్రీల అనుభవ కథనాలతో 'ట్రోల్' పుస్తకాన్ని తీసుకు వస్తున్నాయి.

వ్యాసకర్త ప్రరవే తెలంగాణ కార్యదర్శి
(2024 ఫిబ్రవరి 10–11 తేదీలలో ఖమ్మంలో జరుగనున్న ప్రరవే ఏడవ మహాసభల సందర్భంగా)

జపమాల చేతబూని...

ఆంధ్రప్రదేశ్‌లోని విజ యవాడ నడిబొడ్డున గుణదల కొండపై 1923లో సిలువ, మేరీ మాత గుహలు నిర్మితమయ్యాయి. దక్షిణ భారతావనిలో తమిళనాడులో మహా ప్రసిద్ధమైన 'వెలాంగాణీ మాత' పుణ్యక్షేత్రం తరువాత, ఈ గుణదల మాత పుణ్య క్షేత్రమే అంతటి ప్రసిద్ధి చెందినదిగా భావిస్తారు. ప్రతి ఏడాదీ ఫిబ్రవరి 9వ తారీఖు నుంచి 11వ తారీఖు వరకూ ఇక్కడ మేరీమాత ఉత్సవాలు జరుగుతాయి. దాదాపు అన్ని రాష్ట్రాల నుంచీ లక్షలాది భక్తులు వస్తారు.



మేరీ మాత అంటే కతోలిక (కేథలిక్) క్రైస్తవులే గుర్తుకు వస్తారు. క్రీస్తును తన కన్యత్వంలో నుంచి పవిత్రాత్మ ప్రభావంతో కన్నట్టి ఒక తల్లిలా వారు మేరీ మాతను గౌరవిస్తారు. క్రీస్తును గానీ, శిష్యుల్ని గానీ జీవితాంతం అంటి పెట్టుకొని వారికి తోడుగా నీడగా నిలిచిన ఒక మహా స్త్రీమూర్తి , మేరీ మాత! సాక్షాత్తు దేవాధి దేవుడే సాతానుతో 'స్త్రీ సంతానానికి నీకు మధ్య వైరం జరుగుతూనే ఉంటుంది' అని సూచించిన ఆ స్త్రీమూర్తి ఈ మేరీ మాతయే. ఈ కారణాల వల్ల ఒక తల్లిలా మేరీ మాతను అత్యున్నతంగా గౌరవిస్తారు భక్తులు. మరియ మాత ముందు మోకరిల్లి జపం చేస్తారు. 53 పూసలతో జపదండలు చేతిలో ఉంచుకొని పూజకు ముందు జపాలు చేస్తారు. ప్రతి పూసలోనూ క్రీస్తు జీవన సంఘటనల్ని స్మరించుకొంటారు. మోకరిల్లినది మరియమాత ముందు! స్మరించేది మాత్రం క్రీస్తు సంఘటనలు!! ఇవేవీ పూజలు మాత్రం కావు. అయితే దేవునికి గురువులు దివ్య బలి పూజలు సమర్పిస్తారు. ఈ పూజలో క్రీస్తు జీవనం, ఆయన లక్ష్యం పూర్తిగా మరోసారి దర్శింపబడతాయి. ఏ మతానికైనా ఒక విశ్వాసం అనేది ఆత్మబలం. అటువంటి ఆత్మ, ఆత్మీయతలతోనే పూజలూ, మతోత్సవాలూ జరుగుతూ ఉంటాయి. ప్రజలకు ఒకానొక ప్రశాంతత కలిగిస్తాయి.

– డా॥ బెర్నార్డ్ రాజు డి. । 98667 55024
(నేటి నుంచి గుణదల మాత శత వసంతోత్సవాలు)

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** బ.చతుర్దశి ఉ.7.48వరకు, తదుపరి అమావాస్య తె.5.43 వరకు, తదుపరి మాఘ శు.పాడ్యమి, **నక్షత్రం:** శ్రవణం రా.12.30 వరకు, తదుపరి ధనిష్ఠ, **వర్జ్యం:** తె.4.17 నుండి 5.46 వరకు (తెల్లవారితే శనివారం), **దుర్ముహూర్తం:** ఉ.8.51 నుండి 9.34 వరకు, తదుపరి ప.12.35 నుండి 1.21 వరకు, **అమృతఘడియలు:** ప.2.40 నుండి 4.10 వరకు; **రాహుకాలం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **యమగండం:** ప.3.00 నుండి 4.30 వరకు, **సూర్యోదయం:** 6.35, **సూర్యాస్తమయం:** 5.54.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

నేటి నుంచి గుణదల మేరీమాత ఉత్సవాలు


ముస్తాబవుతున్న స్వాగత ద్వారం

గుణదల/రైల్వేస్టేషన్(విజయవాడ తూర్పు/పశ్చిమ): క్రైస్తవ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన గుణదల మేరీమాత ఉత్సవాలు నేటి నుంచి ఘనంగా ఆరంభంకానున్నాయి. ఈనెల 9, 10, 11 తేదీల్లో జరిగే ఈ తిరునాళ్లకు దేశంలోని అనేక ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు. వీరి సౌకర్యార్థం పుణ్యక్షేత్రంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. కొండ దిగువన ఉన్న బిషప్ గ్రాసీ పాఠశాల ప్రాంగణంలో తొలి సమిష్టి దివ్యబలి పూజతో ఈ ఉత్సవాలు మొదలవుతాయి. పలు ప్రభుత్వ శాఖల అధికారు ల సహకారంతో పుణ్యక్షేత్ర గురువులు తిరునాళ్లను సజావు గా నిర్వహించను న్నారు. భక్తు లు లక్షలాదిగా తరలి వచ్చి మరియ మాతను దర్శించుకుని దీవెనలు పొందాలని గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు.

నాలుగు రైళ్లకు రామవరప్పాడులో నిమిషం హాల్టింగ్

ఈ ఉత్సవాల కోసం రైల్వేశాఖ నేటి నుంచి మూడు రోజుల పాటు రామవరప్పాడు రైల్వేస్టేషన్‌లో పలు రైళ్లకు ఒక నిమిషం హాల్టింగ్ సదుపాయం కల్పించింది. పూరి–తిరుపతి (17479), బిలాస్‌పూర్–తిరుపతి (17481) ఎక్స్ ప్రెస్ రైళ్లు మధ్యాహ్నం 12.04 గం.లకు రామవరప్పాడు చేరుకుని 12.05 గం.లకు బయలుదేరతాయి. తిరుపతి–పూరి (17480), తిరుపతి–బిలాస్‌పూర్ (17482) రైళ్లు సాయంత్రం 6.44 గం.లకు రామవరప్పాడు చేరుకుని, తిరిగి 6.45 గం.లకు బయలుదేరతాయి.

ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం, వేమవరం గ్రామము, గుడ్లవల్లేరు మండలం, కృష్ణాజిల్లా, దేవాలయమునందు కాల్షైన్ మండపం నిర్మించుటకు రూ. 90.00 లక్షలకు టెండరు పిలువుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్‌సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.
కార్యనిర్వాహణాధికారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు **రూ.300.00 లక్షల** విలువ గల 1 ఒక పి.హెచ్.సి.బిల్డింగ్ గుంటూరు జిల్లాలో పెదనందిపాడు నందు నిర్మాణము కొరకు నిట్ నెం. SE/(R&B)/GNT/B4/2023-24, తేది : 02.02.2024 ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది :23.02.2024 మ.3.30 గం.వరకు.
సం/- పర్యవేక్షక ఇంజినీర్ (ర.భ) వలయము, గుంటూరు
DIPR RO No.12860/CL/Advt/1/1/2021-22, Dt: 08.02.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.100-103/DB/ATO/2023-24 తేది: 06.02.2024
NTR జిల్లాలో వివిధ గ్రాంట్ల క్రింద **రూ. 150.00 లక్షల** అంచనా వ్యయంతో 4 బిల్డింగ్ పనుల కోసం ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 09.02.2024 నుండి. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 23.02.2024 మ.3 గం. వరకు. తదుపరి వివరాలకు దర్శించండి: www.tender.apeprocurement.gov.in, ఫోన్: 9346424446
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, PRI డివిజన్, విజయవాడ
DIPR RO No.12874/CL/Advt/1/1/2021-22, Dt: 08.02.2024

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ పద్మావతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్ (SPICH), శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్, S.V. ప్రాణదాన ట్రస్ట్
Roc No. TTD-117021 (31)/21/2024-SPCHC ప్రకటన నం. 01/2024 తేది:08-02-2024
12-02-2024న వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్
1). కంట్రోలర్ ఆఫ్ డైరెక్టర్, శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్, TTD, తిరుపతి పరిధిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన మరియు వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్ విధానంలో పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ మరియు డ్యూటీ మెడికల్ ఆఫీసర్ ఉద్యోగం కోసం అర్హత గల హిందూ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 2). దిగువ తెలిపిన షెడ్యూల్‌లో వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్‌కు హాజరు కావాలని అభ్యర్థులను కోరడమైనది: 1) పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ / పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్-02 ఉద్యోగాలు. 2) డ్యూటీ మెడికల్ ఆఫీసర్-02 ఉద్యోగాలు - 12-02-2024న మ.3.00 గం.నుండి సా. 4.00 గం. వరకు కాన్ఫరెన్స్ హాల్, శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్, TTD, తిరుపతి వద్ద. మరిన్ని వివరాల కోసం http://www.tirumala.org ను దర్శించండి.
Roc No.PR4/13963/Adv.No.371/PRO/2024, Dt: 08.02.2024
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.41/MDR-CMO work/ENC(MDR)/2023-24 తేది: 07.02.2024
MDR-CMO పని అంటే శ్రీ సత్యసాయి జిల్లాలో హై ఇంపాక్ట్ రోడ్ - 1 నం. మరియు కృష్ణా జిల్లాలో MDR ఫ్లాన్ పని - 1 నం. కోసం ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను మరియు తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అంటే www.apeprocurement.gov.in నుండి 09.02.2024 మ.3 గం. నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 23.02.2024 మ.3.00 గం. వరకు.
సం/- ఇంజినీర్-ఇన్-చీఫ్ (R&B), MDRs
DIPR RO No.12881/CL/Advt/1/1/2021-22, Dt: 08.02.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 12/టి.ఓ./2023-24, తేది: 07.02.2024
పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ గ్రాంట్ల నందు 17 పనులకు అంచనా విలువ: రూ.126.06 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరణ తేది: 09.02.2024 నుండి 24.02.2024 మ.3.00 గం.వరకు. తదుపరి వివరాలను www.tender.apeprocurement.gov.in లో పొందవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, పంచాయతీరాజ్ (ఐ) డివిజన్, నరసాపురము
DIPR RO No.12886/CL/Advt/1/1/2021-22, Dt: 08.02.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.16-17/ 2023-24/EOSE/ గి.సం/నెల్లూరు/డివి, తేది: 06-02-2024
ప్రకాశం జిల్లా పి.దోర్నాల & వై.పాలెం మండలాలలో బహుళ ప్రయోజన భవనాల నిర్మాణ పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. **2 పనులకు అంచనా విలువ: రూ. 120.00 లక్షలు.** టెండరు షెడ్యూల్ ప్రారంభ తేది: 09.02.2024, సా.4.00 గం. తరువాత. వివరాలను http://www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజినీర్, (ఎక్స్-అఫీషియో), గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగము, నెల్లూరు
DIPR RO No.12872/CL/Advt/1/1/2021-22, Dt: 08.02.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం.28/2023-24, నిట్ నెం.129 నుండి 134, తేది: 06.02.2024
గుంటూరు పరిధిలోని వివిధ నియోజకవర్గములలో 6 పనులకు అంచనా విలువ: రూ.2673.00 లక్షలతో పి.యమ్.జి.యస్.వై. బ్యాచ్-1 గ్రాంట్ క్రింద మంజూరైన పనులకు టెండర్లు 09.02.2024 నుండి ఇ-ప్లాట్‌ఫామ్ ద్వారా కోరబడుచున్నవి. తదుపరి వివరముల కొరకు www.pmgsytendersap.gov.in నందు చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజినీర్, పంచాయతీరాజ్ సర్కిల్, గుంటూరు
DIPR RO No.12877/CL/Advt/1/1/2021-22, Dt: 08.02.2024

AMARAVATI SMART AND SUSTAINABLE CITY CORPORATION LIMITED
Lenin Center, Governorpet, Vijayawada - 520002 (A.P.)
NIT No. MAU72-PRJ0AICC/1/2023-PPRJ-MAU72/2nd Call Dated: 08/02/2024
E Procurement Tender Notice (Second Call)
Tender cum-Reverse Auctioning or Reverse Tendering
Name of Work : "Providing Networking works and furniture for the proposed Amaravati Integrated Command Control Center (AICCC) at Kondamarajupalem, Amaravati, Guntur – Estimate Amount: Rs. 4,94,50,000/-.
The bid can be downloaded on AP e-procurement portal from **09.02.2024** to **23.02.2024** up to **14.00Hrs.** Due date for submission of Bid **23.02.2024** up to **15.00 Hrs**, Technical bid opening **23.02.2024 @16.00Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in https://assccl.ap.gov.in** and **www.crda.ap.gov.in.**
Sd/- MD & CEO
ASSCCL, Vijayawada

aptdc **ANDHRA PRADESH TOURISM DEVELOPMENT CORPORATION LIMITED**
#55-17-2 to 4, 5th Floor, Stalin Building, Autonagar, VIJAYAWADA-7. E-mail : engg@aptdc.in
"e" PROCUREMENT NOTICE
Tender Notice No. 20/SE/Engg/APTDC/2023-24, Dt: 08-02-2024
Name of the Works: APTDC Limited is inviting bids for the works (1) Procurement, Supply and Installation of Furniture for various Haritha Hotels and Haritha Resorts in Visakhapatnam Hub, **Est. Rs.840.00 lakhs.** (2) Procurement, Supply and Installation of Furniture for various Haritha Hotels and Haritha Resorts in Kakinada Hub, Vijayawada hub and Tirupath Hub, **Est.Rs.984.10 lakhs.** (3) Procurement, Supply and Installation of Furniture for various Haritha Hotels and Haritha Resorts in Ananthapuram Hub, **Est. Rs. 911.30 lakhs.** (4) Development of Basic tourist amenities near Maddileti Narasimha Swamy Temple, R.S Rangapuram at Bethamcherla Mandal in Kurnool District, **Est. Rs. 600.00 lakhs.** The details can be seen at **www.apeprocurement.gov.in**, for further clarification please contact on 98480 07026.
Sd/- Sri K. Kanna Babu, I.A.S., Managing Director.

ANDHRA PRADESH POWER GENERATION CORPORATION LIMITED
APGENCO
VIDYUTH SOUDHA :: VIJAYAWADA
Tender Notices
APGENCO invites quotations for entrusting the work in various Locations of Corporate Office, APGENCO, for a period of 24 months (i.e. from 01.04.2024 to 31.03.2026) through APGENCO e-procurement platform for the following tenders:
1) NIT No.610001481/JS(Per)/2024, Dt.08.02.2024 - 30 Nos. Data Entry Operators for Estimated value of Work Rs.2,70,90,898.00
2) NIT No.610001480/JS(Per)/2024, Dt.08.02.2024 - 42 Nos. Office Subordinates for Estimated value of Work Rs.3,00,09,929.28
Schedule available date and time: 08.02.2024, 15.00 Hrs.
Bid submission closing date and time: 28.02.2024, 16.00 Hrs
For further details visit website : www.apgenco.gov.in & (https://etender.apgenco.gov.in/irj/portal).
DIPR RO No.2691PP/CL/Advt/1/1/2021-22, Dt:08-02-2024

ప్రొద్దుటూరు పురపాలక సంఘము
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు నెం.208/2023-24/E1, Dt: 08.02.2024
ఆర్.ఓ.సి.నెం: 1882/2019-ఇ1, **తేది: 08.02.2024**
ప్రొద్దుటూరు పురపాలక సంఘము - రూ. 200.00 లక్షలతో ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని టౌరసానిపల్లె రోడ్డు నుండి మదూరు ఛానల్ (గోపీ రైస్‌మిల్ రోడ్డు) వరకు క్రొత్త విశాలమైన సిసి రోడ్డును ఏర్పాటు చేయుటకు అర్హులైన వారి నుండి టెండర్లు ఆన్‌లైన్‌లో పిలువడమైనది. షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 09.02.2024 ఉ॥ 10.00 గంటల నుండి, షెడ్యూలు డౌన్‌లోడింగ్ ఆఖరి తేది: 24.02.2024 మ॥ 3.00 గంటల వరకు, షెడ్యూలు స్వీకరించుటకు ఆఖరి తేది: 24.02.2024 మ॥ 3.30 గంటల వరకు, ప్రీ క్వాలిఫికేషన్ / టెక్నికల్ బిడ్స్ తెరచు తేది మరియు సమయము: 24.02.2024 మ॥ 3.31 గంటలకు, కమర్షియల్ బిడ్ తెరచు తేది: 27.02.2024 ఉ॥ 11.00 గం॥లకు, టెక్నికల్ క్వాలిఫికేషన్ బిడ్ తేది: 29.02.2024 ఉ॥ 11.00 గం॥లకు. అర్హత ప్రమాణాలు, నియమ నిబంధనలు తదుపరి వివరముల కొరకు www.apeprocurement.gov.in నందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును. కాంటాక్ట్ సెల్ నెం. 9849908181 - మున్సిపల్ ఇంజినీర్, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఆఫీసు ఫోన్ నెం. 08564 - 251047-ప్రొద్దుటూరు మున్సిపాలిటీ, ప్రొద్దుటూరు.
సం/- కమిషనర్, ప్రొద్దుటూరు పురపాలక సంఘము

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
PUB/0122
2024 మార్చి & ఏప్రిల్ నెలల కోసం ఇ-వేలం కార్యక్రమం

తేది	డివిజన్/డిపో
2024 మార్చి ఇ-వేలం	
01.03.24	గుంతకల్, గుంటూరు
04.03.24	నాందేడ్, లాలాగూడ
05.03.24	సికింద్రాబాద్, తిరుపతి
06.03.24	రాయనపాడు, హైదరాబాద్
07.03.24	విజయవాడ
11.03.24	గుంతకల్, గుంటూరు
12.03.24	నాందేడ్, లాలాగూడ
13.03.24	సికింద్రాబాద్, తిరుపతి,
14.03.24	రాయనపాడు,
15.03.24	విజయవాడ, హైదరాబాద్, గుంతకల్, గుంటూరు, హైదరాబాద్, నాందేడ్, సికింద్రాబాద్, లాలాగూడ, రాయనపాడు, తిరుపతి
18.03.24	గుంతకల్, గుంటూరు
19.03.24	నాందేడ్, లాలాగూడ
20.03.24	సికింద్రాబాద్, తిరుపతి
21.03.24	రాయనపాడు, హైదరాబాద్
22.03.24	విజయవాడ
26.03.24	గుంతకల్, గుంటూరు
27.03.24	విజయవాడ, హైదరాబాద్, గుంతకల్, గుంటూరు, హైదరాబాద్, నాందేడ్, సికింద్రాబాద్, లాలాగూడ, రాయనపాడు, తిరుపతి
28.03.24	విజయవాడ, హైదరాబాద్, గుంతకల్, గుంటూరు, హైదరాబాద్, నాందేడ్, సికింద్రాబాద్, లాలాగూడ, రాయనపాడు తిరుపతి
2024 ఏప్రిల్ ఇ-వేలం	
తేది	డివిజన్/డిపో
01.04.24	నాందేడ్
02.04.24	గుంటూరు
03.04.24	గుంతకల్
04.04.24	సికింద్రాబాద్
05.04.24	హైదరాబాద్
08.04.24	విజయవాడ
10.04.24	లాలాగూడ
12.04.24	రాయనపాడు
15.04.24	తిరుపతి
16.04.24	నాందేడ్
18.04.24	గుంటూరు
19.04.24	గుంతకల్
22.04.24	సికింద్రాబాద్
23.04.24	హైదరాబాద్
24.04.24	విజయవాడ
25.04.24	లాలాగూడ
26.04.24	రాయనపాడు
29.04.24	తిరుపతి
30.04.24	నాందేడ్

A0144 ప్రిన్సిపాల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్
తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
PUB/0124
ఇ-వేలం నోటీస్ నం. BZA-14-2023-24, తేది : 05.02.2024
విజయవాడ డివిజన్‌లో పార్కింగ్, NFR పే అండ్ యూజ్/క్లోక్ రూమ్ & మల్టీపర్పస్ స్టాల్ కాంట్రాక్టర్ల ప్రదానం కోసం IREPS: **www.ireps.gov.in** లోని 'ఇ-ఆక్షన్ లీజింగ్' మాడ్యూల్ ద్వారా ఇ-వేలం కోసం పద్దెనిమిది సంవత్సరాల వయసు పైబడిన భారత జాతీయులు మరియు కంపెనీలు/సంస్థలను భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు కోరుతున్నారు.
క్ర.సం. : 01 **కాంట్రాక్ట్ రకము** : పార్కింగ్. **వేలంలో ఆఫర్ చేసిన లాట్ల సంఖ్య** : విజయవాడ, భీమవరం టౌన్, పెదన, నిడుద్రోలు, చిలకలపూడి, గోదావరి & చిట్టగుంట రైల్వే స్టేషన్లు (07 స్టేషన్లు) వద్ద పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు. **వేలం షెడ్యూలు తేది మరియు ప్రారంభ సమయం** : 15.02.2024న 11.00 గం.
క్ర.సం. : 02 **కాంట్రాక్ట్ రకము** : అడ్వర్టైజింగ్. **వేలంలో ఆఫర్ చేసిన లాట్ల సంఖ్య** : ట్రైన్ నం. 12717/18, 12775/76, 12711/12లపై అడ్వర్టైజింగ్ హక్కులు. **వేలం షెడ్యూలు తేది మరియు ప్రారంభ సమయం** : 17.02.2024న 11.00 గం.
క్ర.సం. : 03 **కాంట్రాక్ట్ రకము** : ఇతర NFR. **వేలంలో ఆఫర్ చేసిన లాట్ల సంఖ్య** : 1) విజయవాడ వద్ద హెల్త్ కియోస్క్ ఏర్పాటు, ఆపరేట్ చేయుట మరియు నిర్వహణ 2) రాజమండ్రి వద్ద బ్యాటరీ ఆపరేటెడ్ కార్ల ఏర్పాటు చేయుట మరియు ఇరవైనాలుగు గంటలు ఆపరేట్ చేయుట 3) విజయవాడ పార్సిల్ ఆఫీస్ వద్ద టూ వీలర్ ప్యాకింగ్ & అన్‌ప్యాకింగ్ మరియు ఇతర పార్సిల్ ప్యాకింగ్ సర్వీస్ 4) ఒంగోలు, కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ల వద్ద & విజయవాడ లోని సత్యనారాయణపురం రైల్వే ఎంప్లాయి కాలనీ సమీపాన రైల్వే భూమిపై రైల్ కోచ్ రెస్టారెంట్లు ఏర్పాటు చేయుట, ఆపరేషన్ మరియు నిర్వహణ (3 ప్రదేశాలు). **వేలం షెడ్యూలు తేది మరియు ప్రారంభ సమయం** : 17.02.2024న 12.00 గం.
క్ర.సం. : 04 **కాంట్రాక్ట్ రకము** : పే & యూజ్. **వేలంలో ఆఫర్ చేసిన లాట్ల సంఖ్య** : ఏలూరు, గోదావరి, కాకినాడ పోర్ట్, భీమవరం జంక్షన్, నిడదవోలు, మచిలీపట్నం & కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ల (07 స్టేషన్లు) వద్ద పే అండ్ యూజ్ టాయిలెట్లు మరియు విజయవాడ & సామర్లకోట రైల్వే స్టేషన్ల (02 స్టేషన్లు) వద్ద క్లోక్ రూమ్ కాంట్రాక్టులు. **వేలం షెడ్యూలు తేది మరియు ప్రారంభ సమయం** : 17.02.2024న 15.00 గం.
క్ర.సం. : 05 **కాంట్రాక్ట్ రకము** : MPS. **వేలంలో ఆఫర్ చేసిన లాట్ల సంఖ్య** : విజయవాడ (విభిన్న ప్లాట్‌ఫామ్‌లు), ఒంగోలు, చీరాల, గూడూరు, తుని & తెనాలి రైల్వే స్టేషన్ల (9 స్టాల్స్) వద్ద మల్టీపర్పస్ స్టాల్స్. **వేలం షెడ్యూలు తేది మరియు ప్రారంభ సమయం** : 21.02.2024న 11.00 గం.
పైన తెలిపిన ఇ-వేలం తేదీలపై టైమ్ స్లాట్స్ IREPS దరఖాస్తు (www.ireps.gov.in) లోని ఇ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయి. తదనుగుణంగా గమనించి వేలంలో పాల్గొనగలరు.
A0146 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

ఈ-క్రాప్‌తో అన్నదాతలకు భరోసా

జియో ఫెన్సింగ్ ఆధారంగా ఈ-క్రాప్ నమోదు

ఇప్పటికే 37.02 లక్షల ఎకరాల్లో పంటల నమోదు పూర్తి

15వ తేదీలోగా ఈ-క్రాప్, ఈకేవైసీ పూర్తి చేయాలని లక్ష్యం

ఈ-క్రాప్ ప్రామాణికంగానే సంక్షేమ ఫలాలు

సాక్షి, అమరావతి: రబీ సీజన్‌లో ఈ-క్రాప్ నమోదు వేగంగా సాగుతోంది. రైతులు వారి పొలాల్లో ఏ పంటలు సాగు చేస్తున్నారనే వివరాలను వ్యవసాయ శాఖ నమోదు చేస్తోంది. ఈ-క్రాప్ ప్రామాణికంగానే రైతులకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తోంది. దీంతో పంటలు వేసిన ఒక్క రైతును కూడా వదలకుండా.. రాష్ట్రంలోని ప్రతి ఎకరాలో ప్రతి పంటనూ నమోదు చేయడమే వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో రబీ సాధారణ విస్తీర్ణం 55.95 లక్షల ఎకరాలు కాగా.. ఇప్పటివరకు 38.25 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేశారు. వెబ్‌ల్యాండ్, సీసీఆర్సీ డేటాతోపాటు జియో ఫెన్సింగ్ ఆధారంగా డిసెంబర్‌లో ఈ-క్రాప్ నమోదుకు వ్యవసాయ శాఖ శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు 37,02,031 ఎకరాల్లో పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేశారు. ఇందులో 34,21,189 ఎకరాల్లో వీఏఏలు, 31,86,682 ఎకరాల్లో వీఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా పూర్తి చేశారు. ఇప్పటివరకు 20,06,326 ఎకరాలకు సంబంధించి రైతుల ఈకేవైసీ (వేలిముద్రలు) నమోదు పూర్తయింది.

జియో ఫెన్సింగ్ ద్వారా హద్దుల గుర్తింపు

నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసీ) సౌజన్యంతో ప్రత్యేకంగా డిజైన్ చేసిన యాప్‌లో ఆధార్, వన్ బీ, జాతీయ చెల్లింపుల సహకార సంస్థ (ఎన్పీసీఐ), ఆధార్‌తో లింక్ అయిన బ్యాంక్ ఖాతా వివరాలు, ఫోన్ నంబర్, సీసీఆర్సీ కార్డుల వివరాలను నమోదు చేస్తున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత జియో ఫెన్సింగ్ ద్వారా సరిహద్దులు నిర్ధారించి, రైతు ఫొటోను ఆర్బీకే సిబ్బంది అప్‌లోడ్ చేస్తున్నారు. గిరి భూమి వెబ్‌సైట్‌లో నమోదైన వివరాలు ఆధారంగా అటవీ భూముల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేస్తున్నారు. మరోవైపు పంటసాగు హక్కు పత్రం (సీసీఆర్సీ) కలిగిన రైతులతోపాటు సీసీఆర్సీ కార్డుల్లేని రైతుల వివరాలను కూడా నమోదు చేస్తున్నారు. పొలం ఖాళీగా ఉంటే నో క్రాప్ జోన్ అని, రొయ్యలు, చేపల చెరువులుంటే ఆక్వా కల్చర్ అని, వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తుంటే నాన్ అగ్రిల్యాండ్ యూజ్ అని నమోదు చేసి లాక్ చేస్తున్నారు. డూప్లికేషన్‌కు తావులేకుండా ఈ-ఫిష్ డేటాతో ఇంటిగ్రేట్ చేశారు. జిరాయితీ, పట్టాదార్, అసైన్డ్, ఆర్ఓఎఫ్ఆర్, ఎండోమెంట్, వక్ఫ్, ఈనాం, లంక, సీజేఎఫ్ఎస్, మిగులు, ఆక్రమిత తదితర కేటగిరీల కింద గుర్తించిన ప్రభుత్వ భూముల్లో సాగవుతున్న ఆహార, నూనె గింజలు, పశుగ్రాసం, పంటలు, పండ్ల తోటలు, సుగంధ ద్రవ్యాలు, కూరగాయలు, పూలు, మల్బరీ పంటలను నమోదు చేశారు. ఈకేవైసీ నమోదు ప్రక్రియ పూర్తి కాగానే ప్రతి రైతుకు రసీదు అందించే ఏర్పాటు చేశారు.



పారదర్శకంగా నమోదు



ఈ-క్రాప్‌ను పారదర్శకంగా నమోదు చేయడంతోపాటు ఈకేవైసీ నమోదు ప్రక్రియను ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించాం. సోషల్ ఆడిట్ కోసం 21 నుంచి 28వ తేదీ వరకు ప్రాథమిక ఈ క్రాప్ జాబితాలను ప్రదర్శిస్తాం. మార్చి 1 నుంచి 4వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించి.. మార్చి 6న తుది జాబితాలను ఆర్బీకేల్లో ప్రదర్శిస్తాం. ఈ-క్రాప్ నమోదు ప్రామాణికంగానే సంక్షేమ ఫలాలు అందుతాయి. అందువల్ల ప్రతి రైతు వారు సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలి.

– గెడ్డం శేఖర్‌బాబు, ఇన్‌చార్జి కమిషనర్, వ్యవసాయ శాఖ

సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం

మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు


సామాజిక మహాశిల్పాన్ని సందర్శించిన రావెల

గాంధీనగర్ (విజయవాడసెంట్రల్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అతి ఎత్తయిన విగ్రహం, స్మృతివనం ప్రపంచంలోనే ఓ చరిత్ర అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రావెల కిషోర్‌బాబు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనాన్ని గురువారం ఆయన సందర్శించారు. రావెల మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ బాటలో పయనిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు, సంఘాలు, వ్యక్తులు అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారని, అయితే సీఎం వైఎస్ జగన్ అంబేడ్కర్ కలలుగన్న సమసమాజ స్థాపనకు నడుం బిగించారని చెప్పారు. వివిధ ప్రజాసంక్షేమ పథకాలను రూపొందించి.. అమలు చేస్తూ రూ.2.50లక్షల కోట్లకు పైగా లబ్ధిదారులకు నేరుగా అందజేశారని, ఇదే బాబా సాహెబ్ అంబేడ్కర్ కోరుకున్నారన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, వైద్య రంగాల్లో అసమానతలు తొలగాలనే.. వైఎస్ జగన్ ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. రాబోయే రోజుల్లో అంబేడ్కర్ ఆశయాలు కొనసాగాలంటే జగనే మళ్లీ సీఎంగా ఉండాలని పిలుపునిచ్చారు.

16 నుంచి శ్రీశైలంలో మహాకుంభాభిషేకం

- ఐదేళ్లుగా వాయిదా పడుతున్న కుంభాభిషేకం
- హైకోర్టు ఆదేశాలతో ముహూర్తం ఖరారు


ముస్తాబవుతున్న మల్లికార్జున స్వామి గర్భాలయం

శ్రీశైలం టెంపుల్: శ్రీశైలంలో ఈ నెల 16–21 వరకు మహాకుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఈ క్రతువు జరిపించాలని ఆలయాధికారులు భావించినా పలు కారణాలతో ఐదేళ్లుగా వాయిదా పడుతూ వచ్చింది. గతేడాది కుంభాభిషేకంతో పాటు శివాజీ గోపురానికి కూడా కలశ ప్రతిష్ఠాపన నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. కుంభాభిషేక పనులు కూడా సిద్ధం చేసినా అనుకోని విధంగా వాయిదా పడింది. ఆ తరువాత ఓ హిందూ ధార్మిక సంస్థ పేరుతో కుంభాభిషేక నిర్వహణపై హైకోర్టుకు వెళ్లారు. కుంభాభిషేకాన్ని ఈ నెల 16– 21 వరకు నిర్వహించాలని హైకోర్టు సూచించడంతో అధికారులు కుంభాభిషేకానికి ఏర్పాట్లు ముమ్మరం చేశారు. మల్లికార్జున స్వామి గర్భగుడి, ఆలయంలో ఉన్న 4 గోపురాలతో పాటు అమ్మవారి ఆలయం వద్దనున్న గోపురానికి, ఉపాలయాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. శిథిలావస్థకు చేరి కూలిపోయిన శివాజీ గోపురాన్ని దేవస్థానం పునఃనిర్మించింది. 2018లో ఈ నిర్మాణం పూర్తయినప్పటికీ ఇంతవరకు కలశ ప్రతిష్ఠాపన జరగలేదు. ఐదేళ్లుగా కలశ ప్రతిష్ఠాపనకు గోపురం నోచుకోలేదు. కుంభాభిషేకం నిర్వహణ సమయంలోనే కలశ ప్రతిష్ఠాపన, కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో డి.పెద్దిరాజు తెలిపారు.

పొగమంచుతో విమానాల ల్యాండింగ్‌కు ఇబ్బందులు



గన్నవరం: పొగమంచు ప్రభావంతో గన్నవరం విమానాశ్రయంలో విమానాల ల్యాండింగ్‌కు గురువారం ఇబ్బందులు ఎదురయ్యాయి. తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు విమానాశ్రయం రన్‌వే ప్రాంతాన్ని కప్పివేసింది. దీంతో రన్‌వేపై దిగేందుకు విజిబులిటీ లేకపోవడంతో ఉదయం న్యూఢిల్లీ, హైదరాబాద్, చెన్నై నుంచి వచ్చిన 4 విమానాలు అరగంట పాటు గాలిలో చక్కర్లు కొట్టాయి. పొగమంచు ప్రభావం తగ్గిన అనంతరం సురక్షితంగా రన్‌వేపై విమానాలు ల్యాండ్ అయ్యాయి.

నేడు విశాఖలో నేషనల్ స్కిల్ కాంక్లేవ్-2024

- వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోనున్న ఏపీఎస్ఎస్‌డీసీ
- 40 భాషల్లో గ్లోబల్ ఎడ్యుకేషన్
- 70 శాతం మహిళలకు భాగస్వామ్యం

సాక్షి, విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ 4.0 పేరుతో నేషనల్ స్కిల్ కాంక్లేవ్–2024 విశాఖలో ప్రారంభం కానుంది. శుక్రవారం రుషికొండ రాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగే ఈ సదస్సుకి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునతో పాటు పారిశ్రామికవేత్తలు, వివిధ రాష్ట్రాల స్కిల్ డెవలప్‌మెంట్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇటీవల ప్రభుత్వం ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీలోని థండర్‌బర్డ్ స్కూల్ ఆఫ్ గ్లోబల్ మేనేజ్‌మెంట్‌తో ఎంవోయూ కుదుర్చుకుంది. నజాఫీ 100 మిలియన్ లెర్నర్స్ కార్యక్రమాన్ని కాంక్లేవ్‌లో ప్రారంభించనున్నారు. వరల్డ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ర్యాంకింగ్స్–2023 ప్రకారం గ్లోబల్ లీడర్‌షిప్, మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన యూనివర్సిటీతో ప్రభుత్వం కలిసి పనిచేయనుంది. లెర్నర్స్‌కు ఎలాంటి ఖర్చు లేకుండా 40 విభిన్న భాషల్లో గ్లోబల్ ఎడ్యుకేషన్ ను ప్రపంచవ్యాప్తంగా 100 మిలియన్ల మందికి చేరవేయాలని, ఈ కార్యక్రమంలో 70 శాతం మహిళలకు భాగస్వామ్యం కల్పించేలా సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. థండర్‌బర్డ్ స్కూల్ రాష్ట్రంలో ఫౌండేషన్, ఇంటర్మీడియట్‌తో పాటు గ్రాడ్యుయేట్ స్థాయిలో అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్‌ని అందించనుంది. ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్య పరంగా అభివృద్ధి చెందేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ, సీఈవో డాక్టర్ వినోద్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సహకారంతో పరిశ్రమలకు, విద్యాసంస్థలకు మధ్య ఉన్న స్కిల్ గ్యాప్ తగ్గించేందుకు ప్రోగ్రామ్ వారధిగా ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అపెక్స్ బాడీగా స్కిల్స్ యూనివర్సిటీతో వివిధ సంస్థల మధ్య అవగాహన ఒప్పందాలు ఉంటాయని ఆయన వివరించారు.

ఆల్ వరల్డ్ వర్సిటీ చాంపియన్‌షిప్‌కు మహేశ్ ఎంపిక



సాక్షి, అమరావతి: ఏపీ రైఫిల్ షూటర్ మాదినేని ఉమామహేశ్ ఆల్ వరల్డ్ వర్సిటీ చాంపియన్ షిప్‌కు ఎంపికయ్యారు. జనవరి 7న కురుక్షేత్రలో జరిగిన సౌత్‌వెస్ట్ ఇంటర్ వర్సిటీ పోటీలో బంగారు పతకం, ఈ నెల 5– 8 వరకు జరిగిన ఆల్ ఇండియా స్టేట్ వర్సిటీ చాంపియన్‌షిప్‌లో మధ్యప్రదేశ్ క్రీడాకారుడు ఐశ్వర్య ప్రతాప్ సింగ్ (రెండుసార్లు ఒలింపిక్‌కు ఎంపికయ్యాడు)పై గెలిచి బంగారు పతకం సాధించాడు. దీంతో ఆల్ వరల్డ్ వర్సిటీ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించాడు. దీంతో పాటు ఈ నెల 10–18 వరకు స్పెయిన్‌లోని ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్‌లోని జూనియర్ వ్యక్తిగత, మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. 21– 27 వరకు అసోంలోని గౌహతిలో జరిగే ఖేలో ఇండియా వర్సిటీ పోటీల్లో పాల్గొననున్నారు.

బీజేపీ మెప్పు కోసమే పవన్ కులగణనకు వ్యతిరేకం: కేసన



లబ్బీపేట (విజయవాడతూర్పు): బీజేపీ మెప్పు పొందేందుకే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనను పవన్‌కళ్యాణ్ వ్యతిరేకిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు స్పష్టం చేశారు. తన వైఖరి మార్చుకుని కులగణనకు సానుకూల ప్రకటన చేయాలని, లేకుంటే బీసీలు, బహుజనులు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా విజయ వాడలోని తమ కార్యాలయంలో గురువారం కేసన శంకరరావు విలేకరులతో మాట్లాడుతూ.. ఓబీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు, బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే వారి జనసంఖ్య ఎంతో తేలాల్సి ఉందన్నారు. విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలంటే కులాల వారీ గణన కూడా తప్పనిసరిగా చేయాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలోని బీసీ సంఘాలు, కుల సంఘాలు అన్నీ కులాల వారీ జనగణనను ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా పవన్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం ప్రతినిధులు మేకా వెంకటేశ్వరరావు, దాసరి కేశవులు పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

VACANCIES AVAILABLE
at
CMC VELLORE CHITTOOR CAMPUS
Details here:
https://www.cmcvellorechittoorcampus.ac.in/career/
or Scan QR code :

Explore New Dimension to Your Career...
WANTED
PRINCIPAL for DEGREE COLLEGES
at North Andhra, East & West Godavari and Krishna Districts.
Qualified candidates with rich experience in academic & administrative wings.
*Preference will be given to Computer Science Candidates.
FACULTIES to teach B.Sc., BCA, BBA classes in the following subjects in our Degree Colleges.
- COMPUTER SCIENCE
- ARTIFICIAL INTELLIGENCE
- DIGITAL MARKETING
- MANAGEMENT
- STATISTICS
- COMMERCE
- ENGLISH
- TELUGU
- ARITHMETIC
- REASONING
- SOFT SKILLS

DATA SCIENCE Data Mining using 'R' programming, Big Data Analytics using Spark, Data Visualization using Tableau.
CODING TRAINERS Candidates having Good Coding Skills in 'C', Java & Python and having experience in developing Real Time Projects. (Full/Part Time)
LIBRARIANS Experienced M.L.I.Sc. / B.L.I.Sc. candidates with Computer knowledge preferable.
NON-TEACHING STAFF • Administrative Officer • Office Superintendent • Receptionist
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
Interested candidates may send their resume to **career@aditya.ac.in** immediately.
ADITYA DEGREE COLLEGES
H.O. KAKINADA | www.aditya.ac.in/degree
Ph: +91 73863 36662, 79970 86667



రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం ప్రమాదంలో ప్రజాస్వామ్యం

కేరళ సీఎం విజయన్ వ్యాఖ్య ● ఢిల్లీలో నిరసనకు ఆప్, డీఎంకే మద్దతు

న్యూఢిల్లీ: కేంద్రం పెత్తందారీ పోకడలు మన ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరంగా మారాయని కేరళ సీఎం పినరయి విజయన్ ఆరోపించారు. కేంద్రం వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళలోని వామపక్ష కూటమి(ఎల్డీఎఫ్) గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టింది. కేంద్రం తీరుతో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఆర్థిక సమస్యలతోపాటు, పరిపాలనా వ్యవహారాల్లో గవర్నర్ జోక్యం ఇబ్బందికరంగా మారిందని విజయన్ చెప్పారు. రుణాలను, గ్రాంట్లను సరిగా ఇవ్వడం లేదన్నారు. తమది రాజకీయ పోరాటమెలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రాలకు సమాన గౌరవాన్ని, న్యాయమైన వాటాను ఇవ్వాలన్న పోరాటానికి ఇది ఆరంభమని విజయన్‌తో పాటు ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఢిల్లీ, పంజాబ్ సీఎంలు కేజ్రీవాల్, భగవంత్‌మాన్, నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా అన్నారు. కార్యక్రమంలో సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, రాజ్యసభ సభ్యుడు సిబల్, డీఎంకే నేతలు పాల్గొన్నారు. కాగా, కాంగ్రెస్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉంది. రాష్ట్రాలు ఎదుర్కొంటున్న అన్ని రకాల ఆర్థిక సమస్యలకు కేంద్రమే కారణమన్న ఎల్డీఎఫ్ వాదనను తాము అంగీకరించడం లేదని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది.



నిరసన కార్యక్రమంలో కేజ్రీవాల్, ఏచూరి, విజయన్, భగవంత్ మాన్, డి.రాజా

ఢిల్లీలో రైతుల నిరసన ర్యాలీలో ఉద్రిక్తత

- పార్లమెంట్‌ను ముట్టడించేందుకు యత్నం
- సరిహద్దుల్లో అడ్డుకున్న పోలీసులు

నోయిడా: వేలాది మంది రైతుల ర్యాలీ, నిరసన హోరుతో ఢిల్లీ శివార్లు గురువారం దద్దరిల్లాయి. ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంతాలకు చెందిన రైతులు ఢిల్లీలో పార్లమెంట్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. పార్లమెంట్ దిశగా దూసుకెళ్తుండగా పోలీసులు ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం సేకరించిన తమ భూములకు పరిహారం పెంచాలని రైతులు చాలా ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. భూములు తీసుకొని అభివృద్ధి చేసిన ప్లాట్లలో పది శాతం రెసిడెన్షియల్ ప్లాట్లు తమకు ఇవ్వాలని లేదా వాటికి సమానమైన పరిహారం చెల్లించాలని 2019 నుంచి ఉద్యమం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో పోరాటం ఉధృతం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారతీయ కిసాన్ సభ ఆధ్వర్యంలో గురువారం పార్లమెంట్ వరకు ర్యాలీ తలపెట్టారు. దాదాపు 100 గ్రామాల నుంచి వేలాది మంది రైతులు తరలివచ్చారు. వీరిలో వృద్ధులు, మహిళలు సైతం ఉన్నారు. గురువారం మధ్యాహ్నం మహామాయ ఫ్లైఓవర్ నుంచి ర్యాలీగా బయలుదేరారు. చిల్లా సరిహద్దు వద్ద పోలీసులు భారీగా మోహరించారు. స్థానికంగా 144 సెక్షన్ విధించారు. నిరసకారులను అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఉద్రిక్తత నెలకొంది. దీంతో నోయిడా–గ్రేటర్ నోయిడా ఎక్స్‌ప్రెస్ రహదారితోపాటు పలు మార్గాల్లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.



మంచు పాన్పు

చలికాలపు రాత్రి నిద్రొస్తే మనమంతా బిర్రుగా ముసుగు తన్నిపడుకుంటాం. కానీ ఈ మంచు ఎలుగుబంటి మాత్రం సుఖమనిన ఇదియెగాద అనుకుంటూ మంచుపాన్పుపై హాయిగా నిద్రపోయింది. ఐస్‌బర్గ్‌పై ఎలుగు నిద్రపోతున్న ఫొటోను బ్రిటిష్ ఫొటోగ్రాఫర్ నీమా సరిఖానీ తీశారు. ఈ ఫొటో.. పీపుల్స్ ఛాయిస్ సంస్థ చేపట్టిన ఓటింగ్‌లో పాల్గొన్న వేలాది మందికి తెగ నచ్చేసింది. దీంతో నీమాను పీపుల్స్ ఛాయిస్ వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారంతో సత్కరించారు. నార్వేకు చెందిన స్వాల్‌బార్డ్ ద్వీపసమూహంలో ఉత్తర ధ్రువానికి అత్యంత సమీప ఐస్‌బర్గ్‌ల వద్ద ఈ ఫొటోను తీశారు.



అగ్ని పూలు

ఐస్‌లాండ్ దేశంలోని గ్రాండావ్ సిటీ సమీపంలోని అగ్నిపర్వతం బద్దలై భారీ ఎత్తున దుమ్ము, ధూళి, లావాలను వెదజల్లుతున్న దృశ్యం. డిసెంబర్ నుంచి ఈ సిలింగర్‌ఫెల్ అగ్నిపర్వతం బద్దలవడం వరసగా ఇది మూడోసారి. దీంతో దగ్గర్లోని బ్లూ లాగూన్ స్పా పరిసర ప్రజలను అక్కడి నుంచి ఖాళీచేయించారు. గత శుక్రవారం నుంచి ఇక్కడ వందలాది చిన్నపాటి భూకంపాలు సంభవించాయి. తర్వాత ఇలా ఒక్కసారిగా అగ్నిపర్వత బిలం బద్దలై వందల మీటర్ల ఎత్తుకు దుమ్ము, ధూళిని ఎగజిమ్మింది. దీంతో తీరనగరం గ్రాండావ్‌లోని స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

‘ఇది కర్తవ్య కాలం’

- మోదీ ప్రభుత్వ ఆర్థిక విజయాలపై పార్లమెంట్‌లో శ్వేతపత్రం
- యూపీఏ వదిలిపెట్టిన సవాళ్లను విజయవంతంగా అధిగమించామని వెల్లడి
- ‘అభివృద్ధి చెందిన భారత్’ మన గమ్యం అని స్పష్టీకరణ



న్యూఢిల్లీ: ‘‘కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం వదిలిపెట్టిన సవాళ్లను ఎన్డీయే ప్రభుత్వం గత పదేళ్లలో విజయవంతంగా అధిగమించింది. దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించడానికి కఠిన నిర్ణయాలు తీసుకుంది’’ అని కేంద్ర ప్రభుత్వం తమ శ్వేతపత్రం(వైట్ పేపర్)లో వెల్లడించింది. దేశ ఆర్థిక వ్యవస్థపై రూపొందించిన 59 పేజీల ఈ శ్వేతపత్రాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. యూపీఏ సర్కారు హయాంలో దేశ ఆర్థిక పరిస్థితి, మోదీ ప్రభుత్వ పాలనలో సాధించిన ఆర్థిక ప్రగతిని వైట్ పేపర్‌లో ప్రస్తావించారు. దీనిపై శుక్రవారం లోక్‌సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. చర్చ అనంతరం మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానమిస్తారు. ‘‘2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయానికి దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత బలహీనంగా ఉంది. ఆర్థిక నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఆర్థిక క్రమశిక్షణ మచ్చుకైనా లేదు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. నిజంగా అదొక సంక్షోభ పరిస్థితి. యూపీఏ ప్రభుత్వ నిర్వాకాల వల్ల ఆర్థిక వ్యవస్థ వెనక్కిపోయింది. ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో అప్పటి ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. యూపీఏ పాలనలో భారత్ ప్రపంచంలో అత్యంత బలహీన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేది. యూపీఏ హయాంలో లెక్కలేనన్ని కుంభకోణాలు జరిగాయి. అప్పటి అవినీతి వ్యవహారాలు దేశ ప్రజల విశ్వాసాన్ని బలహీనపర్చాయి. 2013లో విదేశీ మారక నిల్వలు కనిష్ట స్థాయికి పడిపోయాయి. దానివల్ల మనం పెద్ద మూల్యమే చెల్లించాల్సి వచ్చింది. అప్పటి బలహీన నాయకత్వం వల్ల రక్షణ రంగం సైతం సన్నద్ధత కోల్పోయింది. 2014లో దారుణంగా దెబ్బతిన్న దేశ ఆర్థిక వ్యవస్థ యూపీఏ నుంచి ఎన్డీయే ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చింది. ఆర్థిక వ్యవస్థను, పరిపాలనా వ్యవస్థను గాడిలో పెట్టే పనికి ఎన్డీయే ప్రభుత్వం పూనుకుంది. ఒక క్రమపద్ధతిలోకి తీసుకొచ్చింది. ఆర్థికంగా దేశానికి మంచి జరగాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను మోదీ ప్రభుత్వం గుర్తించింది. దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులను పటిష్టంగా మార్చింది. ఇప్పుడు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మారింది. ప్రపంచంలో పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా భారత్ అవతరించింది. మోదీ నాయకత్వంలో మన దేశం ప్రస్తుతం ప్రపంచంలో మొదటి ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారింది. మోదీ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల వల్ల కేవలం పదేళ్లలోనే ఈ ఘనత సాధ్యమైంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల పరిణామాలు, సవాళ్లు ఉన్నప్పటికీ మన ఆర్థిక వ్యవస్థ పురోగమనంలో కొనసాగుతోంది. చేయాల్సింది ఇంకా మిగిలే ఉంది. నిద్రించేలోగా చేరాల్సిన మైళ్లు, ఎక్కాల్సిన పర్వతాలు ఎన్నో ఉన్నాయి. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాలి. అదే మన గమ్యం. ఇది మనందరి కర్తవ్య కాలం’’ అని శ్వేతపత్రంలో ఎన్డీయే ప్రభుత్వం పిలుపునిచ్చింది.

మాకది దిష్టి చుక్క!

- కాంగ్రెస్ బ్లాక్ పేపర్‌పై ప్రధాని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మన్మోహన్ సింగ్ చక్రాల కుర్చీలో వచ్చారు
- మోదీ ప్రశంసలు
- రాజ్యసభలో 68 మంది సభ్యులకు వీడ్కోలు

సాక్షి, న్యూఢిల్లీ: ఎన్డీయే ప్రభుత్వ పదేళ్ల పాలనా వైఫల్యాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన బ్లాక్ పేపర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టి చుక్కగా అభివర్ణించారు. దేశం అభివృద్ధి తాలూకు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోందని చెప్పారు. ఈ సమయంలో కాంగ్రెస్ సభ్యులు ధరించిన నల్ల దుస్తులు, ఆ పార్టీ విడుదల చేసిన బ్లాక్ పేపర్ దేశ పురోగతి యాత్రకు దిష్టి తగలకుండా పెట్టిన ‘దిష్టి చుక్క’గా భావించవచ్చని పేర్కొన్నారు. రాజ్యసభ నుంచి 68 మంది ఎంపీల పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో వారి వీడ్కోలుపై గురువారం సభలో జరిగిన చర్చలో ప్రధాని మోదీ మాట్లాడారు.

దారిచూపే దీపం మన్మోహన్ సింగ్

దేశానికి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అందించిన సేవలను ప్రధాని మోదీ ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన ఆరుసార్లు రాజ్యసభ సభ్యులయ్యారని గుర్తుచేశారు. ‘‘మన్మోహన్ సింగ్ సుదీర్ఘ కాలం పాటు దేశ ప్రజలకు అందించిన సహకారం, చేసిన మార్గదర్శకత్వం ఎప్పటికీ గుర్తుంటుంది. మన్మోహన్ వంటి విశిష్ట వ్యక్తులు దారి చూపే దీపం లాంటివారు. ఆయన నడవడిక నుండి సభ్యులంతా ఎన్నో విషయాలు నేర్చుకోవాలి’’ అని సూచించారు. కొన్ని రోజుల క్రితం రాజ్యసభలో ఓ బిల్లుపై ఓటు వేసేందుకు మన్మోహన్ చక్రాల కుర్చీలో వచ్చిన విషయాన్ని మోదీ గుర్తు చేశారు. ‘‘పార్లమెంట్ సభ్యుడిగా తన కర్తవ్యాన్ని ఎంత బాధ్యతగా నిర్వహించారో చెప్పడానికి ఇదొక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఆయన చక్రాల కుర్చీలో వచ్చారు. ప్రజాస్వామ్యం గురించి ఎక్కడ చర్చ జరిగినా మన్మోహన్ పేరు ప్రస్తావనకు రావాల్సిందే’’ అని ప్రశంసించారు. మన్మోహన్ సింగ్‌కు దీర్ఘాయుస్సు కలగాలని, ఆయన ఆరోగ్యప్రదమైన జీవనం సాగించాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. పదవీ విరమణ చేస్తున్న ఇతర సభ్యులు పార్లమెంట్‌లో నేర్చుకున్న అంశాలను దేశ నిర్మాణం కోసం జరుగుతున్న కృషిని బలోపేతం చేయడానికి ఉపయోగించాలని కోరారు. రాజ్యసభ సభ్యులుగా పదవీకాలం పూర్తి చేసుకుంటున్న సభ్యులకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. మన్మోహన్ రాజ్యసభ పదవీ కాలం ఏప్రిల్ 3న ముగియనుంది.


‘పదేళ్ల అన్యాయ కాలం’

- ప్రభుత్వ వైఫల్యాలపై ‘బ్లాక్ పేపర్’ విడుదల చేసిన కాంగ్రెస్
- సర్కారుపై ఇది చార్జిషీట్ అని పేర్కొన్న మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ: కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ గురువారం ‘బ్లాక్ పేపర్’ విడుదల చేసింది. మోదీ పాలనా కాలంలో ప్రజలకు వాటిల్లిన సామాజిక, రాజకీయ, ఆర్థిక అన్యాయాన్ని ఇందులో ప్రముఖంగా ప్రస్తావించింది. మోదీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ దిగజారిందని, నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని, నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, వ్యవసాయ రంగం విధ్వంసానికి గురైందని, మహిళలపై నేరాలు పెరిగాయని పేర్కొంది. పెద్ద నోట్లను రద్దు చేయడం అతిపెద్ద తప్పు అని స్పష్టం చేసింది. ఈ బ్లాక్ పేపర్‌కు ‘10 సంవత్సరాల అన్యాయ కాలం’గా పేరుపెట్టారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వైట్ పేపర్‌కు పోటీగా ఈ బ్లాక్ పేపర్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 54 పేజీల ఈ బ్లాక్ పేపర్‌ను నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ‘చార్జిషీట్’గా అభివర్ణించారు. గత పదేళ్ల కాలమంతా అన్యాయ కాలమేనని విమర్శించారు. ఆయన ఢిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీపై నిప్పులు చెరిగారు. పార్లమెంట్‌లో ఎన్నో మాటలు చెప్పే ప్రధానమంత్రి వైఫల్యాలను మాత్రం నిస్సిగ్గుగా దాచిపెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ అసమర్థత గురించి తాము మాట్లాడితే దానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. అందుకే సర్కారు వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడానికి బ్లాక్ పేపర్ తీసుకొచ్చామన్నారు. ఉత్తరం, దక్షిణం పేరిట దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కాంగ్రెస్ కుట్రలు పన్నుతోందని మోదీ చేసిన విమర్శలపై ఖర్గే స్పందించారు. గతంలో మాట్లాడిన మాటలను అబద్ధాలకోరులు మర్చిపోయారని ఎద్దేవా చేశారు. మోదీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు గుజరాత్ పన్ను హక్కులు అంటూ మాట్లాడారని గుర్తుచేశారు.

బీజేపీయేతర పాలిత రాష్ట్రాలపై వివక్ష

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చడానికి బీజేపీ కుట్రలు సాగిస్తోందని, దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, కేరళ, ఆంధ్రప్రదేశ్ నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, వాటిపై వివక్ష కొనసాగుతోందని చెప్పారు. ఆయా రాష్ట్రాలకే కేంద్రం నిధులు ఇవ్వడంలేదని, పైగా నిధులిస్తే ఖర్చు చేయడం లేదంటూ అబద్ధాలు చెబుతోందని విమర్శించారు. ఇది కుట్ర కాదా? అని ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్ల ముసుగులో మోదీ ప్రభుత్వం లూటీకి పాల్పడుతోందని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడానికి ఈ సొమ్మును వాడుకుంటోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 411 మంది ఎమ్మెల్యేలను బీజేపీ వైపు తిప్పుకున్నారని, పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టారని ఆక్షేపించారు.



బ్లాక్ పేపర్‌ను విడుదల చేస్తున్న ఖర్గే

దళితుడిని లక్ష్యంగా చేసుకుంటున్నారు

తనను దూషిస్తూ కొన్నిరోజులుగా ఫోన్‌కాల్స్ వస్తున్నాయని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని ఖర్గే తెలిపారు. 53 ఏళ్లుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని, దళితుడినైన తనను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల గురించి తాము నిలదీసినప్పుడల్లా ప్రధాని మోదీ.. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ గురించి మాట్లాడుతున్నారని తప్పుపట్టారు.

ఏడాదంతా భూతాపం 1.5 డిగ్రీల పెరుగుదల

న్యూఢిల్లీ: కాలుష్యం, భూతాపం కారణంగా భూమిపై ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయన్నది తెలిసిన సంగతే. కానీ, 2023 ఫిబ్రవరి నుంచి 2024 జనవరి దాకా ఏడాదంతా భూసగటు ఉష్ణోగ్రత 1.52 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదైనట్లు యూరోపియన్ యూనియన్‌కు చెందిన కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీసు(సీ3ఎస్) గురువారం వెల్లడించింది. 1850–1900 నాటి ఉష్ణోగ్రతల సగటుతో పోలిస్తే ఏడాది పొడవునా 1.52 డిగ్రీలు అధికంగా నమోదు కావడం ఇదే మొదటిసారి అని పేర్కొంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు ఇంకా పెరుగుతాయని చెప్పడానికి ఇదొక సంకేతమని తెలియజేసింది. ఈ ఏడాది జనవరి నెల అత్యంత వేడి జనవరిగా రికార్డుకెక్కిందని వివరించింది. 1850–1900 నాటి కంటే ఈ జనవరిలో 1.66 డిగ్రీల అధిక ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. వాతావరణంలో ఎల్‌నినో పరిస్థితులే ఇందుకు కారణమని అభిప్రాయపడింది. వాతావరణ మార్పులతోపాటు సెంట్రల్ పసిఫిక్ సముద్రంలో ఉపరితల జలాలు వేడెక్కడం వల్ల భూఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీసు స్పష్టం చేసింది.

బుజ్జగింపు రాజకీయాలకు దారి తీస్తుంది

ఉప కోటాను రాష్ట్రాలు నిర్ణయించడంపై సుప్రీం

న్యూఢిల్లీ: వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ కోటాను రాష్ట్రాలు నిర్ణయించడం ప్రమాదకరమైన బుజ్జగింపు రాజకీయాలకు దారి తీస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎస్సీలు, ఎస్టీల్లో ఉప వర్గీకరణ చేపట్టే అధికారం రాష్ట్రాలకు ఉంటుందా అనే అంశంపై గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం..అత్యంత వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ ప్రయోజనాలను అందజేసే క్రమంలో రాష్ట్రాలు ఇతరులను వదిలేయరాదని తెలిపింది. ఎస్సీలు, ఎస్టీలు సజాతీయ సమూహాలు అయినందున వీరిలో వెనుకబడిన, బలహీన కులాలకు కోటా కోసం వారిని మళ్లీ వర్గీకరించలేమంటూ 2004లో ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది.

మావోయిస్టు నేత మృతి

దుమ్ముగూడెం: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా – దంతెవాడ జిల్లాల సరిహద్దు అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మూడు దశాబ్దాలుగా క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ మావోయిస్టు నేత ఒకరు చనిపోయారు. అతడిని మావో డివిజనల్ కమిటీ మాజీ సభ్యుడు చంద్రన్న అలియాస్ సత్యంగా గుర్తించారు. సుక్మా – దంతెవాడ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో గురువారం రాష్ట్ర పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బృందాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఇతను మరణించారు. ఈయనపై రూ.8 లక్షల రివార్డు ఉంది. ఘటనా స్థలం నుంచి మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నాయి.

ఇంటర్నెట్ బంద్..ఉగ్ర దాడులు

- పాకిస్తాన్‌లో ఎట్టకేలకు ముగిసిన సాధారణ ఎన్నికలు
- మొదలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ

ఇస్లామాబాద్: పొరుగుదేశం పాకిస్తాన్‌లో హింసాత్మక ఘటనల మధ్య సాధారణ ఎన్నికలు ఎట్టకేలకు ముగిశాయి. మొత్తం 12.8 కోట్ల మంది ఓటర్ల కోసం 6.50 లక్షల మంది భద్రతా సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించారు. పోలింగ్ నేపథ్యంలో గురువారం ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించింది. ఉదయం 8 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఆ వెంటనే అధికారులు ఓట్ల లెక్కింపు ప్రక్రియను మొదలుపెట్టారు. శుక్రవారం ఉదయాని కల్లా ఫలితాల సరళిపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

ఉగ్రదాడుల్లో ఆరుగురు మృతి

ఖైబర్ ఫంక్తున్వా ప్రావిన్స్‌లో జరిగిన వేర్వేరు ఘటనల్లో ఆరుగురు భద్రతా సిబ్బంది చనిపోయారు. డేరా ఇస్మాయిల్ ఖాన్‌లోని కలాచి వద్ద భద్రతా సిబ్బంది వాహనాన్ని బాంబుతో పేల్చిన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఘటనలో నలుగురు జవాన్లు చనిపోయారు. మరో ఘటన..బలోచిస్తాన్‌లోని ఖరాన్‌లో మందుపాతర పేలి ఇద్దరు పోలీసులు చనిపోగా మరో ఏడుగురు గాయపడ్డారు. భద్రతా కారణాలు చూపుతూ అధికారులు ఇరాన్, అఫ్గానిస్తాన్ సరిహద్దులను గురువారం మూసివేశారు. సరుకు రవాణా వాహనాలతోపాటు పాదచారులను సైతం అనుమతించలేదు. పోలింగ్ ప్రారంభమైన వెంటనే మొబైల్, ఇంటర్నెట్ సర్వీసులను దేశవ్యాప్తంగా నిలిపివేశారు. అయితే, రిగ్గింగ్‌ను యథేచ్ఛగా కొనసాగించేందుకే ఇంటర్నెట్ సేవలను ప్రభుత్వం నిలిపివేసిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీనిపై ఎన్నికల కమిషనర్ సికందర్ సుల్తాన్ రజా స్పందిస్తూ ఉగ్రదాడులు జరిగితే బాధ్యతెవరిదని ప్రశ్నించారు. ఎన్నికలకు, ఇంటర్నెట్‌తో ఎటువంటి సంబంధం లేదన్నారు.



కరాచీలో సిరా గుర్తు చూపిస్తున్న మహిళా ఓటర్లు

మద్దతుదారుల మధ్య ఘర్షణ

అటోక్ నియోజకవర్గంలో రెండు చోట్ల పీఎంఎల్–ఎన్, పీటీఐ పార్టీ మద్దతుదారుల మధ్య ఘర్షణతో పోలింగ్ 5 గంటలపాటు ఆగిపోయింది. కొన్ని ప్రాంతాల్లో సిబ్బంది విధులకు రాకపోవడం, బ్యాలెట్ పేపర్లు చాలినన్ని అందకపోవడం, బ్యాలెట్ పేపర్లలో తప్పులు వంటి కారణాలతో చాలా చోట్ల పోలింగ్ ఆలస్యమైంది. బలోచిస్తాన్, ఖైబర్ ఫంక్తున్వా ప్రావిన్స్‌ల్లో వర్షం, అతిశీతల వాతావరణ పరిస్థితుల మధ్య చాలా చోట్ల ఓటేసేందుకు జనం బయటకు రాలేదు.

48 గంటలపాటు అంటిపెట్టుకొని ఉంది

సిమ్లా: ట్రెక్కింగ్‌లో భాగంగా పర్వతారోహణకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన యువతీ యువకుల జాడను కనిపెట్టడంతో వారి పెంపుడు శునకం ఎంతగానో సాయపడింది. దాదాపు 48 గంటలపాటు అది అక్కడే ఉండి అరుస్తూ సాయం కోసం ఎవరైనా వస్తారేమోనని ఎదురుచూసింది. హిమాచల్ ప్రదేశ్‌లోని బిర్ బిల్లింగ్‌లో ఈ ఘటన జరిగింది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌కు చెందిన 30 ఏళ్ల అభినందన్ గుప్తా, మహారాష్ట్రకు చెందిన 26 ఏళ్ల ప్రణీత వాలా సోమవారం బిర్ బిల్లింగ్ వద్ద ట్రెక్కింగ్‌కు బయల్దేరారు. ట్రెక్కింగ్ చేసి తిరుగుపయనంలో కిందకు దిగి వస్తూ ప్రమాదవశాత్తు లోయలో పడిపోయారు. అపస్మారకస్థితిలో గంటలకొద్దీ సమయం మంచులో కూరుకుపోవడంతో ప్రాణాలు కోల్పోయారు. ట్రెక్కింగ్ వేళ వీరితోపాటు పెంపుడు శునకం వెంట వచ్చింది. వీరు పడిపోవడంతో గమనించి ఘటనాస్థలికి పరుగున వచ్చింది. 48 గంటలపాటు అక్కడే సాయం కోసం అరుస్తూ నిల్చుంది. గాలిస్తున్న సహాయక బృందాలు ఎట్టకేలకు వీరి జాడను గుర్తించాయి. ఆ ప్రాంతంలో జర్మన్ షెపర్డ్ జాతి శునకం ఒకటి ఆపకుండా అరుస్తుండటంతో అటుగా వెళ్లి వీరి జాడను కనిపెట్టగలిగామని సహాయక బృందం తెలిపింది.

ప్రధాని మోదీ జన్మతః ఓబీసీ కాదు

కాంగ్రెస్ నేత రాహుల్ వ్యాఖ్య

ఝార్సుగూడ(ఒడిశా): ప్రధాని మోదీ జన్మతః ఇతర వెనుకబడిన వర్గం(ఓబీసీ)వ్యక్తి కాదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తనను తాను ఓబీసీ అని చెప్పుకుంటూ ప్రజలను మోదీ తప్పుదోవ పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. మోదీ ఘాంచి కులంలో పుట్టారని, 2000 సంవత్సరంలో గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం ఈ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చిందని వివరించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా గురువారం రాహుల్ గాంధీ ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన సభలో మాట్లాడారు. గుజరాత్‌కు ముఖ్యమంత్రి అయ్యాక మోదీయే ఈ కులాన్ని ఓబీసీలో చేర్చారు. ఈ దృష్ట్యా, మోదీ పుట్టుకతోనే ఓబీసీకి చెందిన వ్యక్తి కారని పేర్కొన్నారు. అంతకుముందు, మోదీది తెలి కులమని పేర్కొన్న రాహుల్ ఆ తర్వాత తన ఉద్దేశం ఘాంచి కులమంటూ వివరణ ఇచ్చారు. దేశంలో సామాజిక న్యాయం సాధించకుండా ప్రధాని మోదీ కులగణనను ఎప్పటికీ చేపట్టలేరని రాహుల్ చెప్పారు. ఓబీసీలతో కరచాలనం చేయని మోదీ బిలియనీర్లను మాత్రం ఆలింగనం చేసుకుంటారని విమర్శించారు. ‘ఒడిశాలోని గిరిజనుల భూములను లాగేసుకునేందుకు కుట్ర జరుగుతోంది. రాష్ట్రంలోని అధికార బీజేడీ, బీజేపీల మధ్య పీ, డీ తేడా మాత్రమే ఉంది. మిగతాదంతా సేమ్ టూ సేమ్. ఒకే నాణేనికి ఈ పార్టీలు రెండు పార్శ్వాలు’అని రాహుల్ పేర్కొన్నారు. ఒడిశాలో సుమారు 200 కిలోమీటర్ల మేర సాగిన జోడో యాత్ర గురువారం ఛత్తీస్‌గఢ్‌లోకి ప్రవేశించింది.

భారత్-మయన్మార్ సరిహద్దుల్లో స్వేచ్ఛా సంచారం బంద్


న్యూఢిల్లీ: భారత్–మయన్మార్ మధ్య ఫ్రీ మూమెంట్ రెజీమ్(ఎంఎంఆర్)ను రద్దు చేయనున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. దేశ అంతర్గత భద్రత, ఈశాన్య రాష్ట్రాల జనాభా నిర్మాణ పరిరక్షణ కోసం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఎఫ్‌ఎంఆర్‌ను తక్షణమే రద్దు చేయాలంటూ హోం శాఖ అందజేసిన ప్రతిపాదనపై అంతర్గత వ్యవహారాల విభాగం చర్యలు తీసుకుంటోందని అమిత్ షా చెప్పారు. ఎఫ్‌ఎంఆర్ ఫలితంగా రెండు దేశాల సరిహద్దుల్లోని 16 కిలోమీటర్ల భూభాగంలో ఎటువంటి పత్రాలు అవసరం లేకుండా సంచరించే వెసులుబాటు ఉంది. భారత్–మయన్మార్‌లు సుమారు 1,643 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును కలిగి ఉన్నాయి. యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా 2018 నుంచి తీసుకువచ్చిన ఎఫ్‌ఎంఆర్ విధానం ప్రస్తుతం మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్‌లలో అమల్లో ఉంది. సరిహద్దుల్లో కంచె నిర్మించాలంటూ ఇంఫాల్ లోయలో ఉండే మైతీలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఎఫ్‌ఎంఆర్‌ను అవకాశంగా తీసుకుని ఉగ్రవాదులు దేశంలోకి యథేచ్ఛగా ప్రవేశిస్తున్నారని, డ్రగ్స్ వ్యాపారం సాగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
శుక్రవారం । 9 । ఫిబ్రవరి । 2024



మానవ మనస్తత్వానికి..

విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న భారత్ రంగ స్థల మహోత్సవాలు ఆలోచనాత్మకంగా సాగుతున్నాయి. ▸ 8లో



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 518.10 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 820.40 అడుగుల వద్ద ఉంది.



వేడుకగా బాలోత్సవ్

కోడూరు: కృష్ణాజిల్లా కోడూరులో నిర్వహించిన బాలోత్సవ్ అంబరాన్నంటింది. విద్యార్థులకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, డీఈఓ తాహెరాసుల్తానా బహుమతులు అందించారు.

న్యూస్‌రీల్

దుర్గగుడి డీఈవోగా లీలాకుమార్



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థాన డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా జీవీడీఎన్ లీలాకుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డీఈవోగా బాధ్యతలు నిర్వహించిన గురుప్రసాద్ స్థానంలో లీలాకుమార్ నియమితులయ్యారు. ఆంధ్రా జాతీయ విద్యా పరిషత్ మచిలీపట్నంలో అసిస్టెంట్ కమిషనర్, కరస్పాండెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన లీలాకుమార్ డీసీ ప్రమోషన్‌పై ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. గురువారం దేవస్థానానికి విచ్చేసిన ఆయన తొలుత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

కర్రసాములో సత్తా.. కలెక్టర్ అభినందన



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భారతీయ యుద్ధ కళ సిలంబం (కర్రసాము)లో తెలుగు తేజాలు చూపిన ప్రతిభ చాలా గొప్పదని.. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు అందుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. దేశంలో తొలిసారిగా వరల్డ్ యూనియన్ సిలంబం ఫెడరేషన్ (డబ్ల్యూయూఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జనవరిలో మధురైలో నిర్వహించిన సిలంబం ప్రీమియర్ లీగ్‌లో రజతం, కాంస్య పతకాలు సాధించిన చిన్నారులు గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు పతకాలు సాధించిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. కోచ్ సత్య శ్రీకాంత్ మాట్లాడుతూ సిలంబం ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్)లో మొత్తం 228 జట్లు పాల్గొనగా.. విజయవాడ నుంచి మూడు జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. అండర్17 కేటగిరీలో బాలికల జట్టు రజతం, అండర్10 బాలురు, బాలికల జట్లు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నట్లు వివరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జట్టు సభ్యులు జి.ప్రజ్ఞ, హియా ముఖేష్ జైన్, పి.రోషిని, పి.హారిక, వి.సాత్విక్, జి.సూర్య ప్రణవ్, ఎంఎన్‌వీడీ మోక్షిత్, మాన్య ముఖేష్ జైన్, పి.శ్రీ రూప కార్తీష, పి.శ్రీకర లాస్య ఉన్నారు.

కృష్ణాజిల్లా ఏఎస్పీగా వెంకటేశ్వరరావు



కోనేరుసెంటర్(మచిలీపట్నం): కృష్ణాజిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్‌గా జి. వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన ఏఎస్పీల బదిలీలలో భాగంగా రాజమండ్రి అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వరరావును కృష్ణా జిల్లా ఏఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1989లో ఎస్‌ఐగా పోలీస్ శాఖలోకి ప్రవేశించిన వెంకటేశ్వరరావు ఉద్యోగోన్నతులు పొందుతూ వివిధ జిల్లాల్లో పనిచేశారు. ఇప్పుడు ఏఎస్పీగా రాజమండ్రిలో పనిచేస్తున్న ఆయన కృష్ణాజిల్లా ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావును ఎస్పీ అభినందించారు.

వ్యవసాయాధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం ఏకగ్రీవమైంది. జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం భవన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడిగా కె.రఘురామ్, ఉపాధ్యక్షురాలిగా ఎం. స్వప్న, కార్యదర్శిగా ఆర్. సురేష్, కోశాధికారిగా షేక్ టిప్పు సుల్తాన్, సంయుక్త కార్యదర్శిగా ఎస్.వాణి అనూష ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గం ఎంపికలో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడు బాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి మురళీ కిశోర్ పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

పట్టాభిషేకం.. హర్షాతిరేకం

- దశాబ్దాల కలను సాకారం చేసిన సీఎం వైఎస్ జగన్
- ఉమ్మడి కృష్ణా జిల్లాలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం
- వేలాది ఎకరాలను నిషేధిత భూముల జాబితా నుంచి తొలగింపు
- షరతుగల పట్టాలు, లంకభూములు, అసైన్డ్ భూములపై హక్కులు

పేద రైతుల కన్నీటి 'చుక్కల'కు విముక్తినిచ్చిన ప్రభుత్వం



ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు లంక భూముల్లో సాగులో ఉన్న మొక్క జొన్న

ఉమ్మడి కృష్ణా జిల్లాలో పట్టాలిచ్చిన భూములు..
- షరతుగల పట్టాలున్న భూములు: 18,384 ఎకరాలు
- లంక భూములు : 4,236 ఎకరాలు
- అసైన్డ్ భూములు: 7,200 ఎకరాలు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న భూముల సమస్యలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ఉమ్మడి కృష్ణా జిల్లాలో వేలాది ఎకరాలకు నిషేధిత భూముల జాబితా నుంచి విముక్తి లభించింది. అసైన్డ్ భూములపై లబ్ధిదారులకు యాజమాన్య హక్కులు కల్పించింది. 60 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న షరతుగల భూముల పట్టాలను విడుదల చేసింది. ఈ మేరకు ఇటీవల జరిగిన కార్యక్రమంలో అవనిగడ్డలో రైతులకు పట్టాలు అందజేసింది. ఇదే క్రమంలో నిషేధిత భూముల జాబితాలో ఉన్న పలు ఇంటి స్థలాలకు సైతం విముక్తి కల్పించింది. ఈ ప్రక్రియ వల్ల ప్రధానంగా పేదలకు మేలు జరిగింది. దీంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు..

20 ఏళ్లుగా అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు శాశ్వత హక్కులు కల్పించింది. దీంతో పాటు 22ఏ పరిధిలో ఉన్న భూములు, ఇంటి పట్టాలకు రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం లభించింది. దీంతో అసైన్డ్ ఇంటి పట్టాలు కలిగిన పేదలు, అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మైలవరం నియోజకవర్గంలో 1126 ఎకరాలు, నందిగామలో 79.59 ఎకరాలు, జగ్గయ్యపేటలో 1038.19 ఎకరాలు, తిరువూరు 1795.53 ఎకరాలకు శాశ్వత హక్కులు కల్పించారు. 22ఏ జాబితా నుంచి విజయవాడ వెస్ట్‌లో 852 ప్లాట్లు, విజయవాడ సెంట్రల్‌లో 20,942 ప్లాట్లను విడుదల చేశారు. అసైన్డ్ ఇంటి పట్టాలకు సంబంధించి విజయవాడ ఈస్ట్‌లో 1120, సెంట్రల్‌లో 435, వెస్ట్‌లో 159 ప్లాట్లు ఉన్నాయి. కృష్ణా జిల్లాలో 1,700 ఎకరాల అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించారు. అవనిగడ్డ నియోజకవర్గం, పామర్రులతో పాటు ఇబ్రహీంపట్నంలో షరతుగల పట్టాలు 18,384లకు విముక్తి కల్పించారు. 22ఏ నుంచి 682.54 భూములను తొలగించారు.

పట్టాలు మంజూరైన లంక భూముల వివరాలు..

కృష్ణా జిల్లా..

మండలం	గ్రామాలు	పట్టాలిచ్చిన భూములు(ఎకరాల్లో)	లబ్ధిదారులు
అవనిగడ్డ	4	100.890	132
చల్లపల్లి	3	760.400	838
నాగాయలంక	2	74.00	102
మోపిదేవి	3	272.420	872
ఘంటశాల	01	432.299	754
కోడూరు	01	86.330	83
మచిలీపట్నం	02	208.510	116
తోట్లవల్లూరు	04	1434.990	2898
పమిడిముక్కల	01	12.740	93
మొత్తం	21	3,382.579	5,888

ఎన్టీఆర్ జిల్లా..

మండలం	గ్రామాలు	పట్టాలిచ్చిన భూములు(ఎకరాల్లో)	లబ్ధిదారులు
ఇబ్రహీంపట్నం	05	765.07	1209
కంచికచర్ల	06	88.56	120
మొత్తం	11	853.63	1,329

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం..



మాకు జీవనాధారంగా ఉన్న లంక భూములపై ఇప్పటి వరకు ఎటువంటి హక్కులు లేవు. వారసత్వంగా వచ్చిన భూమి 60ఏళ్లుగా సాగుచేసుకుని జీవిస్తున్నాం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టాలు మంజూరు చేసి మాకు న్యాయం చేశారు. ఏడాదికి మూడు పంటలు పండే భూముల్లో మొక్కజొన్న, అరటి, పత్తి, చెరుకు, మిరప, వివిధ రకాల కూరగాయలు పండిస్తున్నాం. భూములపై హక్కు కల్పించిన సీఎంకు రుణపడి ఉంటాం.

– బాణావత్ మాన్యా నాయక్, లంకభూమి రైతు, కిలేశపురం

పట్టాలిచ్చారు..



ఎంతోకాలంగా మేము సాగుచేసుకుంటున్న అసైన్డ్ భూమి రెండున్నర ఎకరాలుంది. మాకు ఈ భూమి తప్ప ఏ ఆధారమూ లేదు. కానీ, పంట రుణాలుగానీ, ప్రభుత్వపరమైన సదుపాయాలు గానీ పొందే అవకాశం లేకుండా పోయింది. అయితే ఇప్పుడు పూర్తిస్థాయిలో హక్కులు సంక్రమింపజేస్తూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయడంతో మాకు భరోసా ఏర్పడింది.

– భూక్యా కోమటి, వెంకటతండా, ఎ.కొండూరు మండలం

చిక్కుముడులు తొలగిస్తున్నాం..



ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపుతోంది. ఇందులో భాగంగా అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాం. లంక భూములకు పట్టాలు ఇచ్చాం. నామ మాత్రపు మార్కెట్ విలువ చెల్లించి, ఇంటి స్థలాలు కొనుగోలు చేసిన వాటిని నిషేధిత స్థలాల జాబితా నుంచి తొలగించాం. అసైన్డ్ ఇంటి పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తున్నాం. దీని ద్వారా వేలాది మంది పేదలకు లబ్ధి కలుగుతుంది. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు విముక్తి కల్పించాం. జిల్లాలో రీసర్వే వేగంగా సాగుతోంది.

– డాక్టర్ సంపత్‌కుమార్, జాయింట్ కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా



శతాబ్ది శోభ..
విద్యుత్ దీప కాంతులతో మెరిసిపోతున్న గుణదల క్షేత్రం

రండి.. దీవెనలు పొందండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పుణ్యక్షేత్ర గురువులు

గుణదల(విజయవాడ తూర్పు): గుణదల పుణ్యక్షేత్రంలో జరిగే మేరీమాత ఉత్సవాలకు వచ్చి భక్తులంతా మరియతల్లి ఆశీర్వాదాలు పొందాలని విజయవాడ కథోలిక పీఠం మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్ అన్నారు. స్థానిక సోషల్ సర్వీస్ సెంటర్‌లో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా గుణదల మేరీమాత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది గుణదల పుణ్యక్షేత్రం ఏర్పడి నూరు వసంతాలు పూర్తయిన సందర్భంగా విజయవాడ మేత్రాసన గురువులు, భక్తుల సమక్షంలో శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు. చిన్న ఆలయంగా ప్రారంభమైన ఈ పుణ్యక్షేత్రం అనతి కాలంలోనే ప్రాచుర్యం పొంది దేశంలోనే అతి పెద్ద పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకుందని వివరించారు. ఈ నెల 9, 10, 11 తేదీలలో జరిగే ఉత్సవాలకు మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది యాత్రికులు పుణ్యక్షేత్రానికి వస్తారని తెలిపారు. భక్తులకు కావలసిన సకల వసతులు ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్, పోలీస్, వీఎంసీ అధికారుల సహకారంతో తిరునాళ్ల సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఉత్సవాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు.

తొలి పూజ ఇలా..

పుణ్యక్షేత్రం దిగువన ఉన్న బిషప్ గ్రాసీ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై తొలి సమష్టి దివ్య బలి పూజతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 9వ తేదీ ఉదయం 7 గంటలకు విజయవాడ డయాసిస్ జుబిలేరియన్, గోల్డెన్ జుబిలేరియన్ గురువులు తొలి దివ్యబలి పూజ సమర్పిస్తారని వివరించారు. అనంతరం శతాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పుణ్యక్షేత్ర గురువులు కొలగాని మరియన్న, ఫాదర్ గాబ్రియేలు, ఫాదర్ సునీల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు చిన్నారులకు నులి పురుగుల మాత్రలు

ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఏడాది నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు వారికి ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని 3,275 పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 4,67,550 మందికి నులిపురుగుల మాత్రలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అందుకోసం 5,14,305 ఆల్బెండజోల్ మాత్రలు ఆయా పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలకు సరఫరా చేసినట్లు చెప్పారు. ప్రతి చోట మధ్యాహ్నం భోజనం తర్వాత మందులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అదే సమయంలో చేతులు పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తారని తెలిపారు. కాగా శుక్రవారం డీ వార్మింగ్ జరగని వారికి మరలా 16వ తేదీన నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుహాసిని పేర్కొన్నారు.

మాత్రలు ఇలా..

- ఏడాది నుంచి రెండేళ్ల వయస్సు వారికి అరమాత్రను స్పూన్‌లో పొడి చేసి అంగన్‌వాడీల్లో ఇస్తారు.
- రెండు నుంచి ఐదేళ్ల వారికి ఒక మాత్రను(400 మి.గ్రా) పొడి చేసి అంగన్‌వాడీల్లో ఇస్తారు.
- ఐదు నుంచి 19 ఏళ్ల వరకూ 400 మి.గ్రా. మాత్రలు ఇచ్చి, నమిలి మింగిస్తారు.
- ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల నులి పురుగుల నిర్మూలన జరిగి రక్తహీనత నివారణ, పోషకాల గ్రాహ్యతను మెరుగుపడుతుంది.
- అదే విధంగా మాత్రలు వేసుకున్న తర్వాత ఏదైనా ఏ చిన్నపాటి రుగ్మత తలెత్తినా వెంటనే గ్రామ, వార్డు సచివాలయ ఏఎన్ఎం, ఆశా వర్కర్‌ను సంప్రదించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుహాసిని తెలిపారు.

అదుపులో జీవనశైలి

- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో నిపుణుల వైద్య పరీక్షలు
- మధుమేహం, రక్తపోటు, హైపోథైరాయిడ్ రోగుల గుర్తింపు
- దుష్ఫలితాలు లేకుండా రోగులను పీహెచ్‌సీలకు మ్యాపింగ్
- సక్రమంగా మందులు వాడేలా చర్యలు



జీవనశైలి వ్యాధుల స్క్రీనింగ్ చేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా గ్రామస్థాయిలోనే వైద్య సేవలు అందుబాటులోకి తేవడంతో పాటు, వ్యాధుల నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. దోమకాటు వ్యాధులైన డెంగీ, మలేరియా, సీజనల్ వ్యాధులు, డయేరియా వంటి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టింది. అంతేకాక జీవనశైలి వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, హైపో థైరాయిడ్ వంటి వాటిని తొలిదశలో గుర్తించి దుష్ఫలితాలు లేకుండా చూసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. అందులో భాగంగా ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. వారిని జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల వద్దకు తీసుకెళ్లి నిపుణులతో పరీక్షలు చేయించడంతో పాటు, మందులు సక్రమంగా వాడేలా చూస్తున్నారు. ఇలా గ్రామీణ ప్రాంతాలతో పాటు, పట్టణాల్లో సైతం రెండో విడత మెగా వైద్య మేళాలు నిర్వహించడం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటోంది.

ఎన్టీఆర్ జిల్లాలో వైద్యశాఖ గుర్తించిన జీవనశైలి వ్యాధిగ్రస్తులు ఇలా..

మధుమేహులు	: 76,618
బీపీ ఉన్నవారు	: 84,690
హైపోథైరాయిడ్ ఉన్నవారు	: 8320

దుష్ఫలితాల నివారణ..

జీవనశైలి వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, హైపోథైరాయిడ్ వ్యాధులతో బాధపడేవారు సక్రమంగా మందులు వాడకపోతే అవి అదుపులో లేక తీవ్రమైన దుష్ఫలితాలు చూపుతాయి. ముఖ్యంగా హార్ట్ ఫెయిల్యూర్ వంటి ప్రాణాంతక సమస్యలతో పాటు, కిడ్నీలు ఫెయిల్యూర్, బ్రెయిన్‌స్ట్రోక్, కంటి రెటీనా సమస్యలు వంటివి తలెత్తే అవకాశం ఉంది.

నిరంతరం మానిటరింగ్..

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మధుమేహం లెవల్స్ ఎక్కువగా ఉన్న వారిని గుర్తించి, వారికి పీహెచ్‌సీల్లో హెచ్‌బీఏ1సీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వారికి భవిష్యత్తులో దుష్ఫలితాలు రాకుండా ఉండేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అందుకోసం వారికి పీహెచ్‌సీకి మ్యాపింగ్ చేస్తున్నారు.తద్వారా క్రమం తప్పకుండా మందులు వాడేలా చూస్తున్నారు. అలాగే పలు వ్యాధులతో బాధపడుతున్న వారికి అందించే వైద్య సేవలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మానిటరింగ్ సెల్ ద్వారా రిఫరల్ చేసిన రోగులకు అందుతున్న వైద్య సేవలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటారు. అదే విధంగా మండల స్థాయిలో కూడా ఒక మానిటరింగ్‌సెల్ ఏర్పాటు చేసి, వారి పరిధిలోని రోగులను వివరాలు తెలుసుకుంటారు.

అదుపులో ఉంచుకునేలా చర్యలు..



జీవనశైలి వ్యాధులైన మధుమేహం, రక్తపోటు అదుపులో లేకుంటే గుండెపోటు, కిడ్నీ ఫెయిల్యూర్, బ్రెయిన్‌స్ట్రోక్ వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాంటి దుష్ఫలితాలు రాకుండా ముందుగానే గుర్తించి సక్రమంగా మందులు వాడేలా చూస్తున్నాం. సుగర్‌లెవల్స్ ఎక్కువగా ఉన్న వారికి హెచ్‌బీఏ1సీ పరీక్ష చేసి, పీహెచ్‌సీకి మ్యాపింగ్ చేస్తున్నాం. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా సక్రమంగా మందులు వాడేలా చూస్తున్నాం. జగనన్న ఆరోగ్య సురక్ష స్క్రీనింగ్‌లో జీవనశైలి వ్యాధులను గుర్తిస్తున్నాం.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌ఓ, ఎన్టీఆర్‌జిల్లా

అవగాహన మంచి పరిణామం..



మధుమేహం లాంటి జీవనశైలి వ్యాధులపై ప్రభుత్వం అవగాహన కలిగించడం మంచి పరిణామం. ఆయా వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడటం ద్వారా భవిష్యత్తులో గుండె, కిడ్నీలపై ప్రభావం పడకుండా చూడవచ్చు. చాలా మందికి సుగర్ ఉన్నట్లు కూడా తెలియదు. ప్రభుత్వం ఇంటింటికీ స్క్రీనింగ్ చేయడంతో వ్యాధులు ముందగానే తెలిసే అవకాశం ఏర్పడింది.

– డాక్టర్ కె. వేణుగోపాలరెడ్డి, మధుమేహ నిపుణుడు

కొందరు మధుమేహం, రక్తపోటు తీవ్రత కారణంగా కిడ్నీలు, గుండెపై ప్రభావం చూపే వరకూ గుర్తించలేక పోతున్నారు. దీంతో డయాలసిస్ స్టేజ్‌కి వెళ్లడం, గుండె స్టెంట్, బైపాస్ సర్జరీ వంటివి నిర్వహించాల్సి వస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలతో వీటిని నివారించే వీలు ఏర్పడిందని వైద్యులు చెబుతున్నారు.

స్త్రీ, పురుష సమానత్వంతోనే అభివృద్ధి

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు



మాట్లాడుతున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మహిళలకు కుటుంబంలోనూ, సమాజంలోనూ సమానత్వం లేనప్పుడు అభివృద్ధి సాధించడం అసాధ్యమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు అన్నారు. లెనిన్ సెంటర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో గురువారం 'దళిత, ఆదివాసీ స్త్రీలు–సామాజిక న్యాయం' అనే అంశంపై సదస్సు జరిగింది. దళిత స్త్రీ శక్తి 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న గంధం చంద్రుడు మాట్లాడుతూ సామాజిక న్యాయం కావాలంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చెప్పిన విలువలతో కూడిన చట్టం, రాజకీయ పరిణితితో కూడిన విషయాల పట్ల చైతన్యం పొందాలన్నారు. అనంతరం 18వ వార్షిక నివేదికను గంధం చంద్రుడు ఆవిష్కరించారు. దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం మాట్లాడుతూ తమ 18 ఏళ్ల ప్రస్థానంలో దళిత, ఆదివాసీ స్త్రీలను, బాలికలను చైతన్య పరచడం, వారిపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నామన్నారు. సదస్సులో రిటైర్డ్ ఐఆర్ఎస్ రాజేశ్వరరావు, పోలవరం ప్రాజెక్టు స్పెషలాఫీసర్ సరళావందనం, సైకాలజిస్టు రమాదేవి, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివాని, అనుపమ, శ్రీనివాస్‌నాయక్, దళిత స్త్రీ శక్తి కో ఆర్డినేటర్లు సత్య, స్వప్న, రోహిణి, రోజా, మేరీ నిర్మల, కుమారి పాల్గొన్నారు.

12న ఘంటసాల కళాశాలలో వంటల పోటీలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వసంత పంచమిని పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీన శ్రీదేవి సాంస్కృతిక సాంఘిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో వంటల పోటీలు నిర్వహిస్తామని సంఘ అధ్యక్షురాలు దూపాటి శ్రీదేవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బొంబాయి రవ్వ, శనగ పిండి, బ్రెడ్, పెరుగులో ఏ ఒక్క దానితోనైనా స్వీట్ లేదా హాట్ తయారు చేసి పోటీల్లో ప్రదర్శించాలని సూచించారు. వంటలను ఇంటి వద్దనే చేసుకుని రావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9440263055 సెల్ నంబరులో సంప్రదించాలని సూచించారు.

12న ఎన్టీఆర్ ఇన్‌స్పైర్ మనాక్ అవార్డు ప్రోగ్రాం



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన ఎన్టీఆర్ జిల్లా 11వ ఇన్‌స్పైర్ మనాక్ అవార్డు ప్రోగ్రాం లయోల కళాశాలలో జరుగుతుందని డీఎస్ఈఓ యు.వి సుబ్బారావు తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఇన్‌స్పైర్ ప్రోగ్రాం వాల్ పోస్టర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఇన్‌స్పైర్ ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులు తమ ప్రాజెక్టులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్లు విద్యార్థులను సమాయత్తం చేయాలన్నారు. పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ మైనం హుస్సేన్, డీవైఈఓ కుమార్, సూపరింటెండెంట్ రాజేశ్వరి, రమణ, నాగరాజు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ ప్రభంజనం



గుంటూరు ఎడ్యుకేషన్: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) బుధవారం ప్రకటించిన సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ఆలిండియా టాప్ మార్కులతో అత్యధిక పాస్ పర్సెంటేజ్ సాధించినట్లు సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. గుంటూరు శ్రీమేధ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తమ విద్యార్థి కె.సాయి గణేష్ 400 మార్కులకు గాను 311 సాధించి టాపర్‌గా నిలిచారని, చావి నహర్ 299, కె.యోగిత రెడ్డి 285, యు.సాయి వికాస్ 279, నిర్భయ్ జైన్ 268, ఎ.కీర్తిక 267, టి.ఆలివ్ గ్లోరియానా 261 మార్కులు సాధించినట్లు చెప్పారు. సీఏ ఫౌండేషన్ ఉత్తీర్ణులైన వారికి సీఏ ఇంటర్ తరగతులు, ఉత్తీర్ణులు కాలేకపోయిన వారికి సీఏ ఫౌండేషన్ క్రాష్ బ్యాచ్ తరగతులను ఈ నెల 12వ తేదీ నుంచి ప్రారంభిస్తామన్నారు. డైరెక్టర్ అన్నా శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
Faculty Nursing/ Pharmacy/ Dental
Qual: M.Sc/ B.Sc/ M.Pharmacy/ B.Pharmacy/ MDS/ BDS
PRO: Qual: Graduation
BOLLINENI MEDSKILLS
Keats Skills Development Campus
Ambarupeta, Nandigama, NTR District
7995013422, 7207953919

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలి

కేసరపల్లి(గన్నవరం): గ్రామసచివాలయాల్లో జరుగుతున్న జగనన్న కాలనీల లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్) పి.వి.వి. దుర్గాప్రసాద్ ఆదేశించారు. మండలంలోని కేసరపల్లి గ్రామసచివాలయం జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన గురువారం పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన రిజిస్ట్రేషన్ల వివరాలను సేకరించారు.

రిజిస్ట్రేషన్ల సమయంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను రెవెన్యూ, సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి సిబ్బంది అడిగిన సందేహాలను డీఆర్ నివృత్తి చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లను పూర్తిచేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి అవసరమైన సాంకేతిక సహకారం అందించేందుకు తమ శాఖ అధికారులు సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. ఉంగుటూరు మండ లంలోని పెద్దఆవుటపల్లి, ఆత్కూరు గ్రామ సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియను డీఆర్ పరిశీలించారు. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కేసరపల్లిలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న డీఆర్

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై నివేదిక ఇవ్వండి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు అనువైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులను కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించి భూ సేకరణకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు నగరంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి రెవెన్యూ, సమాచార శాఖ అధికారులతో కలెక్టర్ ఢిల్లీరావు గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పాత్రికేయులకు మూడు సెంట్ల ఇంటి స్థలం మంజూరు చేసేందుకు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. పాత్రికేయులు ఆన్‌లైన్ ద్వారా ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. 1,277 మంది నుంచి సమాచార, పౌర సంబంధాల అధికారులు దరఖాస్తులు స్వీకరించి, వాటిని పరిశీలించిన అనంతరం భూమి కేటాయించేందుకు రెవెన్యూ శాఖకు అర్హుల జాబితా సమర్పించారని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి ఏర్పాటైన కమిటీ సభ్యులు, రెవెన్యూ, సమాచార శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి, భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. మండలాల వారీగా రెండో దశ పరిశీలన పూర్తిచేసి, తిరిగి అర్హుల జాబితాలు సమర్పించాలని ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించామని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి, నివేదిక సమర్పించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, ఆర్డీఓ బి.హెచ్.భవానీశంకర్, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్.వి.మోహన్‌రావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, పీఆర్వో వి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గంగూరులో నేషనల్ డిఫెన్స్ కాలేజీ బృందం పర్యటన

పెనమలూరు: మండలంలోని గంగూరు-1 సచివాలయాన్ని న్యూఢిల్లీకి చెందిన నేషనల్ డిఫెన్స్ కాలేజీ బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా బృంద సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పాలన, సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. ప్రధానంగా సచివాలయాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవలను పరిశీలించారు. పింఛన్ల మంజూరు, రేషన్‌కార్డులు, వివిధ ధ్రువపత్రాల జారీ, సంక్షేమ పథకాలు అమలు, లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలు పరిశీలించారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సేవలను పరిశీలించారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలు, జగనన్న ఆరోగ్య సురక్ష గురించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ మార్షల్ మనీష్ కుమార్‌గుప్తాతో పాటు 16 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కమిషనర్ కైలాసగిరి, డైరెక్టర్ డి.శ్రీనివాసరావు (ఏపీహెచ్ఆర్డీ), డివిజినల్ డెవలప్‌మెంట్ అధికారి నాంచారావు, ఎంపీడీఓ ఎంవి.ఆర్.కుమార్‌బాబు, ఈఓపీఆర్డీ కోరా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నేత అక్బర్‌పాషా, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు.



ప్రపంచ విశ్వవిద్యాలయాల షూటింగ్ చాంప్‌నకు మద్దినేని



విజయవాడస్పోర్ట్స్: ప్రపంచ విశ్వవిద్యాలయాల షూటింగ్ చాంపియన్‌షిప్‌నకు విజయవాడ క్రీడాకారుడు మద్దినేని ఉమామహేశ్వరరావు అర్హత సాధించాడు. జూనియర్ కేటగిరీలో గతంలోనే ప్రపంచ స్థాయి పతకంతో అబ్బురపరిచిన ఉమా తాజాగా విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక కావడంపై పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు జరిగిన అఖిల భారత విశ్వవిద్యాలయాల పోటీల్లో ఒలింపిక్ క్రీడాకారుడు ఐశ్వర్యప్రతాప్‌సింగ్ (మధ్యప్రదేశ్)పై 633.7 పాయింట్ల ఆధిక్యంతో విజేతగా నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుని ప్రపంచ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 10 నుంచి 18 వరకు స్పెయిన్‌లో జరిగే ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్‌కు జూనియర్ మిక్స్‌డ్, వ్యక్తిగత, టీం విభాగాల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ నెల 21 నుంచి 27వ తేదీ వరకు అసోంలోని గువాహటిలో జరిగే ఖేలో ఇండియా అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికయ్యాడు. షూటింగ్ ప్రపంచ పతకాలతో విజయవాడ నగర, రాష్ట్ర ఖ్యాతిని పెంచుతున్న క్రీడాకారుడు ఉమామహేశ్వరరావును కేఎల్ వర్సిటీ చైర్మన్ సత్యనారాయణ, స్పోర్ట్స్ డీన్ హరికిషోర్, ఆంధ్రప్రదేశ్ రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు టి.సలలిత్, డి.రాజ్‌కుమార్, కోచ్ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు అభినందించారు.

జాతీయ విలువిద్య పోటీల్లో సత్తాచాటిన యుక్తశ్రీ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఛత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్‌లో ఇటీవల జరిగిన 40వ ఎన్‌టీపీసీ సబ్ జూనియర్ (అండర్ 17) జాతీయ విలువిద్య చాంపియన్‌షిప్ పోటీల్లో నలంద విద్యానికేతన్‌లో 10వ తరగతి చదువుతున్న కొండపావులూరి యుక్తశ్రీ సత్తా చాటింది. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన అనేక మంది విద్యార్థులు పాల్గొనగా యుక్తశ్రీ ఎలిమినేషన్ రౌండ్‌లో వ్యక్తిగత బంగారు పతకంతో పాటు, టీమ్ మ్యాచ్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా యుక్తశ్రీని నలంద విద్యానికేతన్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ గురువారం ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని టోర్నీల్లో మంచి ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA,
3rd Floor at Triveni Complex, Abids, Hyderabad.

O.A.NO.291 OF 2023

SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB RULE (2A) OF RULE 5 OF THE DEBT RECOVERY TRIBUNAL (PROCEDURE) RULE, 1993.

The Karur Vysya Bank Ltd., Asset Recovery Management Branch, Abids, Hyderabad.
Vs.
M/s Zenith Import and Export and others

To
01. **M/s Zenith Import and Export** Represented by its Managing Partner **Jain Hitesh Ramesh Kumar @ Hitesh Ramesh Jain**
02. **Jain Hitesh Ramesh Kumar @ Hitesh Ramesh Jain, S/o Ramesh Kumar Ottarmal Jain,** Managing Partner of M/s Zenith Import and Export
03. **Ramesh Kumar Ottarmal Jain, S/o Late Sri Otramal Jain** Partner of M/s Zenith Import and Export

All are at: Survey No.223, Rampally Village, Keesara Mandal, Ranga Reddy District-501301.
Also at: Plot No.43, Survey No.156/1, Jawahar Rail Colony, Sikh Village, Hyderabad-500009.
Also at: D.No.23-14, Assessment No.2815, RS No.106/2/A, Kondapalli Village & Panchayat, Ibrahimpatnam, Krishna District.
Also at: D.No.1-8-50/3/10 & 11/B, Plot No.43, Sai Vatika, P.G.Road, Street No.11, Sindhi Colony, Secunderabad-500010.
Also at: H.No.2-3-450, Flat No.303, B-Block, Sri Sai Residency, Gayadeen Bagh, MG Road, Nallagutta, Secunderabad-500010.

SUMMONS/SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION

Whereas the **O.A. No.291 OF 2023** was listed before the Registrar on 05-02-2024.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.26,88,82,115.69 Ps.**

In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, **on 11-03-2024 at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this the day of **05-02-2024.**

(BY ORDER OF HON'BLE REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL-I, HYDERABAD)

THE REGISTRAR,
DEBTS RECOVERY TRIBUNAL-I,
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India
నందిగామ బ్రాంచ్, డి.నెం. 14-152, శ్రీ సాయి ఉషోదయ కాంప్లెక్స్, నందిగామ, ఎన్టీఆర్ జిల్లా 521185. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 08678-275808.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సంబంధి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ... బకాయి మొత్తము రూ. 8,70,345/- ... తేది 30.11.2022 నుండి ... బ్యాంక్ ఆఫ్ ఇండియా, నందిగామ బ్రాంచ్ వారిచే శ్రీ షేక్ ఖాజా మోహిద్దిన్ మరియు శ్రీమతి షేక్ నగీన గారి ఆస్తులను ఇ-వేలం అమ్మకం ద్వారా 11-03-2024 తేదీన దిగువ ఆస్తిని విక్రయించేందుకు నిర్ణయించడమైనది. రిజర్వు ధర, ధరావత్తు ధర మరియు ఆస్తి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఆస్తి వివరములు :

ఎన్టీఆర్ జిల్లా (మునుపు కృష్ణా జిల్లా), నందిగామ సబ్-రిజిస్ట్రీ, నందిగామ మండలం మరియు టౌన్, ... డోర్ నెం. 20-91, సర్వే నెం. 522/3A నందు శ్రీ షేక్ ఖాజా మోహిద్దిన్ పేరున గల మొత్తం 38.72 చ॥గ॥ విస్తీర్ణం గల స్థలం మరియు అందులోని ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు: తూర్పు: ... – 20 లింకులు, పశ్చిమం: ఉమ్మడి దారి – 40 లింకులు, దక్షిణం: 30 అ॥ వెడల్పు రోడ్డు – 20 లింకులు, ఉత్తరం: ... ఆస్తి –40 లింకులు.

రిజర్వు ధర: రూ. 17,00,000/- ధరావత్తు: రూ. 1,70,000/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

వేలం ఆన్‌లైన్ ఇ-ఆక్షన్ అమ్మకం / బిడ్డింగ్ మరియు 'ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్' ద్వారా వెబ్ సైట్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp ద్వారా జరుపబడుతుంది. అమ్మకం యొక్క సంక్షిప్త నియమాలు మరియు నిబంధనలు కొరకు ఇచ్చిన లింక్ https://www.bankofindia.co.in/tenders ను చూడగలరు. ... ఫోన్ నెం. 89191 33661 నందు మరియు నందిగామ బ్రాంచ్, బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఎన్ లక్ష్మణ్ సింగ్ గారిని మొబైల్ నెం. 96188 80823 నందు సంప్రదించగలరు.

ఇ-వేలం తేది & సమయం: తేది. 11-03-2024, ఉ॥ 10 గం. నుండి సా॥ 5 గం.ల వరకు (ఒక్కొక్కటి 10 ని॥ల ఆటో అపరిమిత పొడిగింపుతో)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు

... (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 07-02-2024, ప్రదేశం : నందిగామ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

మెగా జాబ్‌మేళా విజయవంతం

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నంలో గురువారం జరిగిన మెగా జాబ్‌మేళా విజయవంతమైంది. జిల్లా ఉపాధికల్పన శాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పవిత్ర డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం నిర్వ హించిన జాబ్‌మేళాకు 320 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 109 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందారు. ఎంపికైన అభ్యర్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రాంతీయ అధికారి ఎస్.శ్రీనివాసరావు, యంగ్ ప్రొబేషన్ ఎస్.జయరాజు, స్టార్ విద్యాసంస్థల సీఈఓ శ్రీరామ్ ఉద్యోగ నియామకపత్రాలను అందజేశారు.

మానవ మనస్తత్వానికి అద్దంపట్టిన ఎండ్ గేమ్

విజయవాడ కల్చరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న భారత్ రంగ మహోత్సవాలు ఆలోచనాత్మకంగా సాగుతున్నాయి. గురువారం ప్రదర్శించిన ఎండ్ గేమ్ మనవ మనస్తత్వానికి అద్దంపట్టింది. ఫ్రెంచ్ భాషలో రాసిన ఫినఖ డీపార్టీ కథకు ఆంగ్ల నాటకీరణను సోనూ పిలాసియా చేశారు. నాలుగురు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన అంతర్ సంఘర్షణ నాటక కథావస్తువు. అవసరాన్ని బట్టి మానవ సంబధాలు అంశంగా నాటకం సాగుతుంది. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సీఈఓ ఆర్.మల్లికార్జునరావు పాల్గొన్నారు. సాంస్కృతిక శాఖ మేనేజర్లు సీహెచ్ శ్రీనివాస్, సుమన్ నిర్వహించారు. శుక్రవారం బంగ్లాదేశ్ వారి ఖోనా నాటకాన్ని ప్రదర్శిస్తారు.



ఎండ్ గేమ్ ఆంగ్లనాటకంలోని ఓ సన్నివేశం

APS RTC
టెండరు ప్రకటన

... ATM/PNBS ... తేది.09-02-2024 ... తేది.16-02-2024 ... PNBS ... http://www.apsrtc.ap.gov.in/tenders ... APSRTC ...

నెం. P7/797(01)/2024-NTR/VJA, తేది:08-02-2024

రేపటి వరకు తత్కాల్‌లో ఇంటర్ ఫీజు చెల్లించొచ్చు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష ఫీజును తత్కాల్ పథకం కింద ఈ నెల పదో తేదీ వరకు చెల్లించొచ్చని ఇంటర్మీడియెట్ బోర్డు ఉమ్మడి జిల్లా అధికారి పి.రవికుమార్ తెలిపారు. రూ.3 వేల ఆలస్య రుసుంతో మొదటి, ద్వితీయ సంవత్సరాలు చదువుతున్న రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు ఫీజు చెల్లించొచ్చని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే విద్యార్థులు ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని సూచించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE

HOUSE FOR SALE

■ నెలకు 90,000/- అద్దెలు వచ్చే 250 చ॥గ॥లలో నిర్మించిన G+3+పెంట్‌హౌస్ గల బిల్డింగ్ విజయవాడ ప్రసాదంపాడులో అమ్మకమునకు కలదు. రేటు 3.5 Cr. ✆ 76720 94576

PLOT FOR SALE

■ నున్న, ముస్తాబాద్ ప్రాంతంలో హైవే రోడ్డుకు అతి సమీపంలో చ॥గజం కేవలం 7000/- ఆగిరిపల్లి వట్టిగుడిపాడు సమీపంలో చ॥గజం 3000/-ఇన్‌స్టాల్‌మెంట్ కలదు. ✆ 80746 99233

■ VJA అమరావతి రాజధాని మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 4 కి.మీ. బందరురోడ్డు, గన్నవరం, కంచికచర్ల దగ్గర ఇళ్ల ప్లాట్స్ చ.గ. 1,900/- నుండి 16,500/- సంప్ర : ✆ 73373 11924

■ విజయవాడ to బందర్ హైవే, నెప్పల్లి దగ్గరలో శ్రీ కృష్ణసాయి ఎన్‌క్లేవ్ వెంచర్స్ వారి CRDA RERA అప్రూవల్‌తో గజం కేవలం 6900/-. వివరాలకు సంప్రదించండి : 89048 05198

SERVICES

■ రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపార రుణం, తక్కువ వడ్డీరేటు, సిబిల్ అవసరం లేదు, NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. అర్బన్ ఫైనాన్స్, పార్వతి, 76278 32084

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 81218 40944, 89196 88873

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 92814 06790, 98889 22273

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338

WANTED

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పామర్రు, గుడివాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ 12 గం॥, మంచి జీతం. ✆ 93812 43516, 95539 23458

■ సబ్ ఎడిటర్స్ కావలెను ప్రముఖ తెలుగు పత్ర పత్రికకు పార్ట్/ఫుల్ టైం ఇంగ్లీష్-తెలుగు ట్రాన్స్‌లేషన్ చేయ కలిగి, ఏదైనా పత్రికలో పనిచేసిన వార్కి ప్రాధాన్యత. ✆ 63048 95547

■ విజయవాడ పరిసర ప్రాంతాలలో అయ్యప్ప నగర్, తాడిగడపలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ 12 గం. జీతం: 13,500/- ✆ 99893 47406

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 16-18 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52843, 82474 50643

■ JSK Technologies Hiring Web Data Analyst's - 6 No's, Qul: BE / B.Tech/ Any Degree (English Mudium Only) Freshers Prefered. 1yr Agrement Must. Sal: 14K pm. Office Timings 9am - 7pm. ✆ 96763 62000 E-mail: careers@jsktechnologies.in

■ గురుకుల్ CA అకాడమి వారికి హాస్టల్ వార్డెన్స్ (F). 18-30 సం॥ల అవివాహితులు కావలెను. హాస్టల్ వసతి. లబ్బీపేట, VJA ✆ 99499 30394

■ వృద్ధులు, మానసికంగా ... ✆ 91608 35559, 91600 25559

■ విజయవాడ మొగల్‌రాజ్‌పురంలో గల స్కూల్ నందు పని చేయుటకు ఆయా కావలెను Timings: 9 am to 6:30 pm, జీతం: రూ. 13500/- సంప్ర ✆ 85230 58441

■ అర్జెంటుగా విజయవాడ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ఫీల్డ్ ఆఫీసర్ కావలెను వయసు 50 సంవత్సరాలు లోపు. కాంటాక్ట్: 93819 56395, 84487 95980

■ Wanted Fresh Qualified Charted Accountant (Male) to be work in Vijayawada may candidate send your profile to kowthahr@gmail.com or call ✆ 94918 21359

■ ప్రముఖ లిఫ్ట్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెక్నీషియన్స్ కావలెను. Qly: ITI, Degree, Diploma, B.Tech. Contact: ✆ 9949 550 100

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు : 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422.

■ మచిలీపట్నంలోని ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్ రిసెప్షనిస్ట్ మరియు క్యాషియర్ కావలెను. కంప్యూటర్ పరి జ్ఞానం కలిగిన వారికి ప్రాధాన్యత. ✆ 97010 14646

■ నున్న, గుడివాడ, కంకిపాడు పరిసర ప్రాంతాల్లో అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. 10th P/F, వ: 30-56, జీ: 10-12 వేలు, 12 గం. డ్యూటీ. ✆ 96401 41999, 73860 12524

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 95736 33520, 90596 33520

■ Wanted Qualified & Experienced Male Marketing Executives to work in a Reputed Organization at Vijayawada. Offered Attractive Salary. 98481 34894

■ Wanted Sales Manager For a Reputed CO., @ Vijayawada. With Min 3 Yrs Exp, Graduate / MBA, Age : Below 35 Yrs. Sal : 20,000+ Alw + Inc. Ph : 95734 94949, viksarguardwel@gmail.com

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు విజయవాడ రింగ్‌రోడ్ రామవరప్పాడు వద్ద నైట్‌డ్యూటీ కొరకు సెక్యూరిటీ గార్డులు వెంటనే కావలెను. Age: 45 వరకు 12hrs. 96526 89259, 98859 91250

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926

■ ప్రముఖ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయుటకు లోడింగ్ సూపర్వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్వైజర్స్, డ్రైవర్స్, కార్గో లోడర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 25000/- - 35000/- రూం + భోజనం ఫ్రీ. ఫోన్ 7093769794

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం పంపాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపిన లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ — సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
విజయవాడ వెస్ట్ భవానీపురం విజయవాడ టౌన్ 7995092112
విజయవాడ సెంట్రల్ గాంధీనగర్, ఎమ్.ఎమ్. పురం, బెసెంట్‌రోడ్, సూర్యారావుపేట 9010131135
9505507329
ఉయ్యూరు, కంకిపాడు 9010577706 గన్నవరం 9010210382
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా రూ. 600/- రూ. 150/- + 5% GST

మహిళ మృతిపై కేసు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై గుణదల పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు.. గుణదల కార్మెల్‌నగర్ ఎంఆర్ పేపర్ ప్రింట్ గోదాము వెనుక వైపు పీకేఆర్ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలో సుమారు 50 ఏళ్ల గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతదేహంపై దుస్తులు లేవు. చుట్టుపక్కల ఎక్కడా కూడా ఆమె దుస్తులు కనిపించలేదు. ఎక్కడైనా హత్య చేసి ఇక్కడకు తీసుకువచ్చి పడేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. గుర్తుతెలియని మహిళ మృతదేహం సమాచారాన్ని వీఆర్వో ప్రకాష్‌రావు గుణదల పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. సెంట్రల్ ఏసీపీ భాస్కరరావు, గుణదల సీఐ వాసిరెడ్డి శ్రీను పోలీసు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మహిళ మృతదేహం కుళ్లిపోయే స్థితిలో ఉండటంతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. కుడి కాలు తొంటి భాగంలో జాయింట్ రీప్లేస్‌మెంట్ ఆపరేషన్ జరిగినట్టుగా గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని ఖననం చేశారు. సీఐ వాసిరెడ్డి శ్రీను కేసు దర్యాప్తు చేపట్టారు.

పోటీ పరీక్షలపై రేపు అవగాహన సదస్సు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): గ్రూపు-1, గ్రూప్-2తో పాటుగా ఇతర పోటీ పరీ క్షలకు సిద్ధమవుతున్న యువతకు శనివారం ఉదయం 11 గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సెంటర్‌లో అవగాహన సదస్సు జరు గుతుందని ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖ ఉన్నతాధికారులతో పాటుగా అధ్యాపకులు ఈ సదస్సుకు హాజరై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
ప్లాట్ నెం. 41, యస్.బి.ఐ. ఎదురుగా, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ - 520 008.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం ఎస్.ఓ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మెస్సర్స్ వేదాద్రి ఎన్విరోటెక్ ఫౌండేషన్ వారిచే సర్వే నెంబర్లు:22/3బి, 22/4, 23/1, 23/2, 23/3 మరియు 23/4, గౌరవరం గ్రామం, జగ్గయ్యపేట మండలం, యన్‌టిఆర్ జిల్లా నందు నిర్మింప తలపెట్టిన రోజుకి 2400 కిలోలీటర్ల సామర్థ్యంగల సామూహిక వ్యర్థజలముల శుద్ధి కేంద్రము (Common Effluent Treatment Plant) నకు సంబంధించిన ప్రాజెక్టుకు వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	M/s. వేదాద్రి ఎన్విరోటెక్ ఫౌండేషన్ హెచ్ నెం.5-31, రెవిన్యూ వార్డ్ యస్, బ్లాక్-5, సీతారామపురం, జగ్గయ్యపేట, జగ్గయ్యపేట మండలం, యన్‌టిఆర్ జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	విస్తీర్ణం: 8.84 ఎకరములు, సర్వే నెంబర్లు:22/3బి, 22/4, 23/1, 23/2, 23/3 మరియు 23/4, గౌరవరం గ్రామం, జగ్గయ్యపేట మండలం, యన్‌టిఆర్ జిల్లా
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	శ్రీ కె. శ్రీనివాసరాజు, జనరల్ మేనేజర్ M/s. వేదాద్రి ఎన్విరోటెక్ ఫౌండేషన్, హెచ్ నెం.5-31, రెవిన్యూ వార్డ్ యస్, బ్లాక్-5, సీతారామపురం, జగ్గయ్యపేట, జగ్గయ్యపేట మండలం, యన్‌టిఆర్ జిల్లా. మొబైల్: 6304910211, ఇమెయిల్: vedadrienviro@gmail.com
4.	ప్రతిపాదిత కార్యకలాపాలకు కేటాయించిన పెట్టుబడి	రూ. 150 కోట్లు
5.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	రోజుకి 2400 కిలోలీటర్ల (1200 KLD of LOWTDS and 1200 KLD of HIGHTDS) సామర్థ్యంతో సామూహిక వ్యర్థజలముల శుద్ధ కేంద్రము (Common Effluent Treatment Plant) ఏర్పాటు.
6.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 12-03-2024 (మంగళవారం) సమయం : ఉదయం 11:00 గం॥లకు ప్రదేశము : ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలము వద్ద, సర్వే నెంబర్లు:22/3బి, 22/4, 23/1, 23/2, 23/3 మరియు 23/4, గౌరవరం గ్రామం, జగ్గయ్యపేట మండలం, యన్‌టిఆర్ జిల్లా.
7.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశము (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ కార్యాలయముల నందు ఉంచడమైనది మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్: www.pcb.ap.gov.in నందు కూడా ఉంచడమైనది.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
b.	ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
c.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, డా॥ వైయస్ఆర్ పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, ఆటోనగర్, విజయవాడ-520007	
d.	డిప్యూటీ డైరెక్టర్ (ఎస్), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (ఐఆర్ఓ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ-520010, యన్‌టిఆర్ జిల్లా.	
e.	జాయింట్ చీఫ్ పర్యావరణ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం. 41, యస్.బి.ఐ. ఎదురుగా, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ - 520 008.	
f.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, నందిగామ, యన్‌టిఆర్ జిల్లా.	
g.	పర్యావరణ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీసు, ప్లాట్ నెం. 41, యస్.బి.ఐ. ఎదురుగా, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ - 520 008.	
h.	జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
i.	తాశీల్దారు వారి కార్యాలయం, జగ్గయ్యపేట మండలం, యన్‌టిఆర్ జిల్లా.	
j.	తాశీల్దారు వారి కార్యాలయం, వత్సవాయి మండలం, వత్సవాయి, యన్‌టిఆర్ జిల్లా.	
k.	గ్రామ పంచాయితి కార్యాలయములు: యన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలంలో గల గౌరవరం, చిల్లకల్లు, గుండుబోయినపాలెం, ధర్మవరపుపాడు తండా, బోచంపల్లి మరియు వత్సవాయి మండలంలో గల భీమవరం గ్రామం.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా అభ్యంతరాలను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ ప్రభావ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏమేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 08-02-2024

పర్యావరణ ఇంజనీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): రింగ్‌రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ భారతీనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏపీసీపీడీసీఎల్ గుణదల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పి.హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీనగర్ మెయిన్ రోడ్డుతో పాటుగా మొదటి నుంచి 15వ అడ్డరోడ్డు వరకు, నోవాటెల్ హోటల్ ఏరియా, వివేకానంద విగ్రహం రోడ్డు, తిమ్మరుసు వారి వీధి, శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, సుబ్బారావు కాలనీ, కేడీవో కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ఈ విషయాన్ని ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి తమకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు సన్మానం



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వృత్తి విద్యా కోర్సులను నేర్చుకున్న మహిళలు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి మరికొంత మందికి ఉపాధి కల్పించాలని జనశిక్షణ సంస్థాన్ ఛైర్‌పర్సన్ నాగళ్ళ విద్యాకన్నా అన్నారు. స్థానిక మధుచౌక్‌లోని మొగల్ ఎగ్జిబిషన్ హాలులో జరుగుతున్న మహిళా ఉత్సవ్–2024లో భాగంగా గురువారం సాయంత్రం ముగ్గురు మహిళా పారిశ్రామికవేత్తలు డాక్టర్ ఎస్.సాహితి, ఆళ్ళ నిర్మలకుమారి, డి.అపర్ణలను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాకన్నా మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి విద్యాకోర్సులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వృత్తి విద్యాకోర్సులను నేర్చుకున్న వారందరికీ ఉపాధి లభిస్తోందన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ జనశిక్షణ సంస్థాన్‌లో జరుగుతున్న శిక్షణ తరగతులు మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు. జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమతో పాటుగా జన శిక్షణ సంస్థాన్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక పరిస్థితులపై అవగాహన ఉండాలి



పటమట(విజయవాడతూర్పు): సామాజిక పరిస్థితుల పట్ల విద్యార్థులు అవగాహన ఉండాలని నిడమానూరు సర్పంచి శీలం రంగారావు అన్నారు. స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో గురువారం సామాజిక సమస్యలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో స్వచ్ఛత, పరిశుభ్రత, రిటైల్ మార్కెటింగ్, పోషకాహారం, బ్లడ్ గ్రూపు, రక్త దానం వంటి పలు అంశాలు ప్రదర్శించటం హర్షణీయమని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రేఖ మాట్లాడుతూ చదువుతోపాటు సర్వీస్ లెర్నింగ్ కార్యక్రమంలో విద్యార్థినులు ఎన్నో విషయాలు తెలుసుకుంటారని అన్నారు. అనంతరం సర్పంచి శీలం రంగారావును కళాశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో సర్వీస్ లెర్నింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇన్నేసియా, సహాయ మేరీ, కరస్పాండెంట్ లేన క్వాడ్రస్, ప్రకాష్, రమేష్, డాక్టర్ భారత జ్యోతి, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు

ప్రణాళికతో చదివితే విజయం సులభం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువత పట్టుదల, క్రమశిక్షణతో ఒక ప్రణాళిక ప్రకారం చదివితే విజయం సొంతం చేసుకోవచ్చునని రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) సత్తార్‌ఖాన్ చెప్పారు. స్థానిక జమ్మిచెట్టు సెంటర్‌లోని షాలోమ్ ఎలైట్స్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ కొల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏపీపీఎస్‌సీ గ్రూప్–1 పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. సత్తార్‌ఖాన్ అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగం పొందడం అనేది జీవిత లక్ష్యంగా నిర్దేశించుకుని యువత పట్టుదలగా చదవాలని ఆయన చెప్పారు. స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డెప్యూటీ డైరెక్టర్ ఎంఈ ప్రసాద్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ డెప్యూటీ డైరెక్టర్ ఆర్.రవికుమార్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

పెనమలూరు: కానూరులో విద్యుత్ విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలను తనిఖీ చేశారు. మొత్తం 37 బృందాలు 2,884 గృహ సర్వీసులతో పాటు వాణిజ్య సముదాయాల సర్వీసులు తనిఖీ చేయగా అదనపు లోడు 155 కిలో వాట్ మొత్తానికి రూ.3.10 లక్షలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఈఈ పి.హరిబాబు మాట్లాడుతూ.. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమన్నారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే వెంటనే 94408 12362, 94408 12363 ఫోన్ నంబర్లకు సమాచారం అందజేయాలని సూచించారు.

అభివృద్ధికి చిరునామా 18వ డివిజన్

- డివిజన్‌లో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు
- మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం
- సీసీ రోడ్లు, యూజీడీ పైప్‌లైన్, పార్కు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు
- మోడల్ డివిజన్ దిశగా 18వ డివిజన్



పనులు పూర్తయి త్వరలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కమ్యూనిటీ హాల్

కృష్ణలంక(విజయవాడతూర్పు): తూర్పు నియోజకవర్గం పరిధిలోని రాణిగారితోట 18వ డివిజన్ అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఈ డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతూ మోడల్ డివిజన్ దిశగా అడుగులు వేస్తోంది. స్థానిక కార్పొరేటర్, ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ నిత్యం డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకుని మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ చొరవతో వీఎంసీ నుంచి నిధులు తీసుకొచ్చి డివిజన్‌ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు. రోడ్లు, యూజీడీ కొత్త పైప్‌లైన్, స్ట్రీట్‌లైట్లు, పార్కులు, వాటర్ పైప్‌లైన్, కమ్యూనిటీ హాల్ వంటి పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి మూడేళ్ల కాలంలో సుమారు రూ.10కోట్లకు పైగా నిధులతో అనేక పనులు చేపట్టారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఈ డివిజన్‌లో వైఎస్సార్ సీపీకి చెందిన కార్పొరేటర్ ఉన్న కారణంగా డివిజన్‌లో అభివృద్ధి చేయకుండా స్థానిక ఎమ్మెల్యే వివక్ష చూపారు. దీంతో డివిజన్ సమస్యల వలయంగా మారింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ డివిజన్ అభివృద్ధిపై దృష్టి సారించారు. దీంతో డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ఇప్పటికే డివిజన్‌లో 90 శాతానికి పైగా అభివృద్ధి పనులు పూర్తవగా మిగిలిన పనులు త్వరలో ప్రారంభమై పూర్తి కానున్నాయి.



డివిజన్‌లో ఏర్పాటు చేసిన పార్కు



కరకట్ట సర్వీస్ రోడ్డులో నిర్మించిన సీసీ రోడ్డు

డివిజన్‌లో పూర్తయిన అభివృద్ధి పనులు

- డివిజన్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో చిన్న చిన్న రోగాలకు పక్క డివిజన్‌కు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి. అవినాష్ చొరవతో సిమెంట్ గోడౌన్స్‌లో డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు.
- కనకదుర్గ వారధి వెంబడి నిరుపయోగంగా ఉన్న 108 రేకుల షెడ్డును తొలగించి రూ.30 లక్షల వ్యయంతో పార్కును నిర్మించారు. అందులో క్రికెట్ నెట్ ప్రాక్టీస్, ఆట పరికరాలు, గ్రీనరీ ఏర్పాటు చేశారు.
- గత ప్రభుత్వ హయాంలో మధ్యలో నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.కోటి 20 లక్షలు కేటాయించి పూర్తి చేశారు. త్వరలో ప్రారంభం కానుంది.
- రూ.4 కోట్లతో పలు వీధుల్లో కొత్త యూజీడీ పైప్‌లైన్ ఏర్పాటు
- రూ.3కోట్లతో సీసీ రోడ్లు, కూడళ్లలో కల్వర్టుల నిర్మాణం
- రూ.4.90 లక్షలతో 108 పార్కు పక్క రోడ్డులో పేవర్స్ ఏర్పాటు
- రూ.6.85 లక్షలతో 108 అంబులెన్స్‌కు రూమ్ ఏర్పాటు
- జాతీయ రహదారి, సర్వీస్ రోడ్డు మధ్యలో రూ.18 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు
- పలు కూడళ్లలో రూ.5లక్షలతో హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు
- రూ.11.35లక్షలతో 82,83 వార్డు సచివాలయాలకు కొత్త టాయిలెట్స్ సీలింగ్ ఏర్పాటు
- రూ.8.96 లక్షలతో సిమెంట్ గోడౌన్స్ ఆవరణలో రబ్బీస్ ఫిల్లింగ్, ప్రహరీ నిర్మాణం
- రూ.46.63 లక్షలతో కొత్త వాటర్ పైప్‌లైన్ ఇవే కాకుండా రిటైనింగ్ వాల్ వెంబడి రివర్ ఫ్రంట్ ప్లాజా పార్కు పనులు చురుకుగా సాగుతున్నాయి.
- త్వరలో రూ.60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి



డివిజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏ సమస్య అయినా కార్పొరేటర్ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు ఎప్పుడూ చూడలేదు.

–కేసరి దుర్గ, గృహిణి, 18వ డివిజన్

డివిజన్‌లో అన్ని సమస్యలు పరిష్కరించాం



నన్ను నమ్మి గెలిపించిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నా. ఇప్పటికే డివిజన్‌లో సుమారు రూ.10 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేశా. ఇంకా మిగిలిన సమస్యలను కూడా పరిష్కరించి డివిజన్‌ను మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దుతా.

–వెంకట సత్యనారాయణ, 18వ డివిజన్ కార్పొరేటర్

మత్తు పదార్థాలు నిర్మూలిద్దాం

జమాఅతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం, ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో జమాఅతే ఇస్లామీ హింద్ సంస్థ ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆ సంస్థ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని విద్యా సంస్థలు, ఇతర ప్రాంతాల్లో గెట్ టు గెదర్ వంటి కార్యక్రమాలను అధికారులతో కలిసి నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆ కార్యక్రమాలను సంబంధించిన పోస్టర్స్‌ను గురువారం లబ్బీపేటలోని తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం జమాఅతే ఇస్లామీ హింద్ నగర అధ్యక్షుడు మహమ్మద్ ఖలీలుల్లాహ్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ అజీజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ఉద్యమ కన్వీనర్ సయ్యద్ లుఖ్మాన్, తూర్పు అధ్యక్షుడు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో మహిళ అదృశ్యం కావడంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు శివలింగేశ్వరనగర్ 4వ లైన్‌కు చెందిన రెడ్రోతు రాజేష్ తల్లిదండ్రులతో నివాసం ఉంటున్నాడు. అతను కారు ఎలక్ట్రీషన్‌గా పని చేస్తున్నాడు. కాగా అతని తల్లి శ్రీలక్ష్మి కుట్టుమిషన్ పనులు చేస్తోంది. ఆమె ఈ నెల 6న పనికి వెళ్తునంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ తెలియక పోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

నగర ప్రజలకు తాగునీటి సరఫరా అందించాలి



డ్రైన్లను పరిశీలిస్తున్న వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): నగర వాసులకు నిరంతరం తాగునీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. వీరిరువురూ గురువారం 31వ డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హెడ్ వాటర్ వర్క్స్‌లో నీటిశుద్ధి, సరఫరాపై సూచనలు చేశారు. నగరంలో ఎల్లప్పుడూ పారిశుధ్య నిర్వహణ జరగాలని, కాల్వల్లో సిల్టు తొలగింపు ప్రతినిత్యం జరగాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు, వర్షపు నీరు వెళ్లే డ్రైన్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొత్త పైపులైన్లు వేయటం కోసం తవ్విన రోడ్డును నాణ్యతా ప్రమాణాలతో ఎప్పటికప్పుడు పునరుద్ధీకరిస్తూ ఉండాలని, నగరంలో జరుగుతున్న యాంటీ లార్వా ఆపరేషన్స్ మరింత విస్తృతం చేయాలని, అనధికార ఆక్రమణలను తొలగించాలన్నారు. ఈ పర్యటనలో 31వ డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ –2 శ్రీనివాస్, బయాలజిస్ట్ సూర్య నాయక్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత, హస్తకళల అభివృద్ధికి సిడ్బీ ప్రోత్సాహం



ప్రదర్శనను ప్రారంభిస్తున్న సిడ్బీ బ్యాంకు కార్యదర్శి రామకృష్ణ, నేస్తం ఫౌండేషన్ సీఈఓ సురేష్

లబ్బీపేట(విజయవాడతూర్పు): చేనేత, హస్త కళాకారులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను సిడ్బీ ద్వారా మార్కెటింగ్ చేసి, వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు సిడ్బీ బ్యాంకు కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని పీవీపీ మాల్‌లో సిడ్బీ బ్యాంకు, నేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళల ప్రదర్శనను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర ప్రజలు కూడా చేనేత వస్త్రాలు, హస్త కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి, వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తిచేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రదర్శనలు ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంత ప్రజల ప్రతిభను నేటి తరానికి తెలియజేస్తున్నట్లు తెలిపారు. నేస్తం ఫౌండేషన్ సీఈఓ సురేష్ వీసం మాట్లాడుతూ సిడ్బీ సహకారంతో స్టాల్ ఇన్ మాల్ పేరుతో చేనేత, హస్తకళల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రదర్శనలో కొండపల్లి, ఏటి కొప్పాక బొమ్మలు, మంగళగిరి చేనేత వస్త్రాలు, వెంకటగిరి పట్టు చీరలు ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో నేస్తం ఫౌండేషన్ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


బహుముఖ ప్రతిభాశాలి శ్రీరామమూర్తి



హరికథా భాగవతారిణి దుర్గామహాలక్ష్మిని సత్కరిస్తున్న నిర్వాహకులు

విజయవాడ కల్చరల్: బహుముఖ ప్రతిభాశాలి గుడిపాటి శ్రీరామమూర్తి అని గుడిపాటి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు జయరాంసుధాకర్ అన్నారు. గుడిపాటి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన సత్యనారాయణపురం సీతారామ కల్యాణ మండపంలో గురువారం సంగీత విద్వాంసుడు, రచయిత, హరికథ భాగవతార్ గుడపాటి శ్రీరామమూర్తి 117వ జయంతి వేడుకలు, సంగీత, హరికథా గానం, హరికథా భాగవతారిణి మోపిదేవి దుర్గా మహాలక్ష్మికి ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాంసుధాకర్ మాట్లాడుతూ హరికథలు తెలుగు వారి ఆత్మ అని వాటికి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి శ్రీరామమూర్తి అన్నారు. వారి సేవలను గుర్తు చేసుకుంటూ మోపిదేవి దుర్గామహాలక్ష్మిని నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు. సత్కార గ్రహీత దుర్గామహాలక్ష్మి మాట్లాడుతూ హరికథా సాంప్రదాయానికి విశేష కృషి చేసిన శ్రీరామమూర్తి సేవలను భావితరాలకు అందించడానికి గుడిపాటి భక్తిగాన సుధ ఛానల్ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సంస్థ సభ్యుడు గుడిపాటి దత్తు, సంగీత విద్వాంసుడు దావులూరి వీరభద్రరావు, శ్రీరామమూర్తి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా పర్వతం లలిత సీతారామ కల్యాణం కథను గానం చేశారు. జయరాంసుధాకర్ సుందరాకాండ హరికథను వినిపించారు. భక్తి రంజని కార్యక్రమంలో నేరెళ్ల కల్యాణి, వల్లూరి రాధా, ప్రణవి, సంతోషిలు అన్నమయ్య, రామదాసు కీర్తనలను గానం చేశారు.

అకడమిక్ ఫెస్ట్‌లో శరత్‌చంద్ర విద్యార్థుల ప్రతిభ



జాతీయ అకడమిక్ ఫెస్ట్‌లో ప్రతిభ చూపిన శరత్‌చంద్ర విద్యార్థులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆంధ్రా లయోలా కళాశాల ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి అకడమిక్ ఫెస్ట్ రెస్రోనెన్స్ 2024లో నగరంలో శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీ ఇంటర్మీడియెట్, డిగ్రీతో పాటు సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో క్విజ్, వ్యాసరచన, పోస్టర్ ప్రదర్శన, వక్తృత్వం వంటి పోటీల్లో ప్రతిభ చూపి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ తోట శరత్‌చంద్ర మాట్లాడుతూ ఈ ఏడాది జరుగుతున్న ఐఏఎస్ ఇంటర్వ్యూలకు తమ విద్యార్థులు చాలా మంది ఎంపికై నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను శరత్‌చంద్రతో పాటు, సంస్థ ప్రతినిధి కళ్యాణ్ అభినందించారు.

ప్రతిష్టాత్మకంగా మేరీమాత శతాబ్ది ఉత్సవాలు



గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం

గుణదల (విజయవాడ తూర్పు): క్రైస్తవులకు పరిశుద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న గుణదల మేరీ మాత శతాబ్ది ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగనున్నాయి. ఏటా ఘనంగా నిర్వహించే ఈ ఉత్సవాలు ఈ ఏడాది నూరు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో మరింత అట్టహాసంగా నిర్వహించనున్నారు. దేశంలోనే అతిపెద్ద క్రైస్తవ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పేరు గాంచిన ఈ ఆలయంలో 9,10,11 తేదీలలో తిరునాళ్ల వైభవంగా జరుగుతాయి. సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది మంది యాత్రికులు పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్నారు.

ప్రత్యేక ఏర్పాట్లు సిద్ధం..

గుణదల మేరీమాత ఉత్సవాలు సమర్థంగా నిర్వహించే దిశగా ఆలయ కమిటీ, పుణ్యక్షేత్ర గురువులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మూడు రోజుల పాటు సమష్టి దివ్యబలి పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు బిషప్ గ్రాసి పాఠశాల ప్రాంగణంలో చలువ పందిళ్లు సిద్ధం చేశారు. కొండ పైకి భక్తులు వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు వేరు వేరుగా మార్గాలను ఏర్పాటు చేశారు. భక్తులు తలనీలాలు సమర్పించే కేశ ఖండన శాలను విస్తరింప చేసి నీటి సదుపాయాన్ని కల్పించారు. మరియ మాత స్వరూపం వద్ద భక్తులు దర్శనానికి వెళ్లే సమయంలో తొక్కిసలాట జరుగకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

వీఎంసీ అధికారుల చర్యలు..

మేరీమాత ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు, అందుబాటులో ఉంచారు. పుణ్యక్షేత్ర ప్రాంగణమంతా బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరిచారు. యాత్రికులు అనారోగ్యానికి గురైతే ప్రథమ చికిత్స చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీఎంసీ అధికారులతో పాటు విద్యుత్ శాఖ అధికారులు సైతం ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. దిగువ నుంచి కొండ శిఖరాగ్రం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక సిబ్బందిని నియమించి సరఫరా సజావుగా జరిగేట్లు జాగ్రత్తలు పాటిస్తున్నారు.

భారీగా పోలీసు బందోబస్తు

విజయవాడ కమిషనరేట్ పరిధిలోని 1088 మంది పోలీసు సిబ్బందిని ఈ ఉత్సవాల నిమిత్తం నియమించారు. గుణదల పుణ్యక్షేత్ర పరిసరాలన్నీ బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మూడు రోజులు కొండపై 24 గంటలు మూడు షిఫ్టులలో పోలీసులు విధులు నిర్వహించనున్నారు. ఇది కాక మరో 300 మందికి పైగా ట్రాఫిక్ పోలీసులు విధుల్లో ఉండి భక్తులకు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా రామవరప్పాడు రింగ్, గుణదల, మాచవరం, చుట్టుగుంట, మొగల్రాజపురం, క్రీస్తురాజపురం ప్రాంతాలలో వాహనాలను నియంత్రిస్తారు.

నేటి కార్యక్రమాలు..

ఉదయం
6:00 గంటలకు– ప్రారంభ ప్రార్థనలు.
7:00 గంటలకు – సమష్టి దివ్యబలి పూజ.
10:00 గంటలకు – పవిత్రాత్మ నూత్నీకరణ ప్రార్థనలు
11:00 గంటలకు – కోలాటం
11:30 గంటలకు – దివ్యబలి పూజ దేవాలయంలో

మధ్యాహ్నం
12:30 గంటలకు – సాంస్కృతిక కార్యక్రమాలు
2:00 గంటలకు – కోలాటం
3:00 గంటలకు – పవిత్రాత్మ నూత్నీకరణ ప్రార్థనలు తేరు ప్రదక్షిణ

సాయంత్రం
6:00 గంటలకు – సమష్టి దివ్యబలిపూజ

రాత్రి
8:30 గంటలకు – లూర్దుమాత సంక్షిప్త చరిత్ర
9:00 గంటలకు – గాన కచేరి
10:00 గంటలకు – సంసోను, డెలీల
11:00 గంటలకు – దావీదు విజయం–నాటకం
1:00 గంటలకు – రక్తపాశం – నాటకం

గుణదల ఉత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

బస్టాండ్(విజయవాడపశ్చిమ): నగరంలో కొలువుదీరిన గుణదల మేరీ మాత ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రజా రవాణా సంస్థ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల కోసం పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ సిటీ టెర్మినల్, కాళేశ్వరరావు మార్కెట్, రైల్వే స్టేషన్‌ల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఆయా మార్గంలో నిత్యం నడుపుతున్న బస్సులకు అదనంగా గవర్నరుపేట–1, 2, విద్యాధరపురం డిపోల నుంచి 9వ తేదీన 20 బస్సులు, 10,11 తేదీలలో 24 బస్సుల చొప్పున అదనంగా నడపటానికి ఏర్పాట్లు చేసినట్లు ప్రజా రవాణా సంస్థ జిల్లా అధికారి ఎం.వై ఏసుదానం తెలిపారు. భక్తులు ఈ ప్రత్యేక బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. భకుల రద్దీ అధికంగా ఉంటే మరిన్ని బస్సు సర్వీసులను నడిపేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆయన తెలిపారు.

కత్తితో దాడి చేసిన నిందితుడి అరెస్టు

నిందితుడి నుంచి 1.240 కిలోల గంజాయి స్వాధీనం

చిట్టినగర్(విజయవాపశ్చిమ): ఆటోడ్రైవర్‌పై కత్తితో దాడికి పాల్పడిన నిందితుడిని కొత్తపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 1.240 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు కొత్తపేట సీఐ టి.గణేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట శ్రీనివాస మహల్ కొండ ప్రాంతానికి చెందిన గీసాల జగదీష్‌పై ఈ నెల 4వ తేదీన ఓ వ్యక్తి కత్తితో దాడి చేసి గాయపరిచారు. దీనిపై కేసు నమోదు చేసిన కొత్తపేట పోలీసులు ఘటనా స్థలంలో సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడు పీతాని అప్పలస్వామి వీధికి చెందిన దల్లి నవీన్ అలియాస్ బిళ్లగా గుర్తించారు. రైల్వే ఆప్ యార్డు వద్ద నిందితుడు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో సీఐ గణేష్ అక్కడకు వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 1.240 కిలోల గంజాయిని గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా, నెల్లూరు జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అత్తింటి వారిపై వరకట్నం వేధింపు కేసు

పెనమలూరు: వరకట్నం కోసం వేధిస్తున్న ఎన్నారై భర్తతో పాటు అత్తింటి వారిపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం పోరంకి నారాయణపురంకాలనీ రోడ్డు అంకుర అపార్టుమెంట్‌లో ఉంటున్న యలమంచిలి రష్మి గతేడాది సెప్టెంబర్‌లో హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై చెమ్మళ్లమూడి సాయికృష్ణను వివాహం చేసుకుంది. భర్త అమెరికాలో ఉద్యోగం చేస్తాడు. కాగా పెళ్లి జరిగిన తరువాత భర్త వికృత చేష్టలు చేయటంతో భార్య అభ్యంతరం తెలిపింది. పైగా అదనపు కట్నం తీసుకురమ్మని భర్తతో పాటు అత్త విజయలక్ష్మి, మామ అరుణ్‌కుమార్, ఆడపడుచు మన్నే అనుపమ వేధించసాగారు. భర్త గత కొద్దికాలం క్రితం భార్య రష్మిని వదిలేసి అమెరికా వెళ్లాడు. అదనపు కట్నం ఇస్తేనే కాపురానికి రావాలని అత్తింటి వారు వేధించటంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు అత్తింటి వారిపై కేసు నమోదు చేశారు.

చనిపోతానని భవనం ఎక్కిన విద్యార్థి

పెనమలూరు: తాను చదవలేక పోతున్నానని, తల్లిదండ్రులకు ఫీజుల భారం మోపుతున్నానని విద్యార్థి భవనం పైకి ఎక్కి చనిపోతానని బెదిరించిన ఘటన పెనమలూరు సెంటర్‌లో గురువారం జరిగింది. పెనమలూరు సెంటర్‌లో ఉన్న ఓ ప్రైవేట్ అకాడమీలో విద్యార్థులు హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. కాగా అదే హాస్టల్‌లో గుణదలకు చెందిన ఓ విద్యార్థి ఇంటర్ బైపీసీ చదువుతున్నాడు. అతనికి తల్లిదండ్రులు రూ.2 లక్షలు ఫీజు కట్టారు. అయితే అతనికి మార్కులు తక్కువగా రావటం, చదువు భారంగా మారి ఆశించిన స్థాయిలో చదవలేక పోయాడు. దీంతో విద్యార్థి మనస్తాపంతో లెటర్ రాసి కాలేజీ భవనం పైకి ఎక్కి దూకి చనిపోతానని చెప్పాడు. ఇది గమనించిన స్థానికులు అతనిని వారించినా అతను చనిపోతానని బెదిరించాడు. ఈ లోగా పోలీసులు, సహ విద్యార్థులు భవనంపై ఉన్న అతడిని చాకచక్యంగా పట్టుకున్నారు. అతను రాసిన లెటర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థిని పోలీసులు అతని తల్లిదండ్రులకు అప్పగించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

ఆ అప్పులు.. అంటగట్టినవే

ఏపీ నెత్తిన రూ.2,57,612 కోట్ల రుణభారం మోపిన టీడీపీ సర్కారు

అసెంబ్లీ సాక్షిగా స్పష్టం చేసిన 'కాగ్' నివేదిక

2022-23 అకౌంట్స్‌పై శాసనసభకు కాగ్ నివేదిక సమర్పణ



సాక్షి, అమరావతి: రాష్ట్ర అప్పులపై దుష్ట చతుష్టయం చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలేనని అసెంబ్లీ సాక్షిగా 'కాగ్' నివేదిక కుండబద్దలు కొట్టింది. రాష్ట్ర అప్పులు రూ.పది లక్షల కోట్లకు చేరాయంటూ ఎల్లో మీడియాతో పాటు టీడీపీ నేతలు చేస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని నివేదిక స్పష్టం చేసింది. 2022–23 అకౌంట్స్‌పై కాగ్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం గురువారం శాసనసభకు సమర్పించింది. కార్పొరేషన్ల అప్పులను దాచేస్తున్నారని, కాగ్‌కు కూడా చెప్పడం లేదంటూ ఎల్లో మీడియా చేస్తున్న ప్రచారంలో వీసమెత్తు నిజం లేదని కాగ్ అకౌంట్స్ నివేదిక వెల్లడించింది.

2022–23 నాటికి బడ్జెట్‌లో చేసిన అప్పులు, బడ్జెట్ బయట వివిధ కార్పొరేషన్లు, సొసైటీలు, కంపెనీలు, మార్కెట్ రుణాలు, వివిధ పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్థిక సంస్థల నుంచి గ్యారెంటీ ఇచ్చి తీసుకున్న అప్పుల పూర్తి వివరాలను కాగ్ స్పష్టంగా వెల్లడించింది. ఎఫ్ఆర్‌బీఎం (ద్రవ్య జవాబుదారీ బడ్జెట్ నిర్వహణ) నిబంధనలు, లక్ష్యాలను ప్రభుత్వం పక్కాగా పాటిస్తోందని స్పష్టం చేసింది. 2022–23లో ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు లోబడే అప్పులు, ద్రవ్య, రెవెన్యూ లోటు ఉన్నాయని కాగ్ నివేదిక పేర్కొంది.

కాగ్ అకౌంట్స్ ప్రకారం బడ్జెట్ అప్పులు (రూ.కోట్లలో)

ఆర్థిక సంవత్సరం	అప్పులు రూ.కోట్లలో
2018-19	2,57,612
2019-20	3,01,803
2020-21	3,47,556
2021-22	3,72,503
2022-23	4,23,942

కార్పొరేషన్లు, కంపెనీలు, ఆర్థిక సంస్థల ద్వారా గ్యారెంటీతో చేసిన అప్పులు (రూ.కోట్లలో)

ఆర్థిక సంవత్సరం	గ్యారెంటీ పరిమితి	ఇచ్చిన గ్యారెంటీ
2018-19	56,120	49,442
2019-20	93,463	67,171
2020-21	1,19,230	91,330
2021-22	1,57,123	1,18,003
2022-23	2,02,470	1,38,875

2022-23లో ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలమేరకు జీఎస్‌డీపీలో లక్ష్యాలు, సాధన ఇలా

వివరం	అకౌంట్స్	లక్ష్యం	వాస్తవ సాధన
రెవెన్యూ లోటు	రూ.43,487 కోట్లు	3.3 శాతం	3.3 శాతం
ద్రవ్య లోటు	రూ.52,508 కోట్లు	4.5 శాతం	3.9 శాతం
అప్పులు, ఇతర బాధ్యతలు	రూ.4,29,526 కోట్లు	36.3 శాతం	32.60 శాతం

- బడ్జెట్ బయట అప్పులను సైతం ఎటువంటి దాపరికం లేకుండా కాగ్ అకౌంట్స్‌లో స్పష్టం చేసింది. 2018-19 మార్చి నాటికి రాష్ట్ర ప్రభుత్వ అప్పులు రూ.2,57,612 కోట్లుగా ఉన్నాయని కాగ్ పేర్కొంది (2019 మే నాటికి టీడీపీ సర్కారు సొంత ప్రచారం కోసం మరో రూ.14 వేల కోట్లు అప్పు చేసింది). ఆ రూ.14 వేల అప్పులను మినహాయించి చూసినా సరే 2022-23 నాటికి బడ్జెట్‌లో చేసిన అప్పులు రూ.4,23,942 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. అంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అప్పులు రూ.1,66,330 కోట్లు మాత్రమేనని, టీడీపీ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా రుణాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల కుంపట్లోకి నెట్టిందని కాగ్ అకౌంట్స్ నివేదిక స్పష్టం చేస్తోంది.

- 2022-23 నాటికి బడ్జెట్‌లో అప్పులతో పాటు బడ్జెట్ బయట వివిధ కార్పొరేషన్లు, ఆర్థిక సంస్థలు, కంపెనీల ద్వారా గ్యారెంటీ ఇచ్చి తీసుకున్న అప్పులు మొత్తం కలిపి రూ.5,62,817 కోట్లు మాత్రమేనని కాగ్ అకౌంట్స్ స్పష్టం చేశాయి. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు వెల్లడించినా ఎల్లో మీడియా, టీడీపీ నేతలు అనధికార అప్పులంటూ దుష్ప్రచారానికి తెగబడుతున్నారు.

ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల వ్యయం


భారీగా పెరుగుదల

2022-23 కాగ్ అకౌంట్స్ నివేదిక వెల్లడి

- 2019-20లో పెన్షన్ల వ్యయం రూ.17,385 కోట్లు
- 2022-23 నాటికి పెన్షన్ల వ్యయం రూ.22,584 కోట్లు



సాక్షి, అమరావతి : ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల వ్యయం గత నాలుగేళ్లలో భారీగా పెరిగిందని కాగ్ అకౌంట్స్ నివేదిక స్పష్టం చేసింది. 2022–23 ఆర్థిక సంవత్సరం కాగ్ అకౌంట్స్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం గురువారం అసెంబ్లీకి సమర్పించింది. ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల వ్యయం పెరుగుతుండటంతో తప్పనిసరి రెవెన్యూ వ్యయం ఏటేటా పెరుగుతోందని కాగ్ అకౌంట్స్ స్పష్టం చేశాయి. ఉద్యోగుల వేతనాల వ్యయం అంతకు ముందు ఆర్థిక ఏడాదితో పోల్చి చూస్తే 2022–23 ఆర్థిక సంవత్సరంలో 19.18 శాతం మేర పెరిగినట్లు కాగ్ అకౌంట్స్ పేర్కొన్నాయి. 2019–20 ఉద్యోగుల పెన్షన్ల వ్యయం రూ.17,385 కోట్లు ఉండగా, 2022–23 నాటికి పెన్షన్ల వ్యయం రూ.22,584 కోట్లకు పెరిగినట్లు కాగ్ అకౌంట్స్ స్పష్టం చేశాయి.. అంటే నాలుగేళ్లలో పెన్షన్ల వ్యయం రూ.4,942 కోట్ల మేర పెరిగింది. అలాగే ఉద్యోగుల వేతనాల వ్యయం 2019–20లో రూ.36,179 కోట్లు ఉండగా, 2022–23 నాటికి వేతనాల వ్యయం రూ.49,421 కోట్లు పెరిగినట్లు కాగ్ అకౌంట్స్ పేర్కొన్నాయి. అంటే నాలుగేళ్లలో వేతనాల వ్యయం రూ.13,242 కోట్ల మేర పెరిగింది.



వెలిగొండను తొలిచిన తొండ!

ప్రాజెక్టు పనుల్లో టీడీపీ సర్కార్ అక్రమాలను కడిగి పారేసిన 'కాగ్'

- ధరల వ్యత్యాసంతో కాంట్రాక్టర్లకు రూ.630.57 కోట్లు అదనంగా దోచిపెట్టిన చంద్రబాబు
- మొదటి టన్నెల్‌లో రూ.117.97 కోట్లు, రెండో టన్నెల్‌లో రూ.49.49 కోట్ల లబ్ధి



సాక్షి, అమరావతి: ప్రకాశం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లోని దుర్భిక్ష ప్రాంతాల్లో 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో టీడీపీ సర్కార్ కొండంత అవినీతికి పాల్పడిందని కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) కడిగి పారేసింది. గడువుకు ముందే బ్యాంకు గ్యారంటీలను విడుదల చేయడం, బీమా ఛార్జీలను తిరిగి చెల్లించడం, ధరల వ్యత్యాసం (జీవో 22తో అదనంగా రూ.630.57 కోట్ల చెల్లింపు) రూపంలో కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చిందని ఎండగట్టింది.

నాడు అవినీతి.. నేడు ఆదా

వెలిగొండ మొదటి సొరంగంలో ఈపీసీ (ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) పద్ధతిలో అప్పగించిన పనులను ఆలస్యంగా చేస్తున్నారనే సాకుతో 2018 ఆగస్టులో 3.6 కి.మీ. పనులను పాత కాంట్రాక్టర్ నుంచి తొలగించి ఎల్ఎస్ (లంప్సమ్ ఓపెన్) విధానంలో కట్టబెట్టడం ద్వారా రూ.117.97 కోట్ల మేర లబ్ధి చేకూర్చారని తూర్పారబట్టింది. ఇక రెండో సొరంగంలో రూ.421.29 కోట్ల విలువైన 8.097 కి.మీ. పనులను ఈపీసీ విధానంలో చేస్తున్న పాత కాంట్రాక్టర్ నుంచి తొలగించి ఎల్ఎస్ ఓపెన్ పద్ధతిలో రూ.470.78 కోట్లకు పెంచి కొత్త కాంట్రాక్టర్‌కు అప్పగించడం ద్వారా రూ.49.49 కోట్లను దోచిపెట్టారు. ఈ పనులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ నిర్వహించడం ద్వారా ఖజానాకు రూ.61.67 కోట్లను మిగిల్చిందని కాగ్ పేర్కొంది. వెలిగొండలో 2017–18 నుంచి 2020–21 మధ్య జరిగిన పనులు, చెల్లింపులపై కాగ్ తనిఖీలు నిర్వహించి రూపొందించిన నివేదికను గురువారం శాసనసభలో ప్రవేశపెట్టింది.

కాగ్ నివేదికలో ప్రధానాంశాలు ఇవీ..

- శ్రీశైలం ప్రాజెక్టుకు వరద వచ్చే 30 రోజుల్లో 43.5 టీఎంసీల కృష్ణా జలాలను తరలించి ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించే లక్ష్యంతో 2005లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వెలిగొండ ప్రాజెక్టును చేపట్టారు. శ్రీశైలం నుంచి 160.64 క్యూసెక్కులు తరలించే సామర్థ్యంతో మొదటి సొరంగం, 322.68 క్యూమెక్కులు తరలించే సామర్థ్యంతో రెండో సొరంగం, వాటి నుంచి 53.85 టీఎంసీల సామర్థ్యంతో నల్లమల సాగర్‌కు తరలించేలా ఫీడర్ ఛానల్, డిస్ట్రిబ్యూటరీల వ్యవస్థ ఏర్పాటు పనులను ఆరు ప్యాకేజీల కింద కాంట్రాక్టర్లకు అప్పగించారు.
- 2014 నాటికే నల్లమలసాగర్, ఫీడర్ ఛానల్, సొరంగాలు సహా చాలా వరకూ పనులు పూర్తయ్యాయి. విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కార్ తక్షణమే పూర్తి చేసి ప్రాజెక్టు ఫలాలను రైతులకు అందిస్తామంటూ ఖజానాను కాంట్రాక్టర్లతో కలిసి దోచుకుంది.
- మొదటి, రెండో సొరంగాల్లో రూ.29.35 కోట్ల విలువైన పనులను పాత కాంట్రాక్టర్ల నుంచి తొలగించి వాటి వ్యయాన్ని రూ.95.44 కోట్లకు పెంచేసి కొత్త కాంట్రాక్టర్‌కు 2017 ఆగస్టులో టీడీపీ సర్కార్ అప్పగించింది. దీని ద్వారా కాంట్రాక్టర్‌కు రూ.66.09 కోట్లను అప్పనంగా దోచిపెట్టింది.
- మొదటి, రెండో సొరంగంలో ఈపీసీ విధానంలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు జాప్యం చేస్తున్నారనే నెపంతో వారిపై వేటు వేసి అంచనా వ్యయాన్ని పెంచి కొత్త కాంట్రాక్టర్లకు అప్పగించారు. దీనివల్ల కాంట్రాక్టర్లకు లబ్ధి, ఖజానాపై భారం పడిందే కానీ పనుల్లో ఎలాంటి పురోగతి సాధించలేదు.

ప్రతిపక్షాల ప్రవర్తన బాధించింది

- స్పీకర్ పదవిని ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నా
- నా హయాంలో అనేక కీలక బిల్లులు ఆమోదించాం
- ప్రతిపక్ష సభ్యులు పరిధిని దాటి ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరించారు
- శాసనసభలో స్పీకర్ తమ్మినేని సీతారాం
- శాసనసభ నిరవధిక వాయిదా

సాక్షి, అమరావతి: శాసనసభలో ప్రతిపక్షాల ప్రవర్తన తనను బాధించిందని స్పీకర్ తమ్మినేని సీతారాం ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న 15వ అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా ప్రతిపక్షాల ప్రవర్తనపై స్పీకర్ తమ్మినేని మాట్లాడారు. గురువారం సభను నిరవధికంగా వాయిదా వేసే ముందు సభ్యులతో తన ఆవేదనను పంచుకున్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎన్నో మంత్రి పదవులను నిర్వహించానని, కానీ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని ఐదేళ్లపాటు నిర్వర్తించడం ఆనందంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా తన విధులను కర్తవ్యదీక్షతో నిర్వర్తించానని, అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడటానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా తొలిసారి సభకు వచ్చిన ఎమ్మెల్యేలు, మహిళా సభ్యులను మాట్లాడించడానికి ప్రోత్సహించినట్లు తమ్మినేని చెప్పారు. ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ ద్వారా సభ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి కృషి చేశానన్నారు. తాను స్పీకర్‌గా ఉన్న సమయంలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లు, పరిపాలన వికేంద్రీకరణ బిల్లు, గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు బిల్లు, మహిళా రక్షణకు ఉద్దేశించిన దిశ బిల్లు వంటి అనేక కీలక బిల్లులు ఆమోదం పొందడం ఆనందంగా ఉందని తెలిపారు. కానీ, అదే సమయంలో ప్రతిపక్ష పార్టీలు తమ పరిధిని దాటి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా, ప్రతిష్టాత్మక వ్యవస్థకు మచ్చతెచ్చే విధంగా ప్రవర్తించారన్నారు. సభలో భిన్న వాదనలు ముఖ్యమని, అయితే పరిధి దాటి స్పీకర్ పోడియం మీదకు వచ్చి కాగితాలు, ఫైళ్లు విసిరారని, ఇది తనకు జరిగిన అవమానం కాదని, గౌరవ ప్రదమైన స్పీకర్ స్థాయిని, శాసనసభ స్థాయిని తగ్గించడమేనని తమ్మినేని అన్నారు. సభను హుందాతనంగా నడపడానికి కొన్ని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిప్యూటీ స్పీకర్లుగా వ్యవహరించిన కోన రఘుపతి, కోలగట్ల వీరభద్రస్వామి, స్పీకర్ కార్యాలయ సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. 15వ అసెంబ్లీ సమావేశాలు మూడు రోజులపాటు 10 గంటల రెండు నిమిషాలు జరిగాయని, ఇందులో 9 బిల్లులను ఆమోదించగా, 20మంది సభ్యులు మాట్లాడినట్లు తెలిపారు. ఫిబ్రవరి 8 నాటికి సభలో వైఎస్సార్‌సీపీకి 151 మంది, టీడీపీకి 22 మంది, జనసేనకు ఒకరు చొప్పున సభ్యులు ఉన్నారని, ఒక స్థానం ఖాళీగా ఉందని స్పీకర్ వెల్లడిస్తూ సభను నిరవధికంగా వాయిదా వేశారు.


తమ్మినేనికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న సీఎం జగన్. పక్కన మండలి చైర్మన్ మోషేన్‌రాజు

మీడియా పాయింట్

టీడీపీకి స్పీకర్ అంటే గౌరవం లేదు

మల్లాది విష్ణు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే



సాక్షి, అమరావతి: టీడీపీ సభ్యులకు స్పీకర్ అంటే ఏ మాత్రం గౌరవం లేదని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయన గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ 'టీడీపీ సభ్యులు ప్రతి రోజు పోడియం వద్దకు వెళ్లి కాగితాలు చించి స్పీకర్‌పై విసిరేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఏ ప్రాంత ప్రజాప్రతినిధి ఆ ప్రాంత ప్రజల సమస్యల గురించి సభలో తెలియజేయాలి. కానీ టీడీపీ సభ్యులు ఆ పని ఎప్పుడూ చేయలేదు. ఎప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగినా సభలో గందరగోళం సృష్టిస్తారు. ఐదేళ్లలో విద్యా, వైద్య రంగాల్లో సీఎం జగన్ చాలా మార్పులు తీసుకువచ్చారు. సీఎం జగన్ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో 175 సీట్లలో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. మేం రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలిచి మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయం. చంద్రబాబు మాత్రం బీజేపీ మద్దతు, పొత్తు కోసం ఢిల్లీ వెళ్లారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అధికార దాహం కోసం తహతహలాడుతున్న పార్టీ టీడీపీ.' అని అన్నారు.

గిరిజన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి

చెట్టి ఫాల్గుణ, అరకు ఎమ్మెల్యే



సీఎం వైఎస్ జగన్ గిరిజన పక్షపాతి అని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చెప్పారు. ఆయన గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ 'సీఎం వైఎస్ జగన్ పాలనలో గిరిజన ప్రాంతంలో అభివృద్ధి బాగా చేశారు. ప్రతి గిరిజన కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు. ఒక్క అరకు నియోజకవర్గంలోనే సుమారు రూ.600 కోట్లతో రోడ్లు అభివృద్ధి చేశారు. మెడికల్ కాలేజీని మంజూరు చేశారు. గిరిజనుల పిల్లలు బాగా చదువుకోవాలనే లక్ష్యంతో గిరిజన యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేశారు. గిరిజన ప్రాంతంలో సీఎం జగన్‌కు మంచి ఆదరణ ఉంది. గిరిజనులంతా ఆయన వెంటే ఉంటారు. వచ్చే ఎన్నికల్లో గిరిజన ప్రాంతంలోని అన్ని ఎమ్మెల్యే సీట్లను గెలిపించి సీఎం వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలుస్తాం.' అని తెలిపారు.

పీఆర్సీపై అబద్ధాలు

ఐ.వెంకటేశ్వర్లు, పీడీఎఫ్ ఎమ్మెల్సీ



రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో తమ పాలన అంతా ప్రజాస్వామ్య బద్ధంగా సాగుతోందని చెప్పిందని, కానీ అలా ఎక్కడా కనిపించడం లేదని పీడీఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ 'ఏకపక్షంగా చేసిన పీఆర్సీపై రాష్ట్ర ప్రభుత్వం అన్నీ అబద్ధాలే చెబుతోంది. గ్రీన్ అంబాసిడర్ల జీతాలు పెండింగ్‌లో ఉన్నా పట్టించుకోవడం లేదు. ఎవరు అధికారంలోకి వస్తే రాజధాని ఎటు వెళుతుందోననే గందరగోళం ప్రజల్లో ఉంది. ఎక్కువ పొలం ఉన్న రైతుకు, తక్కువ పొలం ఉన్న రైతుకు ఒకేలా రైతు భరోసా ఇస్తున్నారు.' అని అన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేయడానికి జనం సిద్ధం

శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చలో వైఎస్సార్‌సీపీ సభ్యుల ఉద్ఘాటన

- సభలో టీడీపి సభ్యుల రచ్చపై చైర్మన్ మోషేన్‌రాజు ఆగ్రహం
- మూడు బిల్లులకు మండలి ఆమోదం


మోషేన్‌రాజు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పలువురు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీలు ఉద్ఘాటించారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై శాసనమండలిలో గురువారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను విమర్శించేందుకు సై.. అంటూ వచ్చే టీడీపీకి ప్రజలు నై నై.. చెబుతారని పేర్కొన్నారు. పండుల రవీంద్రబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు చేయడంలేదని విమర్శలు చేస్తున్నవారంతా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సబ్ ప్లాన్ కంటే అత్యధిక ప్రయోజనాలను ఎస్సీ, ఎస్టీలు పొందారనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. దాదాపు రెండేళ్లకుపైగా కోవిడ్ వంటి కష్టకాలంలోనూ కేంద్రం డబ్బులు ఇవ్వకపోయినా, రాష్ట్రానికి ఆదాయం తగ్గిపోయినా సీఎం జగన్ పెద్ద మనసుతో ప్రజలను ఆదుకున్న తీరును ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ప్రధానంగా విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో వచ్చిన మార్పులతో ప్రజలకు జరిగిన మేలును గుర్తించాలన్నారు. వరుదు కళ్యాణి మాట్లాడుతూ 2019లో చంద్రబాబు పదవి దిగిపోతూ కేవలం రూ.100 కోట్లు కూడా లేని ఖజానాను అప్పగించినప్పటికీ.. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీ ప్రతి ఒక్కటి అమలు చేశారని చెప్పారు. చంద్రబాబు కలలో కూడా ఊహించని విధంగా సీఎం జగన్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని చేసి చూపించారన్నారు. మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు అత్యధిక మేలు చేయడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. కేఎస్ లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, వేపాడ చిరంజీవి, దువ్వారపు రామారావు మాట్లాడారు. తొలుత టీడీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో టీడీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేసి సభలో రచ్చ చేశారు. సభ ఆర్డర్‌లో లేకుండా నిర్వహించడం బాగాలేదని ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. సభా సమయాన్ని వృథా చేసేలా వ్యవహరించడం సరికాదని టీడీపీ సభ్యుల తీరును తప్పుబట్టిన చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు సభను కొద్దిసేపు వాయిదా వేశారు. అనంతరం మళ్లీ సభ నిర్వహించడంతో మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ ప్రవేశపెట్టిన మూడు బిల్లులను శాసన మండలి ఆమోదించింది.

ఇలా వచ్చి.. అలా వెళ్లిపోయారు..

- శాసనసభ సమావేశాల్లో చివరి రోజూ మారని టీడీపీ ఎమ్మెల్యేల తీరు
- కేవలం 15 నిమిషాలే సభలో ఉన్న వైనం
- నిబంధనలకు విరుద్ధంగా వాయిదా తీర్మానం ప్రవేశపెట్టిన టీడీపీ
- స్పీకర్ తమ్మినేని తిరస్కరించడంతో ఆందోళన
- సభను వాయిదా వేసిన స్పీకర్.. తర్వాత సభకు రాని టీడీపీ సభ్యులు


స్పీకర్‌ను చుట్టుముట్టి గొడవ చేస్తున్న టీడీపీ సభ్యులు

సాక్షి, అమరావతి: రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో చివరి రోజు కూడా టీడీపీ ఎమ్మెల్యేల తీరులో ఎటువంటి మార్పులేదు. సభ మొదలైన మరుక్షణం నుంచే కార్యకలాపాలను స్తంభింపజేసేందుకు ప్రయత్నించారు. సభ ప్రారంభమైన వెంటనే పథకం ప్రకారం గొడవ చేసి వెళ్లిపోయారు. కేవలం సభలో 15 నిమిషాలు మాత్రమే టీడీపీ సభ్యులు సభలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం బుధవారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై గురువారం సభలో చర్చ నిర్వహించాల్సి ఉంది. ఇందుకు విరుద్ధంగా సభ ప్రారంభమైన వెంటనే జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేధంపై టీడీపీ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దానిని తిరస్కరిస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. దీంతో టీడీపీ సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియంలోకి వెళ్లారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మల రామానాయుడు, డోలా బాలవీరాంజనేయ స్వామి, అశోక్, రామకృష్ణలు స్పీకర్ చైర్‌ను చుట్టుముట్టారు. మరోవైపు ఎమ్మెల్యేలు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి, చినరాజప్ప తదితరులు స్పీకర్ పోడియం ముందు నిలుచుని, పోడియాన్ని తడుతూ ఆందోళనకు దిగారు. వారి ఆందోళన మధ్యే సభా కార్యకలాపాలను కొనసాగిస్తూ స్పీకర్ మాట్లాడుతుండగా... ఆయన ప్రసంగానికి అడ్డుతగులుతూ స్పీకర్ మైక్‌లో వినిపించేలా టీడీపీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగు, వాడకం మితిమీరిపోయిందంటూ ప్రభుత్వంపై అచ్చెన్నాయుడు, ఇతర టీడీపీ సభ్యులు ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో టీడీపీ ఎమ్మెల్యేల తీరును శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తప్పుబట్టారు. సభలో జరుగుతున్న బిజినెస్‌కు విరుద్ధంగా వాయిదా తీర్మానాలకు డిమాండ్ చేసి ఆందోళనకు దిగడమేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై సీఎం జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం మెచ్చుకుందని గుర్తుచేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు ఒకసారి పోలీస్ రికార్డులను పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. అయినా టీడీపీ సభ్యులు ఆందోళన విరమించకపోవడంతో స్పీకర్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైన తర్వాత టీడీపీ సభ్యులు రాలేదు.

రెండు బిల్లులకు ఆమోదం

ఏపీ విద్యుత్ సుంకం (సవరణ) బిల్లు–2024, ఏపీ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు–2024ను శాసనసభ ఆమోదించింది. విద్యుత్ సుంకం బిల్లును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల బిల్లును రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు సభలో ప్రవేశపెట్టారు.

జనం చెవిలో పూలు పెట్టేందుకే బాబు ఢిల్లీ పర్యటన

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



గుడ్లవల్లేరు: తనకు బీజేపీ పెద్దల వద్ద లేని గొప్పతనాన్ని చాటుకునేందుకు, మరోసారి జనాన్ని నమ్మించి చెవిలో పువ్వు పెట్టేందుకే చంద్రబాబు ఢిల్లీ వెళ్లాడని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని విమర్శించారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో గురువారం 'వైఎస్సార్ ఆసరా' సదస్సుకు వచ్చిన కొడాలి నాని మాట్లాడుతూ ఏళ్ల తరబడి బీజేపీ పెద్దల అపాయింట్‌మెంట్లను అడుగుతూ వచ్చిన బాబును.. ఇన్నాళ్లకు ఆ నేతలు కనికరించారని తెలిపారు. ఏబీఎన్ రాధాకృష్ణ మాత్రం బాబును రా.. రమ్మని బీజేపీ పెద్దలే ఆహ్వానించారంటూ సొంత డబ్బా కొట్టుకుంటున్నాడని తెలిపారు. బాబు అండ్ కో వాళ్ల అవసరం కోసం ఎవరి కాళ్లయినా పట్టుకోవడానికి సిద్ధమేనన్నారు. 'సెక్రటేరియేట్ దేవాలయం వంటిది.. మీరేందుకు లోపలికి వచ్చారు.. మిమ్మల్ని ఎవరు రానిచ్చారు.. ' అంటూ ఆనాడు నాయి బ్రాహ్మణులను బాబు ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. వారిని ఎస్సీల్లో కలుపుతానని ఎన్నికల్లో బాబు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కాపులను బీసీల్లో కలుపుతానని హామీ ఇచ్చాడన్నారు. తన చేతిలో లేని కుల వర్గీకరణలను కూడా చేస్తానంటూ.. తీర్చలేని హామీలిచ్చిన పచ్చి అబద్ధాల కోరు బాబు అని ధ్వజమెత్తారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రేపి లబ్ధి పొందే తత్వం బాబుదన్నారు. ఇలాంటి నీతి మాలిన రాజకీయ నాయకులను నమ్మకుండా నీతినిజాయితీల కోసం, ఇచ్చిన మాట కోసం తన ప్రాణాలు, పదవులను సైతం త్యాగం చేసే వ్యక్తి సీఎం జగన్ అని, అమూల్యమైన ఓటును ఆయనకు వేసి మరోసారి అధికారంలోకి తేవాలని మహిళలను కోరారు.

కర్ణాటకకు అదనంగా 352 ఆర్టీసీ సర్వీసులు

ఏపీ, కర్ణాటక మధ్య కొత్త ఒప్పందం

సాక్షి, అమరావతి: కర్ణాటకకు మరిన్ని అంతరాష్ట్ర సర్వీసులు నిర్వహించేందుకు ఏపీఎస్ ఆర్టీసీ సన్నద్ధమవుతోంది. బెంగళూరుతో పాటు ఏపీ సరిహద్దుకు సమీపంలోని కర్ణాటకలో వివిధ ప్రాంతాలకు బస్ సర్వీసులను పెంచనుంది. ఈమేరకు ఏపీఎస్ఆర్టీసీ, కర్ణాటక ఆర్టీసీల మధ్య అంతర్రాష్ట్ర సర్వీసులపై ఒప్పందం కుదిరింది. 2 రాష్ట్రాలు నిర్వహించాల్సిన అంతర్రాష్ట్ర సర్వీసులపై రాష్ట్ర రోడ్ రవాణా శాఖ గురువారం ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ కర్ణాటకలో 509 బస్ సర్వీసులను నిర్వహిస్తోంది. తాజా గా కుదిరిన ఒప్పందం ప్రకారం అదనంగా మరో 352 బస్సులను ప్రవేశపెట్టనున్నది. వాటిలో 175 బస్సులను ప్రస్తుతం నిర్వహిస్తున్న రూట్లలోనూ, 177 బస్సులు కొత్త రూట్లలోనూ నడపాలని నిర్ణయించింది. కర్ణాటక ఆర్టీసీ కూడా ఏపీలో ప్ర స్తుతం నిర్వహిస్తున్న 1,07,041 కి.మీ మేర సర్వీసులకు అదనంగా 69,372 కిలోమీటర్లలో కొత్తగా సర్వీసులను ప్రవేశ పెట్టనున్నది. రవాణా శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌పై అభ్యంతరాలకు నెల రోజుల గడువు ఇచ్చింది. అనంతరం ఆ నోటిఫికేషన్ ప్రకారం అదనపు అంతర్రాష్ట్ర బస్ సర్వీసుల ను ప్రవేశపెట్టనున్నారు.

■ తెలంగాణ

హనీట్రాప్‌తో రప్పించి.. 50 కత్తిపోట్లు

- యూసుఫ్‌గూడలో రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణహత్య

బంజారాహిల్స్ (హైదరాబాద్): పాత కక్షల నేపథ్యంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని 10 మంది కలిసి దారుణంగా హత్య చేశారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన పుట్టా రాము (36) గతంలో ఆటోడ్రైవర్‌గా పనిచేశాడు. ఇటీవల రియల్ ఎస్టేట్ రంగంలోకి దిగాడు. కొద్ది రోజులు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన రాము ఇటీవల బీజేపీలో చేరి వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. హైదరాబాద్ చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న సమయంలో రాముకు జీడిమెట్లకు చెందిన మణికంఠ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలిసి రియల్‌ఎస్టేట్ లావాదేవీలు చేసేవారు. అయితే వారి మధ్యలో వ్యాపారం విషయంలో గొడవలు జరిగి ఒకరిపై ఒకరు పోలీసు కేసులు కూడా పెట్టుకున్నారు. పరిస్థితులు ముదిరిపోవడంతో రాము హత్యకు మణికంఠ పథకం వేశాడు. ఈ నెల 5న రాము యూసుఫ్ గూడలోని ఎల్ఎన్‌నగర్‌లో ఉంటున్న విషయం తెలుసుకున్న మణికంఠ బుధవారం రాత్రి ఓ యువతితో ఫోన్ చేయించి హనీట్రాప్ చేయించాడు. ఆ యువతి ఫోన్‌కాల్ నమ్మిన రాము రాత్రి 10 గంటల సమయంలో ఎల్ఎన్ నగర్‌లోని తన ఇంటికి వచ్చాడు. సరిగ్గా 11.15 గంటలకు మణికంఠతో పాటు బోరబండకు చెందిన జిలానీ అనే రౌడీషీటర్, మరో ఎనిమిది మంది కలిసి ఇంట్లోకి చొరబడి రామును కత్తులతో 50 పోట్లు పొడిచారు. అరగంట పెనుగులాడిన అనంతరం రాము కన్నుమూశాడు. రామును మర్డర్ చేసిన తరువాత ఆ దృశ్యాలను మణికంఠ ఓ స్నేహితుడికి వీడియో కాల్ చేసి చూపించాడు. రామును హనీట్రాప్ చేసిన యువతిని జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. మణికంఠతో పాటు పారిపోయిన మిగతా నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మర్డర్ జరిగిన సమయంలో అక్కడ ఇద్దరు యువతులు కూడా ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అప్పులు తగ్గించి సంపద పెంచాం

బడ్జెట్‌పై చర్చలో ఆర్థిక మంత్రి బుగ్గన

- చంద్రబాబు పాలనలో రెవెన్యూ వృద్ధి రేటు 6 శాతం.. ఇప్పుడు 16 శాతం
- కేంద్రం, టీడీపీ సర్కారు కంటే మేం చేసింది చాలా తక్కువ అప్పులే
- కార్పొరేషన్ల ద్వారా సేకరించిన రుణాలను సైతం సభకు వెల్లడించాం
- మేనిఫెస్టోను అమలు చేస్తున్నామని ఒప్పుకున్నందుకు లెఫ్ట్‌కు ధన్యవాదాలు

సాక్షి, అమరావతి: తమకు మీడియా బలం ఉందనే అహంకారంతో విపక్షాలు పదేపదే అబద్ధాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. గత సర్కారు కంటే తక్కువ అప్పులు చేసినా అనునిత్యం బురద చల్లుతున్నాయని మండిపడ్డారు. టీడీపీ 2014లో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చకుండా ఇప్పుడు కొత్తవి ప్రకటిస్తుంటే బీజేపీ, వామపక్షాలు లాంటి ప్రతిపక్ష పార్టీలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. శాసనసభలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చకు ఆర్థిక మంత్రి బుగ్గన గురువారం గణాంకాలతో సమాధానమిచ్చారు. ఐదేళ్లుగా బడ్జెట్ సమర్పించే అవకాశం ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ 2024–25 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆమోదించాల్సిందిగా సభ్యులను కోరారు.

టీడీపీ కంటే అప్పుల వృద్ధి తక్కువే

వాస్తవ లెక్కలకు, బడ్జెట్‌కు వ్యత్యాసం ఉందని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు విమర్శించటాన్ని బుగ్గన ఖండించారు. 2019–20లో టీడీపీ రూ.1.91 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా వాస్తవంగా ఖర్చు చేసింది రూ.1.64 లక్షల కోట్లు మాత్రమేనని, బడ్జెట్ లెక్కల కంటే రూ.27,000 కోట్లు తక్కువ వ్యయం చేసిందని గుర్తు చేశారు. 2023–24 బడ్జెట్‌లో రూ.2.79 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెడితే సవరించిన అంచనాల ప్రకారం వ్యయం రూ.2.75 లక్షల కోట్లుగా ఉందని, తుది లెక్కలు కూడా ఇంచుమించి ఇదే స్థాయిలో ఉండే అవకాశం ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వం కంటే ఇప్పుడు అప్పుల వృద్ధిరేటు చాలా తక్కువగా ఉన్నప్పటికీ మీడియా బలం ఉందన్న అహంకారంతో పదేపదే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.



- కేంద్ర అప్పులు 2014–19లో 59.75 శాతం పెరగగా 2019–24లో 86 శాతం పెరిగాయి. కేంద్ర అప్పులు 2014–19లో 9.82 శాతం, 2019–24లో 13.25 శాతం చొప్పున పెరిగాయి. టీడీపీ హయాంలో రాష్ట్ర అప్పులు 126 శాతం పెరిగితే 2019–24 మధ్య అప్పుల్లో వృద్ధి 95 శాతంగా ఉంది. అంటే సగటున టీడీపీ హయాంలో 18 శాతం అప్పులు పెరిగితే మా ప్రభుత్వం వచ్చాక 14 శాతం మేర మాత్రమే పెరిగాయి. కేంద్రం, టీడీపీ సర్కారు రెట్టింపు స్థాయిలో అప్పులు చేస్తే మాట్లాడని ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడు మాపై బురద జల్లడం వెనుక మీడియా ఉందన్న అహకారం స్పష్టంగా కనిపిస్తోంది.
- 2014లో పలు హామీలతో అధికారంలోకి వచ్చిన టీడీపీ తర్వాత మేనిఫెస్టోను మాయం చేసింది. రైతు రుణాల మాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ, నిరుద్యోగ భృతి లాంటివి ఎగ్గొట్టింది. మా ప్రభుత్వం మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ తు.చ. తప్పకుండా అమలు చేస్తోంది. అందుకు అనుగుణంగానే బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయి. వామపక్ష పార్టీలు ఏ ఉద్దేశంతో వ్యాఖ్యలు చేసినా మేనిఫెస్టోను మా ప్రభుత్వం అమలు చేసిందని ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాం.
- గత సర్కారు పెట్టిన బకాయిలను తీర్చడంతో పాటు వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన రుణాలకు సంబంధించిన అకౌంట్స్‌ను మా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. మా ప్రభుత్వం చేసిన అప్పులు బటన్ నొక్కి నేరుగా ప్రజల ఖాతాల్లో జమ వేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మరి చంద్రబాబు చేసిన అప్పులు ఎక్కడికి పోయాయో వెల్లడించాలి.
- మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో ఖజానాలో ఏమీ లేదని, హామీలు నెరవేర్చలేరంటూ టీడీపీ నాయకులు ఎద్దేవా చేశారు. ఇప్పుడు చంద్రబాబు వల్ల కాని హామీలను ప్రకటించడంపై ఆ పార్టీ నాయకులు విస్తుపోతున్నారు. తమ నాయకుడు ఎన్నికల ముందు హామీలను గుప్పించి ఆ తర్వాత గాలికి వదిలేస్తారని రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల్లో కలిసినప్పుడు అసలు విషయం చెబుతున్నారు. సంపద సృష్టించి హామీలను అమలు చేస్తానంటున్న చంద్రబాబు గత చరిత్రను పరిశీలిస్తే వాస్తవాలు బోధపడతాయి.
- చంద్రబాబు ఐదేళ్ల పాలనలో రెవెన్యూ వృద్ధి రేటు 6 శాతం ఉంటే ఇప్పుడు 16 శాతానికి పెరిగింది. దీనిబట్టి ఎవరి హయాంలో సంపద పెరిగిందో తెలుసుకోవచ్చు. 2018–19లో 11% స్థూల ఉత్పత్తి రేటుతో ఏపీ 14వ స్థానంలో ఉండగా 2023 నాటికి 16.2 శాతానికి పెరిగి రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటులో 4వ స్థానానికి పురోగమించింది. 2018–19లో మన వ్యవసాయ రంగం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు 8.3 శాతంతో 12వ స్థానంలో ఉండగా ఈ రోజు 13% వృద్ధి రేటుతో 6వ స్థానానికి ఎగబాకింది. 2023–24కి సంబంధించి కేంద్ర జీడీపీలో 7.3 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేయగా అది మన రాష్ట్రంలో 7.35 శాతంగా ఉంటుంది.

ఇది ప్రజా బడ్జెట్



ఇది సప్త రంగాలకు పెద్దపీట వేసిన ప్రజా బడ్జెట్ ఇది. గత ప్రభుత్వం మాదిరిగా గాలిలో మేడలు కట్టలేదు. గ్రాఫిక్స్ బొమ్మలు చూపించలేదు. మా నాయకుడు సుదీర్ఘ పాదయాత్రలో పేదల గుండెలు తడిమి ప్రతి ఒక్కరి బతుకులు మార్చేలా తీసుకొచ్చిన బడ్జెట్ ఇది. విద్య, వైద్యం, వ్యవసాయం ప్రాధాన్యాన్ని గుర్తించి.. ఆ దిశగా మానవ జీవన ప్రమాణాలు పెంచేలా బడ్జెట్ రూపొందించారు. ఒకప్పుడు ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా, విద్య మిథ్యగా మారిపోయింది. ఇప్పుడు ఎందరో పేదలకు ఉచిత వైద్యంతో ఊపిరిపోస్తూ.. ఎందరో పేద బిడ్డలకు ప్రపంచ స్థాయి చదువులు అందిస్తోంది మా ప్రభుత్వం. సీఎం జగన్ గొప్ప సంకల్పమే జీపీపీతోపాటు విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే మార్గదర్శకంగా నిలబెట్టింది. ఉత్తరాంధ్రలో సముద్రాన్నే నమ్ముకుని జీవనం సాగించే మత్స్యకారులకు జగనన్న వచ్చిన తర్వాతే కదా జీవిత భరోసా దక్కింది. వేట నిషేధ సమయంలో రూ.10వేలు అందుకుని కడుపు నింపుకుంటున్నారు. టీడీపీ హయాంలో కేవలం 4లక్షల ఇళ్లు ఇస్తే.. మా ప్రభుత్వం 32లక్షలకు పైగా ఇళ్ల స్థలాలతో కొత్త ఊర్లను నిర్మిస్తోంది. కొత్త పారిశ్రామిక పాలసీ ఏపీ ముఖచిత్రాన్ని మార్చేసింది. మా ప్రభుత్వం డీబీటీ, నాన్–డీబీటీ కింద ఇచ్చినవే చెబుతోంది. అవి కాకుండా గ్రామాల్లో చేసిన అభివృద్ధిని కూడా కలిపితే ఏకంగా ఐదేళ్లలో రూ.5.30లక్షల కోట్లకుపైగా సంక్షేమాభివృద్ధిని చేసి చూపించాం. దీనితోపాటు ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధికి మరింత నిధులు కేటాయించాలి. – కరణం ధర్మశ్రీ, చోడవరం ఎమ్మెల్యే

విద్య, వైద్యానికి పెద్దపీట



సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసింది. ప్రభుత్వ విద్యారంగంలో వినూత్న సంస్కరణలు చేపట్టి మన పిల్లల భవితకు బంగారు బాటలు వేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు గోరుముద్ద పథకం కింద పౌష్టికాహారం అందిస్తోంది. ఈ కార్యక్రమానికి గత ప్రభుత్వంతో పోలిస్తే మా ప్రభుత్వం నాలుగు రెట్లు అధికంగా బడ్జెట్‌ను ఖర్చు చేస్తోంది. సచివాలయాల ఏర్పాటు ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేసింది. ఏకంగా 4 లక్షల ఉద్యోగాలను కల్పించింది. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకునేలా డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో సాయం అందించింది. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టిస్తోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ప్రస్తుతం రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతోంది. – హఫీజ్ ఖాన్, కర్నూల్ ఎమ్మెల్యే

రేపటి తరాల అభివృద్ధికి పునాదులు



రాష్ట్రంలో ముస్లిం, మైనారిటీల అభ్యున్నతికి సీఎం జగన్ కంకణబద్ధుడై ఉన్నారు. ఈ క్రమంలో ముస్లింలకు మేలు చేస్తూ ఐదేళ్లలో అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేశారు. నిరుపేదలకు లక్షల సంఖ్యలో ఇళ్ల పట్టాలు ఇవ్వడం ద్వారా రేపటి తరాల అభివృద్ధికి పునాదులు వేశారు. విద్యా, వైద్యం, వ్యవసాయం.. ఇలా అన్ని రంగాల్లో స్పష్టమైన మార్పులు తెచ్చారు. నవరత్నాల పథకాల అమలు ద్వారా పేదల కుటుంబాల్లో వెలుగులు నింపారు. సర్పంచ్‌ల దగ్గర నుంచి నాలాంటి సామాన్యులు ఎందరికో సీఎం వైఎస్ జగన్ రాజకీయ జీవితాన్ని ప్రసాదించారు. – ముస్తఫా, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే

డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ వైద్య కళాశాలలు

- రాష్ట్రంలో ఏర్పాటవుతున్న 17 కళాశాలలకు నామకరణం చేసిన ప్రభుత్వం
- ప్రభుత్వ వైద్య రంగంలో వైఎస్సార్ చేసిన సేవలకు గుర్తింపు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలతో పాటు సామాన్యులకు ఎంబీబీఎస్ విద్యను చేరువ చేస్తూ ఏర్పాటు చేస్తున్న 17 కొత్త మెడికల్ కాలేజీలకు 'డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ వైద్య కళాశాల'లుగా వైఎస్ జగన్ ప్రభుత్వం నామకరణం చేసింది. ఈ మేరకు వైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు గురువారం ఉత్తర్వులిచ్చారు. స్వతహాగా డాక్టర్ అయిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి రాష్ట్ర సీఎంగా వైద్య రంగ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. కడప, శ్రీకాకుళం, ఒంగోలు, ఆదిలాబాద్‌లలో నాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలలు(రిమ్స్) ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.నిరుపేదలు వైద్యం కోసం అప్పులు చేసే అవసరం రాకూడదని.. సమయానికి వైద్యం అందక ఏ ఒక్కరూ మరణించకూడదనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం వల్ల కార్పొరేట్ ఆస్పత్రుల్లో కూడా పేదలకు ఉచిత వైద్య సేవలందాయి. దీనిని ఆదర్శంగా తీసుకుని పలు రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు వివిధ పేర్లతో పథకాలను ప్రారంభించాయి. కేంద్రం సైతం 2018లో ఆయుష్మాన్ భారత్ పీఎం జన ఆరోగ్య యోజన పేరుతో ఓ పథకం ప్రారంభించింది. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి 108, గ్రామీణులకు సంచార వైద్య సేవల కోసం 104 వ్యవస్థను కూడా వైఎస్సార్ హయాంలోనే ప్రవేశపెట్టారు. 108 అంబులెన్స్‌లు లక్షలాది మంది ప్రాణాలను కాపాడాయి. 104లు మారుమూల, గిరిజన గ్రామాల్లో ప్రివెంటివ్ కేర్‌లో పెనుమార్పులను తీసుకువచ్చింది. ఇలా ప్రభుత్వ వైద్య రంగంతో పాటు నిరుపేదల ఆరోగ్య పరిరక్షణ కోసం వైఎస్సార్ చేసిన కృషికి గుర్తింపుగా రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న నూతన వైద్య కళాశాలలకు ఆయన పేరును వైఎస్ జగన్ ప్రభుత్వం నామకరణం చేసింది.

అదనంగా 2,550 ఎంబీబీఎస్ సీట్లు

రూ.8 వేల కోట్లకు పైగా నిధులతో 17 కొత్త వైద్య కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. వీటిలో ఇప్పటికే 5 కళాశాలలు ప్రారంభమయ్యాయి. మరో 5 కళాశాలలు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభానికి సిద్ధం అవుతు న్నాయి. మిగిలిన 7 కళాశాలలను 2025–26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం ప్రారంభించనుంది. కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు ద్వారా ఏపీలో 2,550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తున్నాయి.

ధిక్కార స్వరంతో టీడీపీ ఉక్కిరిబిక్కిరి

- ప్రత్తిపాడులో పైలా వర్గం తిరుగుబాటు
- అధిష్టానం తీరును నిరసిస్తూ మీడియా ముందుకు నెల్లూరు నేతలు
- పెడన నియోజకవర్గంలో ఎవరికివారే యమునాతీరే

రాష్ట్రంలో పలుచోట్ల టీడీపీలో అంతర్గత కుమ్ములాటలు రచ్చకెక్కాయి. టికెట్ల కోసం పోటాపోటీగా సమావేశాలు పెడుతూ వీధికెక్కుతున్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల సత్యప్రభకు వ్యతిరేకంగా ఆ పార్టీ బీసీ నాయకుడు పైలా సుభాష్‌చంద్రబోస్ వర్గీయులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టికెట్లన్నీ ఓసీలకే ఇస్తున్నారని పలువురు టీడీపీ బీసీ నేతలు మీడియా ముందుకు వచ్చి నిరసన తెలియజేశారు. కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ తనదంటేతనదని టీడీపీ నాయకులు బూరగడ్డ వేదవ్యాస్, కాగిత కృష్ణప్రసాద్ ఎవరికివారే ప్రచారం చేసుకుంటున్నారు.

సాక్షి ప్రతినిధి, కాకినాడ: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు టీడీపీలో వర్గపోరు తారస్థాయికి చేరింది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల సత్యప్రభకు వ్యతిరేకంగా ఆ పార్టీలో బలహీనవర్గాల నుంచి మరో నాయకుడైన పైలా సుభాష్‌చంద్రబోస్ తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ఈ రెండు వర్గాల మధ్య కుమ్ములాటలు ఈనాటివి కావు. ఏలేశ్వరంలో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు జరిగిన సందర్భంగా సత్యప్రభ భర్త, అప్పటి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల రాజా వర్గానికి చెందిన నేతపై పైలా వర్గీయులు చేయిచేసుకున్నారు. ఆ తరువాత వీరి మధ్య విభేదాలు ముదురు పాకానపడ్డాయి. రాజా హఠాన్మరణం తరువాత ఆయన భార్య సత్యప్రభకు నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆమె నాయకత్వంపై పైచేయి సాధించేందుకు బోస్ వర్గం గట్టి ప్రయత్నమే చేస్తోంది. సత్యప్రభకు ప్రత్తిపాడు సీటు ఖాయమైందంటూ పార్టీ ముఖ్య నేతల నుంచి సంకేతాలు అందడంతో ఏలేశ్వరం మెయిన్ రోడ్డులో సత్యప్రభకు వ్యతిరేకంగా పైలా వర్గ నేతలు గురువారం రాస్తారోకో నిర్వహించారు.

బీసీలకు రిక్తహస్తం

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఆ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో బీసీలకు స్థానం దక్కలేదు. నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఎక్కడా బీసీలకు సీట్లు కేటాయిస్తున్నట్లు ఆ పార్టీ అధిష్టానం నుంచి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో వారు రగిలిపోతున్నారు. వెంకటగిరి సీటును బీసీలకే కేటాయించాలంటూ పలువురు టీడీపీ నేతలు మీడియా ముందు డిమాండ్‌చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10



ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యప్రభకు వ్యతిరేకంగా ఏలేశ్వరంలో రాస్తారోకో చేస్తున్న పైలా వర్గీయులు

నియోజకవర్గాల్లో గూడూరు, సూళ్లూరుపేట ఎస్సీ రిజర్వ్‌డ్. మిగిలిన 8 నియోజకవర్గాలైన వెంకటగిరి, సర్వేపల్లి, నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ, ఆత్మకూరు, ఉదయగిరి, కోవూరు, కావలి సీట్లు దాదాపు అగ్రవర్ణాలకే ఖరారయ్యాయని టీడీపీ అనుకూల పత్రిక ద్వారా ఇటీవల లీకులిచ్చారు. వెంకటగిరిలో కురుగొండ్ల రామకృష్ణ.. సర్వేపల్లిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.. నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి.. నెల్లూరు నగరంలో పొంగూరు నారాయణ.. కోవూరులో దినేష్ లేదా సుమంత్‌రెడ్డి.. కావలిలో కావ్య కృష్ణారెడ్డి.. ఉదయగిరిలో కాకర్ల సురేష్ లేదా బొల్లినేని రామారావుకే సీట్లు ఖరారయ్యాయని ఆ పత్రికలో ప్రచురించారు. ఎక్కడా బీసీ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోలేదనే అంశం దీని ద్వారా వెల్లడైంది.

నమ్ముకున్న వారిని నట్టేట ముంచి..

- జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు పార్టీ పదవులతోనే టీడీపీ సరిపెట్టింది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎంట్రీకి అవకాశం కల్పించలేదు.
- ఉదయగిరిలో జెడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబుయాదవ్ పార్టీని నమ్ముకొని కష్టపడుతున్నా, ఆయన పేరునూ పరిగణనలోకి తీసుకోలేదు.
- గత ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టీడీపీకి అభ్యర్థి దొరకలేదు. దీంతో చివరి నిమిషంలో మైనార్టీ నేత అబ్దుల్ అజీజ్‌కు అవకాశమిచ్చారు. ఆ సీటు పోతుందని తెలిసినా ఆయన బరిలో నిలిచారు. ఆటుపోట్లకు ఎదురొడ్డి నిలిచినా చివరికి మొండిచేయి చూపారు. వెంకటగిరిలో మస్తాన్‌యాదవ్ కు పార్టీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చి చివరికి మోసం చేశారు.
- కావలిలో పసుపులేటి సుధాకర్‌ను నమ్మించి పార్టీ ఫండ్ సేకరించి హ్యాండిచ్చారు. నెల్లూరు పార్లమెంట్ స్థానానికీ ఇదే తీరును అవలంబించారు.వెంకటగిరి సీటును బీసీలకే ఇవ్వాలనే డిమాండ్‌తో సైదాపురంతో పాటు పలు మండలాల బీసీ నేతలు మీడియా ముందుకొచ్చారు. టీడీపీలో బీసీలకు న్యాయం జరగాలంటే మస్తాన్‌యాదవ్‌కు సీటు ఖరారు చేయాలని కోరారు.

పెడన ఎమ్మెల్యే అభ్యర్థిని నేనే: వేదవ్యాస్

కృత్తివెన్ను: పెడన నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు తనకు మాత్రమే ఉందని, పెడన ఎమ్మెల్యే అభ్యర్థిని తానేనని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని చినగొల్లపాలెంలో విలేకరులతో మాట్లాడారు. పెడన సీటు ఎవరికీ కేటాయించలేదని, టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తానే పోటీ చేయబోతున్నట్లు తెలిపారు. మరోవైపు బుధవారం టీడీపీ అభ్యర్థిగా కాగిత కృష్ణప్రసాద్‌కు సీటు కేటాయించారంటూ ఆయన వర్గీయులు బాణాసంచా కాల్చడం విశేషం.

పంచకర్లపై జనసైనికుల అసహనం

- జనసేన ఆత్మీయ సమావేశానికి ఆహ్వానం అందలేదని శివశంకర్ వర్గం నిరసన
- కొత్తగా పార్టీలోకి వచ్చిన వారు పెత్తనం చెలాయిస్తున్నారంటూ కార్యకర్తల ఆగ్రహం



జనసేన సభలో తమకు ఆహ్వానం లేదంటూ నాయకుల్ని నిలదీస్తున్న వీరమహిళలు

పెందుర్తి: పొత్తులో భాగంగా జనసేన నుంచి పెందుర్తి టికెట్ ఆశిస్తున్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబుపై స్థానిక నాయకులు అసహనం వ్యక్తం చేశారు. పెందుర్తి సమీపంలోని సుజాతనగర్‌లో గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలో పంచకర్ల రమేష్‌బాబు, జనసేన సీనియర్ నాయకుడు తమ్మిరెడ్డి శివశంకర్‌కు మధ్య ఉన్న విభేదాలు బయటపడ్డాయి. ఆత్మీయ సమావేశానికి తమకు ఆహ్వానం లేదంటూ శివశంకర్ వర్గీయులు నిరసనకు దిగారు. కొత్తగా పార్టీలోకి వచ్చినవారు పెత్తనం చెలాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిల్లర రాజకీయాలు చేయడం తప్ప ప్రోటోకాల్ మర్యాదలు తెలియవంటూ రమేష్‌బాబు వర్గీయులపై మండిపడ్డారు. ఈ దశలో ఆ పార్టీ కార్యదర్శి నాగబాబు వేదిక వద్దకు వచ్చే సమయం దగ్గర పడడంతో తాత్కాలికంగా వివాదం సద్దుమణిగేలా చేశారు.

శివశంకర్–బండారుకు చెక్

జనసేనకు సీటు కేటాయిస్తే అది తనకే ఇవ్వాలని పంచకర్ల రమేష్‌బాబు పట్టుపడుతున్నారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా ప్రచారం కూడా ముమ్మరం చేశారు. అయితే తొలి నుంచి పంచకర్లతో రాజకీయ వైరం ఉన్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి.. పంచకర్ల అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. టీడీపీకి అయితే తనకు, జనసేనకు అయితే శివశంకర్‌కు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పంచకర్లకు టికెట్ ఇస్తే ఎట్టి పరిస్థితిలోనూ తాను పనిచేయనంటూ ఇరువర్గాల అధిష్టానాలకు బండారు ఇదివరకే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలో పంచకర్ల రమేష్‌బాబు ఏకకాలంలో శివశంకర్, అతనికి బలంగా మద్దతు పలుకుతున్న బండారుకు ఏకకాలంలో చెక్ పెట్టేందుకు పావులు కదిపారు. తనకు పార్టీలోనే ప్రత్యర్థిగా ఉన్న శివశంకర్‌తోపాటు అతని వర్గీయులెవరికీ ఈ సమావేశానికి ఆహ్వానం పంపలేదు. దీంతో శివశంకర్‌తో పాటు అతని అనుచరులు కూడా రగిలిపోతున్నారు. ఒకవేళ టీడీపీకి టికెట్ వస్తే బండారుకు పని చేయబోమని పంచకర్ల వర్గం కూడా పరోక్షంగా చెప్పినట్టైందని జనసైనికులు అంటున్నారు. ఈ సమావేశంలో జనసేన కార్యదర్శి కె.నాగబాబు మాట్లాడుతూ టీడీపీ–జనసేన–బీజేపీల పొత్తు నిర్ణయంపై స్పష్టత వచ్చాకే అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించారు.

ఆ జీఓ 'పచ్చ'కుట్ర

- యాత్ర–2పై ఫేక్ జీఓ విడుదల చేసి రాక్షసానందం
- కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించినట్టుగా దుష్ప్రచారం
- రెండేళ్ల క్రితం రిటైరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరుతో సృష్టి

సాక్షి, అమరావతి :ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ పచ్చ మీడియా బరితెగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా టీడీపీ, జనసేన సోషల్ మీడియా విభాగాలు రోజుకో రీతిలో విషం చిమ్ముతున్నాయి. తాజాగా 'యాత్ర 2' సినిమా పైనా ఈ తరహా దుష్ప్రచారానికి తెరతీశాయి. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం, ఆయన పాదయాత్ర కథాంశంగా చేసుకుని నిర్మించిన ఈ సినిమాపై సహజంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఇది చంద్రబాబు, పవన్‌లకు ఏమాత్రం నచ్చలేదు. అందుకే వారి అనుచరులు ఆ సినిమా పేరుతో రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఓ ఫేక్ జీఓను సృష్టించి వైరల్ చేశాయి. ఆ సినిమాను అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, వలంటీర్లు తదితరులు మొదటి రెండు రోజులు చూసేలా జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తున్నట్టు ఆ ఫేక్ జీఓ సృష్టించారు. ప్రతి వలంటీర్ తమ పరిధిలో 10 మందిని సినిమాకు తీసుకురావాలని... అందుకోసం వారికి 10 సినిమా టికెట్లు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అందులో నిర్దేశించినట్టు చూపించారు. రోజూ సినిమా కలెక్షన్లు ఎంతో కూడా కలెక్టర్లే లెక్కించి నివేదించాలని ఏడో తేదీన విడుదల చేసినట్టున్న ఆ జీఓలో పొందుపరిచారు. అయితే దీనిని సృష్టించిన పచ్చ సోషల్ మీడియా ఆ ఉత్తర్వులు విడుదల చేసినట్టు చూపించిన నీలం సాహ్ని ప్రస్తుతం సర్వీసులో లేరన్న విషయం గమనించలేదు. ఆమె రెండేళ్ల క్రితమే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉద్యోగ విరమణ చేయగా ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఉన్నారు. అయితే ఆ సినిమాకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సాయమూ కోరలేదు. కేవలం సినిమాపై ప్రతికూలత తీసుకువచ్చేందుకే పచ్చ మీడియా ఈ కుట్రకు పాల్పడింది. శుక్రవారం విడుదలైన సినిమా ఘన విజయం సాధించింది.

బ్రాహ్మణులకు అతి తక్కువ వడ్డీకే రుణాలు

- ఐదేళ్లలో రూ.100 కోట్ల నికర రుణాలు అందించామన్న బ్రాహ్మణ సొసైటీ చైర్మన్ ప్రసాద్
- వచ్చే ఐదేళ్లలో క్రెడిట్ సొసైటీ టర్నోవర్ రూ.500 కోట్లుకు చేరుతుందని ధీమా

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో బ్రాహ్మణుల ఆర్థిక అవసరాలు తీర్చడంలో భాగంగా అతి తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ముందంజలో ఉందని సొసైటీ చైర్మన్ అమ్మా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్లలో సొసైటీ ద్వారా రూ.100 కోట్ల నికర రుణాలను అందించినట్టు వెల్లడించారు. మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా పేద బ్రాహ్మణ మహిళలకు 'అరుంధతి' గ్రూపు రుణ పథకం ఐదేళ్లలో 22,578 మంది సభ్యులు గల 7,526 బ్రాహ్మణ మహిళా గ్రూపులకు రూ.50.25 కోట్లను రుణాలుగా ఇచ్చామన్నారు. పురుషుల స్వయం ఉపాధికి 'వశిష్ట' గ్రూపు రుణ పథకం ద్వారా 13,569 మంది సభ్యులున్న 4,523 గ్రూపులకు రూ.26.85 కోట్లను రుణాలుగా ఇచ్చామన్నారు. తొలి ఏడాది రూ.45 వేల చొప్పున.. ఆ తరువాత ఏటా ఆ మొత్తాన్ని పెంచుకుంటూ ప్రస్తుతం ఐదో విడతగా రూ.2.50 లక్షల చొప్పున రుణాలు అందించినట్టు వివరించారు. సొసైటీ టర్నోవర్ రూ.190 కోట్లకు చేరిందని.. వచ్చే ఐదేళ్లలో రూ.500 కోట్లకు చేరుకుంటుందని పేర్కొన్నారు.

'పురోహిత మిత్ర'లకు రూ.25.88 కోట్ల రుణాలు

పురోహితులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా 'పురోహిత మిత్ర' పథకం కింద నలుగురు పురోహితులు ఉండే ఒక్కో గ్రూపునకు రూ.1.60 లక్షల చొప్పున ఐదేళ్లలో 5,300 మందికి రూ.25.88 కోట్ల రుణాలిచ్చామని ప్రసాద్ తెలిపారు. మొదట విడతలో తీసుకున్న రుణం సకాలంలో చెల్లించిన వారికి రెండో విడతలో రూ.3.20 లక్షల చొప్పున అందజేస్తున్నట్టు వివరించారు. 'అర్చకమిత్ర' పథకం కింద 157 మంది అర్చకులకు రూ.5.12 కోట్లను వ్యక్తిగత రుణాలుగా.. 'సత్యదేవ సేవామిత్ర' పథకం కింద 181 మంది అన్నవరం వ్రత పురోహితులకు రూ.5.48 కోట్లు రుణంగా అందించినట్టు వివరించారు. శ్రీవారి సేవా మిత్ర పథకం ద్వారా టీటీడీ, టీటీడీ అనుబంధ ఆలయాల్లో పనిచేసే పోటు వర్కర్లకు, ఉద్యోగులకు రూ.6.27 కోట్ల రుణాలిచ్చామని తెలిపారు. బ్రాహ్మణులలో 902 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 లక్షల చొప్పున రూ.17.67 కోట్లను 'బ్రాహ్మణ బిజినెస్ లోన్' పేరుతో అందజేశామని.. దానిని సకాలంలో చెల్లించిన వారికి రెండో విడతగా రూ.5 లక్షలకు పెంచామని వివరించారు. ఆచార్య మిత్ర పథకం కింద 580 ప్రైవేటు టీచర్లకు రూ.2.22 కోట్లు, సమాచార మిత్ర పథకం కింద 98 మంది జర్నలిస్ట్‌లకు రూ.36.50 లక్షలు వ్యక్తిగత రుణాలు మంజూరు చేసినట్టు వివరించారు. ఆస్తి తనఖాపై 300 మందికి రూ.36.81 కోట్లు, ఉద్యోగులకు ఎంప్లాయీ పర్సనల్ లోన్ కింద రూ.7.22 కోట్లు అందజేశామన్నారు. ఉన్నత విద్య అభ్యసించే వారికి విద్యాభారతి పథకం కింద రూ.1.54 కోట్లు, జగనన్న ఇళ్లు మంజూరైన వారికి రూ.3 లక్షల చొప్పున రుణాలు ఇచ్చామన్నారు.

క్లుప్తంగా...

చంద్రబాబు నమ్మించి.. మోసం చేశారు



ముంచంగిపుట్టు (అల్లూరి సీతారామరాజు జిల్లా): ఎన్నో ఏళ్ల నుంచి టీడీపీని నమ్ముకున్న తనకు, తమ కుటుంబానికి చంద్రబాబు తీవ్ర అన్యాయం చేశారని టీడీపీ నేత సివేరి అబ్రహాం ఆవేదన వ్యక్తం చేశారు. రెబెల్ అభ్యర్థిగా పోటీ చేసి.. చంద్రబాబుకు తన సత్తా చూపిస్తానని స్పష్టం చేశారు. గురువారం ముంచంగిపుట్టులో ఆయన మీడియాతో మాట్లాడారు. 'నా తండ్రి అయిన అరకు టీడీపీ మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ మరణించినప్పుడు 2019లో మా కుటుంబాన్ని ఆదుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2024లో అరకు ఎమ్మెల్యే టికెట్ నాకు ఇస్తానని చెప్పారు. చంద్రబాబు హామీతో గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో టీడీపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. పార్టీ కోసం కష్టపడిన నాకు, టీడీపీ కేడర్‌కు చంద్రబాబు తీవ్ర అన్యాయం చేశారు. తన స్వార్థం కోసం రోజుకొక పార్టీ మారే దొన్నుదొరకు టీడీపీ సీటు కేటాయించడం ద్వారా చంద్రబాబు మాకు నమ్మక ద్రోహం చేశారు. అందుకే ఇండిపెండెంట్‌గా పోటీ చేసి నా సత్తా చూపిస్తా' అని అబ్రహాం స్పష్టం చేశారు.

మేనిఫెస్టోపై ఏపీ బీజేపీ కసరత్తు

సాక్షి, అమరావతి: ఎన్నికలకు సన్నద్ధతలో భాగంగా బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టో కమిటీ తొలి సమావేశం విజయవాడలో బుధవారం జరిగింది. 4 గంటల పాటు కొనసాగిన ఈ సమావేశ వివరాలను రాష్ట్ర పార్టీ కార్యాలయం మీడియాకు విడుదల చేసింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బీజేపీ ఎన్నికల ప్రణాళిక ఉంటుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. మేనిఫెస్టో కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి తిరిగి ఈ నెల 20న మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించినట్లు తెలిపారు.

హైదరాబాద్‌లోనే పవన్‌కళ్యాణ్

ఢిల్లీ వెళతారన్నది కేవలం ప్రచారమేనన్న జనసేన

సాక్షి, అమరావతి: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ బుధవారం హైదరాబాద్‌లోనే ఉన్నారు. మంగళవారం రాత్రి మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లిన ఆయన బుధవారం ఢిల్లీ వెళతారని, బీజేపీతో పొత్తులపై చర్చించేందుకు అమిత్‌షాతో భేటీ అవుతారని ప్రచారం చేశారు. అయితే, పవన్‌కళ్యాణ్ ఢిల్లీ వెళతారన్నది కేవలం ప్రచారం మాత్రమేనని తేలింది. జనసేన వర్గాలు అధికారికంగా చెబుతోన్న వివరాల ప్రకారం అప్పటివరకు బీజేపీ పెద్దల నుంచి ఢిల్లీకి రావాల్సిందిగా పవన్‌కు ఎలాంటి ఆహ్వానం రాలేనట్లు తెలిసింది.

11 నుంచి లోకేశ్ 'శంఖారావం'

సాక్షి, అమరావతి: ఈ నెల 11 నుంచి తమ పార్టీ నేత లోకేశ్ జిల్లాల పర్యటనలు చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. చంద్రబాబు జైలుకు వెళ్లడంతో యువగళం పాదయాత్ర అనుకున్న విధంగా ముందుకు సాగలేదని, అది సాగని నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో బహిరంగ సభలు నిర్వహిస్తారని చెప్పారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 120 నియోజకవర్గాల్లో 40 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రతిరోజూ 3 నియోజకవర్గాల్లో పర్యటన ఉంటుందన్నారు. ఈ నెల 11న చంద్రబాబు శంఖారావం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, యువగళం పాదయాత్ర ముగిసిన చోటే ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఇచ్ఛాపురంలో శంఖారావం కార్యక్రమం మొదటి సభ జరుగుతుందని తెలిపారు. త్వరలోనే చంద్రబాబు రోడ్ షోల ద్వారా ప్రజల్లోకి వెళ్తారని చెప్పారు.

విభజన హామీల సాధనలో విఫలమయ్యారు

ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల

దెందులూరు: రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీల సాధనలో మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు, సీఎం జగన్ విఫలమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. గురువారం ఏలూరు జిల్లా పోతునూరులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో ఆమె మాట్లాడారు. 'చంద్రబాబు బీజేపీతో మరోసారి పొత్తు కోసం ఢిల్లీ వెళ్లి సాష్టాంగ నమస్కారం చేస్తే.. రేపు జగన్ ఢిల్లీలో ప్రధానిని కలిసి వంగివంగి నమస్కారాలు చేస్తారు. సీఎం కాకముందు జగన్ రాష్ట్రం కోసం ఆందోళనలు చేశారు. కానీ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక్క ఆందోళన కూడా చేయలేదు. పోలవరం, విశాఖ జోన్, ప్రత్యేక హోదా తదితర అంశాల విషయంలో విఫలమయ్యారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కాంగ్రెస్‌ను బలపరచాలి' అని షర్మిల కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కనుమూరి బాపిరాజు, ఆర్.రామ్మోహనరావు, కొప్పుల రాజు, డీవీఆర్‌కే చౌదరి తదితరులు ఉన్నారు.


షర్మిలకు భద్రత పెంపు

కడప అర్బన్: ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల అభ్యర్థన మేరకు డీజీపీ ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం ఉన్న వన్ ప్లస్ వన్ భద్రతను టూ ప్లస్ టూ గన్‌మెన్ సెక్యూరిటీగా పెంచినట్లు వైఎస్సార్ జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రతా ప్రమాణాల నిబంధనల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ఎస్పీ వివరించారు.

ఏపీలోనే వెలుగులు

విభజన తర్వాత తెలంగాణకు విద్యుత్ సరఫరా చేసింది మన రాష్ట్రమే

- ఆ బకాయిలను ఇప్పటి వరకూ ఇవ్వలేదు
- పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించుకుంటున్న ఏపీ
- కొత్తగా 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ అభివృద్ధి
- వ్యవసాయానికి పగటిపూట విద్యుత్ కోసం 'సెకీ'తో ఒప్పందం



సాక్షి, అమరావతి: విద్యుత్ ప్లాంటు కట్టేశామని స్ట్రక్చర్ పూర్తయినట్లు చూపిస్తే సరిపోదు. లోపల అనేక టర్బైన్లు, ఇతర యంత్రాలు అమర్చాలి. ఈ మాత్రం జ్ఞానం కూడా లేని రామోజీ..వాస్తవాలను వక్రీకరించి గత పదేళ్లుగా విద్యుత్ సంస్థలు చేస్తున్న కృషిని తక్కువ చేస్తూ వాటి మనోబలాన్ని దెబ్బతీసేలా ఓ తప్పుడు కథనాన్ని అచ్చేశారు. ఏపీ మొత్తం విద్యుత్ డిమాండులో ఏపీజెన్‌కో 45 నుంచి 50 శాతం వరకూ సమకూర్చుతుండగా, తెలంగాణలో జెన్‌కో, సింగరేణి ప్లాంట్లు అన్నీ కలిపి రాష్ట్ర డిమాండులో 37 నుంచి 38 శాతం విద్యుత్ మాత్రమే ఇవ్వగలుగుతున్నాయి. నిజాలు ఇలా ఉండగా 'తెలంగాణలో మిరుమిట్లు..ఏపీలో కునికిపాట్లు' శీర్షికన ఈనాడు రాసిన ఆ అభూతకల్పనల కథనాన్ని విద్యుత్ సంస్థలు ఖండిస్తూ వివరాలు వెల్లడించాయి.

ఆరోపణ: పొరుగు రాష్ట్రంతో పోటీ పడలేకపోయింది

వాస్తవం: విభజన నాటికి రాష్ట్రంలో రోజుకు సరాసరి 20 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉండేది. అది అప్పటి రోజువారీ విద్యుత్ వినియోగంలో దాదాపు 18 శాతం. విభజన చట్టంలో ఆస్తులు భౌగోళికంగా, అప్పులు జనాభా నిష్పత్తిలో, విద్యుత్ ఒప్పందాలు అప్పటికున్న లోడ్ ప్రకారం విభజించారు. రాష్ట్ర విభజన తేదీ నాటికే హైదరాబాద్ వల్ల తెలంగాణలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉండేది. అలాగే ఆంధ్ర రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణ జనాభా తక్కువ కావడంతో అక్కడ తలసరి విద్యుత్ వినియోగం ఎక్కువ. అందుకే దాదాపు 2017 వరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు తెలంగాణ సంస్థలకు విద్యుత్ అందించాయి. దానికి సంబంధించి దాదాపు రూ.7400 కోట్లు ఏపీకి రావాల్సి ఉంది. అంతటి విద్యుత్ కొరతను అధిగమించి మనకు భౌగోళికంగా అనుకూలంగా ఉన్న పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించుకుని, కావలసిన థర్మల్ విద్యుత్‌ను కూడా అభివృద్ధి చేసుకుని మన రాష్ట్రం విద్యుత్ రంగంలో అభివృద్ధి పథంలో పురోగమిస్తోంది.

ఆరోపణ: తెలంగాణలో వ్యూహాత్మత అడుగులు.. ఏపీలో తడబాటు

వాస్తవం: పునరుత్పాదక విద్యుత్ రంగంలో మన రాష్ట్రంలో దాదాపు 9 వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రాలు స్థాపించారు. కృష్ణపట్నంలో 2400 మెగావాట్ల థర్మల్ కేంద్రం, విజయవాడలో 800 మెగావాట్ల కేంద్రం అందుబాటులోకి వచ్చాయి. పోలవరంలో 960 మెగావాట్ల జల విద్యుత్ కేంద్రం కూడా శరవేగంగా నిర్మాణమవుతోంది. తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి గనుల ద్వారా అక్కడి థర్మల్ కేంద్రాలకు కావలసినంత బొగ్గు దొరుకుతోంది. మనం సుదూర ప్రాంతాల నుంచి, అంటే మహానది బొగ్గు క్షేత్రాలు– తాల్చేర్ ఒరిస్సా, సింగరేణి బొగ్గు గనుల నుంచి సేకరించవలసి వస్తోంది. మన రాష్ట్ర విద్యుత్ సంస్థలు కూడా వేరే రాష్ట్రాలలోని విద్యుత్ సంస్థలతో ముందస్తుగా విద్యుత్ బ్యాంకింగ్ విధానం.. అంటే మనకు అవసరం వున్నప్పుడు వాళ్ళు విద్యుత్ ఇచ్చేలా, మనకు మిగులు వున్నప్పుడు వారికీ తిరిగి విద్యుత్ అందించేలా ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దీనికి విద్యుత్ నియంత్రణ మండలి అనుమతి కూడా ఇస్తోంది.

ఆరోపణ: ఎక్స్ఛేంజీల పైనే ఏపీ ఆధారం

వాస్తవం: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఎక్స్ఛేంజీలపై ఆధారపడకుండా ముందుగానే సెప్టెంబర్ నెలలో తగిన ప్రణాళికతో చర్యలు తీసుకుని జూన్ నెల వరకు పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా అత్యంత పారదర్శకంగా విద్యుత్ అమ్మకందార్లను ఎంచుకుని ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. దానివల్ల ప్రస్తుత నెలలో ఏ విధమైన అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అవుతోంది.

ఆరోపణ: రాత్రిపూట రైతులు పొలంబాట పడుతున్నారు

వాస్తవం: రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదు. నిజానికి ఇది గత ప్రభుత్వ హయాంలో ఉండేది. ప్రస్తుతం వ్యవసాయానికి పగటిపూటే 9 గంటలు విద్యుత్ అందుతోంది. భవిష్యత్తులోనూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో 7 వేల మెగావాట్ల విద్యుత్ యూనిట్ రూ.2.49 చొప్పున 25 ఏళ్లపాటు కొనుగోలు ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంది. ఈ విద్యుత్ కొనుగోలుకు అయ్యే ఖర్చు కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. వ్యవసాయ విద్యుత్ సరఫరా కోసం ఒక ప్రత్యేక సంస్థను కూడా ఏర్పాటు చేశారు.

ఆరోపణ: అక్కడ విద్యుత్ ప్లాంట్లకు ప్రణాళిక..ఇక్కడ ఆపసోపాలు

వాస్తవం: కేవలం ఏడాది వ్యవధిలో కృష్ణపట్నంలో 800 మెగావాట్ల మూడో యూనిట్, డాక్టర్ ఎన్టీటీపీఎస్‌లో 800 మెగావాట్ల ఎనిమిదో యూనిట్‌ను ఏపీ అందుబాటులోకి తెచ్చింది. 2019 నాటికి కృష్ణపట్నంలో 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. డాక్టర్ ఎన్టీటీపీఎస్‌లో ఎనిమిదో యూనిట్ నిర్మాణ పనులు 60 శాతం మాత్రమే పూర్తయ్యాయి. తర్వాత కరోనా లాంటి విపత్కర పరిస్థితులను అధిగమించి రెండు ప్లాంట్ల నిర్మాణ పనులు పూర్తి చేసి ఏపీజెన్‌కో విద్యుత్ ఉత్పత్తికి శ్రీకారం చుట్టింది. లోయర్ సీలేరులో మరో 230 మెగావాట్ల అదనపు ఉత్పత్తి కోసం 115 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్ల నిర్మాణ పనులను ఏపీజెన్‌కో శరవేగంగా జరిపిస్తోంది. పీక్ డిమాండును దృష్టిలో పెట్టుకుని ఎగువ సీలేరులో 1350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి ప్లాంటు నిర్మాణానికి అన్ని అనుమతులు తీసుకుని ముందుకెళుతోంది. పోలవరంలో 960 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి దశలవారీగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. సంయుక్త భాగస్వామ్యంలో 5 వేల మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజి ప్లాంట్లు నిర్మించే దిశగా ప్రణాళిక రూపొందించి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పీసీతో ఎంఓయూ కూడా కుదుర్చుకుంది.

ఇరు రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం (మెగావాట్లలో)

విభాగం	ఏపీజెన్‌కో	టీఎస్‌జెన్‌కో
థర్మల్	6,610	4,042.50
హైడల్	1,773.60	2,441.76
సోలార్	405.43	1.00
మొత్తం	8,789.03	6,485.26



	తెలంగాణ			ఆంధ్రప్రదేశ్		
	2019–20	2022–23	వృద్ధిశాతం	2019–20	2022–23	వృద్ధిశాతం
గరిష్ఠ డిమాండ్(మెగావాట్లు)	13,168	15,497	17.7	10,207	13,037	27.7
తలసరి వార్షిక వినియోగం (యూనిట్లు)	2,071	2,145	3.6	1,234	1,357	10.0
విద్యుత్ వినియోగం (కోట్ల యూనిట్లు)	5,855.97	7,100	21.2	5,531.6	7,342.7	32.7
33కేవీ సబ్‌స్టేషన్లు	2,959	3,200	8.1	2,898	3,381	16.7
పరిశ్రమల విద్యుత్ వినియోగం (కోట్ల యూనిట్లు)	2,292.54	2,400	4.7	1,416.22	1,589.07	12.2
విద్యుత్ బిల్లులపై ఆదాయం (రూ.కోట్లు)	29,211.19	35,000	19.8	27,825.4	34,069.59	22.4

చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేదు

- ఆయన ఎక్స్‌పైరీ ముగిసిన నేత
- 14 ఏళ్లు సీఎంగా చేసి ఇప్పుడు పొత్తుల కోసం ఇళ్ల వద్ద పడిగాపులు కాస్తున్నాడు
- మంచి జరిగితేనే ఓటు వేయమని సీఎం జగన్ కోరుతున్నారు
- బాపట్ల ఎంపీ నందిగం సురేష్




సాక్షి, న్యూఢిల్లీ: ఓటమి తప్పదని తేలిపోయిన చంద్రబాబు ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేక పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ విమర్శించారు. చంద్రబాబు ఒక ఎక్స్‌పైరీ ముగిసిన రాజకీయ నేత అని, ఆయన ఎంత మందితో వచ్చినా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేరని చెప్పారు. ఎంపీ సురేష్ గురువారం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల చంద్రబాబు చేయించుకున్న పర్సనల్ సర్వేల్లో సైతం జగన్ గెలుపే ఖాయమని తేలడంతో బీజేపీ కాళ్లా వేళ్లా పడేందుకు ఢిల్లీ పరిగెత్తుకొచ్చారన్నారు. జగన్‌ను ఎదుర్కోనేందుకు పవన్ కళ్యాణ్ గ్లామర్ కూడా సరిపోదని గ్రహించబట్టే ఢిల్లీలోని బీజేపీ పెద్దల ఇళ్ల వద్ద పడిగాపులు కాస్తున్నారని విమర్శించారు. రేపో మాపో కేఏ పాల్‌ను కూడా కలుపుకొంటారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ ఎన్నికల్లో ఒక్క పథకం పేరు చెప్పి ప్రజల్ని ఓట్లు అడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు. జగన్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరాయన్నారు. ప్రతి ఒక్క రూపాయీ లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లిందని చెప్పారు. ఎవరు ఎప్పుడు ఎక్కడ అడిగినా సమాధానం చెప్పే దమ్ము మా నాయకుడు జగన్‌కు ఉందన్నారు. జగన్ మంచి చేశారు కాబట్టే ఆ మంచిని ప్రజలకు చెబుతూ ఓట్లు అడుగుతున్నారని తెలిపారు. వైఎస్ రాజశేఖర రెడ్డి పేరును ఎఫ్‌ఐఆర్‌లో చేర్చిన కాంగ్రెస్‌పై అప్పట్లో షర్మిల చేసిన వ్యాఖ్యలను ప్రజలు మరిచిపోలేదన్నారు. నిన్నా మొన్నటి వరకు తెలంగాణలో ఉన్న షర్మిల ఇప్పుడు ఏపీకి వచ్చి ఏదేదో మాట్లాడితే ప్రజలు వినే పరిస్థితిలో లేరని అన్నారు. అప్పట్లో ఆమె కాంగ్రెస్‌పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు గుర్తుకు రావడంలేదా అని నిలదీశారు.

ఆనాడు జగన్ షేక్ హ్యాండ్ ఇస్తే చాలనుకున్నాను

రాజధాని ప్రాంత భూముల విషయంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం నందిగం సురేష్‌ను చిత్రహింసలకు గురి చేసింది. ఈ వ్యవహారం మొత్తాన్ని సినిమా ద్వారా తెలిపే ప్రయత్నాన్ని 'యాత్ర–2' సినిమా ద్వారా దర్శకుడు మహి వి రాఘవ చూపించారు. సురేష్ సన్నివేశంపై నెటిజన్ల నుంచి మంచి ఆదరణ వస్తోంది. దీనిపై సురేష్ మాట్లాడుతూ.. 'జగన్ అన్న షేక్ హ్యాండ్ ఇస్తే చాలనుకున్నాను. జగనే నన్ను ఈరోజు ఓ నేతగా తయారుచేశారు. ఈ అవకాశం కల్పించిన సీఎం జగన్, దర్శకుడు మహి వి రాఘవకు రుణపడి ఉంటా' అని అన్నారు. యాత్ర–2 ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేసిందని చెప్పారు.

ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

- కేంద్రాన్ని డిమాండ్ చేసిన వైఎస్సార్‌సీపీ
- పదేపదే అడుగుతున్నా జాప్యం చేస్తున్నారన్న ఎంపీ అయోధ్యరామిరెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ: ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ మరోసారి కేంద్రాన్ని డిమాండ్ చేసింది. గురువారం రాజ్యసభలో మధ్యంతర బడ్జెట్‌పై చర్చలో వైఎస్సార్‌సీపీ ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు ప్రత్యేక హోదా అత్యవసరమన్నారు. పదేళ్లుగా పదేపదే అడుగుతున్నప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని.. దీనివల్ల రాష్ట్రాభివృద్ధి, పురోగతికి అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మెజారిటీ ప్రజలు కోరనప్పటికీ అశాస్త్రీయంగా రాష్ట్ర విభజన చేశారని, ఆ సమయంలో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు 2017–18 ధరల ప్రకారం సవరించిన రూ.55,548.97 కోట్ల అంచనా వ్యయాన్ని వెంటనే ఆమోదించాలన్నారు. తొలిదశ పనులు పూర్తి చేసేందుకు రూ.17,144.06 కోట్లు సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనను రాష్ట్రం పంపిందని దీన్ని ఆమోదించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేసిన రూ.4,222.91 కోట్ల అదనపు వ్యయాన్ని భర్తీ చేయాల్సి ఉందన్నారు. తీర ప్రాంతం అధికంగా ఉన్న రాష్ట్రంలో ఆఫ్‌షోర్ టెక్నో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ, పెట్రో కెమికల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో 17 నూతన వైద్య కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయని, వీటికి అదనపు నిధులు సమకూర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. టైర్–1 నగరాలు రాష్ట్రంలో లేకపోవడం వల్ల ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు రావడం లేదని, దీనివల్ల ఉన్నత విద్యలో ప్రభుత్వ పెట్టుబడులు ఎంతో అవసరమన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు కడప జిల్లాలోని ఉక్కు కర్మాగారానికి కేంద్రం సహకరించాలన్నారు. ఈ కర్మాగారానికి ఇనుప ఖనిజ లభ్యత ఎంతో అవసరమని ఈనేపథ్యంలో ఏపీఎండీసీకి మూడు గనులు లీజులు రిజర్వు చేయాలని అభ్యర్థించారు. ఆహార భద్రత చట్టం కింద రాష్ట్రంలో 1.47 కోట్ల బియ్యం కార్డుదారులను మినహాయించారని, అర్హులైన వారిని పథకంలో చేర్చాలని కోరారు. రాష్ట్రంలో కేంద్ర వ్యవసాయ వర్సిటీ స్థాపించడంలో రాష్ట్రానికి సహకరించాలన్నారు. రాష్ట్రంలో తీరప్రాంత పర్యాటకాన్ని ప్రోత్సహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

ఏపీ ఇన్ పార్లమెంట్

ఈ–శ్రమ్ పోర్టల్‌లో ఏపీ నుంచి 80 లక్షల మంది నమోదు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం



సాక్షి, న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమగ్ర జాతీయ డేటాబేస్ తయారు చేసే లక్ష్యంతో రూపొందించిన ఈ–శ్రమ్ పోర్టల్‌లో 2024 జనవరి 31 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి 80 లక్షల మంది కార్మికులు రిజిస్టర్ చేసుకున్నట్టు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ.. ఏపీ 1.5 కోట్ల మంది అసంఘటిత కార్మికులను నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. ఈ–శ్రమ్ పోర్టల్‌ను నేషనల్ సర్వీస్ పోర్టల్‌తో జోడించామని, తద్వారా కార్మికులు తమ యూనివర్సల్ అకౌంట్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుని దేశవ్యాప్తంగా తమకు అనువైన ఉపాధి అవకాశాలను వెతుక్కోవచ్చన్నారు. దీనిని పీఎం శ్రమ్ యోగి మాన్ ధన్ పెన్షన్ స్కీమ్‌తో అనుసంధానం చేశామని.. తద్వారా 18 నుంచి 40 ఏళ్ల వయసు గల అసంఘటిత కార్మికులు పెన్షన్లకు అర్హత పొందుతారని వివరించారు.


రాజ్యసభ

ఆ శ్మశాన వాటికలు పురావస్తు శాఖ పరిధిలో లేవు



తిరుపతికి సమీపంలోని చంద్రగిరి, డోర్న కంబాల మధ్య మేళ్లయ్యగారి పల్లె, చిత్తూరు జిల్లా కల్లూరు సమీపంలోని పాలెంలో ఉన్న మెగాలిథిక్ శ్మశాన వాటికలు భారత పురావస్తు శాఖ పరిధిలో లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. అవి ఏపీ ప్రభుత్వ ఆర్కియాలజీ, మ్యూజియం శాఖ పరిధిలో ఉన్నాయని వైఎస్సార్‌సీపీ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

ఆ జిల్లాల్లో నీటి కాలుష్య ప్రభావం



ఏపీలోని పలు జిల్లాలు నీటి కాలుష్య ప్రభావానికి గురయ్యాయని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ సహాయ మంత్రి అశ్వినికుమార్ చౌబే తెలిపారు. వైఎస్సార్‌సీపీ సభ్యుడు పరిమళ్‌నత్వానీ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ.. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, అనంతపురం, అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, తూర్పు గోదావరి, ఏలూరు, గుంటూరు, కాకినాడ, కోనసీమ, కృష్ణా, కర్నూలు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, శ్రీబాలాజీ, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, పశ్చిమ గోదావరి, వైఎస్సార్ జిల్లాల్లో లవణీయతలో ఎలక్ట్రికల్ కండక్టివిటీ, ఫ్లోరైడ్, నైట్రేట్, ఆర్సెనిక్ వంటి వాటిలో ఏదో ఒకటి ఎక్కువగా ఉండి నీటి కాలుష్య ప్రభావం కనిపిస్తోందన్నారు.

ఆ ప్రతిపాదన వెనక్కి పంపాం



నెల్లూరు జిల్లా మొగళ్లపాలెంలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపామని కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ బీద మస్తానరావు ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ.. ఖేలో ఇండియా పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు.

అమృత్‌లో రూ.8,517 కోట్ల విలువైన ప్రాజెక్టులు

వైఎస్సార్‌సీపీ ఎంపీలకు సమాధానమిచ్చిన కేంద్రం

లోక్‌సభ






సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ 2.0 కింద ఏపీలో రూ.8,517 కోట్ల విలువైన 552 ప్రాజెక్టులు చేపట్టామని కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్ తెలిపారు. గురువారం లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు ఎన్.రెడ్డెప్ప, పోచ బ్రహ్మానందరెడ్డి, చింతా అనురాధ, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వీటిలో రూ.5,216.19 కోట్ల విలువైన 269 నీటి సరఫరా ప్రాజెక్టులు, రూ.2,727 కోట్ల విలువైన 87 సీవరేజ్ సెప్టేజ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులు, రూ.522 కోట్ల విలువైన 196 వాటర్ బాడీ రిజువెనేషన్ ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. రాష్ట్రం నివేదించిన ప్రకారం రూ.3,341.81 కోట్ల విలువైన 287 ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను ఆమోదించామని వీటిలో రూ.2,622.39 కోట్ల విలువైన 262 ప్రాజెక్టులకు టెండర్లు ఆహ్వానించామని తెలిపారు. అమృత్ 2.0లో ఆమోదించిన ప్రాజెక్టుల ద్వారా ఇప్పటివరకు 10.60 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లు ప్రతిపాదనలో ఉన్నాయన్నారు.

2026 మార్చి నాటికి పోలవరం ఫేజ్–1 పూర్తి

పోలవరం ప్రాజెక్ట్ ఫేజ్–1 పనులు 2026 మార్చి నాటికి పూర్తవుతాయని కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు తెలిపారు. గురువారం లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

జగన్‌పై హత్యాయత్నం కేసు నిందితుడు శ్రీనివాసరావుకు బెయిల్

- పలు షరతులు విధించిన హైకోర్టు
- మీడియా ముందు ఎలాంటి ప్రకటనలు చేయవద్దని ఆదేశం
- ప్రతి ఆదివారం పోలీసుల ముందు హాజరు కావాలని స్పష్టీకరణ

సాక్షి, అమరావతి: 2018లో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విశాఖపట్నం విమానాశ్రయంలో హత్య చేసేందుకు ప్రయత్నించిన జనుపల్లి శ్రీనివాసరావుకు పలు షరతులతో హైకోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. కింది కోర్టు సంతృప్తి మేరకు రూ.25 వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలని, తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల లోపు తూర్పు గోదావరి జిల్లా ముమ్మడివరం పోలీసుల ముందు హాజరు కావాలని శ్రీనివాసరావును ఆదేశించింది. కోర్టులో విచారణకు సహకరించాలని చెప్పింది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ముందు ఎలాంటి ప్రకటనలూ చేయకూడదని ఆదేశించింది. బెయిల్ నిరాకరిస్తూ విశాఖపట్నం ఎన్ఐఏ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఉప్మాక దుర్గా ప్రసాదరావు, జస్టిస్ మండవ కిరణ్మయి ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. ఈ తీర్పునకు ప్రభావితం కాకుండా స్వతంత్రంగా విచారణ కొనసాగించాలని కింది కోర్టుకు ధర్మాసనం స్పష్టం చేసింది.

జగన్‌పై హత్యాయత్నం చేసిన శ్రీనివాసరావు..

2018 అక్టోబర్ 25న విశాఖపట్నం విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం జగన్‌పై జనుపల్లి శ్రీనివాసరావు హత్యాయత్నం చేశారు. పదునైన కత్తితో జగన్ మెడపై దాడి చేశాడు. జగన్ అప్రమత్తంగా ఉండటంతో ఆయన ఎడమ చేయికి గాయమైంది. ఈ హత్యాయత్నాన్ని తేలిక చేస్తూ అప్పటి సీఎం చంద్రబాబు, డీజీపీ ఠాకూర్ విలేకరుల సమావేశాలు పెట్టారు. జగన్‌పై హత్యాయత్నం ఘటనపై హైకోర్టు ఆదేశాల మేరకు ఎన్ఐఏ దర్యాప్తు ప్రారంభించింది. జగన్‌ను చంపడమే శ్రీనివాసరావు ఉద్దేశమని, అందుకే మెడపై కత్తితో దాడికి ప్రయత్నించాడని ప్రత్యేక కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో ఎన్ఐఏ పేర్కొంది. ముందస్తు పథకంలో భాగంగానే శ్రీనివాసరావు కోడి కత్తి సంపాదించాడని, అదను చూసి జగన్‌పై దాడి చేశారని వివరించింది. దీని వెనుక ఉన్న కుట్ర, ప్రేరణను కూడా తదుపరి దర్యాప్తులో తేలుస్తామని చెప్పింది. అయితే ఆ తరువాత కుట్ర కోణంపై ఎన్ఐఏ దృష్టి పెట్టలేదు. ఎవరి ప్రేరణతో శ్రీనివాసరావు హత్యాయత్నానికి పాల్పడ్డారో తేల్చలేదు. ఈ నేపథ్యంలో తనపై హత్యాయత్నం వెనుక ఉన్న కుట్రపై లోతైన దర్యాప్తు జరిపేలా ఎన్ఐఏను ఆదేశించాలని కోరుతూ జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టును సైతం ఆశ్రయించారు. ప్రస్తుతం అది పెండింగ్‌లో ఉంది.

బెయిల్ కోసం హైకోర్టులో శ్రీనివాసరావు పిటిషన్

ఇదిలా ఉంటే, జగన్‌పై హత్యాయత్నం కేసులో శ్రీనివాసరావుకు బెయిల్ నిరాకరిస్తూ విశాఖపట్నం ఎన్ఐఏ కోర్టు గత ఏడాది సెప్టెంబర్ 22న తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ శ్రీనివాసరావు హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై ఇటీవల జస్టిస్ దుర్గాప్రసాదరావు నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం గత నెల 24న తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం తీర్పును వెలువరించింది.

జల కాలుష్య సవరణ బిల్లుకు వైఎస్సార్‌సీపీ మద్దతు



సాక్షి, న్యూఢిల్లీ: జల కాలుష్యాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'జల కాలుష్య నియంత్రణ, నివారణ సవరణ బిల్లు–2024'కు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ వంగా గీత తెలిపారు. కొత్తగా తీసుకొచ్చిన ఈ బిల్లు జల కాలుష్య నివారణకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జల కాలుష్యానికి పాల్పడే వారికి ఈ బిల్లు ఒక హెచ్చరికగా ఉంటుందన్నారు. పరిశ్రమల ద్వారా జల కాలుష్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం, వారిని జైలుకు పంపడం వల్ల మార్పులు ఉంటాయన్నారు. దేశంలోని పలు పరిశ్రమల నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలు నీటిలోకి చేరి నీరు కలుషితమై భూమి సైతం కాలుష్యానికి గురౌవుతుందన్నారు. రసాయనాలు, ఎరువులు, సిమెంట్ పరిశ్రమల వల్ల యథేచ్ఛగా నీరు కాలుష్యం జరుగుతూనే ఉందన్నారు. ఈ చట్టం ద్వారా జల కాలుష్యానికి పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపి దేశ ఆర్థిక రంగాన్ని సైతం మెరుగుపరచాలని గీత తెలిపారు.

బోయ బెటాలియన్ ఏర్పాటుకు వినతి



ఏపీలో బోయ బెటాలియన్ ఏర్పాటు చేయాలని కేంద్రానికి వైఎస్సార్‌సీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ విజ్ఞప్తి చేశారు. గురువారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. మదాసి కురవ, మదారి కురవలను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.

గిరిజన పథకాలకు మరింత బడ్జెట్ అవసరం

అత్యంత వెనకబడిన గిరిజన తెగలు అభివృద్ధి చెందాలంటే గిరిజన పథకాలకు మరింత బడ్జెట్ కేటాయించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ ఎన్.రెడ్డెప్ప కేంద్రాన్ని కోరారు. ఏపీలోని బోండో పోర్జా, ఖోండ్ పోర్జా, పరంగి పెర్జా తెగలను షెడ్యూల్డ్ తెగలుగా గుర్తిస్తూ కేంద్రం తీసుకొచ్చిన సవరణ బిల్లుపై గురువారం లోక్‌సభలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం 1,262 డీనోటిఫైడ్ తెగలు, సంచార, పాక్షిక సంచార తెగలు ఉన్నాయని ఆయా సమూహాలు సామాజిక, ఆర్థికంగా అట్టడుగు స్థాయిలో ఉన్నాయని తెలిపారు.

సాక్షి
ఫ్యామిలీ
విజయవాడ
శుక్రవారం ॥ 9-2-2024







ఫ్యాషన్



దుస్తుల డిజైన్స్‌లో కొత్త మోడల్ కోసం
ఎప్పుడూ వెతుకుతూనే ఉంటాం
అలాగే ఆభరణాల్లోనూ వైవిధ్యం కోరుకుంటాం.
అది బంగారమైనా, ఇమిటేషన్ జ్యువెలరీ అయినా
సంప్రదాయ వేడుకల్లోనూ స్టైలిష్‌గా కనిపించడానికి
నాలుగువేళ్లను కలుపుతూ ఈ రింగ్ కలెక్షన్ కొత్తగా మెరుస్తోంది.
హెయిర్ క్లిప్ మోడల్‌లో అడ్జస్టబుల్ రింగ్‌గా అందంగా ఆకట్టుకుంటోంది.
కలిసి ఉండే బంధాలకు ప్రతీకగానూ కనిపిస్తోంది.





* ఆభరణం

క్లిప్ స్టైల్ రింగ్స్

హెయిర్ క్లిప్ స్టైల్

శిరోజాల్లో విరివిగా కనిపించే క్లిప్స్ స్టైల్ మోడల్ రింగ్స్ వేళ్లకు కొత్తగా మెరుస్తున్నాయి. వీటిలో పూసలు, స్టోన్స్ ప్రధానంగా కనిపిస్తాయి.

అడ్జస్టబుల్ రింగ్

మధ్యవేలికి, అటు ఇటు వేళ్లకు రింగ్స్ అమరికతో ఉన్న బార్ డిజైన్స్ వీటిలో ప్రత్యేకంగా కనిపిస్తాయి. డ్రెస్ డిజైన్‌ని బట్టి కూడా వీటిని ఎంపిక చేసుకోవచ్చు. వెస్టర్న్ స్టైల్ డ్రెస్‌కి ప్లెయిన్ అడ్జస్టబుల్ రింగ్స్. సంప్రదాయ వేడుకలకైతే ముత్యాలు, పూసలు, కుందన్స్, టెంపుల్ జ్యువెలరీ రింగ్‌ను ఎంచుకోవచ్చు.

కుందన్స్‌తోనూ..

వీటిలో ఇమిటేషన్ జ్యువెలరీ రింగ్స్ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. రాజస్థానీ, గుజరాతీ కళతో కుందన్ రింగ్స్ కనిపిస్తుంటాయి.

బంగారం, వజ్రాలు

ప్లెయిన్ బార్ రింగ్స్‌గా బంగారంతో తయారైనవి అందుబాటులో ఉంటున్నాయి. వీటిలో పొదిగిన వజ్రాలూ రత్నాలు నాలుగువేళ్లనూ కలుపుతూ అందంగా చూపుతుంటాయి.





కొందరు సంపాదించింది దాచుకుంటారు. కొందరు కొద్దిగా పంచుతారు.
మరికొందరు ప్రతిదీ సమాజహితం కోసం ధారబోస్తారు.
పేద పిల్లల స్కూల్ కోసం 7 కోట్ల విలువైన భూమిని దానం చేసింది తమిళనాడుకు చెందిన పూరణం.
గత నెలలో మొదటిసారి ఆ పని చేస్తే ఇప్పుడు మరో 3 కోట్ల రూపాయల విలువైన భూమిని దానం చేసింది.
సామాన్య క్లర్క్‌గా పని చేసే పూరణం ఎందరికో స్ఫూర్తి కావాలి.

విద్యాదాత



రెండోసారి స్థలం పత్రాలను అప్పగిస్తున్న పూరణం

చదువుల తల్లీ నీకు వందనం

ప్రభుత్వం అన్నీ చేయాలని కోరుకోవడం సరికాదు. సమాజం తన వంతు బాధ్యత వహించాలి. ప్రజాప్రయోజన కార్యక్రమాలలో తన వంతు చేయూతనివ్వాలి. విమర్శించే వేయినోళ్ల కంటే సాయం చేసే రెండు చేతులు మిన్న అని నిరూపించింది తమిళనాడు మధురైకు చెందిన 52 సంవత్సరాల పూరణం అలియాస్ ఆయి అమ్మాళ్. ఆమె ఒక నెల వ్యవధిలో దాదాపు పది కోట్ల రూపాయల విలువైన భూమిని పేద పిల్లల చదువు కోసం దానం చేసింది.

కెనెరా బ్యాంక్ క్లర్క్

మదురైలో కెనెరా బ్యాంక్‌లో క్లర్క్‌గా పని చేసే పూరణంలో పెళ్లయిన కొద్దిరోజులకే భర్తను కోల్పోయింది. మానవతా దృక్పథంతో అతని ఉద్యోగం ఆమెకు ఇచ్చారు. నెలల బిడ్డగా ఉన్న కుమార్తెను చూసుకుంటూ, కొత్తగా వచ్చిన ఉద్యోగం చేస్తూ జీవితంలో ఎన్నో కష్టాలు పడింది. కుమార్తె భవిష్యత్తు కోసం ఆమె కొని పెట్టిన స్థలాలు ఖరీదైనవిగా మారాయి.

హఠాత్ సంఘటన

పూరణం కుమార్తె జనని రెండేళ్ల క్రితం అనారోగ్య కారణాలతో మరణించింది. జననికి సమాజ సేవ చాలా ఇష్టం. అంతేకాదు పేదపిల్లల చదువుకు కృషి చేసేది. ఒక్కగానొక్క కూతురు మరణించడంతో కూతురు ఆశించిన విద్యావ్యాప్తికి తాను నడుం బిగించింది పూరణం. తన సొంతవూరు కొడిక్కులంలోని 1.52 ఎకరాల స్థలాన్ని ఆ ఊరి స్కూలును హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేసి భవంతి కట్టేందుకు మొన్నటి జనవరి 5న దానం చేసింది. మదురై చీఫ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌కు పట్టా అప్పజెప్పింది. దాంతో ఆమెకు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రశంసలు దక్కాయి. ముఖ్యమంత్రి స్టాలిన్ మొన్నటి రిపబ్లిక్ డే రోజున ఆమెను సన్మానించాడు. అయితే రెండు రోజుల క్రితం పూరణం తనకున్న మరో 91 సెంట్ల భూమిని కూడా మరో స్కూల్ భవంతి నిర్మించేందుకు అప్పజెప్పింది. ఈ రెండు స్థలాల విలువ నేడు మార్కెట్‌లో పది కోట్లు ఉంటాయి. 'బదులుగా నాకేమి వద్దు. ఆ స్కూల్ భవంతులకు నా కుమార్తె పేరు పెట్టండి చాలు' అని కోరిందామె. 'పల్లెటూరి పిల్లల చదువుల్లో వెలుగు రావాలంటే వారు బాగా చదువుకోవడమే మార్గం. పల్లెల్లో హైస్కూళ్లు చాలా అవసరం' అందామె.

సత్య నిష్ఠతో...

వివక్ష అనేది ఎక్కడో ఉండదు.
మన చుట్టూనే పొంచి ఉంటుంది.
అలాంటి వివక్షను సూక్ష్మస్థాయిలో విశ్లేషిస్తోంది నిష్ఠా సత్యం.
స్త్రీ సాధికారతకు సంబంధించిన కార్యక్రమాలపై నిష్ఠగా పనిచేస్తోంది...

ఉమెన్ పవర్



పిల్లలతో నిష్ఠా సత్యం

బాలీవుడ్ సినిమా 'మొహ్రా'లోని 'తూ చీజ్ బడీ హై మస్త్ మస్త్' పాట యువ గళాల్లో ఎక్కువగా వినిపిస్తున్న కాలం అది. అందరిలాగే తాను కూడా ఆ పాట హమ్ చేస్తోంది నిష్ఠ. ఆమె తండ్రికి విపరీతమైన కోపం వచ్చి 'నువ్వు ఎలాంటి పాట పాడుతున్నావో తెలుసా' అంటు తిట్టాడు. చిన్నపాటి పనిష్మెంట్ కూడా ఇచ్చాడు.

'సరదాగా రెండు లైన్లు పాడినందుకు ఇంత రాద్ధాంతమా?' అనుకుంది నిష్ఠ. ఒకవేళ ఈ పాట అబ్బాయి పాడి ఉంటే ఇలాగే జరిగి ఉండేదా?

'జరగదు' అని బలంగా చెప్పవచ్చు. ఈ సంఘటన ఒక్కటే కాదు పెద్ద కంపెనీలలో పనిచేస్తున్న కాలంలోనూ లింగవివక్షను ఎదుర్కొంది నిష్ఠ.

మల్టీనేషనల్ కంపెనీ కేపీఎమ్‌జీ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లలో ఎకానమిస్ట్‌గా పనిచేసిన నిష్ఠా సత్యం ఐక్యరాజ్య సమితిలోకి అడుగు పెట్టింది. ఐక్యరాజ్యసమితిలో పార్ట్‌నర్‌షిప్ అడ్వైజర్‌గా ప్రయాణం మొదలు పెట్టిన నిష్ఠ డిప్యూటీ హెడ్ హోదాలో పనిచేసింది. ఆ తరువాత యూఎన్ ఉమెన్ మిషన్ హెడ్- తిమోర్-లెస్తే బాధ్యతలు చేపట్టింది.

'రెండు విధాలుగా మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని విశ్లేషించాలి. ఒకటి డిఫాల్ట్ సెట్టింగ్ రెండోది డిజైన్ సెట్టింగ్. డిజైన్ సెట్టింగ్ అనేది పురుషుల నుంచి వచ్చింది. వారికి అనుకూలమైనది' అంటుంది నిష్ఠ. స్మార్ట్ ఫోన్‌ల సైజ్ నుంచి పీపీయీ కిట్స్ వరకు మార్కెట్‌లో ఉన్న ఎన్నో వస్తువుల డిజైన్‌లు మహిళలకు అనుకూలంగా లేకపోవడంలోని వివక్షను ప్రశ్నిస్తుంది నిష్ఠ.

'సాంస్కృతిక సందర్భాలు వివిధ మార్గాలలో మహిళలను శక్తిమంతం చేస్తాయి. సాధికారతకు సంబంధించి మన ఆలోచనలను వారిపై బలవంతంగా రుద్దడంలో అర్థం లేదని తిమోర్-లెస్తే మహిళల నుంచి నేర్చుకున్నాను' అంటుంది నిష్ఠా సత్యం.

వంటిల్లు

చికెన్ సూప్ మీద మనసుపోతే రెస్టారెంట్‌కి వెళ్లాల్సిందేనా?
ఫైవ్‌స్టార్ హోటల్ రేంజ్‌లో చికెన్ టిక్కా ఇంట్లో చేయలేమా?
పిల్లలు సరదా పడే నూడుల్స్‌కి చికెన్‌ని జోడించలేమా?
ఈ రోజు... వీటన్నింటినీ వండుతోంది మన 'వంటిల్లు'

చికు బుకు చికు బుకు... చికెనే!


చికెన్ టిక్కా మసాలా



కావలసినవి: చికెన్ - ముప్పావు కేజీ (బోన్‌లెస్ చికెన్ లేదా చికెన్ బ్రెస్ట్ తీసుకోవాలి);
మారినేషన్ కోసం... కశ్మీరీ కారం - టీ స్పూన్ (కశ్మీరీ కారం లేకపోతే మామూలు కారం); గరం మసాలా పొడి - టీ స్పూన్; జీలకర్ర పొడి - అర టీ స్పూన్; ధనియాల పొడి - టీ స్పూన్; పసుపు - పావు టీ స్పూన్; నిమ్మరసం - టేబుల్ స్పూన్; ఆవనూనె - టేబుల్ స్పూన్ (ఆవనూనె లేకపోతే వేరుశనగనూనె లేదా సన్‌ఫ్లవర్ ఆయిల్ తీసుకోవచ్చు); **అల్లం వెల్లుల్లి పేస్ట్** - టేబుల్ స్పూన్; **కసూరీ మేథీ** - టేబుల్ స్పూన్ (కసూరీ మేథీ లేకపోతే మెంతి ఆకులను ఎండబెట్టి పొడి చేసుకోవాలి); **నీరు లేని గట్టి పెరుగు** - అర కప్పు (నీటిని వడకట్టి గట్టిన తర్వాత వచ్చిన గట్టి పెరుగు మాత్రమే వాడాలి. నీరు ఎక్కువైతే చికెన్ ముక్కలకు మసాలా పొడులు పట్టవు); **ఉప్పు** - టీ స్పూన్.
పోపు కోసం.. నెయ్యి లేదా నూనె - 3 టేబుల్ స్పూన్‌లు; **ఉల్లిపాయ ముక్కలు** - ఒకటిన్నర కప్పులు (2 మీడియం సైజు ఉల్లిపాయలు); **ఉప్పు** - టీ స్పూన్; **పచ్చిమిర్చి తరుగు** - టేబుల్ స్పూన్; **అల్లం వెల్లుల్లి తరుగు లేదా పేస్ట్** - టేబుల్ స్పూన్; **కారం పొడి**- టీ స్పూన్; **ధనియాల పొడి** - టీ స్పూన్; **గరం మసాలా పొడి**- టీ స్పూన్; **జీలకర్ర పొడి**- టీ స్పూన్; **టొమాటో గుజ్జు** - ఒకటిన్నర కప్పు (గింజలు, తొక్క లేకుండా); **మీగడ** - టేబుల్ స్పూన్;
గార్నిషింగ్ కోసం... **మీగడ** - టేబుల్ స్పూన్ (మీగడ బదులు జీడిపప్పు పొడి కూడా తీసుకోవచ్చు); **కొత్తిమీర తరుగు** - టేబుల్ స్పూన్.

తయారీ:
- చికెన్‌ను అంగుళం నుంచి ఒకటిన్నర అంగుళం ముక్కలుగా కట్ చేసి శుభ్రం చేసి చిల్లుల పాత్రలో వేసి నీరు పోయేవరకు పక్కన ఉంచాలి. నీరు పోయిన తరవాత చికెన్ ముక్కలను పెద్ద పాత్రలో వేసి అందులో మారినేషన్ కోసం తీసుకున్న దినుసులన్నీ వేసి, చికెన్ ముక్కలకు మసాలా సమంగా కలిసే వరకు కలపాలి. ఈ పాత్ర మీద గట్టిగా మూత పెట్టి నలభై గంటల పాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. అంత ముందుగా సిద్ధం చేసుకోవడం సాధ్యం కానప్పుడు కనీసం ఎనిమిది గంటలైనా ఉంచాలి.
- మందపాటి పాత్రను స్టవ్ మీద పెట్టి నెయ్యి వేసి కాగిన తర్వాత ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు వేసి వేయించాలి. ఉల్లిపాయ ముక్కలు మెత్తబడి రంగు మారే వరకు వేగిన తర్వాత అల్లం వెల్లుల్లి తరుగు లేదా పేస్ట్ వేసి అర నిమిషం పాటు వేయించి... ఇప్పుడు కారం పొడి, ధనియాల పొడి, గరం మసాలా, జీలకర్ర వేసి వేయించాలి (పొడులు దోరగా వేగాలి తప్ప మాడిపోకూడదు). మసాలాలు వేగిన వెంటనే అందులో టొమాటో ప్యూరీ వేసి వేయించాలి. ఈ లోపు మరొక స్టవ్ మీద పాత్రలో రెండు కప్పుల నీటిని పోసి వేడి చేయాలి. మసాలా మిశ్రమం దగ్గరైన తర్వాత నీటిని పోసి కలిపి మరిగించాలి. ఈ మిశ్రమం చిక్కబడే వరకు ఉడికించాలి.
- మసాలా మిశ్రమం ఉడికేలోపు టిక్కాలను కాల్చి సిద్ధం చేసుకోవాలి. ఒవెన్‌లో పెట్టే బేకింగ్ ట్రేలో అల్యూమినియం ఫాయిల్ అమర్చాలి. మారినేట్ చేసిన చికెన్ ముక్కలను ఉడెన్ స్టిక్స్‌కి గుచ్చి ట్రేలో అమర్చి 240 సెంటీగ్రేడ్ డిగ్రీల దగ్గర పది నిమిషాల సేపు ఉంచాలి. ఒవెన్‌కు బదులు ఎయిర్ ఫ్రై బాస్కెట్‌లో వేయించాలనుకుంటే... 200 సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలో ఆరు నిమిషాల పాటు ఫ్రై చేయాలి. ఇవేవీ లేకపోతే మందపాటి బాణలిలో టేబుల్ స్పూన్ నూనె వేడిచేసి చికెన్ ముక్కలను ఒకదాని పక్కన ఒకటిగా అమర్చి మీడియం మంట మీద వేగనివ్వాలి. రెండు నిమిషాల తర్వాత తిరగేసి మరో రెండు నిమిషాల సేపు వేగనివ్వాలి.
- మసాలా మిశ్రమంలో టేబుల్ స్పూన్ మీగడ వేసి కలిపి మంట తగ్గించి గ్రిల్ చేసిన చికెన్ ముక్కలు, కసూరి మేథీ వేసి కలిపి మూడు నిమిషాల సేపు ఉడికించాలి. దించేముందు మరో టేబుల్ స్పూన్ మీగడ, తరిగిన కొత్తిమీరతో అలంకరిస్తే చికెన్ టిక్కా మసాలా రెడీ. ఇది రోటీలోకి, అన్నం, బిర్యానీలోకి బాగుంటుంది.

చికెన్ నూడుల్స్



కావలసినవి: **చికెన్** - 200 గ్రాములు (బోన్‌లెస్); **నూడుల్స్** - 150 గ్రాములు; **నూనె** - 2 టీ స్పూన్లు; **ఉప్పు** - అర టీ స్పూన్ లేదా రుచిని బట్టి;
మారినేట్ చేయడానికి .... మిరియాల పొడి- అర టీ స్పూన్; **ఉప్పు** - పావు టీ స్పూన్; **సోయా సాస్** - టీ స్పూన్; **గరం మసాలా పౌడర్** - టీ స్పూన్;
పోపు కోసం .... వెల్లుల్లి - 2 రేకలు (సన్నగా తరగాలి); **ఉల్లిపాయ ముక్కలు** - 2 టేబుల్ స్పూన్‌లు; **క్యాప్సికమ్ ముక్కలు** - పావు కప్పు; **క్యారట్ ముక్కలు** - పావు కప్పు; **క్యాబేజ్ తరుగు** - పావు కప్పు; **ఉల్లికాడల ముక్కలు** - పావు కప్పు; **చిల్లీ సాస్**- టేబుల్ స్పూన్; **సోయా సాస్** - టేబుల్ స్పూన్; **ఉప్పు** - రుచికి తగినంత.

తయారీ:
- చికెన్‌ను సన్నని పొడవు ముక్కలుగా కట్ చేసి శుభ్రం చేసి ఒక పాత్రలో వేసి అందులో మిరియాల పొడి, ఉప్పు, సోయాసాస్, గరం మసాలా పొడి కలిపి మూత పెట్టి పక్కన ఉంచాలి.
- ఒక పెద్ద పాత్రలో రెండు లీటర్ల నీటిని మరిగించి అందులో నూడుల్స్ వేసి ఉడికించాలి. నూడుల్స్ ఉడుకుతున్నప్పుడే ఆ నీటిలో టీ స్పూన్ నూనె కలపాలి. నూనె కలిపితే నూడుల్స్ తీగలు ఒకదానితో మరొకటి అతుక్కోకుండా విడివడుతుంటాయి. నూడుల్స్ ఉడికిన తరవాత నీటిని వడపోసి నూడుల్స్‌లో మరో టీ స్పూన్ నూనె వేసి కలిపి పక్కన ఉంచాలి.
- క్యాప్సికమ్, క్యారట్, క్యాబేజ్, ఉల్లిపాయ ముక్కలను ఉడికించి పక్కన పెట్టాలి.
- ఇప్పుడు స్టవ్ మీద వెడల్పాటి బాణలి పెట్టి టేబుల్ స్పూన్ నూనె వేసి వేడి చేయాలి. అందులో వెల్లుల్లి తరుగు, మారినేట్ చేసి సిద్ధంగా ఉంచిన చికెన్ ముక్కలు వేసి మీడియం మంట మీద వేయించాలి. చికెన్ ఉడికేలోపు నూనె తగ్గిపోయినట్లయితే అరకప్పు నీటిని పక్కన వేడి చేసి చికెన్‌లో కలపాలి. చికెన్ ఉడికిన తరవాత ఆ పాత్రను పక్కన ఉంచాలి.
- ఇప్పుడు స్టవ్ మీద మరో బాణలి పెట్టి మిగిలిన నూనె వేడి చేసి ఉల్లికాడల ముక్కలు వేసి వేయించాలి. అవి వేగిన తరవాత ఉడికించి పక్కన పెట్టిన కూరగాయల ముక్కలన్నీ వేసి నిమిషం పాటు వేయించి నూడుల్స్, చికెన్ ముక్కలు, చిల్లీసాస్, సోయాసాస్, ఉప్పు వేసి కలిపి వేడెక్కిన తర్వాత స్టవ్ ఆపేయాలి. చికెన్ నూడుల్స్‌ని వేడిగా వడ్డించాలి.

స్వీట్ కార్న్ చికెన్ సూప్



కావలసినవి: **స్వీట్ కార్న్** - 100 గ్రాములు; **చికెన్** - పావు కేజీ (సన్నగా తరగాలి); **చికెన్ స్టాక్** - లీటరు (చికెన్ ఉడికించిన నీరు); **ఉల్లిపాయ ముక్కలు** - 2 టేబుల్ స్పూన్‌లు; **అల్లం తరుగు** - అర టీ స్పూన్; **ఉల్లికాడల తరుగు** - 2 కప్పులు; **కార్న్‌ఫ్లోర్ (మొక్కజొన్న పిండి)** - 3 టేబుల్ స్పూన్‌లు; **సోయా సాస్** - టీ స్పూన్; **కోడిగుడ్డు** - ఒకటి; **చక్కెర** - అర టేబుల్ స్పూన్; **ఉప్పు** - టీ స్పూన్ లేదా రుచిని బట్టి; **నువ్వుల నూనె** - టీ స్పూన్; **మిరియాల పొడి**- టీ స్పూన్ లేదా రుచిని బట్టి;

తయారీ:
- చికెన్‌ను శుభ్రం చేసి లీటరుకు పైగా నీటిని పోసి ఉడికించి పక్కన పెట్టాలి. చల్లారిన తర్వాత నీటిని వేరు చేసి ముక్కలను ఒక పాత్రలోకి తీసుకోవాలి
- మొక్కజొన్న పిండిలో కప్పు నీటిని పోసి పక్కన ఉంచాలి
- స్వీట్ కార్న్ గింజలను శుభ్రం చేసి పక్కన ఉంచాలి
- కోడిగుడ్డును పగలగొట్టి తెల్లసొన మాత్రమే ఒక కప్పులో వేసుకుని పక్కన ఉంచాలి.
- మందపాటి పాత్రలో నూనె వేడి చేసి ఉల్లిపాయ ముక్కలు, అల్లం తరుగు వేసి వేయించాలి. అవి వేగిన తర్వాత చికెన్ ముక్కలు (ఉడికించినవి) వేసి ఓ నిమిషం పాటు మగ్గనివ్వాలి. ఇప్పుడు నీటితో తడిపిన మొక్కజొన్న పిండి, చికెన్ స్టాక్ వేసి కలిపి ఓ నిమిషం పాటు మరిగించాలి. మరుగుతున్న మిశ్రమంలో చక్కెర, ఉప్పు వేసి కలిపి మంట తగ్గించి మూడు- నాలుగు నిమిషాల సేపు ఉడికించాలి.
- చివరగా స్వీట్‌కార్న్ గింజలు వేసి కలిపి సూప్ చిక్కబడుతున్న సమయంలో కోడిగుడ్డు తెల్లసొన వేసి గరిటతో ఒకే డైరెక్షన్‌లో వేగంగా అర నిమిషం పాటు కలపాలి. ఇలా కలపడం వల్ల గుడ్డు సొన ఉడుకుతూ సన్నగా తీగలుగా వస్తుంది. ఇప్పుడు సోయాసాస్, తరిగిన ఉల్లికాడల్లో సగం వేసి కలిపితే స్వీట్ కార్న్ చికెన్ సూప్ రెడీ.
- వేడిగా ఉన్నప్పుడే కప్పుల్లో పోసి పైన మిరియాల పొడి, కొద్దిగా ఉల్లికాడలతో గార్నిష్ చేసి సర్వ్ చేయాలి. రుచిని బట్టి ఉప్పు, మిరియాల పొడి మరింతగా కలుపుకోవచ్చు.



అమన్, అనురాగ్, రోహిత్, అమల్

ఇన్నోవేషన్



శక్తిమంతులు

'తిండి కలిగితే కండగలదోయ్' వాక్యానికే పరిమితం కాలేదు ఈ నలుగురు మిత్రులు. 'కండకు జిమ్ కూడా కావాలోయ్' అంటున్నారు. 'రోజూ జిమ్‌కు వెళ్లడానికి తిరిగి అక్కడి నుంచి రావడానికి బోలెడు సమయం తీసుకుంటుంది. అలా అని ఇంట్లోనే జిమ్ సెట్ చేసుకుందామా అంటే స్పేస్ ప్రాబ్లం' అనుకునేవాళ్లకు 'అరోలీప్ ఎక్స్' రూపంలో పరిష్కారం చూపారు దిల్లీ, ఐఐటీ గ్రాడ్యుయేట్స్ అమన్‌రాయ్, అనురాగ్ డానీ, రోహిత్ పటేల్, అమల్ జార్జ్. చిన్న స్థలాలలోనే ఏర్పాటు చేసుకునే స్మార్ట్ హోమ్ జిమ్‌ను తయారుచేసి, ఈ టెక్నాలజీపై పేటెంట్ పొందారు. 'అరోలీప్ ఎక్స్ ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో కంపెనీ మొదలు పెట్టి విజయం సాధించారు. అంతర్జాతీయ విపణిలోకి అడుగు పెట్టనున్నారు...

కెమికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్(ఐఐటీ, దిల్లీ) అయిన అమన్ రాయ్ అల్ట్రా మారథాన్లు నిర్వహించడంలో దిట్ట. అయితే కెరీర్ ప్రారంభించిన తరువాత ఉద్యోగ బాధ్యతలు, జిమ్‌కు వెళ్లడం మధ్య సమన్వయం కుదరడానికి కష్టపడాల్సి వచ్చేది. బెంగుళూరులోని అద్దె ఇంట్లో స్థల సమస్య వల్ల ఎక్సర్‌సైజ్‌కు సంబంధించి లిమిటెడ్ ఎక్విప్‌మెంట్ మాత్రమే ఉండేది.

ఇక అనురాగ్ డానీకి ఆఫీసు పనిభారం వల్ల జిమ్‌కు వెళ్లడం అనేది కుదిరేది కాదు. రోబోటిక్ గ్రాడ్యుయెట్స్ అయిన రోహిత్ పటేల్, అమల్ జార్జ్‌ల పరిస్థితి కూడా అంతే. రకరకాల సమస్యలకు పరిష్కారాలు వెదకడానికి రకరకాల ప్రయోగాలు చేసేవారు. ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్ ప్రాంతానికి చెందిన అమన్, అనురాగ్, రోహిత్, అమల్‌లు జిమ్‌కు వెళ్లడానికి తాము ఎదుర్కొంటున్న సమస్యపై దృష్టి పెట్టారు.

హోమ్ జిమ్ ఎక్విప్‌మెంట్‌లు పెద్దవిగా ఉంటాయి. ఖరీదైనవి. తగినంత స్థలం కావాలి.

'ఇంట్లో వ్యాయామాలు చేయడానికి వేర్వేరు బరువులు ఉన్న ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేస్తూ ఉండాలి. ఇవి చాలా స్థలాన్ని ఆక్రమిస్తాయి. అద్దె ఇండ్లలో, చిన్న అపార్ట్‌మెంట్‌లలో ఇది కష్టం. ఈ సమస్యకు పరిష్కారం కనుక్కోవాలనుకున్నాం' అంటారు నలుగురు మిత్రులు.



అరోలీప్ ఎక్స్

కొత్తగా డిజిటల్-వెయిట్స్ టెక్నాలజీ ఊపందుకుంటున్న టైమ్ అది. ఫిజికల్ వెయిట్స్‌ను రిప్లేస్ చేసే డిజిటల్ టెక్నాలజీ కోసం ప్రయోగాలు ప్రారంభించారు. రకరకాల ప్రోటోటైప్‌లు బిల్డ్ చేయడం కోసం పాతిక లక్షల వరకు వెచ్చించారు. మూడు సంవత్సరాలు కష్టపడి ఈ నలుగురు మిత్రులు లిమిటెడ్ స్పేస్‌లో ఉపయోగించుకోగలిగే హోమ్ జిమ్ మెషిన్‌ను రూపొందించారు. పదిహేను ప్రోటోటైప్‌ల తరువాత వారి కృషి ఫలించింది, ఈ స్మార్ట్, వాల్-మౌంటెడ్ జిమ్ ఎక్విప్‌మెంట్ 'అరోలీప్ ఎక్స్'లో వందగంటల ఫిట్‌నెస్ కంటెంట్ ఉంటుంది. మూమెంట్స్‌ను ట్రాక్ చేస్తుంది. సంబంధిత డాటాను మ్యాపింగ్ చేస్తుంది. డాటా-డ్రైవెన్ వర్కవుట్స్ కోసం ఈ స్మార్ట్ ఎక్సర్‌సైజ్ మెషిన్ మోటర్-పవర్డ్ ఎలక్ట్రోమాగ్నటిక్ రెసిస్టెన్స్‌ను ఉపయోగిస్తుంది. జిమ్‌లో చేసే ప్రతి వర్కవుట్‌కు ఈ మెషిన్‌ను ఉపయోగించవచ్చు. ప్రొఫెషనల్ ఫిట్‌నెస్ ట్రైనర్స్ డిజైన్ చేసిన గోల్-బేస్డ్ వర్కవుట్ ప్రోగ్రామ్స్‌ను ఈ మెషిన్ అందిస్తుంది.

'అరోలీప్ ఫిట్‌నెస్ ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో కంపెనీ మొదలుపెట్టారు. ఫ్రెండ్స్‌ను ఆహ్వానించి ట్రయల్స్ మొదలుపెట్టారు. తమ ప్రాడక్ట్ తాలూకు వీడియోలను ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లాంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో షేర్ చేయడం ప్రారంభించారు. ఈ వీడియోలకు మంచి స్పందన లభించడంతో వ్యాయామ ప్రేమికులను దృష్టిలో పెట్టుకొని మంత్లీ సబ్‌స్క్రిప్షన్‌లు మొదలుపెట్టారు. కొన్ని నెలల తరువాత ఫస్ట్ కస్టమర్స్ తమ ఫీడ్‌బ్యాక్‌ను కంపెనీ ఫౌండర్‌లకు ఇచ్చారు. తమ ప్రాడక్ట్‌లో మార్పులు, చేర్పులు చేయడానికి, మరింత మెరుగ్గా తీర్చిదిద్దడానికి ఫీడ్‌బ్యాక్ వారికి ఉపయోగపడింది.

ప్రాడక్ట్‌కు పాజిటివ్ టాక్ రావడం మాట ఎలా ఉన్నా ఇన్వెస్టర్‌లు దొరకడం పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో రోహిత్ 'జెరోదా' సీయివో నిఖిల్ కామత్‌కు మెసేజ్ పెట్టాడు. వీరు ఉంటున్న అపార్ట్‌మెంట్‌కు వచ్చి ప్రోటోటైప్‌లను పరిశీలించి ఇంప్రెస్ అయ్యాడు నిఖిల్ కామత్. ఫస్ట్ ఏంజెల్ ఇన్వెస్టర్ అయ్యాడు. ఆ తరువాత మరో ముగ్గురు ఇన్వెస్టర్‌లు వచ్చారు. మాన్యుఫాక్చరింగ్ కోసం బెంగుళూరులో చిన్న స్థలం ఏర్పాటు చేసుకొని 'అరోలీప్ ఎక్స్'లను అమ్మడం మొదలుపెట్టారు.

దేశీయంగా విజయం సాధించిన 'అరోలీప్ ఎక్స్' ఇప్పుడు అంతర్జాతీయ విపణిలో అడుగు పెట్టనుంది.

'ఫిట్‌నెస్ సింపుల్ అండ్ యాక్సెసబుల్ అనేది మా నినాదం. లక్ష్యం' అంటున్నారు నలుగురు మిత్రులు.

యువర్స్

● టెక్.. టాక్

వివో వి30



సైజ్: 6.78 అంగుళాలు; రిజల్యూషన్: 1,260×2,800 పిక్సెల్స్; రిఫ్రెష్ రేట్: 120 హెచ్‌జడ్; బ్యాటరీ: 5,000 ఎంఏహెచ్; ర్యామ్: 8జీబీ/12జీబీ;
● ఇన్-డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్

డ్రాయింగ్ ట్రేసింగ్ బోర్డ్



బ్రాండ్: సైగ
మెటీరియల్: ప్లాస్టిక్;
బరువు: 355 గ్రా.
పవర్ సోర్స్: కోడెడ్ ఎలక్ట్రిక్, యూఎస్‌బీ కేబుల్
యూసేజ్: యానిమేషన్, కార్టూన్, టాటు, ట్రేసింగ్, క్రాఫ్ట్ ప్రాజెక్ట్స్, ఫ్యాబ్రిక్ డిజైన్, ఎక్స్-రే వ్యూయర్

● గేమింగ్



సత్తా చాటే వీరులకు స్వాగతం

ఉన్నట్టుండి సముద్రమే యుద్ధక్షేత్రమైతే ఎలా ఉంటుంది? సముద్రపు దొంగలు తోక ముడిచేలా చేయగల సత్తా మీలో ఉందా?

'యస్' అని మీరు అంటే హిందూ మహాసముద్రాన్ని జయించి సముద్రపు దొంగలతో పోరాడే సత్తాకు ఈ గేమ్ స్వాగతం పలుకుతుంది. యాక్షన్-అడ్వెంచర్ గేమ్ 'స్కల్ అండ్ బోన్స్' ఈనెల 16న విడుదల కానుంది. సముద్రపు దొంగలకు స్వర్ణయుగం అని చెప్పుకునే 1730నాటి కథల ఆధారంగా ఈ గేమ్‌ను రూపొందించారు. ఈ టాక్టికల్ యాక్షన్ గేమ్‌ను థర్డ్-పర్సన్ పర్‌స్పెక్టివ్‌లో ఆడాల్సి ఉంటుంది. విండ్ పోజిషనింగ్ అనేది ఈ సముద్ర యుద్ధ గేమ్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. గేమ్‌లో అదనపు షిప్స్‌ను ప్లేయర్స్ కలెక్ట్ చేసుకోవచ్చు. 'అందమైనప్పటికీ ప్రమాదకరమైనది' అని గేమ్ గురించి చెబుతోంది నిర్మాణ సంస్థ.

ప్లాట్‌ఫామ్స్: మైక్రోసాఫ్ట్ విండోస్, ప్లే స్టేషన్ 5, ఎక్స్ బాక్స్ సిరీస్ ఎక్స్/ఎస్ **జానర్:** యాక్షన్-అడ్వెంచర్; **మోడ్స్:** సింగిల్ ప్లేయర్, మల్టీప్లేయర్

గూగుల్ కలెక్షన్



చాలా ఆండ్రాయిడ్ డివైజ్‌లలో ప్రి-ఇన్‌స్టాల్ చేయబడిన గూగుల్ యాప్ రకరకాల ఫీచర్‌లను అందిస్తుంది. ఇందులో అత్యంత ఉపయోగకరమైన వాటిలో గూగుల్ కలెక్షన్స్ ఒకటి. ఈ ఫంక్షనాలిటీ ద్వారా ఇమేజ్‌లు, షోలు, మూవీస్, వెబ్ పేజీలను సింగిల్ ప్లేస్‌లో యాడ్ చేసుకోవచ్చు. ఇది ఆండ్రాయిడ్ మరియు ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. గూగుల్ సర్వీసులు, యూట్యూబ్, క్రోమ్, సెర్చ్ థర్డ్ పార్టీ యాప్‌లతో పనిచేస్తుంది.
గూగుల్ కలెక్షన్స్‌లో ఐటమ్స్ యాడ్ చేయడానికి... ● గూగుల్ యాప్‌ను ఓపెన్ చేసి బాటమ్ బార్‌లోని 'సెర్చ్' బటన్ నొక్కాలి ● యాడ్ చేయాలనుకున్న వెబ్‌పేజీ లింకును ఎంటర్ చేయాలి ● పేజీ లోడ్ అయిన తరువాత స్క్రీన్ అప్పర్ రైట్ కార్నర్‌లోని 'బుక్ మార్క్' ఐకాన్‌ను ట్యాప్ చేయాలి. యాడ్ అయినట్లు స్క్రీన్ బాటమ్‌లో మెసేజ్ కనిపిస్తుంది. ● గూగుల్ యాప్‌లోని 'సేవ్డ్' ట్యాబ్ ద్వారా లింక్‌లు, ఇమేజ్‌లు,,,మొదలైనవి యాడ్ చేయవచ్చు.

ఓపెన్ ఏఐ వాటర్ మార్క్



డాల్-ఇ 3 ఉపయోగించి జెనరేట్ చేయబడిన చిత్రాలకు త్వరలో వాటర్ మార్క్ జోడించనున్నట్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) రిసెర్చి ఆర్గనైజేషన్ 'ఓపెన్ ఏఐ' ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి చిత్రాన్ని సృష్టించారా, వ్యక్తుల ద్వారా సృష్టించబడిందా? అనేది త్వరగా గుర్తించడానికి ఈ వాటర్‌మార్క్ యూజర్‌లకు ఉపయోగపడుతుంది.

● మ్యూజిక్ వరల్డ్

అమృతరాగ



అమృతా తంగిచ్చి

మలయాళీ అయిన అమృతా తంగచ్చి పెరిగింది మాత్రం చెన్నైలో. సంగీత ఓనమాలు అక్కడే నేర్చుకుంది. 'చెన్నై అంటే నేను పెరిగిన ప్రాంతమే కాదు సంగీత శిక్షణకు సంబంధించి ప్రతి తీయటి జ్ఞాపకాన్ని గుర్తు తెచ్చే ప్రాంతం' అంటోంది అమృత. లండన్‌లో ఉంటున్న అమృత క్లాసికల్ కంపోజిషన్‌లతో లైవ్‌పర్‌ఫార్మెన్స్ ఇవ్వడానికి గత నెల చెన్నైకి వచ్చింది. 'బాల్య జ్ఞాపకాలు, జీవిత అనుభవాల నుంచి అవి వచ్చాయి' అంటుంది తన కంపోజిషన్‌ల గురించి. అయిదు సంవత్సరాల వయసు నుంచి శాస్త్రీయ సంగీతం నేర్చుకోవడం మొదలుపెట్టిన అమృత కేఎస్ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్‌లో చదువుకుంది. లండన్‌లోని అత్యుత్తమ ఒపేరా కోచ్‌ల దగ్గర శిక్షణ తీసుకుంది. భారతీయార్ కవితల ఆధారంగా తాను రూపొందించిన పాటలను విడుదల చేసే పనిలో ఉంది అమృతా తంగిచ్చి.

సినిమా

రామ్‌చరణ్‌కు జోడీ?

హిందీలో నటిగా నిరూపించుకున్న జాన్వీ కపూర్ ఇప్పుడు తెలుగులోనూ సత్తా చాటాలనుకుంటున్నారు. ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న 'దేవర' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు జాన్వీ కపూర్. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్‌లో ఆల్రెడీ పాల్గొన్నారు జాన్వీ. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ సినిమా తొలి భాగం ఈ ఏడాదిలోనే రిలీజ్ కానుంది. కాగా 'దేవర' చిత్రం తొలి భాగం విడుదల కాకముందే తెలుగులో మరో పెద్ద సినిమాకు జాన్వీ కపూర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. రామ్‌చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చి బాబు సన దర్శకత్వంలో ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మించనున్నారు. ఈ వేసవిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభించాలనుకుంటున్నారు. ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు జాన్వీ కపూర్ ఫైనలైజ్ అయ్యారని తాజా సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన వెల్లడి కానుందని ఫిల్మ్‌నగర్ టాక్. అలాగే అఖిల్ హీరోగా నటించనున్న కొత్త సినిమాలో హీరోయిన్‌గా జాన్వీ పేరు వినిపిస్తోంది. ఇలా వరుస సినిమాలతో జాన్వీ తెలుగులో బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



● జాన్వీ కపూర్

రాముడి కోసం శిక్షణ



● రణబీర్ కపూర్

భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా హిందీలో 'రామాయణ' అనే సినిమా రూపొందనున్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. మూడు భాగాలుగా రానున్న ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీత పాత్రలో సాయిపల్లవి, హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, రావణుడి పాత్రలో యశ్ నటిస్తారనే ప్రచారం సాగుతోంది. ఈ సినిమా చిత్రీకరణను ఈ ఏడాది వేసవిలో ప్రారంభించాలనుకుంటున్నారట. ఈ సినిమాలో తాను పోషించనున్న రాముడి పాత్ర ఆహార్యం కోసం రణ్‌బీర్ కపూర్ స్పెషల్ ట్రైనింగ్ తీసుకోనున్నారని బాలీవుడ్ సమాచారం. డైలాగ్స్ స్పష్టంగా పలికేందుకు కూడా డైలాగ్ డిక్షన్‌లో రణ్‌బీర్ ప్రత్యేక శిక్షణ తీసుకోనున్నారట. ఇక ఈ సినిమాను నమిత్ మల్హోత్రా, మధు మంతెన, అల్లు అరవింద్‌లు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తారనే ప్రచారం సాగుతోంది. మరోవైపు హిందీలో 'లవ్ అండ్ వార్', 'బ్రహ్మాస్త్రం', 'యానిమల్' ఫ్రాంచైజీలు కమిటయ్యారు రణ్‌బీర్ కపూర్.

ఈగల్ కథ వినగానే చేసేద్దాం అన్నారు

- డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని



"ఈగల్ కాన్సెప్ట్‌లోనే విధ్వంసం ఉంది. అయితే హీరో చేసే విధ్వంసం సమాజం కోసమే. అది ఏంటి? అనేది ప్రేక్షకులకు ఇవాళ తెలిసిపోతుంది. ఈ సినిమాలో పత్తి రైతు పాత్ర చేశారు రవితేజగారు. అయితే ఆయన పోరాడే సమస్య అంతర్జాతీయ స్థాయిలో ఉంటుంది. మనకి కూడా దగ్గరగా ఉంటుంది. 'రాంబో, టెర్మినేటర్' లాంటి హాలీవుడ్ సినిమాలని చాలా ఎంజాయ్ చేస్తాం. అలాంటి సినిమాలు తీసుకు రావాలనే ప్రయత్నమే 'ఈగల్'. అద్భుతమైన యాక్షన్, డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు" అని డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని అన్నారు. రవితేజ హీరోగా, కావ్యా థాపర్, అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్లుగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరించిన 'ఈగల్' నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని విలేకరులతో పంచుకున్న విశేషాలు.

● దర్శకునిగా నా తొలి సినిమా నిఖిల్‌తో 'సూర్య వర్సెస్ సూర్య' చేశాను. ఆ తర్వాత మళ్లీ కెమెరామేన్‌గా బిజీ అయిపోవడంతో దర్శకునిగా వెంట వెంటనే సినిమాలు చేయలేకపోయాను. రవితేజగారి 'ధమాకా' సినిమాకి కెమెరామేన్‌గా చేశాను. ఆ సమయంలో 'ఈగల్' కథ ఆయనకి చెప్పాను. వినగానే.. 'ఇది మంచి కమర్షియల్ సినిమా.. చేసేద్దాం' అన్నారు రవితేజగారు. దర్శకునిగా 'ఈగల్' నా రెండో సినిమా. ముందు నుంచీ యాక్షన్ సినిమాలు చేయడం నాకు ఇష్టం. అయితే కెరీర్ బిగినింగ్‌లో కొన్ని పరిమితులుంటాయి. ఇప్పుడు 'ఈగల్'తో పూర్తి స్థాయి యాక్షన్ సినిమా చేసే అవకాశం రావడం ఆనందంగా ఉంది. ● రవితేజగారు అద్భుతమైన నటుడని అందరికీ తెలుసు. కానీ, కొన్నిసార్లు వాణిజ్య అంశాల కారణంగా ఒకే సినిమాలో కామెడీ, డ్యాన్స్, యాక్షన్.. ఇలా చాలా రకాలు చేయాల్సి వస్తుంది. 'ఈగల్'లో మాత్రం ఆయన ఒక పాత్రగానే కనిపిస్తారు. ఆ తేడా సినిమా చూసే ప్రేక్షకులకు అర్థం అవుతుంది. ఇంటెన్స్‌గా ఉంటూ కూల్‌గా ఉండటం ఆయనలో డిఫరెంట్ క్వాలిటీ. 'ఈగల్'లో నన్ను నేను చూసుకునే పాత్ర చేశాను' అని రవితేజగారు అనడం సంతోషం. చాలా క్రమశిక్షణ కలిగిన నటుడు. ఆయన ఆహారపు అలవాట్లు, నిద్రపోయే వేళలు పర్ఫెక్ట్‌గా ఉంటాయి.. సెల్ఫ్ కంట్రోల్ ఎక్కువ. చాలా ఆనందమైన జీవితం గడుపుతారు. ● పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాకు హోమ్ బ్యానర్‌లా అయిపోయింది. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఒక్క ఫోన్ కాల్‌తో సమకూర్చుతారు. విశ్వప్రసాద్, వివేక్‌గార్లకు కృతజ్ఞతలు. ఈ మూవీలో అనుపమ జర్నలిస్ట్ పాత్ర చేశారు. కావ్యా థాపర్, నవదీప్ పాత్రలకి చాలా ప్రాధాన్యత ఉంది. మరో చిన్న పాప పాత్ర కూడా కీలకంగా ఉంటుంది. ఇక హిందీలో 'ఈగల్' పేరుతో ఓ సినిమా ఉంది. దీంతో 'సహదేవ్ వర్మ' టైటిల్‌తో అక్కడ రిలీజ్ చేస్తున్నాం. ప్రస్తుతం తేజ సజ్జా హీరోగా ఓ సినిమా చేస్తున్నాను.

చారి.. గూఢచారి

కన్‌ఫ్యూజ్ అయ్యే గూఢచారిగా చారి పాత్రలో నటించారు 'వెన్నెల' కిశోర్. ఆయన హీరోగా నటించిన 'చారి 111' స్పై థ్రిల్లర్ మూవీకి టీజీ కీర్తీ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్‌గా నటించగా, మురళీ శర్మ ఓ ప్రధాన పాత్రలో నటించారు. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితీ సోనీ నిర్మించారు. ఈ సినిమాను మార్చి 1న విడుదల చేయనున్నట్లుగా చిత్ర యూనిట్ గురువారం వెల్లడించింది. ''ఇదొక స్పై యాక్షన్ కామెడీ ఫిల్మ్. సిల్లీ మిస్టేక్స్ చేసే ఓ స్పై ఒక పెద్ద కేసును ఎలా పరిష్కరించాడన్నదే ఈ చిత్రకథ. 'వెన్నెల' కిశోర్, సంయుక్తా స్పై రోల్స్ చేయగా, వీరి బాస్ పాత్రలో మురళీ శర్మ నటించారు'' అన్నారు టీజీ కీర్తీ కుమార్. ''చారి 111' చిత్రం కొత్తగా ఉంటుంది'' అన్నారు అదితీ సోనీ. ఈ చిత్రానికి సంగీతం: సైమన్ కె. కింగ్.



● 'వెన్నెల' కిశోర్, సంయుక్తా విశ్వనాథన్



● శార్వరీ వాఘ్, జాన్ అబ్రహాం

యాక్షన్ డేట్ ఫిక్స్

బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహాం నటించిన తాజా యాక్షన్ మూవీ 'వేదా'. 'సలామ్ ఏ ఇష్క్' (2007) వంటి హిట్ మూవీ తర్వాత హీరో జాన్ అబ్రహాం, డైరెక్టర్ నిఖిల్ అద్వానీ కాంబినేషన్‌లో ఈ మూవీ రూపొందింది. ఈ చిత్రంలో శార్వరీ వాఘ్ హీరోయిన్‌గా నటించారు. మోనీషా అద్వానీ, మధు భోజ్వాని, జాన్ అబ్రహాం నిర్మించారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని జూలై 12న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా జాన్ అబ్రహాం, శార్వరీ వాఘ్‌ల ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ''యాక్షన్ డ్రామాగా 'వేదా' రూపొందింది. వాస్తవ ఘటనల స్ఫూర్తితో ఈ చిత్రం తీశాను. ఈ మూవీ మన సమాజంలోని పరిస్థితులను ప్రతిబింబిస్తుంది'' అని నిఖిల్ అద్వానీ పేర్కొన్నారు.

ఆ సీక్వెల్స్‌కి నేను డైరెక్షన్ చేయకపోవచ్చు!

- జేమ్స్ కామెరూన్



హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ అనగానే గుర్తొచ్చే చిత్రం 'అవతార్'. 2009లో రిలీజైన ఈ సినిమా ప్రేక్షకులను పండోరా ప్రపంచంలో విహరింపచేసింది. కలెక్షన్స్‌లో సరికొత్త బాక్సాఫీస్ రికార్డులను సృష్టించింది. దీంతో 'అవతార్'కు సీక్వెల్స్‌గా 'అవతార్ 2', 'అవతార్ 3', 'అవతార్ 4', 'అవతార్ 5'లను ప్రకటించారు జేమ్స్ కామెరూన్. 'అవతార్' సీక్వెల్‌గా వచ్చిన 'అవతార్ 2: ద వే ఆఫ్ వాటర్' (2022) బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం 'అవతార్ 3', 'అవతార్ 4' సినిమాల చిత్రీకరణలు ఒకేసారి జరుగుతున్నాయి. 'అవతార్ 3' ఈ ఏడాదిలో విడుదల కావాల్సింది. కానీ 2025కి వాయిదా వేశారు. 2025 డిసెంబరు 19న'అవతార్ 3', 2029లో 'అవతార్ 4', 2031లో 'అవతార్ 5' సినిమాలు విడుదలకు రెడీ అవుతున్నాయి. కాగా 'అవతార్' ఫ్రాంచైజీలో 'అవతార్ 6', 'అవతార్ 7'లకు కూడా చాన్స్ ఉందని జేమ్స్ కామెరూన్ చెబుతున్నారు. ఇటీవల ఓ అవార్డు ఫంక్షన్‌లో పాల్గొన్న ఆయన 'అవతార్' సినిమా ఫ్రాంచైజీ గురించి మాట్లాడుతూ- ''అవతార్' ఫ్రాంచైజీలోని ఐదు సినిమాలకు కథలు రెడీగా ఉన్నాయి. 'అవతార్ 6', 'అవతార్ 7'ల గురించిన ఆలోచనలు కూడా ఉన్నాయి. కానీ 'అవతార్ 6', 'అవతార్ 7'లకు నేను దర్శకత్వం వహించకపోవచ్చు'' అని చెప్పుకొచ్చారు. హాలీవుడ్‌లో 'టైటానిక్', 'ది టెర్మినేటర్' వంటి అద్భుత చిత్రాలను కూడా తీసిన జేమ్స్ కామెరూన్ కెరీర్‌ను 'అవతార్' ఫ్రాంచైజీ ఒక్కటీ డామినేట్ చేయడం ఆయన ఫ్యాన్స్‌కు రుచించడం లేదని హాలీవుడ్‌లో కథనాలు వస్తున్నాయి. ఇక కామెరూన్ అన్నట్లు భవిష్యత్‌లో 'అవతార్ 6', 'అవతార్ 7'లు సెట్స్‌పైకి వెళితే.. కనీసం ఇద్దరు, ముగ్గురు దర్శకులు కలిసి ఈ సినిమాలను తీయాల్సి ఉంటుందన్నట్లు హాలీవుడ్ సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారట.

లవ్ డ్రిల్



● హరనాథ్, కారుణ్య

''నాకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం. అమెరికాలో డాక్టర్‌గా బిజీగా ఉన్నా సినిమాలపై ఇష్టంతో 'కెప్టెన్ రాణా ప్రతాప్, టిక్ టిక్, చంద్రహాస్' వంటి 8 సినిమాలు తీయడంతో పాటు నటించాను. అయితే తెలుగులో ఇప్పటివరకూ లవ్ జిహాదీపై ఒక్క సినిమా కూడా రాలేదు. అందుకే ఆ కథాంశం ఎంచుకుని 'డ్రిల్' తీశా'' అని హరనాథ్ పొలిచెర్ల అన్నారు. ఆయన లీడ్ రోల్‌లో నటించి, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'డ్రిల్'. కారుణ్య చౌదరి హీరోయిన్. డ్రీమ్ టీమ్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ఈ నెల 16న రిలీజవుతోంది. ఈ చిత్రం టీజర్ రిలీజ్ వేడుకలో అతిథిగా పాల్గొన్న సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్... ''అమెరికాలో డాక్టర్‌గా స్థిరపడ్డ హరనాథ్‌గారు ఇండియా వచ్చి తెలుగు సినిమాలు తీయడం హ్యాపీ'' అన్నారు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
724	213
71,428	21,718

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

సూచీ			
నాస్‌డాక్	15,805	▲	47
డోజోన్స్	38,602	▽	76
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,595	▽	33
డాక్స్	16,964	▲	42
షాంఘై	2,865	▲	36
నికాయ్	36,863	▲	743

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)		
62,612	▽	34
బంగారం (99.5 స్వచ్ఛత)		
62,361	▽	34
వెండి (కేజీ)		
69,950	▲	84

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	82.56	83.58
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	103.69	106.25
€	యూరో	ఎస్‌బీఐ	88.42	90.77
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	55.39	56.64
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	53.28	55.20
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	59.28	63.97
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.17	22.79
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.69	23.48
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.41	12.48

టెలికం స్పెక్ట్రమ్ వేలం బేస్ ధరపైనే: కేబినెట్ నిర్ణయం



న్యూఢిల్లీ: మొబైల్ ఫోన్ సేవల కోసం ఉద్దేశించిన ఎనిమిది బ్యాండ్లలో స్పెక్ట్రమ్ వేలాన్ని బేస్ ధర రూ.96,318 కోట్లపై నిర్వహించేందుకు కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. 800, 900, 1800, 2100, 2300, 2500, 3300 మెగాహెర్జ్, 26 గిగాహెర్జ్ బ్యాండ్లలో స్పెక్ట్రమ్‌ను ప్రభుత్వం వేలం వేయనుంది. దివాలా పరిష్కార చర్యల పరిధిలోకి వచ్చిన కంపెనీలకు సంబంధించి స్పెక్ట్రమ్ ఈ ఏడాదితో గడువు తీరిపోనుండగా, దీన్నీ వేలం వేస్తుంది.


కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

9-2-2024	
విశాఖ	555-00
చిత్తూరు	583-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	546-00
విజయవాడ	546-00
రిటైల్ ధర (డజను)	72.00
8-2-2024 ఫామ్ ధర...	
హైదరాబాద్	545-00
వరంగల్	547-00
రిటైల్ ధర	6.05

ఆరో‘సారీ’.. తగ్గించేదేలే..!

- 6.5 శాతంగా రెపోరేటు కొనసాగింపు
- 4 శాతానికి రిటైల్ ద్రవ్యోల్బణం దిగిరావాల్సిన ఆవశ్యకత నేపథ్యం
- అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి కూడా కారణమే
- దీంతో బ్యాంకింగ్ రుణరేట్లలో యథాతథ పరిస్థితి

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) రెపో రేటును యథాతథంగా 6.5 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించింది. ముంబైలో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలో మూడు రోజుల పాటు జరిగిన ఆరుగురు సభ్యుల ఆర్‌బీఐ ఎంపీసీ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష గురువారం ముగిసింది. సమావేశ వివరాలను గవర్నర్ వివరిస్తూ, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి పరిస్థితుల నేపథ్యం, దేశంలో వినియోగ ధరల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం ప్రభుత్వం నిర్దేశిస్తున్న విధంగా 4 శాతానికి దిగిరావాలన్న లక్ష్యం వంటి అంశాల నేపథ్యంలో రెపో రేటును ప్రస్తుతమున్నట్టుగానే కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు (రెపో) 6.5 శాతంగా కొనసాగనుంది. ఫలితంగా బ్యాంకింగ్ రుణ రేట్లలో కూడా దాదాపు ఎటువంటి మార్పులూ జరగబోవని నిపుణులు అంచనావేస్తున్నారు.



వరుసగా ఆరవసారి ‘యథాతథం’..

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, అంతర్జాతీయంగా పెరిగిన క్రూడ్ ధరలు, దీనితో ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం భయాల నేపథ్యంలో ఈ సవాలును అధిగమించడానికి ఆర్‌బీఐ 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి నాటికి రెపో రేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. దీనితో ఈ రేటు 6.5 శాతానికి చేరింది. అయితే ద్రవ్యోల్బణం కొద్దిగా అదుపులోకి వస్తుందన్న సంకేతాల నేపథ్యంలో తాజా సమీక్ష సహా గడచిన ఐదు సమావేశాల్లో యథాతథ రేటు కొనసాగింపునకే ఆర్‌బీఐ పెద్దపీట వేసింది.

వచ్చే పాలసీలో రేటు తగ్గొచ్చు



“ దేశంలో హౌసింగ్ డిమాండ్ పెంచడానికి వచ్చే ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపో రేటు తగ్గింపు నిర్ణయం ఉంటుందని భావిస్తున్నాం. ప్రస్తుతానికి వడ్డీరేట్ల స్థిరత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. దీనివల్ల డిమాండ్ ప్రస్తుత పటిష్ట స్థాయిలోనే కొనసాగుతుందని పరిశ్రమ భావిస్తోంది. దేశ ఎకానమీ స్థిరంగా ఉండడం పరిశ్రమకు కలిసివచ్చే అంశం.

– బొమన్ ఇరానీ, క్రెడాయ్ ప్రెసిడెంట్

వృద్ధికి బూస్ట్



“ రేటు యథాతథ విధానాన్ని కొనసాగిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రగతిశీలమైంది. సుస్థిర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. అంతర్జాతీయ, దేశీయ సవాళ్లు– ఆహార రంగానికి సంబంధించి ధరల సమస్యల వంటి అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటూ... వినియోగదారు ప్రయోజనాలే లక్ష్యంగా జరిగిన నిర్ణయాలు హర్షణీయం. జాగరూకతతో కూడిన విధానమిది.

– దీపక్ సూద్, అసోచామ్ సెక్రటరీ జనరల్


పాలసీలో కీలకాంశాలు...

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023–24లో వృద్ధి రేటు 7.3 శాతంగా అంచనా.
- ఇదే కాలంలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.4% నుంచి 4.5 శాతానికి డౌన్. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 4వ త్రైమాసికంలో 5 శాతం ద్రవ్యోల్బణం నమోదవుతుందని అంచనా.
- నియంత్రణా పరమైన మార్గదర్శకాలను ఎంతోకాలంగా పాటించకపోవడమే పేటీఎంపై చర్యకు దారితీసినట్లు గవర్నర్ దాస్ పేర్కొన్నారు. ఈ చర్యలు వ్యవస్థకు ముప్పు కలిగించేవిగా భావించరాదని కూడా స్పష్టం చేశారు.
- డిజిటల్ రూపాయి వినియోగదారులు ఇకపై పరిమిత ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉన్న ప్రాంతాల్లోనూ లావాదేవీలను త్వరలో నిర్వహించగలుగుతారు. తక్కువ లేదా పరిమిత ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉన్న ప్రాంతాల్లో లావాదేవీల కోసం సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ–రిటైల్(సీబీడీసీ–ఆర్) ఆఫ్‌లైన్ కార్యాచరణను ఆర్‌బీఐ త్వరలో ఆవిష్కరించనుంది.
- రుణ ఒప్పంద నిబంధనల గురించి కీలక వాస్తవ ప్రకటన (కేఎఫ్ఎస్)ను కస్టమర్లకు అందించవలసి ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. దీని ప్రకారం బ్యాంకింగ్ ఇకపై రిటైల్‌తోపాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రుణగ్రహీతలకు కూడా కేఎఫ్ఎస్‌ను అందించాల్సి ఉంటుంది.
- తదుపరి పాలసీ సమీక్ష ఏప్రిల్ 3 నుంచి 5వ తేదీ వరకు జరుగుతుంది.

భారత్‌లో మైక్రోసాఫ్ట్ సీడబ్ల్యూబీ ప్రోగ్రాం..

75 వేల మహిళా డెవలపర్లకు శిక్షణ

బెంగళూరు: మైక్రోసాఫ్ట్ తమ ‘కోడ్ విత్‌అవుట్ బ్యారియర్స్’ (సీడబ్ల్యూబీ) ప్రోగ్రాంను భారత్‌లోనూ ప్రవేశపెట్టింది. దీని కింద ఈ ఏడాది 75,000 మంది మహిళా డెవలపర్లకు శిక్షణ కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంస్థ చీఫ్ సత్య నాదెళ్ల తెలిపారు. క్లౌడ్, కృత్రిమ మేధ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో లింగ అసమానతలను తొలగించడంలో తోడ్పడే ఉద్దేశంతో ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని తొమ్మిది దేశాల్లో 2021లో ఈ ప్రోగ్రాంను ఆవిష్కరించినట్లు ఆయన చెప్పారు. దీని కింద మహిళా డెవలపర్లు, కోడర్స్‌కు శిక్షణ, నెట్‌వర్కింగ్ అవకాశాలు కల్పిస్తున్నట్లు సత్య నాదెళ్ల వివరించారు. మైక్రోసాఫ్ట్ ఏఐ టూర్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ విషయాలు చెప్పారు. మరోవైపు శిక్షణ ఫౌండేషన్, మైక్రోసాఫ్ట్ రీసెర్చ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షా కోపైలట్ ప్రోగ్రాం.. ప్రధానంగా ఉపాధ్యాయులకు సాధికారత కల్పించేందుకు ఉద్దేశించినదని సత్య నాదెళ్ల తెలిపారు. అజూర్ ఓపెన్‌ఏఐ మోడల్ తోడ్పాటుతో పాఠ్యాంశాలను విద్యార్థులు మరింత సులభంగా అర్థం చేసుకునేలా పాఠ్యప్రణాళికలను రూపొందించేందుకు శిక్షా కోపైలట్ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రస్తుతం బెంగళూరులోని 30 గ్రామీణ, పట్టణ పాఠశాలల్లో ఉపయోగిస్తున్న ఈ విధానాన్ని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు సత్య నాదెళ్ల వివరించారు.



మెప్పించని ఆర్‌బీఐ పాలసీ

- వడ్డీ రేట్ల తగ్గింపుపై కొరవడిన స్పష్టత
- ఫైనాన్స్, బ్యాంకింగ్, రియల్టీ షేర్లు డీలా
- సెన్సెక్స్ 724 పాయింట్లు పతనం

ముంబై: ఆర్‌బీఐ నుంచి కీలక వడ్డీ రేట్ల తగ్గింపుపై స్పష్టత కొరవడంతో రేట్ల ఆధారిత రంగాలైన బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆటో, రియల్టీ, కమోడిటీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బలహీన డిసెంబర్ క్వార్టర్ ఫలితాల నమోదుతో ఎఫ్ఎంసీజీ షేర్లూ డీలా పడ్డాయి. ఫలితంగా గురువారం సెన్సెక్స్ 724 పాయింట్లు నష్టపోయి 71,428 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 213 పాయింట్లు పతనమై 21,718 వద్ద నిలిచింది. ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో ఉదయం సూచీలు లాభాలతో మొదలయ్యాయి. ఆర్‌బీఐ పాలసీ ప్రకటన వెల్లడి ఐటీ, ఇంధన షేర్లు మినహా అన్ని రంగాల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. ఒక దశలో సెన్సెక్స్ 921 పాయింట్లు పతనమై 71,231 వద్ద, నిఫ్టీ 266 పాయింట్లు క్షీణించి 21,665 వద్ద ఇంట్రాడే కనిష్టాలకు దిగివచ్చాయి.

వడ్డీ రేట్ల ప్రభావిత షేర్లు డీలా

ఆర్‌బీఐ నుంచి వడ్డీ రేట్ల తగ్గింపుపై స్పష్టత రాకపోవడంతో బ్యాంకింగ్, ఆటో, రియల్టీ షేర్లు నష్టాలు చవిచూశాయి. బ్యాంకింగ్ రంగ షేర్లు ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 4%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 3.50%, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్ 3%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్ 2% చొప్పున నష్టపోయాయి. ఆటో రంగ షేర్లూ నష్టాల బాటపట్టాయి. ఐషర్ మోటార్స్ 3%, అపోలో టైర్స్ 2.50%, మారుతీ, ఎంఅండ్ఎం, సంవర్ధన మదర్సన్ షేర్లు 2%, టీవీఎస్, అశోక్ లేలాండ్, టాటా మోటార్స్ షేర్లు 1%, ఎంఆర్ఎఫ్ 0.10% చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ ఆటో ఇండెక్స్ 1% పతనమైంది. అలాగే రియల్టీ రంగ షేర్లైన గోద్రేజ్ ప్రాపర్టీస్ 3.50%, శోభ, లోధా 3%, ప్రెస్టేజ్ ఎస్టేట్స్ 1% మేర నష్టపోయాయి. నిబంధనల అతిక్రమణ కారణంగానే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై చర్యలు తీసుకున్నట్లు ఆర్‌బీఐ అధికారులు తెలపడంతో పేటీఎం షేరు 10% పతనమై రూ.447 వద్ద లోయర్ సర్క్యూట్ తాకింది.



ఎల్‌ఐసీ లాభం జూమ్



- 49 శాతం వృద్ధితో రూ.9,444 కోట్లు
- షేరుకు రూ.4 చొప్పున డివిడెండ్

న్యూఢిల్లీ: జీవిత బీమా దిగ్గజం ఎల్‌ఐసీ మరోసారి పటిష్ట పనితీరు ప్రదర్శించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికానికి రూ.9,444 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.6,334 కోట్లతో పోలిస్తే 49 శాతం పెరిగింది. నికర ప్రీమియం ఆదాయం రూ.1,11,788 కోట్ల నుంచి రూ.1,17,017 కోట్లకు వృద్ధి చెందింది. ఎల్‌ఐసీ మొత్తం ఆదాయం రూ.1,96,891 కోట్ల నుంచి రూ.2,12,447 కోట్లకు చేరింది. ఒక్కో షేరుకు రూ.4 చొప్పున మధ్యంతర డివిడెండ్ పంపిణీ చేయాలని బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇందుకు ఫిబ్రవరి 21 రికార్డు తేదీగా ప్రకటించింది. 30 రోజుల్లోపు డివిడెండ్ పంపిణీ చేస్తామని తెలిపింది. మొదటి ఏడాది ప్రీమియం ఆదాయం (కొత్త పాలసీల నుంచి)లో ఎల్‌ఐసీ ఇప్పటికీ జీవిత బీమా మార్కెట్లో 58.90 శాతం వాటాతో దిగ్గజ సంస్థగా కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ వరకు తొమ్మిది నెలల్లో ఎల్‌ఐసీ నికర లాభం అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఉన్న రూ.22,969 కోట్ల నుంచి రూ.26,913 కోట్లకు వృద్ధి చెందింది.

ఫలితాల నేపథ్యంలో ఎల్‌ఐసీ షేరు ధర 6.50% ఎగసి రూ.1,112 వద్ద ముగిసింది.



రిత్విక్-నిక్కీ పునాచా జోడీ ముందంజ

చెన్నై ఓపెన్ ఏటీపీ చాలెంజర్-100 టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ–నిక్కీ పునాచా (భారత్) జోడీ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో రిత్విక్–నిక్కీ జంట 5-7, 6-1, 10-7తో పరీక్షిత్ సోమాని–మనీశ్ సురేశ్ కుమార్ (భారత్) ద్వయంపై విజయం సాధించింది. భారత డేవిస్‌కప్ జట్టు సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాకేత్ మైనేని–రామ్‌కుమార్ రామనాథన్ (భారత్) జోడీ కూడా సెమీఫైనల్ చేరింది. క్వార్టర్ ఫైనల్లో సాకేత్–రామ్‌కుమార్ ద్వయం 4-6, 6-4, 10-6తో డాన్ యాడెడ్–ఉగో బ్లాంచెట్ (ఫ్రాన్స్) జోడీపై గెలుపొందింది. నేడు జరిగే సెమీఫైనల్స్‌లో తొషిహిదె మత్సుయ్–కైటో యునుగి (జపాన్)లతో సాకేత్–రామ్‌కుమార్; జేకబ్–మార్క్ వాల్నెర్ (జర్మనీ)లతో రిత్విక్–నిక్కీ తలపడతారు.



పోరాడి ఓడిన సహజ

సాక్షి, హైదరాబాద్: ముంబై ఓపెన్ డబ్ల్యూటీఏ-125 టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ క్రీడాకారిణి, భారత రెండో ర్యాంకర్ సహజ యామలపల్లి పోరాటం ముగిసింది. ముంబైలో గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 336వ ర్యాంకర్ సహజ 6-1, 3-6, 5-7తో ప్రపంచ 162వ ర్యాంకర్ పోలీనా కుదెర్‌మెతోవా (రష్యా) చేతిలో ఓడిపోయింది. గంటా 58 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. మరో ప్రిక్వార్టర్ ఫైనల్లో భారత్‌కే చెందిన రుతుజా 6-7 (6/8), 6-2, 1-6తో కేటీ వోలినెట్స్ (అమెరికా) చేతిలో పరాజయం పాలైంది.

సెమీస్‌లో నిఖత్



సోఫియా (బల్గేరియా): రెండుసార్లు ప్రపంచ చాంపియన్, తెలంగాణ స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ స్ట్రాంజా స్మారక అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నీలో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మహిళల 50 కేజీల క్వార్టర్ ఫైనల్లో ఆమె 5-0తో ఖదిరి వాసిల (ఫ్రాన్స్)పై గెలిచి కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంది. 66 కేజీల క్వార్టర్స్‌లో అరుంధతి 5-0తో సెర్బియాకు చెందిన మిలెనాపై గెలుపొందింది. 57 కేజీల క్వార్టర్స్‌లో సాక్షి 2-3 తో మమజొనొవా (ఉజ్బెకిస్తాన్) చేతిలో ఓడిపోయింది. పురుషుల కేటగిరీలో దీపక్ (75 కేజీలు), నవీన్ (92 కేజీలు) క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. దీపక్ 5-0తో సుల్తాన్ (కిర్గిజిస్తాన్)పై, నవీన్ 5-0తో వొయిస్నరొవిక్ (లిథువేనియా)పై గెలుపొందారు.

భారత్ ప్రత్యర్థి స్వీడన్


న్యూఢిల్లీ: డేవిస్‌కప్ పురుషుల టీమ్ టెన్నిస్ చాంపియన్‌షిప్ వరల్డ్ గ్రూప్–1 పోటీల ‘డ్రా’ను గురువారం విడుదల చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 13 నుంచి 15 మధ్య వివిధ దేశాల్లో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. భారత జట్టుకు స్వీడన్ జట్టు రూపంలో క్లిష్టమైన ప్రత్యర్థి ఎదురైంది. స్వీడన్ వేదికగా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఇప్పటి వరకు స్వీడన్‌తో ఐదుసార్లు తలపడిన భారత్ ఒక్కసారి కూడా గెలవలేకపోయింది.

కొత్త సవాళ్లకు సిద్ధం

- పారిస్ ఒలింపిక్స్ సన్నాహాలపై భారత స్టార్ షట్లర్ సింధు వ్యాఖ్య
- మళ్లీ పూర్వ వైభవం అందుకుంటానని ఆత్మవిశ్వాసం

న్యూఢిల్లీ: భారత స్టార్ షట్లర్, రెండు ఒలింపిక్ పతకాల విజేత పూసర్ల వెంకట (పీవీ) సింధు ప్రస్తుతం ఫామ్ కోల్పోయి తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. గత 18 నెలలుగా అటు టోర్నీల్లో వైఫల్యంతోపాటు గాయాలు కూడా ఆమెను వెంటాడాయి. 2023లో ఆమె ఒక్క టోర్నీ కూడా గెలవలేకపోయింది. ఈ నేపథ్యంలో కొంత విరామం తర్వాత సింధు మళ్లీ బరిలోకి దిగుతోంది. పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోణంలో చూస్తే ఈ ఏడాది సింధుకు కీలక ఏడాది కానుంది. ఈ నెల 13 నుంచి మలేసియాలో జరిగే ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ చాంపియన్‌షిప్‌లో సింధు పాల్గొంటోంది. ప్రస్తుతం పారిస్ ఒలింపిక్స్‌కు తనకు పెద్ద సవాల్‌గా కనిపిస్తున్నాయని, ఈసారి మరింత జాగ్రత్తగా ఆడాల్సి ఉంటుందని సింధు అభిప్రాయపడింది. గత కొంత కాలంగా సింధు బెంగళూరులో దిగ్గజ ఆటగాడు ప్రకాశ్ పదుకోన్ , ఇండోనేసియా కోచ్ అగుస్ ద్వి సాంతోసో వద్ద శిక్షణ తీసుకుంటోంది. ప్రకాశ్‌తో పాటు ఆమె ఇతర కోచింగ్ బృందంలో కూడా మార్పులు జరిగాయి. దీంతో మంచి ఫలితాలు రాబట్టగలనని ఆమె విశ్వాసంతో ఉంది. పలు అంశాలపై సింధు అభిప్రాయాలు ఆమె మాటల్లోనే...

- గత రెండు ఒలింపిక్స్‌లతో పోలిస్తే ఈసారి జరగబోయే పోటీలు నాకు భిన్నమైన అనుభవాన్ని ఇవ్వబోతున్నాయి. 2016, 2020 ఒలింపిక్స్‌లతో పోలిస్తే నాకు పారిస్‌లో పెద్ద సవాల్ ఎదురు కానుంది. అయితే నాకు అనుభవం కూడా పెరిగింది. మరింత జాగ్రత్తగా, తెలివిగా ఆడాల్సి ఉంటుంది.



- మహిళల సర్క్యూట్‌లో టాప్ 10–15 షట్లర్లు బాగా బలమైనవారు. వారిని ఎదుర్కొనేందుకు భిన్న వ్యూహాలు అనుసరించాలి. ప్లాన్ ‘ఎ’ పని చేయకపోతే ప్లాన్ ‘బి’ కోసం సిద్ధంగా ఉండాలి. ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా ఉండే మానసిక దృఢత్వం కూడా అవసరం.
- ప్రకాశ్ సర్ లాంటి గొప్ప ఆటగాడితో కలిసి పని చేసే అవకాశం రావడం నా అదృష్టం. ఆయన ఆలోచనలు, శిక్షణా పద్ధతులు నాకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. కొత్త ట్రెయినర్, ఫిజియో, న్యూట్రిషనిస్ట్, కోచ్, మెంటార్... ఇలా అందరూ మారారు. వీరంతా నాకు ఎంతో సహకరిస్తున్నారు. దీని వల్ల నా ఆటలో వచ్చిన మార్పులు ముమ్ముందు కనిపిస్తాయి. పూర్తి ఫిట్‌గా నేను ఆసియా టీమ్ చాంపియన్‌షిప్ కోసం సిద్ధమయ్యాను.



తన కొత్త కోచింగ్ బృందంతో సింధు

- గాయం నుంచి కోలుకున్న తర్వాత పూర్తి స్థాయిలో ఆటలో వేగం అందుకునేందుకు కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం నేను అదే స్థితిలో ఉన్నాను. గతంలో ఇలాంటి కఠిన పరిస్థితులను అధిగమించాను. 2015లో కూడా నేను గాయాలతో బాధపడుతూనే ఆరు నెలల పాటు ఆడాను. అయితే కోలుకొని రియో ఒలింపిక్స్‌కు అర్హత సాధించగలిగాను. నా మీద నాకున్న నమ్మకంతో పోరాడి రజతం గెలిచాను. నాలుగేళ్ల తర్వాత మరిన్ని అంచనాలతో టోక్యో ఒలింపిక్స్ బరిలోకి దిగి సెమీస్‌లో ఓడటం చాలా బాధించింది. ఫైనల్ చేరకపోవడంతో ఏడ్చేశాను. కానీ నాలుగో స్థానానికి, కాంస్య పతకానికి తేడా చాలా ఉంటుందని నా కోచ్ ప్రోత్సహించడంతో మూడో స్థానం కోసం మ్యాచ్‌లో సత్తా చాటి గెలిచాను. ఈ కాంస్యం కోసం నేను ఎంతో కష్టపడ్డానని అనిపించింది.





‘పారిస్’ పతకాల్లో ఈఫిల్ టవర్!

2024 ఒలింపిక్స్ మెడల్స్ ఆవిష్కరణ

పారిస్: ఈ ఒలింపిక్స్ పతకాలు మిగతా పతకాల కంటే అతి భిన్నమైనవి... అమూల్యమైనవి! ఎందుకంటే ఈ పతకాల్లో బంగారం, వెండి, ఇత్తడి లోహాలే కాదు అంతకుమించి అపురూపమైంది ఇందులో ఇమిడి ఉంది. ఫ్రాన్స్‌కే తలమానికమైన ‘ఈఫిల్ టవర్’ ప్రతి పతకంలోనూ దాగి ఉంది. అదేలా అంటే... ఈ వివరాల్లోకి వెళ్దాం! ఈ ఏడాది జూలై 26 నుంచి ఆగస్టు 11 వరకు పారిస్ నగరంలో విశ్వక్రీడలు జరుగుతాయి. ఈ పోటీల్లో పతక విజేతలకు బహూకరించే పతకాల్ని గురువారం అధికారికంగా ఆవిష్కరించారు. ప్రతి పతకం బరువు 18 గ్రాములైతే... ప్రతి పతకంలోనూ ఈఫిల్ టవర్ లోహం నిక్షిప్తమై ఉంది. పూర్తిగా ఇనుముతో నిర్మించిన ఈఫిల్ టవర్ ప్రపంచంలోనే ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. ఈఫిల్ టవర్‌ను కళ్లారా చూసేందుకు యావత్ ప్రపంచ పర్యాటకులు పారిస్‌కు పోటెత్తుతారు. ఇనుముతో తయారైన ఈ టవర్‌ను నవీకరణ చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. అప్పుడు టవర్‌లో అక్కడక్కడ తీసివేసిన తుక్కు ఇనుప ముక్కల్ని ఓ రహస్య గదిలో జాగ్రత్త పరిచారు. ఈసారి ఒలింపిక్స్ పారిస్‌లో జరుగనున్నాయి. కాబట్టి తమ పతకాలతో మరో విశిష్టత కల్పించాలని ఒలింపిక్ నిర్వాహక కమిటీ, ఫ్రాన్స్ ప్రభుత్వం భావించాయి. అందుకే పతకాల తయారీలో అసలైన ఈఫిల్ టవర్ అవశేషాల్ని (భద్రపరిచిన ఇనుప ముక్కలు) వినియోగించారు. ఈసారి విజేతలంతా అదృష్టవంతులే! ఎందుకంటే వాళ్లంతా పతకాల్నే కాదు... ‘సింబల్ ఆఫ్ పారిస్’ గుర్తుల్ని తమతమ దేశాలకు మోసుకెళ్తారు. దీనిపై పారిస్ ఒలింపిక్స్ క్రియేటివ్ డైరెక్టర్ థీయెరి రిబోల్ మాట్లాడుతూ ‘కచ్చితంగా అథ్లెట్లకు ఇది సువర్ణావకాశం. పారిస్ జగద్విఖ్యాత చిహ్నం అవశేషాల్ని ఒలింపిక్స్ విజేతలు తమతో తీసుకెళ్లొచ్చు’ అని అన్నారు. విశ్వక్రీడల చరిత్రలోనే చెరగని ముద్ర వేసేందుకు విశేషమైన వినూత్నమైన ఆలోచనతో ఈ పతకాల్ని డిజైన్ చేశామని చెప్పారు. విజేతలకు అందించేందుకు మొత్తం 5,084 స్వర్ణ, రజత, కాంస్య పతకాలు తయారు చేశారు.

ఒక వికెట్ తేడాతో...

- పాకిస్తాన్‌పై ఆస్ట్రేలియా విజయం
- అండర్–19 ప్రపంచకప్ ఫైనల్లో ఆసీస్
- ఆదివారం భారత్‌తో తుది పోరు

బెనోని (దక్షిణాఫ్రికా): అండర్–19 ప్రపంచకప్ రెండో సెమీఫైనల్ మ్యాచ్ కూడా తొలి సెమీస్‌లాగే ఉత్కంఠభరితంగా ముగిసింది. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఒక వికెట్ తేడాతో పాకిస్తాన్‌పై నెగ్గి ఈ టోర్నీ చరిత్రలో ఆరోసారి ఫైనల్‌కు చేరుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాక్ 48.5 ఓవర్లలో 179 పరుగులకు ఆలౌటైంది. అరాఫత్ (52; 9 ఫోర్లు), అజాన్ (52; 3 ఫోర్లు) అర్ధసెంచరీలు చేశారు. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ టామ్ స్ట్రాకర్ (6/24) పాక్‌ను దెబ్బ తీశాడు. అనంతరం ఆస్ట్రేలియా 49.1 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 181 పరుగులు సాధించి గెలిచింది. డిక్సన్ (50; 5 ఫోర్లు), ఒలీవర్ పీక్ (49; 3 ఫోర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడారు. 9వ వికెట్ కోల్పోయిన తర్వాత ఆసీస్ చివరి 4 ఓవర్లలో విజయానికి 16 పరుగులు చేయాల్సి ఉంది. తొలి 3 ఓవర్లలో 13 పరుగులు వచ్చాయి. స్లో ఓవర్ రేట్ కారణంగా పెనాల్టీ విధించడంతో ఆఖరి ఓవర్ కోసం ఫైన్ లెగ్ వద్ద ఉన్న ఫీల్డర్‌ను పాక్ రింగ్ లోపలికి తీసుకురావాల్సి వచ్చింది. జీషాన్ వేసిన బంతిని బ్యాటర్ మెక్‌మిలన్ ఆడగా బంతి బ్యాట్ అంచుకు తాకి అదే ఫైన్ లెగ్ వైపు నుంచే బౌండరీ దాటింది. దాంతో ఆసీస్ కుర్రాళ్లు సంబరాలు చేసుకోగా, పాక్ బృందం నిరాశలో మునిగింది. ఆదివారం జరిగే తుది పోరులో భారత్‌తో ఆస్ట్రేలియా తలపడుతుంది.



స్ట్రాకర్

సంయుక్త విజేతలుగా భారత్, బంగ్లాదేశ్



ఢాకా: నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్న దక్షిణాసియా అండర్–19 మహిళల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్లో భారత్, బంగ్లాదేశ్ జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించారు. నిర్ణీత సమయం ముగిసేసరికి రెండు జట్లు 1-1తో సమంగా ముగిశాయి. అనంతరం విజేతను నిర్ణయించడానికి ‘షూటౌట్’ నిర్వహించారు. ‘షూటౌట్’లో రెండు జట్ల నుంచి గోల్‌కీపర్లతో సహా 11 మంది చొప్పున గోల్స్ చేయడంతో 11–11తో సమమైంది. ఈ దశలో ఫలితం తేలేవరకు ‘షూటౌట్’ను కొనసాగించాల్సి ఉండగా... టోర్నీ కమిషనర్ అనూహ్యంగా రెండు జట్ల కెప్టెన్‌లను పిలిచి, రిఫరీ సమక్షంలో ‘టాస్’ ద్వారా విజేతను నిర్ణయించారు. ‘టాస్’ నెగ్గడంతో టీమిండియా సంబరాలు చేసుకోగా... బంగ్లాదేశ్ బృందం మాత్రం ఈ ఫలితాన్ని నిరసిస్తూ మైదానంలోనే ఉండిపోయింది. గంటన్నర దాటినా వివాదం సద్దుమణగకపోవడంతో నిర్వాహకులు తమ నిర్ణయాన్ని మార్చుకొని చివరకు రెండు జట్లను సంయుక్త విజేతలుగా ప్రకటించారు.

క్లుప్తంగా...

'పచ్చ' రాతలపై భగ్గుమన్న వలంటీర్లు

ఈనాడు, ఆంధ్రజ్యోతి ప్రతుల దహనం



తిరుపతిలో ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల ప్రతులను దహనం చేస్తున్న వలంటీర్లు

తిరుపతి తుడా/ మండవల్లి: నిత్యం ప్రజా సేవలో తరిస్తున్న వలంటీర్లపై తప్పుడు రాతలు రాస్తున్న పచ్చ మీడియాపై వలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను హంతకులు, సంఘ వ్యతిరేక శక్తులుగా చిత్రీకరిస్తూ రామోజీ పత్రిక 'ఈనాడు'లో ప్రచురించిన కథనంపై వారు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆ పత్రిక ప్రతులను దహనం చేశారు. తిరుపతి లీలామహల్ కూడలి ప్రాంతంలో, ఏలూరు జిల్లా మండవల్లి మండలంలోని గ్రామాల్లో వాలంటీర్లు ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలను తగులబెట్టారు. ఆ పత్రికల యాజమాన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చెప్పులు చూపిస్తూ హెచ్చరించారు. తగలబడుతున్న పత్రికలను చెప్పుతో కొడుతూ. 'మా సేవలను గుర్తించండి, క్షేత్ర స్థాయిలో ప్రజలను అడగండి' అంటూ నినదించారు. ప్రభుత్వంపై ఈర్ష్య, ద్వేషాలతో తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఏలూరు జిల్లా మండవల్లిలో ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న వలంటీర్లు

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయవద్దు

వైఎస్టీయూసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో మహాధర్నా

సాక్షి, న్యూఢిల్లీ: విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ 'వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్' (వైఎస్టీయూసీ) కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టింది. యూనియన్ ప్రధాన కార్యదర్శి మస్తానప్ప మాట్లాడుతూ 20వేల మంది ప్రత్యక్షంగా, 20 వేల మంది పరోక్షంగా ఈ స్టీల్‌ప్లాంట్‌పై ఆధారపడి ఉన్నారనే విషయాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. ప్రైవేటీకరణ చేయకుండా లాభాల్లో ఉండేలా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రైవేటీకరణతో లక్షలాది మంది రోడ్డున పడతారన్నారు. ధర్నాలో ఎం.పరదేసి, ఎస్.ఈశ్వరరావు, పిట్టారెడ్డి, శశిభూషణ్‌రావు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే 'గాజు గ్లాసు' కేటాయించాం

హైకోర్టుకు నివేదించిన కేంద్ర ఎన్నికల సంఘం

సాక్షి, అమరావతి: జనసేన పార్టీకి నిబంధనలకు అనుగుణంగానే గాజు గ్లాసు గుర్తును కేటాయించామని కేంద్ర ఎన్నికల సంఘం గురువారం హైకోర్టుకు నివేదించింది. గాజు గ్లాసు గుర్తు కోసం జనసేన పార్టీ ముందుగా దరఖాస్తు చేసుకుందని.. అందువల్లే ఆ పార్టీకి ఆ గుర్తును కేటాయించామని తెలిపింది. జనసేన దరఖాస్తు చేసుకున్న కొద్ది రోజుల తర్వాత రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ గాజు గ్లాసు గుర్తు కోసం దరఖాస్తు చేసుకుందని వివరించింది. వీటిని కౌంటర్ రూపంలో తమ ముందుంచాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జనసేనకు గాజు గ్లాసు గుర్తు కేటాయింపులో ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యులర్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై గురువారం జస్టిస్ జయసూర్య విచారణ జరిపారు.

పోలీసు కస్టడీకి గంగారావు

5 రోజులు అప్పగింత

విశాఖ సిటీ: తహసీల్దార్ సనపల రమణయ్య హత్య కేసులో రిమాండ్ ఖైదీ మురారి సుబ్రహ్మణ్యం గంగారావుకు కోర్టు అయిదు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఈ నెల 12వ తేదీ వరకు పోలీసులు అతడిని విచారించనున్నారు. తహసీల్దార్ రమణయ్యను గత శుక్రవారం రాత్రి అతని అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోనే రియల్టర్ గంగారావు రాడ్డుతో కొట్టి చంపిన విషయం తెలిసిందే. రమణయ్యను హత్య చేసిన అనంతరం గంగారావు చెన్నైకు పారిపోతే పోలీసులు అక్కడకు వెళ్లి అరెస్టు చేసి రెండు రోజుల క్రితమే రిమాండ్‌కు పంపించారు. అయితే హత్యకు గల కారణాలను పూర్తిస్థాయిలో విచారించేందుకు గంగారావును కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టుకు విన్నవించారు. దీనిపై కోర్టు అయిదు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. దిశ ఏసీపీ సీహెచ్ వివేకానంద ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ వరకు గంగారావును విచారించనున్నారు.

అంతా సిద్ధం!

టెట్-2024కు తొలిరోజే 10 వేల దరఖాస్తులు



సాక్షి, అమరావతి: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు విద్యా శాఖ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. తొలి రోజు గురువారం దాదాపు 10 వేల దరఖాస్తులు అందాయి. ఈ నెల 27 నుంచి మార్చి 9 వరకు జరగనున్న టెట్‌కు సుమారు 5.50 లక్షల మంది హాజరవుతారని అంచనా. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షకు రాష్ట్రంలో 185 సెంటర్లు, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, బరంపురంలలో 22 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో టెట్ నిర్వహణలో కొందరు అభ్యర్థులు పరీక్ష కేంద్రాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాలా మందికి రాష్ట్రం వెలుపల కూడా సెంటర్లు కేటాయించడంతో పరీక్ష రాయలేకపోయారు. కానీ ఈసారి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాఠశాల విద్యా శాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని సెంటర్లలో 12 రోజుల్లో రెండు సెషన్స్ కింద స్లాట్లను సిద్ధం చేశారు. రోజుకు 60 వేల మంది చొప్పున 7.20 లక్షల మంది పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి జిల్లాలోని అభ్యర్థులు వారికి దగ్గరలోని సెంటర్‌లో స్లాట్‌ను ఎంచుకుంటే అక్కడే పరీక్ష రాసే అవకాశం లభిస్తుంది.

ఏప్రిల్ 14 నాటికి పోస్టింగులు!

సోమవారం డీఎస్సీ-2024 నోటిఫికేషన్‌కు కూడా పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. మార్చి 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్ పరీక్ష జరుగుతుంది. డీఎస్సీకి కూడా 185 సెంటర్లలో రెండు సెషన్స్‌లో స్లాట్లు సిద్ధం చేసింది. ఫలితాలను ఏప్రిల్ 7న ప్రకటించి, తర్వాత వారం రోజుల్లో ఏప్రిల్ 14 నాటికి పోస్టింగులు ఇచ్చేయాలన్న లక్ష్యంతో విద్యాశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పటికే జిల్లాల వారీగా పోస్టులను ప్రకటించగా, రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తయింది. గత పరీక్షల మాదిరిగానే ప్రకటించిన షెడ్యూల్ మేరకు టెట్‌తో పాటు డీఎస్సీ కూడా పూర్తిచేసి, ఎలాంటి ఆటంకాలు లేకుండా నియామక ప్రక్రియ పూర్తి చేయనుంది. 2019 జూన్ నుంచి ప్రభుత్వం ఇచ్చిన పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని నోటిఫికేషన్‌లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారమే పూర్తి చేసింది. ఎంతో కాలంగా ఉద్యోగాల కోసం పోరాడుతున్న 1998, 2008 డీఎస్సీ అభ్యర్థులకు కూడా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం న్యాయం చేసి, మినిమం టైమ్ స్కేల్‌తో పోస్టింగ్‌లు ఇచ్చింది. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో మిగిలిన బ్యాక్‌లాగ్ పోస్టులు సైతం భర్తీ చేయడంతో పాటు మొత్తం 14,219 ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేసింది.

ఈ డీఎస్సీ టీచర్లు ఎంతో ప్రత్యేకం

గతంలో నిర్వహించిన డీఎస్సీల్లో ఎంపికైన వారికి, ఈసారి డీఎస్సీలో ఉద్యోగాలు సాధించే అభ్యర్థులకు ఎంతో తేడా ఉంటుంది. ఈసారి టీచర్లకు జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ - 2020) ప్రకారం శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లిష్ మీడియం బోధన, సీబీఎస్ఈ, టోఫెల్, ఇంటర్నేషనల్ బాకలారియెట్ సిలబస్‌ను అమలు చేస్తోంది. ఈ బోధనకు అనుగుణంగా ఈ డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైనవారికి ఇంటర్నేషనల్ బాకలారియెట్, టెక్నాలజీ వినియోగం, టోఫెల్, టీచింగ్ ఎఫిషియన్సీపై అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇస్తారు. సర్టిఫికెట్లు కూడా ఇస్తారు. గతంలో ఈ తరహా శిక్షణ ఎప్పుడూ ఇవ్వలేదు. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు అవసరానికి అనుగుణంగా శిక్షణ ఇవ్వడం తప్ప, ప్రాథమిక స్థాయి నుంచే పూర్తిస్థాయి శిక్షణ లేదు.

టెట్ నిబంధనలు సడలింపు

టెట్ అభ్యర్థులకు మేలు చేసేలా పాఠశాల విద్యాశాఖ నిబంధనలను సడలించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు టెట్ పేపర్-2ఏ రాసేందుకు డిగ్రీలో 50 శాతం మార్కులు తప్పనిసరి అన్న నిబంధనను తొలగించి, ఈ మార్కులను 40 శాతానికి తగ్గించింది. దీనివల్ల ఎక్కువ మంది టెట్ రాసేందుకు అవకాశం వచ్చింది. ఒకటి నుంచి ఐదో తరగతి బోధనకు ఉద్దేశించిన టెట్ పేపర్-1 రాసేందుకు ఇంటర్‌లో 50 శాతం మార్కులు, ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో రెండేళ్ల డిప్లొమా లేదా 50 శాతం మార్కులతో ఇంటర్/సీనియర్ సెకండరీతో పాటు 4 ఏళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిగ్రీ ఉండాలి. కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్మీడియట్, రెండేళ్ల డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ పూర్తి చేయాలి. లేదా డిగ్రీ తర్వాత రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ చేసిన వారు టెట్ పేపర్-1 రాసేందుకు అర్హులు. ఎస్సీ ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 5 శాతం మార్కుల సడలింపునిచ్చింది.

రూ.2.33 కోట్ల విలువైన వజ్రాలు సీజ్

చెన్నైలో సీజ్ చేసిన డీఆర్ఐ అధికారులు



స్వాధీనం చేసుకున్న వజ్రాలు

సాక్షి, చెన్నై: చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) చెన్నై యూనిట్ అధికారులు రూ.2.33 కోట్ల విలువైన వజ్రాలను సీజ్ చేశారు. ఈ వివరాలను గురువారం రాత్రి తెలియజేశారు. చెన్నైలోని అన్నా అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్‌లో బుధవారం రాత్రి చెన్నై నుంచి బ్యాంకాక్‌కు వెళ్లేందుకు సిద్ధమైన ఓ ప్రయాణికుడి కదలికలపై అనుమానం రావడంతో డీఆర్ఐ అధికారులు అతడిని సోదా చేశారు. రహస్యంగా దాచి వుంచిన బాక్సులో 1003.99 క్యారెట్ వజ్రాలను గుర్తించారు. వీటి విలువ రూ.2.33 కోట్లుగా నిర్ధారించారు. అతడిని అరెస్టు చేశారు. ఈ వజ్రాలు ఎక్కడికి తరలిస్తున్నారన్న విషయంపై దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా' అమీతుమీ!

- విశాఖలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఏర్పాట్లు పూర్తి
- పోటీలను ప్రారంభించనున్న రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రోజా
- మెన్ క్రికెట్ టైటిల్ పోరును ప్రత్యక్షంగా వీక్షించనున్న సీఎం జగన్
- రానున్న ఐపీఎల్ చెన్నై సూపర్‌కింగ్స్ పరిశీలకులు



ఆడుదాం ఆంధ్ర పోటీల ప్రారంభ వేదిక ఏర్పాట్లలో సూచనలిస్తున్న శాప్ వీసీఎండీ ధ్యాన్‌చంద్

విశాఖ స్పోర్ట్స్: యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా' తుది పోటీలకు విశాఖ సిద్ధమైంది. 14,997 గ్రామాల నుంచి మెన్, వుమెన్ జట్లు ఐదు క్రీడల్లో నిర్వహిస్తున్న పోటీల్లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి. 50 రోజుల పాటు సాగనున్న ఈ పోటీల్లో ఇప్పటికే నాలుగు దశలు పూర్తయ్యాయి. 37.5 లక్షల మంది మెన్, వుమెన్ క్రీడాకారులు గ్రామ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. శుక్రవారం నుంచి చివరిదైన ఐదో దశ రాష్ట్ర స్థాయి పోటీల్లో 26 జిల్లాల్లో విజేతలుగా నిలిచిన జట్లు విశాఖలో అమీతుమీ తేల్చుకుంటాయి. 12.21 లక్షల నగదు ప్రోత్సాహకాల్ని సత్తా చాటిన జట్లు సొంతం చేసుకుంటాయి. ఇప్పటికే నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో విజేతలు నగదు ప్రోత్సాహకాల్ని అందుకోగా, తుది పోరులో రాష్ట్ర టైటిల్‌తో పాటు ప్రోత్సాహకాల్ని సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా అందుకోనున్నారు. వైఎస్సార్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మెన్ క్రికెట్ టైటిల్ పోరును ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా వీక్షించనున్నారు. ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి పోటీల ప్రారంభ వేడుక రైల్వే స్టేడియంలో జరగనుంది. రాష్ట్ర క్రీడా పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా పోటీలను ప్రారంభించనుండగా, విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. ప్రారంభ వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ధ్యాన్‌చంద్ గురువారం స్టేడియంలో ఏర్పాట్లను ప్రత్యక్షంగా వీక్షించి పలు సూచనలు చేశారు.

విజేతలకు రూ.5 లక్షల నగదు ప్రోత్సాహకాలు

వైఎస్సార్ స్టేడియంలో 50 రోజుల క్రీడా పండగ ముగింపు కార్యక్రమాన్ని 13న భారీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. ఈ టోర్నీ ద్వారా సత్తా చాటిన ఆటగాళ్లకు మరిన్ని మెలకువలు నేర్పేందుకు చెన్నయ్ సూపర్ కింగ్స్ పరిశీలకులతో పాటు ఆయా క్రీడల్లో నిష్ణాతుల్ని ఈ మ్యాచ్‌లు చూసేందుకు ఆహ్వానించామన్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర స్థాయిలో క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీలో విజేతగా నిలిచిన జట్లు ఐదు లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందుకోనున్నాయి. రన్నరప్ జట్లు మూడు లక్షలు, సెకండ్ రన్నరప్ జట్లు రెండు లక్షలు అందుకోనున్నారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో విజేతగా నిలిచిన జట్లు రెండు లక్షలు అందుకోనుండగా.. రన్నరప్ లక్ష, సెకండ్ రన్నరప్ జోడి యాభై వేలు అందుకోనుంది.

ఏయే ఆటలు ఎక్కడంటే..

రాష్ట్ర స్థాయిలో పోటీపడేందుకు అన్ని జిల్లాల నుంచి 1,482 మంది పురుషులు, 1,482 మంది స్త్రీలు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో జట్లుగా ఆడేందుకు అర్హత సాధించాయి. వారికి స్థానికంగా ఉన్న టిడ్కో గృహాల్లో ఏర్పాట్లు పూర్తయాయి. భద్రతను దృష్టిలో పెట్టుకుని వుమెన్ క్రికెట్ పోటీలను వైఎస్సార్ బి గ్రౌండ్‌లోనే నిర్వహించనుండగా, మెన్ క్రికెట్ పోటీలను రైల్వే స్టేడియం గ్రౌండ్, ఏఎంసీ గ్రౌండ్, కొమ్మాది కేవీకే స్టేడియం గ్రౌండ్‌లలో నిర్వహించనున్నారు. కబడ్డీ, ఖోఖో కోసం ఏయూ గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్, వాలీబాల్ కోసం ఏయూ సిల్వర్ జూబ్లీ గ్రౌండ్‌లను సిద్ధం చేశారు. బ్యాడ్మింటన్ కోసం జీవీఎంసీ ఇండోర్ స్టేడియంలో ఐదు కోర్టులను వినియోగించనున్నారు.

కాలుష్య రహిత ప్లాంట్‌గా ఎన్టీపీసీ

- రూ.1000 కోట్లతో 4 యూనిట్లలో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్‌జీడీ)
- త్వరలో 2.1 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌సోలార్ ప్రాజెక్టు
- రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో 70-75 శాతం స్థానికులకే ఉపాధి
- ఎన్టీపీసీ సింహాద్రి ప్రాజెక్ట్ హెడ్ ఎస్కే సిన్హా వెల్లడి



సాక్షి, విశాఖపట్నం: కాలుష్య స్థాయిలు తగ్గించేదిశగా ఎన్టీపీసీ అడుగులు వేస్తున్నదని, పర్యావరణహిత ప్లాంట్‌గా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎన్టీపీసీ సింహాద్రి హెడ్ ఆఫ్ ది ప్రాజెక్ట్ సంజయ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. విశాఖలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్లాంట్‌లో చేపట్టిన హరితహారంలో భాగంగా దాదాపు రూ.1000 కోట్ల వ్యయంతో నాలుగు ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్‌జీడీ) యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే యూనిట్-4లో ఒక ఎఫ్‌జీడీ ఏర్పాటు చేశామనీ.. మిగిలిన మూడు యూనిట్లలో ఈ ఏడాది అక్టోబర్ నాటికల్లా పూర్తిచేస్తామని వివరించారు. ఈ నాలుగు యూనిట్లలో ఎఫ్‌జీడీలు ఏర్పాటు చేసిన తర్వాత సల్ఫర్ డయాక్సైడ్ స్థాయిలు 90 నుంచి 95 శాతానికి తగ్గుతాయని తెలిపారు. త్వరలోనే ఎన్టీపీసీకి సంబంధించిన అన్ని భవనాలపైనా రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థని ఏర్పాటు చేసి 2.1 మెగావాట్ల విద్యుదుత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. బూడిద నిర్వహణ విషయంలో 100 శాతం సఫలీకృతమవుతున్నామని వివరించారు. పిట్టవానిపాలెంలో కాలుష్యానికి సంబంధించిన కేసుని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కొట్టివేసిందని సిన్హా స్పష్టం చేశారు.

పెరుగుతున్న విద్యుత్ వినియోగం..

దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరుగుతున్న తరుణంలో.. ప్లాంట్ సామర్థ్యానికి అనుగుణంగా ఉత్పత్తి పెంచేలా టార్గెట్ నిర్దేశించుకున్నామని ఎస్కే సిన్హా తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్‌లో 65-70 శాతం విద్యుదుత్పత్తి జరుగుతున్నదని.. 2024-25లో 75 శాతం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలకు అనుగుణంగా 95 శాతం కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికే ఇచ్చామనీ.. ఇందులో 75 శాతం వరకు స్థానిక గ్రామాలకు చెందిన వారికే ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వివరించారు.

త్వరలోనే గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఎంవోయూలో భాగంగా.. త్వరలోనే ప్రతిష్టాత్మక గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఎస్కే సిన్హా తెలిపారు. ఓఅండ్ఎం జీఎం డీపీ పాత్రా, ఆపరేషన్స్ జీఎం టీఆర్ రాజగోపాలన్, టెక్నికల్ సర్వీసెస్ జీఎం పద్మప్రియ, హెచ్ఆర్ హెడ్ బీబీ పాత్రా పాల్గొన్నారు.

17న జీఎస్ఎల్‌వీ ఎఫ్-14 ప్రయోగం



వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్‌లో రాకెట్ శిఖర భాగం

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి జీఎస్ఎల్‌వీ ఎఫ్-14ను ఈ నెల 17న సాయంత్రం 5.30 గంటలకు ప్రయోగించనున్నట్లు ఇస్రో గురువారం తెలిపింది. రాకెట్ అనుసంధానం చేసే కొన్ని ఫోటోలను మీడియాకు విడుదల చేసింది. 2,275 కిలోల బరువు కలిగిన ఇన్‌శాట్-3డీఎస్ అనే సరికొత్త ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు సన్నాహాలు చేయడంలో భాగంగా గురువారం ఉపగ్రహానికి పరీక్షలు నిర్వహించి రాకెట్ శిఖరభాగంలో అమర్చే ప్రక్రియను పూర్తి చేశారు. శాటిలైట్ అసెంబ్లింగ్ భవన్‌లో ఉపగ్రహాన్ని పొందికగా అమర్చి హీట్‌షీల్డ్ క్లోజ్ చేశారు. ఈ విభాగాన్ని ఎస్‌పీబీ నుంచి వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్‌కు తరలించి రాకెట్ శిఖర భాగాన్ని ఉపగ్రహాన్ని అనుసంధానం చేశారు. దీంతో రాకెట్ అనుసంధానం పనులు పూర్తయ్యాయి. రాకెట్‌కు అన్ని పరీక్షలు నిర్వహించి వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్ నుంచి ఉంబ్లికల్ టవర్‌కు తరలించే ప్రక్రియను ఈనెల 10న చేపట్టే అవకాశం ఉంది. ఈ ప్రయోగాన్ని గత నెల 26నే చేయాలని లక్ష్యంగా చేసుకున్న ఇస్రో ఉపగ్రహం రావడం ఆలస్యం కావడంతో ఈ నెల 17కు వాయిదా వేసింది. ఈ ఉపగ్రహాన్ని వాతావరణం, విపత్తులకు సంబంధించినదిగా ప్రకటించింది. జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో ఇది 16వ ప్రయోగం.

దేశానికే ఆదర్శంగా ఏపీ ప్రజా పంపిణీ వ్యవస్థ

- పదేళ్లకుపైగా పెండింగ్‌లోని ఐసీడీఎస్, ఎండీఎం కమిషన్ బకాయిల విడుదల
- రేషన్ డీలర్లకు రూ. 23.71 కోట్ల చెక్కు విడుదల
- కరోనాతో మృతి చెందిన రేషన్ డీలర్ల కుటుంబాలకు త్వరలో పరిహారం
- పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



సాక్షి, అమరావతి: దేశానికి ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్యంత పారదర్శకంగా రేషన్ డోర్ డెలివరీ వ్యవస్థను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. గురువారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో గడిచిన పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఐసీడీఎస్, ఎండీఎం కమిషన్లు రూ. 23.71 కోట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఐదేళ్లలో తమ ప్రభుత్వం రేషన్ సబ్సిడీలపై రూ.12,438 కోట్లు వెచ్చించిందన్నారు. 2021 నుంచి పెండింగ్‌లోని ఐసీడీఎస్, ఎండీఎం కమిషన్లను పూర్తిగా చెల్లించామన్నారు. కేంద్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల కమిషన్ కింద మార్చి 2022 వరకు కిలోకి 70 పైసలు, ఏప్రిల్ 2022 నుంచి కిలోకి 90 పైసలు ఇస్తుండగా తమ ప్రభుత్వం కిలోకి రూపాయి వంతున ఇస్తోందన్నారు. రేషన్ డీలర్లు కమిషన్ పెంపుదల అంశం ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కరోనా సమయంలో మృతి చెందిన 53 మంది చౌకధరల దుకాణదారులకు రూ. 50 వేలు చొప్పున పరిహారం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆమోదించారన్నారు. త్వరలోనే బాధిత కుటుంబాలకు పరిహారం అందజేస్తామన్నారు. గతంలో చౌకధరల దుకాణ ఆథరైజేషన్ రెన్యువల్‌కు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి స్వయంగా వెళ్లి ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి వచ్చేదని.. తాజాగా వాటిని గ్రామ/వార్డు సచివాలయంలోనే సులభంగా రెన్యువల్ చేసుకునే వెసులుబాటు తీసుకొచ్చామన్నారు.

త్వరలో రేషన్ డీలర్ల సంక్షేమ నిధి..

రేషన్ డీలర్ల శ్రేయస్సు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేరళ తరహాలో చౌకధరల దుకాణ డీలర్ల సంక్షేమ నిధి తీసుకొచ్చేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. 2021లో రేషన్ డీలర్ల నుంచి తీసుకొన్న ఖాళీ గోనె సంచులు ఒక్కింటికి రూ. 20 ఇచ్చే అంశం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో ఉన్నందున కోర్టు ఆదేశాల అనంతరం నిర్ణయం తీసుకుంటామన్నారు. డీలర్ల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని భరోసా ఇచ్చారు. చౌకధరల దుకాణదారుల శ్రేయస్సు దృష్ట్యా వారిని స్టాకిస్టులుగా కొనసాగిస్తున్నామన్నారు. త్వరలో అన్ని ప్రాంతాల్లో చిరుధాన్యాలను అందజేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. రేషన్ రీసైక్లింగ్, రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్, డైరెక్టర్ విజయసునీత, పౌరసరఫరాల సంస్థ ఎండీ వీరపాండియన్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

బాబు కోసమేగా 'హైవే'దన రామోజీ?

పచ్చపైత్యం ప్రకోపించడంతో మతిభ్రమించినట్టు ప్రవర్తిస్తున్నారు. తప్పుడు కథనాలతో జనాన్ని నమ్మించేందుకు వికృత రాతలతో పేట్రేగిపోతున్నారు. చేతిలో ఈనాడు పత్రిక ఉందని వాస్తవాలను వక్రీకరిస్తున్నారు. కళ్లకు పచ్చ గంతలు కట్టుకున్న రామోజీ అడ్డగోలు కథనాలు అచ్చేయిస్తున్నారు. ప్రభుత్వంపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేసేందుకు ప్రతి అంశాన్నీ ఆయుధంగా మలచుకుంటున్నారు. జాతీయ రహదారులపైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందంటూ ఓ కథనాన్ని వండేశారు. కానీ వారికి తెలియందేంటంటే... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జాతీయ రహదారుల నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండోస్థానంలో నిలిచిందని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించడం.

- జాతీయ రహదారులపై మళ్లీ బరితెగించిన ఈనాడు పత్రిక
- ప్రజలను తప్పుదారి పట్టించేలా వికృత కథనాలు
- పచ్చపైత్యం ప్రకోపంతో వాస్తవాలు మరచిన రామోజీ
- టీడీపీ ఐదేళ్లలో వెచ్చించింది రూ.13,353 కోట్లు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో వెచ్చించింది రూ.25,304 కోట్లు
- సీఎం జగన్ ప్రతిపాదనతో మరో 3,770 కి.మీ. విస్తరణకు ఆమోదం



జాతీయ రహదారుల పనులు

ఆగిపోయాయని తెలుసా జగన్?

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో గత ఐదేళ్లలోనే జాతీయ రహదారుల నిర్మాణం జోరుగా సాగింది. అంతేగాదు... కొత్త జాతీయ రహదారుల పనులు కూడా ప్రజల కళ్లకు కనపడుతున్నాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పాదనలతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో జాతీయ రహదారులకు భారీగా నిధులు కేటాయించింది. 2019 నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి ఏకంగా రూ.71,200కోట్లు కేటాయించడమే అందుకు నిదర్శనం. ఆ నిధులతో ఏకంగా 3,770 కి.మీ.మేర జాతీయ రహదారుల అభివృద్ధి పనులు చేపట్టారు. అందులో రూ.40వేల కోట్లు 2022-23లోనే మంజూరు చేశారు. ఇక జాతీయ రహదారుల్ని అభివృద్ధి చేసేందుకు భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. కేవలం ఏడాదిలోనే 6,933 హెక్టార్ల భూమిని సేకరించి ఇచ్చింది. అందులో ప్రభుత్వ భూమి 1,571 హెక్టార్లు కాగా ప్రైవేటు భూమి 5,362 హెక్టార్లు.

బాబు చేతులెత్తేస్తే జగన్ పూర్తి చేశారు

- చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.13,353 కోట్లు వెచ్చించగా... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నాలుగేళ్లలోనే రూ.25,304 కోట్లు ఖర్చు చేసింది.
- గత ప్రభుత్వం నిర్మించకుండా చేతులెత్తేసిన విజయవాడలోని బెంజ్ సర్కిల్ పశ్చిమ ఫ్లైఓవర్, కనకదుర్గ ఫ్లైఓవర్‌లను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తి చేసింది. గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిలిపేసిన విజయవాడ పశ్చిమ బైపాస్ ఆరులేన్ల రహదారి నిర్మాణాన్ని కూడా తుది దశకు తీసుకువచ్చింది ఈ ప్రభుత్వమే.
- గొండిగొలను నుంచి అమరావతి మీదుగా గుంటూరు జిల్లా కాజా వరకు విజయవాడ పశ్చిమ బైపాస్ ఆరులేన్ల రహదారి నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.
- విజయవాడ నుంచి గుంటూరు జిల్లా కాజా వరకు తూర్పు బైపాస్ నిర్మాణానికి ఆమోదించేలా కేంద్రాన్ని ఒప్పించింది.

వాస్తవాలు మరచి దుష్ప్రచారం

- 2022-23లో కొండమోడు - పేరేచర్ల మధ్య జాతీయ రహదారిని రూ.1,032.52 కోట్లతో విస్తరించాలని నిర్ణయించింది. కానీ దేశవ్యాప్తంగా భారత్ మాల ప్రాజెక్టుల కింద మంజూరైన ప్రాజెక్ట్‌లను తదుపరి ఉత్తర్వుల వరకు నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం 2023 డిసెంబర్ 18న ఆదేశించింది. దాంతో టెండర్ల ప్రక్రియ పూర్తి కావచ్చినప్పటికీ కాంట్రాక్టును ఖరారు చేయలేదు.
- 2021-22లో ముద్దనూరు-బి.కొత్తపల్లి రహదారిని రూ.1,020కోట్లతో మంజూరు చేశారు. ఆ ప్రాజెక్ట్ టెండరు ప్రక్రియ తుదిదశలో ఉంది.
- 2022-23 వార్షిక ప్రణాళికలో మొత్తం 450 కి. మీ. మేర 9 రహదారుల నిర్మాణానికి రూ.7,807 కోట్లతో ఆమోదించగా అందులో మూడు ప్రాజెక్ట్‌లకు ఎల్‌వోఏ మంజూరు చేయగా మిగిలిన ఆరు ప్రాజెక్ట్‌లు టెండరు దశలో ఉన్నాయి.
- 2023 నవంబర్ 10న కేంద్ర జాతీయ రహదారుల సంస్థ ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో దేశవ్యాప్తంగా భారత మాల ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఆర్థిక వ్యవహారాలపై కేంద్ర కెబినెట్ సబ్‌కమిటీ అనుమతి వచ్చే వరకు దేశంలో భారత మాల కింద కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయకూడదని నిర్ణయించింది. అనంతరం 2017 తరువాత ఆమోదించిన భారత మాల ప్రాజెక్ట్‌లను 20శాతం కంటే ఎక్కువ నిధులు కేటాయించకూడదని మరో నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా దేశవ్యాప్తంగా భారత మాల ప్రాజెక్ట్‌ల టెండర్ల ప్రక్రియ నిలుపుదల చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించడం ఈనాడు రామోజీరావు వక్రబుద్ధికి నిదర్శనం.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.